ఆహా అనిపించేలా మార్చేద్దాం..

- పర్యాటక కేంద్రాలుగా వంద చెరువులు
- పురపాలక శాఖకు హైడ్రా జాబితా



ఈనాడు-సిటీ బ్యూరో ప్రధాన ప్రతినిధి: మహానగరంలో కీలకమైన వంద చెరువుల్లో ఆక్రమణలు తొలగించి, సుందరీకరణ చేసి పర్యాటక ప్రదేశాలుగా మార్చాలని హైడ్రా నిర్ణయించింది. వీటి జాబితాను రాష్ట్ర పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి దానకిషోర్‌కు అప్పగించారు. దీనికి అనుగుణంగా కొన్ని చెరువులను హెచ్‌ఎండీఏ సొంత నిధులతో, మరికొన్ని సీఎస్‌ఆర్ పథకం కింద సుందరీకరణకు కార్యాచరణ రూపొందించారు. ఆక్రమణలు, పూడిక తొలగించిన తరువాత వచ్చే మట్టి, శిథిలాలు ఎక్కడ వేయాలనే దానిపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. దీనికోసం చెరువుల వారీగా డ్రోన్ సర్వే చేపట్టారు. సమీపంలో ఎక్కడ క్వారీ గుంతలు, పల్లపు ప్రాంతాలున్నాయి, శిథిలాలు వేయడానికి ఎక్కడ అనువుగా ఉంటుందో డ్రోన్‌తో గుర్తిస్తున్నారు.

బెంగళూరు తరహాలో..

మహానగరంలో బల్దియా ఆధ్వర్యంలో 185, హెచ్‌ఎండీఏ ఆధ్వర్యంలో 3500 చెరువులున్నాయి. చాలాఏళ్లు వీటిని పట్టించుకోకపోవడంతో చాలావరకు ఆక్రమణలకు గురయ్యాయి. ఈ నేపథ్యంలో హైడ్రా రంగప్రవేశం చేసి మొత్తం చెరువులను ఇటీవల సర్వే చేసింది. కీలకమైన వంద చెరువులను గుర్తించింది. వాటిలో ఆక్రమణలు పూర్తిగా తొలగించడంతో పాటు సుందీకరణ చేస్తే అనేక ప్రయోజనాలు ఉంటాయని భావిస్తున్నారు. వీటికి సమీపంలోని వరద నాలాలను అనుసంధానం చేయాలని నిర్ణయించింది. ముందుగా వేటిని బాగు చేయాలో చెప్పాలని ముఖ్యకార్యదర్శి దానికిషోర్ కోరడంతో ఆయనకు హైడ్రా అధికారులు జాబితాను ఇచ్చారు. పూడికతీతతోపాటు చుట్టూ పచ్చదనం పెంచి పర్యాటక ప్రాంతాలుగా మార్చాలని హైడ్రా కోరింది. బెంగళూరు తరహాలో చెరువులకు పునరుజ్జీవం పోయాలని చూస్తున్నారు. అక్కడ ఎలా చేశారో అధ్యయనం చేయడానికి దీపావళి తరువాత హైడ్రా, ఇతర శాఖల ఆధ్వర్యంలో అధికారుల బృందం బెంగళూరు వెళ్లనుంది. కమిషనర్ ఏవీ రంగనాథ్ కూడా అక్కడికి వెళ్లి ఆ రాష్ట్రంలోని నిపుణులతో చర్చించాలని నిర్ణయించారు.

రియల్ సంస్థలకు వద్దు...

సీఎస్‌ఆర్ కింద కొన్ని చెరువులను అభివృద్ధి చేయడానికి కొన్ని సంస్థలు ముందుకు వచ్చాయి. గతంలో 20 చెరువులను రియల్ ఎస్టేట్ సంస్థలకు అప్పగించగా.. కొందరు ఏకంగా ఎఫ్‌టీఎల్ హద్దులను మార్చేసినట్లు హైడ్రా పరిశీలనలో తెలింది. మరికొందరు ఏకంగా చెరువులోనే నిర్మాణాలు చేశారు. దీంతో ఈసారి రియల్ సంస్థలకు కాకుండా జాతీయ బ్యాంకులు, ఇతర నిర్మాణేతర సంస్థలకు మాత్రమే చెరువుల అభివృద్ధి పనులను అప్పగించాలని హైడ్రా హెచ్‌ఎండీఏ, బల్దియా ఉన్నతాధికారులకు సూచించింది.

అదుపు తప్పితే జీవితాలే మలుపు



హైదరాబాద్ - బీజాపూర్ రోడ్డును 2016లో జాతీయ రహదారి (ఎన్‌హెచ్163)గా ప్రకటించారు. పోలీస్ అకాడమీ నుంచి చిలుకూరు కూడలి వరకు 11, జేబీఐటీ నుంచి మన్నెగూడ వరకు 38 మలుపులు ఉన్నాయి. రహదారి పనులు మధ్యలోనే ఆగిపోవడంతో మలుపుల వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.

అనిశాకు చిక్కిన ఇద్దరు పుర అధికారులు

ఘట్‌కేసర్: ఘట్‌కేసర్ పుర ఏఈ ఎం.రాజశేఖర్, వర్క్ ఇన్‌స్పెక్టర్ సన్నీ లంచం తీసుకుంటూ అనిశాకు చిక్కారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా ఘట్‌కేసర్‌కు చెందిన గుత్తేదారు క్రేన్లు ఏర్పాటు చేశారు. తనకు రావాల్సిన రూ.8 లక్షల బిల్లులకు లంచం డిమాండ్ చేశారు. శుక్రవారం ఏఈ ఇంటి వద్ద లంచం తీసుకుంటుండగా పట్టుకున్నట్లు అనిశా డీఎస్పీ ఆనంద్‌కుమార్ తెలిపారు.



రూ.600 కోట్ల ప్రభుత్వ భూమి రిజిస్ట్రేషన్

- నకిలీ పత్రాలతో భూ ఆక్రమణకు సహకారం
- జాయింట్ సబ్‌రిజిస్ట్రార్‌తో సహా ఆరుగురి అరెస్ట్



ఈనాడు, హైదరాబాద్: కమీషన్ల కక్కుర్తితో భూములను కాపాడాల్సిన అధికారే భూ కబ్జాలకు సహకరించాడు. నకిలీపత్రాలు సృష్టించి, రికార్డులు తారుమారు చేసి అక్రమార్కులకు తోడ్పాటును అందించాడు. రూ. కోట్ల విలువైన ప్రభుత్వ భూములను దర్జాగా రిజిస్ట్రేషన్ చేశాడు. శేరిలింగంపల్లి మండలం రాయదుర్గం గ్రామపరిధిలో రూ.600 కోట్ల విలువైన ప్రభుత్వ భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసి అన్యాక్రాంతమయ్యేందుకు సహకరించిన రంగారెడ్డి జిల్లా బాలానగర్ జాయింట్ సబ్ రిజిస్ట్రార్, ఇన్‌ఛార్జి సబ్ రిజిస్ట్రార్ జె.గురుసాయిరాజ్‌తో సహా మహ్మద్ అబ్దుల్ రజాక్, నవీన్‌కుమార్ గోయల్(గ్రీక్ బిల్డర్ ఎల్ఎల్‌పీ భాగస్వామి), బోరబండకు చెందిన మహ్మద్ అబ్దుల్ అదిల్, సయేదా కౌజర్, అఫ్షా సారాలను అరెస్ట్ చేసినట్టు సైబరాబాద్ ఈవోడబ్ల్యూ డీసీపీ కె.ప్రసాద్ శుక్రవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాలే ఇలా ఉన్నాయి..

రాయదుర్గం గ్రామ పరిధిలోని రూ.600 కోట్ల విలువైన 12.09 ఎకరాల్లో గృహ, వాణిజ్య సముదాయ నిర్మాణం చేపట్టేందుకు గ్రీక్ బిల్డర్స్ ఎల్ఎల్‌పీ నవీన్‌కుమార్ గోయల్‌తో మహ్మద్ అబ్దుల్ రజాక్, మహ్మద్ అబ్దుల్ అదిల్, సయేదా కౌజర్, అఫ్షా సారా సిద్ధమయ్యారు. 19 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో 39 బహుళ అంతస్తుల నిర్మాణం అభివృద్ధి చేసేందుకు 30:70 నిష్పత్తి చొప్పున ఒప్పందం కుదుర్చుకున్నారు. నిషేధిత ఆస్తుల జాబితాలో ఉన్న ఈ భూములను కొట్టేసేందుకు పెద్ద పథకమే వేశారు. ఈ భూమి యజమాని ఫైజుల్లాదిగా పేర్కొంటూ నకిలీ పత్రాలు సృష్టించారు. ఫైజుల్లా వారసులుగా మహ్మద్ అబ్దుల్ అదిల్, సయేదా కౌజర్, అఫ్షా సారా పేరిట ఫోర్జరీ సంతకాలతో ప్రభుత్వ రికార్డులను తారుమారు చేశారు. నిందితుల వ్యూహంలో భాగంగా ఈ నెల 11న తమ వద్ద ఉన్న ఆ నకిలీ పత్రాలను ఉపయోగించి ఫైజుల్లా వారసులు, గ్రీక్ బిల్డర్స్ ఎల్ఎల్‌పీ మధ్య 'డెవలప్‌మెంట్ అగ్రిమెంట్ కమ్ జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ(డీజీపీఏ)' రిజిస్ట్రేషన్ చేసేందుకు ఇన్‌ఛార్జి సబ్ రిజిస్ట్రార్ గురుసాయిరాజ్ సహకరించాడు. నిందితులు దాఖలు చేసిన పత్రాలు నకిలీవిగా గుర్తించినా అడ్డుకోకుండా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిచేశాడు. ప్రభుత్వ భూమి అని తెలిసిన కాపాడాల్సిన అధికారి తప్పటడుగు వేశాడు.

ఎలా బయటపడిందంటే

రాయదుర్గం 1,4,5,20 సర్వే నంబర్లలోని ఈ ప్రభుత్వ భూములు ఎంతోకాలంగా తెలంగాణ లెదర్ ఇండస్ట్రీస్ ప్రమోషన్ కార్పొరేషన్ (ఎల్ఐపీసీవో) ఆధీనంలో ఉన్నట్టు రికార్డులున్నాయి. ప్రభుత్వ లెక్కల ప్రకారం 12 ఎకరాల 9 గుంటల స్థలం ఖరీదైన ప్రాంతంలో ఉంది. ఇక్కడి 5.16 ఎకరాల్లో యూనిటీ మాల్ నిర్మాణం చేపట్టేందుకు టీఎస్ఎల్ఐపీసీవోతో తెలంగాణ స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ లిమిటెడ్ లీజు అగ్రిమెంట్ చేసుకుంది. ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం రూ.202 కోట్లు కేటాయించింది. ప్రభుత్వ భూమిని రిజిస్ట్రేషన్ చేసిన విషయం గుర్తించిన శేరిలింగంపల్లి తహసీల్దార్ కె.వెంకారెడ్డి సైబరాబాద్ ఈవోడబ్ల్యూలో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి ఈవోడబ్ల్యూ ఏసీపీ ఎస్.రవీందర్ దర్యాప్తు చేపట్టారు. ఆరుగురు నిందితులను అరెస్ట్ చేశారు.







(c) eenadu

మొదటి పటాలం వద్ద కుటుంబ సభ్యుల నిరసన



సముదాయిస్తున్న బెటాలియన్ అదనపు కమాండెంట్ నరేందర్‌సింగ్

యూసుఫ్‌గూడ: అన్ని విభాగాల పోలీసులకు కల్పించిన వసతులు తమ కుటుంబ సభ్యులకు కల్పించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పోలీసు మొదటి పటాలం కుటుంబ సభ్యులు శుక్రవారం రాత్రి యూసుఫ్‌గూడ చెక్‌పోస్ట్ రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఏక్ పోలీస్ విధానాన్ని అమలు పర్చాలని, ఏఆర్, సివిల్ పోలీసుల విధులు మాదిరిగా, తమ భర్తలకు విధులు కేటాయించాలన్నారు. ఫాటిక్స్ పేరుతో చేయించే వెట్టిచాకిరి నిర్మూలించాలని డిమాండ్ చేశారు. బెటాలియన్ అదనపు కమాండెంట్ నరేందర్‌సింగ్ ఇతర పోలీసు అధికారులు ధర్నా చేస్తున్న వారిని సముదాయించి పంపించారు.

ఖైరతాబాద్

• ఖైరతాబాద్ • జూబ్లీహిల్స్

గ్యాలరీస్పేస్‌లో కళారూపాల ప్రదర్శన



కళారూపాలను తిలకిస్తున్న మాజీమంత్రి మైసూరారెడ్డి

బంజారాహిల్స్, న్యూస్‌టుడే: వివిధ కోణాల మానవ స్వభావాన్ని, సమాజంలోని విభిన్న దృక్కోణాలను, సృజనాత్మకతలను ఇతివృత్తంగా తీసుకొని కళాకారులు రూపొందించిన 'స్కల్ప్టింగ్ ఇన్ టైమ్' (సమయంలో శిల్పం) కళారూపాల ప్రదర్శన శుక్రవారం రాత్రి బంజారాహిల్స్‌లోని గ్యాలరీ స్పేస్ ఆర్ట్ గ్యాలరీలో ప్రారంభమైంది. కళాకారులు హరిప్రసాద్, శ్రీకాంత్ కుర్వ, అరుణ్ పండిట్, జనార్దన్, కొత్తూరు లక్ష్మణ్‌రావు, సురకాల అప్పలరాజు, రాజేష్ రూపొందించిన కళారూపాలు ఈ ప్రదర్శనలో కొలువుదీరాయి. మాజీమంత్రి మైసూరారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రదర్శన ప్రారంభించి, చిత్రాలను తిలకించారు. నవంబరు 24 వరకు ప్రదర్శన కొనసాగుతుందని గ్యాలరీ నిర్వాహకుడు హనుమంతరావు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

ఉ. 10 నుంచి మ. 1 గంట మధ్య

ఖైరతాబాద్	80085 73345
జూబ్లీహిల్స్	80085 73352
బంజారాహిల్స్	80085 73348

షేక్‌పేట, న్యూస్‌టుడే:

? వినోబా నగర్ ఫేజ్-2, షేక్‌పేట బస్తీ, సూర్యనగర్ కాలనీ ప్రాంతాల్లో వీధిదీపాలు వెలగడం లేదు. దీంతో వీధుల్లో అంధకారం నెలకొంటోంది.
– పి.నర్సింగ్ రావు, నాగరాజ్, షేక్‌పేట

✓ పరిశీలించి వీధిదీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. – ఇంద్రదీప్, ఈఈ, జీహెచ్ఎంసీ, విద్యుత్ విభాగం.

అపసవ్య ప్రయాణం.. తప్పదు మూల్యం



అవగాహన కల్పిస్తున్న అదనపు సీపీ విశ్వప్రసాద్

● ట్రాఫిక్ విభాగం ప్రత్యేక డ్రైవ్

యూసుఫ్‌గూడ, న్యూస్‌టుడే: రాంగ్‌రూట్‌లో వెళ్లి ప్రమాదాలకు కారణమవుతున్న వాహనాదారులపై ట్రాఫిక్ సిబ్బంది దృష్టి సారిస్తున్నారు. దగ్గరి దారిలో తొందరగా గమ్యం చేరుకోవడానికి రాంగ్‌రూట్‌లను ఎంచుకునే వాహనాదారులు ఇకమీదట అలాంటి తప్పు చేయొద్దని ట్రాఫిక్ పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఇలా ప్రయాణించే వాహనాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తున్నారు. అపసవ్య దిశలో వచ్చే వారిని పట్టుకొనేందుకు నగర పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. మొదటిసారి పట్టుబడితే కౌన్సెలింగ్ ఇచ్చి జరిమానా విధించి వదిలేస్తున్నారు. మరోమారు పట్టుబడితే క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు వెనుకాడటం లేదు. రహదారులపై ప్రమాదాలు జరగడానికి ముఖ్యకారణం అతివేగం మొదటిది అయితే, అపసవ్య దిశలో ప్రయాణం రెండు స్థానంలో ఉందని అధికారులు చెబుతున్నారు. ఇటీవల పంజాగుట్ట డివిజన్ ట్రాఫిక్ ఏసీపీ డివిజన్ పరిధిలోని నాలుగు ఠాణాల పరిధిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, రాంగ్‌రూట్‌లో పట్టుపడిన వారికి నగర అదనపు కమిషనర్ (ట్రాఫిక్) పి. విశ్వప్రసాద్ అవగాహన కల్పించారు. ఈ డివిజన్ పరిధిలో జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఎస్సార్‌నగర్, పంజాగుట్ట ట్రాఫిక్ ఠాణాలున్నాయి. గత నాలుగు నెలల కాలంలో ఆయా ఠాణాల పరిధిలో 20327 కేసులు నమోదయ్యాయి.

పంజాగుట్ట ట్రాఫిక్ ఏసీపీ పరిధిలో...

సంఖ్య	ట్రాఫిక్ ఠాణాపేరు	జూన్	జులై	ఆగస్టు	సెప్టెంబరు	మొత్తం
1	ఎస్సార్‌నగర్	736	928	1577	1569	4810
2	జూబ్లీహిల్స్	533	1122	1711	1636	5002
3	బంజారాహిల్స్	331	796	1122	1464	3713
4	పంజాగుట్ట	1033	1977	2053	1739	6802

క్రిమినల్ కేసులు తప్పవు



– కట్టా హరిప్రసాద్, ఏసీపీ పంజాగుట్ట డివిజన్ ట్రాఫిక్

అపసవ్య దిశలో ప్రయాణించి, అమాయకుల ప్రాణాలకు హాని కలిగితే క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సిందే. మోటరు వెహికిల్ (ఎంవీ)యాక్టుతో పాటు కొత్తగా వచ్చిన బీఎన్ఎస్ చట్టం ప్రకారం 125, 281 సెక్షన్ల కింద క్రిమినల్ కేసులు నమోదు చేస్తున్నాం.

అంబేడ్కర్ వర్సిటీలో కొనసాగుతున్న నిరసన

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: అంబేడ్కర్ వర్సిటీ స్థలాన్ని జేఎన్ఏఎఫ్ఏయూకు కేటాయించాలనే ఆలోచనను నిరసిస్తూ ఆ వర్సిటీ ఐక్య కార్యచరణ సమితి సభ్యులు శుక్రవారం భోజన విరామ సమయంలో నిరసనను కొనసాగించారు. అధ్యాపక, అధ్యాపకేతర, అడ్మినిస్ట్రేటివ్, టెక్నికల్ అసోసియేషన్, టైం స్కేల్, ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నేతలు విశ్వవిద్యాలయంలోని పరిపాలన భవనం ఎదుట ఉన్న అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. జేఏసీ ఛైర్‌పర్సన్ ఆచార్య పల్లవి కాబ్డే, కన్వీనర్ ఆచార్య వడ్డాణం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పట్టాలున్నా ఇళ్లు కూల్చడం అన్యాయం



నీలమ్మ ఇంటి పత్రాలను పరిశీలిస్తున్న భవానీశంకర్

బోరబండ, న్యూస్‌టుడే: ప్రభుత్వం మంజూరు చేసిన పట్టాలు ఉన్నప్పటికీ పేదలు కట్టుకున్న ఇళ్లను కూల్చివేయడం అన్యాయమని నగర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బి. భవానీ శంకర్ అన్నారు. ఎస్పీ ఆర్ హిల్స్ ప్రతిభానగర్ దివ్యాంగుల కాలనీలో నీలమ్మ అనే మహిళ కట్టికున్న ఇంటిని ఖైరతాబాద్ మండల రెవెన్యూ సిబ్బంది జేసీబీతో గత మంగళవారం కూల్చివేశారు. కాంగ్రెస్ పార్టీ రహ్మత్‌నగర్ డివిజన్ ప్రధానకార్యదర్శి గ్యార నాగరాజు, పార్టీ కార్యకర్తలతో కలిసి బాధితురాలి ఇంటిని శుక్రవారం సందర్శించిన ఆయన ఇంటిస్థలం పత్రాలను పరిశీలించారు. తహసీల్దార్‌తో మాట్లాడి బాధితులు ఇళ్లు కట్టుకునే విధంగా చర్యలు తీసుకుంటానని భరోసా కల్పించారు. మేఘన పద్మ, సువర్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రిలో పండ్ల పంపిణీ

నారాయణగూడ: టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయారెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా శుక్రవారం కింగ్ కోఠి జిల్లా దవాఖానాలో హిమాయత్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు దిలీప్‌రెడ్డి, కమల, జావిద్, తాజ్, శివ, కిరణ్, అరుణ్, ముజఫర్ మూస్ తదితరులు రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

ఖైరతాబాద్, న్యూస్‌టుడే: మధ్యాహ్నం 1:30 నుంచి 3 గంటల వరకు ఎర్రమంజిల్ ఫీడర్‌లోని ఎర్రమంజిల్ ప్రాంతం, రోడ్డు నంబరు 1 నుంచి బాలపురబస్తీ ఏరియా, ఎర్రమంజిల్ చమన్ పేటీ, పంచాయతీరాజ్ కార్యాలయం, శ్రీ కావూరి సాంబశివరావు నివాసం, పోస్టాఫీస్ ప్రాంతం, జీవీకే మాల్ కింది భాగం తదితర ప్రాంతాలు.

బంజారాహిల్స్: ఉ.10.30-11: అశ్విని లేఔట్, హుడా ఎన్‌క్లేవ్, బీఎన్ఆర్ హిల్స్, నంది హిల్స్, జూబ్లీహిల్స్ రోడ్డు నం.45, 46, 47, 48, 49, 50, 51, 52. 53, 92, జర్నలిస్టు కాలనీ, నందగిరి హిల్స్, ప్రశాసన్ నగర్ ప్రాంతాలు. ఉ.11-11.30: బంజారాహిల్స్ రోడ్డు నం.12, బోలా నగర్, పించను కార్యాలయం, ప్రగతి నగర్, కౌన్సిలర్ వీధి, వీడియో గల్లీ, రహ్మత్‌నగర్ చర్చ్, రహ్మత్ నగర్ మసీదు, రహ్మత్‌నగర్, రహ్మత్‌నగర్ నార్త్, సౌత్, బర్రెల పేటీ, ఎస్‌కే నగర్, సంతోష్‌గిరి, తాహెర్ విల్లా ప్రాంతాలు. ● ఉ.11.30-మ.12: జూబ్లీహిల్స్ రోడ్డు నం.78, 79, 80, 81, 82, బాల్‌రెడ్డి నగర్, ఎమ్మెల్యే కాలనీ, ఎంఆర్ఎన్‌సీ, భగత్ సింగ్ నగర్, గౌతమ్ నగర్, ప్రశాసన్ నగర్, హరిజన బస్తీ, సాయి నగర్, అరుణోదయ కాలనీ, జైహింద్ ఎన్‌క్లేవ్, కావూరి హిల్స్, ఇమేజ్ గార్డెన్, డీమార్ట్, అమర్ కో-ఆపరేటివ్ సొసైటీ, కుమ్మరి బస్తీ, నెక్టార్ గార్డెన్, మాదాపూర్ బస్తీ, మెగా హిల్స్, వడ్డెర బస్తీ, శ్రీరామ్‌నగర్ ట్యాంక్, విఠల్‌రావు నగర్, గపూర్ నగర్, సైబర్ టవర్స్, గుట్టల బేగంపేట, కాకతీయ హిల్స్ ప్రాంతాలు ● మ.12-12.30: జ్ఞానీ జైల్‌సింగ్ నగర్, జర్నలిస్టు కాలనీ ఏఅండ్‌బీ, నందగిరి హిల్స్, జూబ్లీహిల్స్ రోడ్డు నం. 46, 54, 55, 56, 57, 58, 59, 60, 92, మస్తాన్ నగర్, ఎమ్మెల్యే కాలనీ, ఎంఎన్ఆర్‌సీ, భగత్‌సింగ్ నగర్, గౌతమ్ నగర్, బంజారాహిల్స్ రోడ్డు నం.12 నుంచి తెలంగాణ భవన్ కూడలి వరకు, తెలంగాణ భవన్ నుంచి మంత్రుల నివాససముదాయం వరకు, మెగా హిల్స్, వడ్డెర బస్తీ, శ్రీరామ్‌నగర్ ట్యాంక్, విఠల్‌రావు నగర్, గపూర్‌నగర్ ప్రాంతాలు. ● మ.12-1: ఎస్‌కే నగర్ ఏ, ఎఫ్ బ్లాక్స్, జవహర్ నగర్, సాయిబాబా దేవాలయం, మధురానగర్ బీ, డీ, ఈ, ఎఫ్, జీ, హెచ్ బ్లాక్స్, మారుతి నగర్, పోలీస్ క్వార్టర్స్, రహ్మత్ నగర్ చర్చ్, రహ్మత్ నగర్ సౌత్, ఎస్‌కే నగర్, బర్రెల పేటీ, సిద్ధార్థ నగర్, శ్రీకృష్ణదేవరాయ నగర్, శ్రీకృష్ణానగర్ ఏ బ్లాక్, తాహెర్ విల్లా, యాదగిరి నగర్, యూసుఫ్‌గూడ బస్తీ ప్రాంతాలు ● మ.1- 1.30: బంజారాహిల్స్ రోడ్డు నం.2 ప్రధానరహదారి, షౌకత్‌నగర్, కేబీఆర్ పార్కు లేన్, జూబ్లీహిల్స్ రోడ్డు నం. 45, 46, 47, 48, 49, 50, 51, 52, 53, 54, 55, 56, 57, 58, 59, 60, మస్తాన్ నగర్ ప్రాంతాలు. మ.1.30-2: బంజారాహిల్స్ రోడ్డు నం.2 ప్రధానరహదారి, రోడ్డు నం. 5, 6, 8, 9, 10, 10బీ, 11, ఉదయనగర్, ఇబ్రహీం నగర్, గురుబ్రహ్మ నగర్, గౌరీశంకర్ నగర్, జర్నలిస్టు కాలనీ, నవోదయ కాలనీ, యూబీఐ కాలనీ, నాయుడు నగర్, జహీరా నగర్, సింగాడికుంట, దేవరకొండ బస్తీ మసీదు ప్రాంతం, ఐఏఎస్, ఐపీఎస్ క్వార్టర్స్, మాజీ సీఎం కేసీఆర్ నివాసప్రాంతం, నందినగర్, కేబీఆర్ పార్కు లేన్ ప్రాంతాలు

మూసీ బాధితుల పక్షాన నిలబడతాం: ఆప్



బాధితులను పరామర్శిస్తున్న సుధాకర్

హిమాయత్‌నగర్, న్యూస్‌టుడే: మూసీ ప్రక్షాళన, అభివృద్ధి పేరిట పేదల ఇళ్లు కూల్చొద్దని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) రాష్ట్ర కన్వీనర్ డా. దిడ్డి సుధాకర్ డిమాండ్ చేసారు. శుక్రవారం చాదర్‌ఘాట్ వద్ద మూసీ ఒడ్డున కూల్చివేసిన పేదల ఇళ్లను పరిశీలించి, బాధితులను పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ. . దశాబ్దాలుగా ఉంటున్న పేద ప్రజలు ఆక్రమణదారులు కాదని, మున్సిపల్ పన్నులు, విద్యుత్ బిల్లులు కడుతూ జీవిస్తున్నారని, ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఇళ్లు ఎలా కూల్చుతారని నిలదీశారు. పేద ప్రజలకు ప్రత్యామ్నాయం చూపకుండా రోడ్డున పడేయడం అన్యాయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అఖిల పక్షం సమావేశం ఏర్పాటు చేసి సూచనలు, సలహాలు తీసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ 28న హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో సమావేశం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఆప్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్, మజీద్, సోలామన్‌రాజ్, అధికార ప్రతినిధులు జావీద్ షరీఫ్, అఫ్సా సలాం, కలీంబాబా, నేతలు శివాజీ, కొడంగల్ శ్రీనివాస్, ఇస్మాయిల్, రాకేష్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో విద్యార్థుల ప్రతిభ



పతకాలతో విద్యార్థులు, నిర్వాహకులు

యూసుఫ్‌గూడ, న్యూస్‌టుడే: డీఆర్ఎస్ ఇంటర్నేషనల్ పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన ఇంటర్ స్కూల్ కాంపిటీషన్ పోటీల్లో శ్రీకృష్ణానగర్‌లోని సాయి సరస్వతీ విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. బాలికల విభాగంలో 7వ తరగతి విద్యార్థినిలు యశస్వీ బంగారు, యుతిక రజత పతకాలు గెలుచుకున్నారు. 6వ తరగతి విద్యార్థిని సిరిశ్రీ కాంస్య పతకాన్ని, బాలుర విభాగంలో 7వ తరగతి విద్యార్థి పునిత్‌రాజ్ కాంస్య పతకం గెలుచుకున్నాడు. పాఠశాల సిబ్బంది విద్యార్థులను అభినందించారు. పాఠశాల ఛైర్మన్ శిరీషా శంకర్, ప్రిన్సిపల్ ఉషా మీనాక్షీలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు

పారిశుద్ధ్య సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలి



శానిటేషన్ అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ దేదీప్య.

వెంగళ్‌రావునగర్, న్యూస్‌టుడే : వెంగళరావునగర్ డివిజన్ జీటీఎస్‌కాలనీ కూడలి నుంచి రహ్మత్‌నగర్ వెళ్లే రహదారిలో విద్యుత్తు సబ్‌స్టేషన్ సమీప ప్రాంతాన్ని కార్పొరేటర్ దేదీప్య, శానిటేషన్ విభాగం ఏఎంహెచ్ఓ సాలొమాన్, సూపర్‌వైజర్ విజయ్‌కుమార్ శుక్రవారం సందర్శించారు. రహదారి పక్కన చెత్త, వ్యర్థాలు పేరుకుపోతుండటంతో అపరిశుభ్రతతో పాటు, దుర్వాసనకు స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని కార్పొరేటర్ అన్నారు. పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

ఆయుధాల ప్రదర్శన

యూసుఫ్‌గూడ: పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా యూసుఫ్‌గూడలోని మొదటిపటాలం ప్రాంగణంలోని శుక్రవారం ఆయుధాల ప్రదర్శనను ఏర్పాటు చేశారు. యూసుఫ్‌గూడ ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఆయుధాలను తిలకించారు.

అంగన్‌వాడీ కేంద్రం ప్రారంభం

బోరబండ: అంగన్‌వాడీ టీచర్లు చిన్నారులకు తొలి గురువు బాధ్యత వహిస్తున్నారని రహ్మత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ సి.ఎన్. రెడ్డి అన్నారు. సంజయ్‌నగర్‌లో సదుపాయాలు పెంచి రంగులువేసి సుందరీకరించిన అంగన్‌వాడీ కేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు.

ఫిర్యాదుల పరిష్కారానికి కంట్రోల్ రూమ్

ఖైరతాబాద్: ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జీహెచ్ఎంసీ ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. జీహెచ్ఎంసీ యాప్, ఇతర సామాజిక మాధ్యమాలకు వచ్చే ఖైరతాబాద్‌కు జోన్ సమస్యలు సేకరించి సంబంధిత విభాగానికి చేరవేసేందుకు జోనల్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేశారు. ఇక్కడ రోజుకో ఉద్యోగి అందుబాటులో ఉండేలా ఆరుగురికి బాధ్యతలు అప్పగించారు. శుక్రవారం ఖైరతాబాద్‌లోని జోనల్ కార్యాలయంలో జోన్‌లోని ఐదు సర్కిళ్ల ఉప కమిషనర్లు, పారిశుద్ధ్యం, టౌన్ ప్లానింగ్, ఇంజినీరింగ్, ఆస్తి పన్ను, యూసీడీ, యూబీడీ, వీధి దీపాల విభాగాధిపతులకు అవగాహన కల్పించారు.

శ్మశాన వాటికలను శుభ్రం చేయండి

బంజారాహిల్స్: దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజలు తమ పితృదేవతలకు సంతర్పణ చేసేందుకు శ్మశాన వాటికలకు రానున్న తరుణంలో, బంజారాహిల్స్‌లోని పంజాగుట్ట హిందూ శ్మశాన వాటికను శుభ్రం చేయాలని అందుకు నిధులు మంజూరు చేయాలని జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతిని వెంకటేశ్వర కాలనీ డివిజన్ కార్పొరేటర్ మన్నె కవిత రెడ్డి కోరారు. శుక్రవారం జీహెచ్ఎంసీ కార్యాలయంలో జోనల్ కమిషనర్‌ను కలిసిన కార్పొరేటర్ ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు.

పల్లెల్లో నాటకాలకు ఆదరణ ఎక్కువ



కళాకారులను సత్కరిస్తున్న రాము, నాగమారుతిశర్మ తదితరులు

రవీంద్రభారతి, న్యూస్‌టుడే: పౌరాణిక, పద్య నాటకాలకు పట్టణాల్లో కంటే పల్లెల్లో ఆదరణ ఎక్కువ అని కవి, రసమయి సాంస్కృతిక సంస్థ అధ్యక్షుడు డా.ఎం.కె. రాము అన్నారు. శుక్రవారం రవీంద్రభారతిలో కల్పన కళానికేతన్ ఆధ్వర్యంలో భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో 'గురుపంచక వందన పౌరాణిక పద్య నాటకోత్సవం' నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. ఆధ్యాత్మికవేత్త, విశ్రాంత జడ్జి నాగమారుతీశర్మ, చేరువేల భార్గవశర్మ, కర్ణాటి నాగభూషణం, గాయకుడు గడ్డం లాలయ్య చౌదరి, వ్యాపారవేత్త అయోధ్య రామయ్య, గాయనీమణి రమాదేవి, గాయకులు భీంరావ్, మాన్‌సింగ్, కళాకారులు ఎం.భాస్కర్‌రావు, బి.పరమేశ్, ఎం. రమణాచారి పాల్గొన్నారు. అనంతరం కళాకారులను సత్కరించారు.

చాగంటి ప్రవచనం




శ్రీనగర్‌కాలనీలోని సత్యసాయి నిగమాగమంలో మూడు రోజుల పాటు నిర్వహించే 'నాద రామాయణం' ఆధ్యాత్మిక కార్యక్రమం శుక్రవారం ప్రారంభమైంది. ధర్మ వర్ధిని ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో తొలిరోజు డా.చాగంటి కోటేశ్వరరావు ప్రవచనం నిర్వహించారు.
– న్యూస్‌టుడే, యూసుఫ్‌గూడ

అక్రమ నిర్మాణాల కూల్చివేతలు



యూసుఫ్‌గూడ, న్యూస్‌టుడే: యూసుఫ్‌గూడ డివిజన్ పరిధిలోని పలుచోట్ల అక్రమ నిర్మాణాలను జీహెచ్ఎంసీ పట్టణ ప్రణాళిక విభాగం అధికరులు శుక్రవారం కూల్చివేశారు. లక్ష్మీనరసింహనగర్‌లో అనుమతులు లేకుండా నిర్మించిన ఇంటిని, కృష్ణనగర్ ఏ బ్లాక్‌లోని ఓ నిర్మాణాన్ని అసిస్టెంట్ సిటీ ప్లానర్ కృష్ణవేణి ఆధ్వర్యంలో సిబ్బంది కూల్చివేతలు చేపట్టారు.

గోడలపై బొమ్మలు.. పర్యాటకానికి సొబగులు



నగర సుందరీకరణలో భాగంగా పర్యాటకులను ఆకర్షించేలా పైవంతెనలతోపాటు ప్రభుత్వ కార్యాలయాల గోడలపై పెయింటింగ్ వేస్తున్నారు. అందులో భాగంగా ఖైరతాబాద్ చౌరస్తాలోని పోలీస్ ప్రోటో కాల్ కార్యాలయం గోడలను ఇలా తీర్చిదిద్దుతున్నారు.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి

వెంగళ్‌రావునగర్, న్యూస్‌టుడే: విద్యుదాఘాతంతో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన బోరబండ ఠాణా పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. కార్మికనగర్‌కు చెందిన ఇలియాజ్(20) ప్రైవేటు ఉద్యోగి. తమ ఇంట్లో పెంచుకుంటున్న మేకకు మేత తేవడానికి సమీపంలోని పోచమ్మ ఆలయం వద్దనున్న రావిచెట్టు ఎక్కి కొమ్మలు కోస్తున్నప్పుడు చెట్టుకు అనుకొని ఉన్న విద్యుత్తు తీగలకు తగిలి కిందపడి తీవ్రగాలయపాలయ్యాడు. స్థానికులు వెంటనే అతడిని సమీపంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కేసు నమోదు చేసి శవపరీక్షకు గాంధీ ఆసుపత్రికి తరలించినట్లు సీఐ వీరశేఖర్ తెలిపారు.

వృద్ధురాలి ఆత్మహత్య

యూసుఫ్‌గూడ: ఆర్థిక ఇబ్బందులతో ఓ వృద్ధురాలు ఉరేసుకొని బలవర్మణానికి పాల్పడింది. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం.. మధురానగర్‌లో నివాసముంటున్న లక్ష్మీప్రసన్న ప్రైవేట్ ఉద్యోగిని. ఆమె తల్లిదండ్రులు మారం సత్యవాణి, కామేశ్వర్‌రావులు లక్ష్మీప్రసన్నతో పాటే ఉంటున్నారు. సివిల్ కాంట్రాక్టర్ అయిన కామేశ్వర్‌రావు నష్టాల్లో ఉండటంతో అప్పులు చేశాడు. అప్పులు తీర్చడానికి ఏపీలోని కృష్ణా జిల్లా నందిగామలో గల ఆస్తి అమ్ముకొని వస్తానని వెళ్లాడు. లక్ష్మీప్రసన్న గురువారం విధులకు వెళ్లింది. తిరిగి రాత్రి ఇంటికి వచ్చి చూసే సరికి తల్లీ మారం సత్యవాణి (58) ఫ్యానుకు ఉరివేసుకుని ఉంది. 108కు ఫోన్ చేయడంతో వచ్చిన సిబ్బంది పరీక్షించగా అప్పటికే మృతిచెందినట్లు చెప్పారు. కూతురు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రూ.5 లక్షల విలువైన బాణసంచా స్వాధీనం



స్వాధీనం చేసుకున్న టపాసులు

నారాయణగూడ, న్యూస్‌టుడే: నివాస ప్రాంతంలోని బాణసంచా నిలువ ఉంచిన గోదాంపై మధ్య మండలం టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. మెహిదీపట్నం మురాద్‌నగర్‌కు చెందిన జి.శ్రీరామ్‌ని అదుపులో తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సైఫాబాద్ ఠాణా పరిధిలోని చింతల్‌బస్తీ రోడ్డులోని మొఘల్స్ ఇమామీ మ్యాన్షన్‌లో అక్రమంగా రూ. 5లక్షల విలువైన బాణసంచా నిలువ ఉంచారని టాస్క్‌ఫోర్స్ పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. ఈమేరకు దాడులు చేయగా, ప్రైవేటు ఉద్యోగి శ్రీరామ్ వచ్చే దీపావళి పండగకు విక్రయించేందుకు వీటిని నిలువ ఉంచినట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఓ అపార్ట్‌మెంట్‌లో ఎలాంటి అనుమతులు లేకుండా జాగ్రత్తలు పాటించకుండానే ఓ ఫ్లాట్‌ను గోడౌన్‌గా మార్చారని తెలిపారు. కేసు తదుపరి విచారణ నిమిత్తం సైఫాబాద్ పోలీసులకు అప్పగించారు.

చరవాణి చోరీ.. నిందితుడి పట్టివేత

యూసుఫ్‌గూడ: మెట్రో స్టేషన్‌లో సెల్‌ఫోన్ చోరీకి యత్నించిన బాలుడిని(17) పట్టుకుని పోలీసులకు అప్పగించారు. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం.. అమీర్‌పేట్ మెట్రో స్టేషన్‌లో ముసలయ్య అనే వ్యక్తి నుంచి ఓ బాలుడు సెల్‌ఫోన్ చోరీచేయడానికి ప్రయత్నించడంతో చాకచక్యంగా పట్టుకొని మెట్రో సిబ్బందికి అప్పగించాడు. సిబ్బంది మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసి నిందితుడిని అప్పగించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

క్రెడిట్ కార్డు బిల్లు పేరిట మోసం

యూసుఫ్‌గూడ, న్యూస్‌టుడే: క్రెడిట్ కార్డు డబ్బులు తీసుకొని మోసం చేసిన ఘటన మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. దిల్‌సుఖ్‌నగర్‌కు చెందిన వినోద్‌కుమార్ ప్రైవేట్ ఉద్యోగి. ఈ నెల 22న క్రెడిట్ కార్డు బిల్లు కట్టాలని బ్యాంకు నుంచి అంటూ ఓ వ్యక్తి ఫోన్ చేశాడు. 23న అమీర్‌పేట్‌లోని మెట్రో స్టేషన్ వద్ద తాను బ్యాంకుకు సంబంధించిన వ్యక్తిగా పరిచయం చేసుకున్న వెంకటేష్ అలియాస్ గణేష్ వినోద్‌కుమార్ రూ.లక్ష తీసుకున్నాడు. 24న వినోద్ బ్యాంకుకు వెళ్లి తాను కట్టిన డబ్బులకు సంబంధించిన వివరాలు అడగడంతో డబ్బు కాలేదని చెప్పారు. మోసపోయినట్లు గ్రహించిన బాధితుడు మధురానగర్ పోలీసులను ఆశ్రయించాడు. పోలీసులు నిందితుడికి ఫోన్ చేయగానే రూ.90 వేలు ఫోన్‌పే ద్వారా తిరిగి చెల్లించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

చిరు వ్యాపారి అదృశ్యం

వెంగళ్‌రావునగర్: చిరు వ్యాపారి అదృశ్యమైన ఘటన ఇది. బోరబండ పోలీసుల కథనం ప్రకారం.. బీదర్‌కు చెందిన అమృత్ కుటుంబంతో బోరబండ స్వరాజ్‌నగర్ నివసిస్తూ.. చిరువ్యాపారం చేసుకొని జీవిస్తున్నారు. గురువారం రాత్రి వ్యాపారం ముగించుకొని ఇంటికి వెళ్లిన తరువాత దంపతుల మధ్య గొడవ జరిగింది. అనంతరం ఇంటి నుంచి వెళ్లిన అమృత్ శుక్రవారం సాయంత్రం వరకు తిరిగి రాకపోవడంతో భార్య కల్పన బోరబండ ఠాణాలో ఫిర్యాదు చేసింది. కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

కారు అద్దం పగలగొట్టిన వారిపై చర్యలు తీసుకోండి

జూబ్లీహిల్స్: కారు అద్దాలు పగలగొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని ఐఆర్‌పీఎస్ అధికారి పోలీసులకు ఫిర్యాదు చేశారు. బంజారాహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. సాలార్జంగ్ మ్యూజియం విశ్రాంత సంచాలకులు నాగేందర్‌రెడ్డి ఈ నెల 11న తన కొత్త కారును బంజారాహిల్స్ లేక్ గేట్ ముందు నిలిపారు. కొద్ది సమయం తరువాత తిరిగి వచ్చి చూడగా కారు అద్దం పగిలి ఉంది. దీంతో చర్యలు తీసుకోవాలని ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు



తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించండి



చెత్త సేకరించి రిక్షాలను అందజేసిన మహాలక్ష్మి, డా.హేమలత

హిమాయత్‌నగర్, న్యూస్‌టుడే: తడి, పొడి వేర్వేరుగా సేకరించాలని పారిశుద్ధ్య కార్మికులకు కార్పొరేటర్ మహాలక్ష్మి సూచించారు. శుక్రవారం హిమాయత్‌నగర్ డివిజన్‌లో జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య విభాగం సహాయ వైద్యాధికారి హేమలతతో కలిసి కార్మికులకు చెత్త సేకరణ రిక్షాలు అందజేశారు. ప్రజలు నగరాన్ని శుభ్రంగా పచ్చదనంతో ఉంచేందుకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో శానిటేషన్ సూపర్‌వైజర్ తిరుపతి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

బీబీఎన్ ఆధ్వర్యంలో సాంస్కృతికోత్సవం



లక్ష్మీదేవి ప్రతిమలతో మహిళలు

హిమాయత్‌నగర్: హిమాయత్‌నగర్‌లోని ఓ హోటల్‌లో శుక్రవారం బ్రాహ్మిణ్ బిజినెస్ నెట్‌వర్క్ (బీబీఎన్) ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో రాణిస్తున్న బ్రాహ్మణ మహిళా ఎంటర్‌ప్రెన్యూర్స్ కోసం 'బీబీఎన్ యూన్సీ నెట్‌వర్కింగ్ ఫియస్టా' పేరిట ప్రత్యేక సాంస్కృతికోత్సవాన్ని నిర్వహించారు. నగరంతో పాటు వివిధ జిల్లాల నుంచి కొందరు మహిళలు తమ వ్యాపారాలు, సేవల గురించి వివరించారు. సంప్రదాయ కట్టుబొట్టులో ర్యాంప్‌పై అడుగులు వేసి ఆకట్టుకున్నారు. ఉమెన్ ఎన్విజన్ కౌన్సిల్ ఫర్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, గోమయ పుష్పం వ్యవస్థాపక డైరెక్టర్ ప్రవీణ నాయుడు తోట ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కొటారు కామేశ్వరి, ప్రభ కస్తూరి, రుక్మిణి, సరోజ, బి.విజయలక్ష్మీ పర్యవేక్షించారు.

రంజని 'దసరా - దీపావళి' సంచిక ఆవిష్కరణ



లక్ష్మికి జీవన సాఫల్య పురస్కారం అందజేసిన కార్యవర్గం

ఖైరతాబాద్, న్యూస్‌టుడే: చరిత్ర పునర్నిర్మాణంలో అధికారిక సమాచారం ఇచ్చే సంస్థ ఏజీ కార్యాలయం అని, ఆ సమాచారం తన పరిశోధనకు ఎంతో ఉపయుక్తమైందని కాళోజీ తెలుగు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య వెలుదండ నిత్యానందరావు అన్నారు. ఏజీ కార్యాలయం, రంజని తెలుగు సాహితీ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నం 'రంజని దసరా-దీపావళి' సంచిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏజీ కార్యాలయ పూర్వ ఉద్యోగులు, సాహితీవేత్తలు పాలకోడేటి సత్యనారాయణరావు, పీఎస్ఎం లక్ష్మీలను జీవన సాఫల్య పురస్కారాలతో సత్కరించారు. ముఖ్య అతిథి నిత్యానందరావు వారిని సత్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో అకౌంటెంట్ జనరల్ మాధవి, పూర్వ ప్రిన్సిపాల్ అకౌంటెంట్ జనరళ్లు ఎన్. సుధీర్ కుమార్, మల్లాది సుబ్రహ్మణ్యం, డిప్యూటీ అకౌంటెంట్ జనరళ్లు సంజయ్ కామినేని, నరేష్‌లతో పాటు రంజని అధ్యక్షురాలు నందిరాజు పద్మలత జయరాం, ఉపాధ్యక్షుడు అద్దేపల్లి రాధాకృష్ణ, పూర్వ కార్యదర్శి వెంకటరమణ పాల్గొన్నారు.

(c) eenadu

కూకట్‌పల్లి

టెన్నిస్ డబుల్స్ విజేతలు మూర్తి, వహీద్



కేపీహెచ్‌బీకాలనీ, న్యూస్‌టుడే: విజయవాడలో జరిగిన టెన్నిస్ పోటీల్లో హైదరాబాద్‌కు చెందిన కేవీఎస్ మూర్తి(కేపీహెచ్‌బీ), మహమూద్ వహీద్ డబుల్స్ విభాగంలో విజేతలుగా నిలిచారు. ఈ నెల 21 నుంచి 25 వరకు ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఆలిండియా సీనియర్ టెన్నిస్ అసోసియేషన్ విజయవాడ ఆధ్వర్యంలో జరిగిన టోర్నమెంట్‌లో మూర్తి, వహీద్ తెలంగాణ తరపున ప్రాతినిధ్యం వహించి మనికన్నె(ఫ్రాన్స్), ఎంఎస్ కిరణ్(తమిళనాడు)పై గెలుపొందారు. మూర్తి సింగిల్స్ రన్నరప్‌గా నిలిచారు.

ఈ బాలుడు ఎవరో?



కేపీహెచ్‌బీకాలనీ, న్యూస్‌టుడే: తప్పిపోయి వచ్చి కేపీహెచ్‌బీ ఠాణా పరిధిలో తిరుగుతున్న బాలుడిని పోలీసులు సంరక్షణ కేంద్రానికి తరలించారు. శుక్రవారం సాయంత్రం నిజాంపేట క్రాస్ రోడ్డులో సంచరిస్తున్న ఓ బాలుడిని చూసి స్థానికులు 100కు ఫోన్ చేశారు. ప్యాట్రోలింగ్ పోలీసులు అక్కడికి చేరుకుని బాలుడిని ఠాణాకు తరలించారు. అతడికి మాటలు రాకపోవడంతో పోలీసులకు వివరాలు తెలియరాలేదు. రాత్రి కాలనీ రెండో రోడ్డులోని ఓ అనాథ శరణాలయానికి తరలించారు. బాలుడి వయసు సుమారు 14 ఏళ్లుంటుందని పోలీసులు తెలిపారు.

రూ.కోట్లలో వ్యయం..
సమస్యల్లోనే జనం

కూకట్‌పల్లి నల్లచెరువులో మిగిలిపోయిన గుర్రపుడెక్క



- తూతూ మంత్రంగా గుర్రపుడెక్క తొలగింపు
- వ్యర్థాలతోనే చెరువులు.. పెరిగిన దోమలు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే

ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొనే సమస్యల విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాల్సి ఉంటుంది. వాటి పరిష్కారం దిశగా సత్వర చర్యలు తీసుకోవడంతో పాటు పక్కాగా పనులు జరిగేలా చూడాలి. లేనిపక్షంలో అందుకు వినియోగించే నిధులకు సార్థకత చేకూరే అవకాశం సన్నగిల్లుతుంది. జనం సమస్యలు పూర్తిస్థాయిలో తొలగక దోమల సమస్యతో నిత్యం పడుతున్న ఇబ్బందుల నియంత్రణ లక్ష్యంగా.. జలాశయాల్లో చేపట్టిన గుర్రపుడెక్క తొలగింపు పనుల్లో ఇదే పరిస్థితి నెలకొంది. గతంలో ప్రయోజనం చేకూర్చని పనుల నేపథ్యంలో.. ఈ ఏడాది అప్రమత్తం కావాల్సిన అవసరమున్నా.. అది కనిపించడం లేదు. కూకట్‌పల్లి జోన్ పరిధిలోని చెరువుల్లో గుర్రపుడెక్క తొలగింపు తీరేలా ఉందంటే.. వివరాలివీ...


తొలగించి గట్టుపై.. గుట్టగా వేశారిలా..

16 చెరువులు.. రూ. 5.65కోట్లు

కూకట్‌పల్లి జోన్ పరిధిలోని మూసాపేట, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, గాజులరామారం, అల్వాల్ సర్కిళ్లలోని సమస్యాత్మకంగా మారిన 16 చెరువుల్లో గుర్రపుడెక్క తొలగింపునకు కొన్ని నెలల కిందట అధికారులు కసరత్తు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ దిశగా ఎస్టిమేట్ల తర్వాత అధికారులు రూ.5.65 కోట్లు కేటాయించారు. టెండర్లు పిలిచి పనులు అప్పగించగా.. ఒక్కో చెరువులో గుర్రపుడెక్క తొలగింపు ప్రక్రియ మొదలుపెట్టారు. దాదాపుగా అన్నింట్లో చేపట్టారు. ఈ పనులు ఆశించిన స్థాయిలో జరగడంలేదు. వాస్తవంగా గతంలో మూడేళ్ల పాటు చెరువుల్లో గుర్రపుడెక్క పెరగకుండా గుత్తకివ్వగా.. గతంలో గుత్తేదారుల నిర్లక్ష్యం, అధికారులు పట్టించుకోకపోవడంతో నామమాత్రంగా పనులు జరిగాయి. దోమల సమస్య నుంచి జనానికి విముక్తి లభించలేదు. రూ.కోట్లు ఖర్చు చేసినా గుత్తేదారులకు, అప్పట్లో అధికారులకే లబ్ధి చేకూరిందన్న ఆరోపణలున్నాయి. ఈ ఏడాది నిధుల కొరతతో గుర్రపుడెక్క తొలగించేందుకు ఒకరికే గుత్తకివ్వగా.. తీసిన వ్యర్థాలను తరలించే బాధ్యతను మరొకరికి అప్పగించారు. ఈ పరిస్థితుల్లో పక్కాగా పనులు జరిగేలా చూడాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో గుత్తేదారులు 'మమ' అనిపించే పనిలో ఉన్నారు.

ప్రైవేటు ఏజెన్సీతో చేయిస్తున్నాం:
– విన్నా రెడ్డి, ఎస్‌ఈ, కూకట్‌పల్లి జోన్

రాంకీ వారు వ్యర్థాలను తరలించకపోవడంతో ఓ ప్రైవేటు ఏజెన్సీని సంప్రదించగా వారు ఉచితంగా తీసుకెళ్లేందుకు అంగీకరించారు. పరికి చెరువు వద్ద తరలింపు మొదలైంది. 16 చెరువుల వద్ద వదిలే తీసేస్తాం. పరిశుభ్రత పనులు కూడా పక్కాగా జరిగేలా చర్యలు తీసుకుంటాం.

పూర్తిగా తీయలేదు.. తీసింది తరలించలేదు

కూకట్‌పల్లి నల్లచెరువులో భారీగా గుర్రపుడెక్క పెరగడంతో ఇప్పటికే పనులు పూర్తవ్వాల్సి ఉండగా.. గుత్తేదారు ఆలస్యంగా పనులు మొదలుపెట్టారు. పూర్తిస్థాయిలో గుర్రపుడెక్క తీయలేదు. ఉద్యానం, వాకింగ్ ట్రాక్ వైపు వదిలేశారు. తీసిన వ్యర్థాల గుట్టలు చెరువు గట్టుపై దర్శనమిస్తున్నాయి. పరిదేవాలయైనా తరలించే నాథుడే కరవయ్యారు. ఒకవైపు కంపుతో వదిలేయడం. తీసిన వ్యర్థాలు కూడా తరలించకపోవడంతో ఇప్పటికే వీటిపై చేరిన దోమలు చుట్టుపక్కల విస్తరించి జనాన్ని ఇబ్బంది పెడుతున్నాయి. వ్యర్థాల తరలింపు బాధ్యతను రాంకీకి అప్పగించగా వారు ఒక్క చెరువులోనూ ఆ పని ప్రారంభించలేదు. దీంతో చెరువుల చెంత వ్యర్థాల గుట్టలు అధ్వానంగా దర్శనమిస్తున్నాయి.

ఈనాడు చొరవతో
మురుగు కష్టాలు దూరమిక

- రూ.6 లక్షలతో పైపులైన్ల ఆధునికీకరణకు అధికారుల శ్రీకారం

మూసాపేట, న్యూస్‌టుడే

కాలనీ ప్రజలు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యకు 'ఈనాడు' చొరవతో శాశ్వత పరిష్కారం లభించబోతోంది. మోతీనగర్ పరిధి కబీర్‌నగర్ కమ్యూనిటీ హాల్ పక్క నుంచి లోపలికి ఉన్న గల్లీలో 50కి పైగా కుటుంబాలు నివాసముంటున్నాయి. ఇక్కడ 15 ఏళ్ల కిందట వేసిన భూగర్భ మురుగు నీటి పారుదల వ్యవస్థ కొనసాగుతోంది. నానాటికీ విస్తరిస్తున్న జనాభా అవసరాలకు సదరు వ్యవస్థ సరిపోవడం లేదు. దీంతో నిత్యం మురుగు ఉప్పొంగి స్థానికులు నిత్యం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గల్లీ సైతం ఇరుకుగా ఉండటం, మురుగు నీరు రోడ్డుపైనే నిలిచిపోతుండటంతో రాకపోకలకు అవరోధం కలుగుతూ వస్తోంది. దుర్వాసన వెలువడుతుండటంతో పాటు నివాసాల ముందు అపరిశుభ్రత వాతావరణం కనిపించేది. సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ సమస్యను స్థానికులు 'న్యూస్‌టుడే' దృష్టికి తీసుకొచ్చారు. దీంతో ఇక్కడి పరిస్థితిని.. జలమండలి ప్రాంతీయ మేనేజర్ విలియమ్స్ ప్రకాష్‌కు నెలన్నర కిందట 'ఈనాడు' వివరించి.. సమస్యను పరిష్కరించాల్సిందిగా అభ్యర్థించింది. అందుకు స్పందించిన ఆయన అప్పట్లోనే సిబ్బందితో పర్యవేక్షణ చేయించారు. ప్రస్తుతమున్న 8 అంగుళాల పైపులను తొలగించి ఆ స్థానంలో ఒక అడుగు వెడల్పు(300 ఎంఎం డయా)తో కొత్త పైపులు వేసి విస్తరించాలని నిర్ణయించారు. అందుకు రూ.6 లక్షలతో అంచనాలు రూపొందించి ఉన్నతాధికారులకు నివేదించి అనుమతి తీసుకున్నారు. 180 అడుగుల మేర చేపట్టనున్న ఈ పైపులైను విస్తరణ పనులకు అధికారులు శుక్రవారం శ్రీకారం చుట్టడం విశేషం. ఈ సందర్భంగా విలియమ్స్ ప్రకాష్ మాట్లాడుతూ.. పాత పైపులైన్ వ్యవస్థ ఎగుడుదిగుడుగా, వంకర టింకరగా ఉందన్నారు. ప్రస్తుతం నిర్మిస్తున్న వ్యవస్థను రోడ్డు మధ్యలో వేస్తున్నామన్నారు. దీంతో స్థానికులు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న సమస్యకు తెరపడనుందని ఆయన చెప్పారు.


పనులను పర్యవేక్షిస్తున్న జలమండలి మేనేజర్ విలియమ్స్ ప్రకాష్

మేమున్నాం.. మీకు తోడుగా..

వివరాలు తెలపాల్సింది.. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకే

కూకట్‌పల్లి, బాలానగర్, ఓల్డ్‌బోయిన్‌పల్లి, బాలాజీనగర్: 8008573418
కేపీహెచ్‌బీకాలనీ:8008573195, మూసాపేట:8008573423, అల్లాపూర్:9491124918

చెట్లకొమ్మల తొలగింపు



కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: కూకట్‌పల్లి రంగధాముని చెరువు రోడ్డులో ఇటీవల విద్యుత్ విభాగం సిబ్బంది చెట్ల కొమ్మలను కొట్టేశారు. కాలిబాటపై పడేయడంతో రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. ఈ విషయాన్ని విభాగం అధికారుల దృష్టికి 'ఈనాడు' తీసుకెళ్లగా.. సిబ్బందితో తొలగించి సమస్యను పరిష్కరించారు.

పెండింగ్ పనుల పూర్తికి కృషి: ఎమ్మెల్యే


కేపీహెచ్‌బీ-7 ధోబీఘాట్ వద్ద స్థానికులతో మాట్లాడుతున్న కృష్ణారావు, శ్రీనివాసరావు

కేపీహెచ్‌బీకాలనీ, న్యూస్‌టుడే: కేపీహెచ్‌బీ డివిజన్ పరిధిలో పెండింగ్ పనులను పూర్తిచేసేందుకు కృషిచేస్తున్నట్లు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. శుక్రవారం కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుతో కలిసి ఎమ్మెల్యే డివిజన్ పరిధి ఏడో ఫేజ్‌లోని ధోబీఘాట్‌ను పరిశీలించారు. భారాస హయాంలో అన్ని ప్రాంతాల్లో ధోబీఘాట్లను అభివృద్ధి చేయడంతో పాటు స్థానికంగా ఇండోర్ స్టేడియాలు, ఉద్యానవనాలు, పైవంతెనలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. భారాస డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, డీఈ శ్రీదేవి, ఏఈ సాయిప్రసాద్ తదితరులు ఉన్నారు.

'ప్రజా సంక్షేమం పట్టని ప్రభుత్వం'

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గాలికొదిలేసిందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆరోపించారు. శుక్రవారం శేషాద్రినగర్‌లో జరిగిన కేపీహెచ్‌బీకాలనీ డివిజన్ భారాస సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. పది నెలల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. పార్టీ నేతలు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను తెలుసుకోవాలన్నారు. కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, భారాస నేతలు రాజేష్, సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి: శ్మశానవాటిక స్థలాన్ని ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే కృష్ణారావు హెచ్చరించారు. కూకట్‌పల్లి డివిజన్ ప్రశాంత్‌నగర్‌లోని శ్మశానవాటిక స్థలాన్ని ఇటీవల కొందరు ఆక్రమించేందుకు ప్రయత్నించగా శుక్రవారం ఆయన పరిశీలించారు. 500గజాల స్థలం పరిరక్షణకు వెంటనే చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, సర్కిల్ అధికారులను ఆదేశించారు. తప్పుడు సర్వే నంబర్లు వేసి ఆక్రమణకు ప్రయత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. భారాస నేత బొట్టు విష్ణు, శ్మశానవాటిక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు ధ్వంసం.. ఆపై మురుగు ప్రవాహం


వడ్డేపల్లి ఎన్‌క్లేవ్ - బాలకృష్ణానగర్ మధ్య గుంతల మార్గం

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: అసలే అక్కడ రోడ్డు ధ్వంసమైంది. ఆపై మురుగు లీకేజీతో రోడ్డును ముంచెత్తుతోంది. దీనికి తోడు.. సమీపంలో ఇటీవల ఓ వ్యక్తి బోరు వేయడంతో దాని నుంచి వచ్చిన నీరు.. బురద రోడ్డుపైకి చేరాయి. వెరసి.. అటుగా రాకపోకలు నరకప్రాయంగా మారాయి. ఇంత జరుగుతున్నా.. దీనిపై స్థానికులు ఫిర్యాదు చేసినా.. అధికారులు పట్టించుకోకపోవడం ఆందోళన కలిగిస్తోంది. కూకట్‌పల్లి సర్కిల్ వడ్డేపల్లి ఎన్‌క్లేవ్ నుంచి బాలకృష్ణానగర్‌కు వచ్చే రోడ్డు జంక్షన్‌లో ఈ దుస్థితి నెలకొంది. ఇప్పటికే ఈ రోడ్డు ధ్వంసమై గుంతలు తేలింది. అడుగడుగునా గుంతలతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. దీనికి తాజాగా వేసిన బోరు నీరు, మురుగు, వర్షపు నీరు తోడై రాకపోకలు సమస్యాత్మకంగా మారాయి.

రామారావునగర్ ఆలయంలో అన్నదానం


అన్నదానం చేస్తున్న కమిటీ సభ్యులు

అల్లాపూర్, న్యూస్‌టుడే: అల్లాపూర్ డివిజన్ పరిధి రామారావునగర్‌లోని శ్రీవినాయక శివపార్వతుల ప్రసన్నాంజనేయస్వామి నాగదేవత ఆలయంలో శుక్రవారం అమ్మవారి చీరలు, గాజులు వేలం పాట నిర్వహించారు. అనంతరం అమ్మవారి వడి బియ్యంతో ఆలయంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు సేవలందించారు.

మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రంజిత్‌కుమార్



కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జేఎన్‌టీయూహెచ్ ఐకాస రాష్ట్ర అధ్యక్షుడు మంద రంజిత్‌కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు.

రహదారులు ఛిద్రం.. వెతల ప్రయాణం

కేపీహెచ్‌బీకాలనీ, న్యూస్‌టుడే

బాలాజీ నగర్ డివిజన్‌లో ఇదీ పరిస్థితి

బాలాజీనగర్ డివిజన్ పరిధి కేపీహెచ్‌బీలో పలు రహదారులు అధ్వానంగా మారడంతో వాహనదారుల వెతలు ఇప్పట్లో తీరేలా లేవు. చిన్నగా ఏర్పడిన గుంతలను ఆదిలోనే బాగుచేయకపోవడంతో అవే పెద్దవిగా తయారై ప్రమాదకరంగా మారుతున్నాయి. కాలనీల మధ్య, మలుపుల్లో రయ్‌మని వెళ్లే వాహనదారుల నడుంలు విరిగేలా రహదారులు ఎగుడుదిగుడుగా మారాయి. 'మాన్‌సూన్ బృందాలన్నారు.. వర్షాల తగ్గుముఖం పట్టగానే పూర్తి స్థాయిలో రహదారులను బాగు చేయిస్తా'మని అధికారులు చెప్పన మాటలు నీటిమాటలుగానే మిగిలిపోయాయి. ఒక్కో కాలనీలో ఏళ్లుగా రహదారులు అభివృద్ధికి నోచుకోవడం లేదు. ఈ పరిస్థితిపై కాలనీలవాసుల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది.


కేపీహెచ్‌బీ నాలుగో రోడ్డు రెమెడీ ఆసుపత్రి మలుపు వద్ద గుంతలమయం

ఆ మార్గంలో కష్టమే..

బ్రాండ్ ఫ్యాక్టరీ నుంచి టెంపుల్ బస్టాప్, నాలుగో రోడ్డు మీదుగా జాతీయ రహదారిలోకి ప్రవేశించే వాహనదారులకు సాఫీగా ప్రయాణించే వీల్లేకుండా పోయింది. కనకదుర్గ ఆలయం ముందు రహదారిలో ప్రయాణించాలంటేనే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒక చోటే 10 గుంతలు ప్రమాదకరంగా ఉన్నాయి. వాటిలో నీరు నిలిచి రహదారి చిత్తడిగా మారుతోంది. వాహనాలు నెమ్మదించడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. టెంపుల్ బస్టాప్ ప్రాంగణం గుంతలమయమైంది. ప్రైవేటు కార్యక్రమాలకు రహదారి తవ్వుతున్నా అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. బస్టాప్ ప్రాంగణం దాటాక రహదారి ప్యాచులే కనిపిస్తున్నాయి. నామమాత్రపు మరమ్మతులతో రెమెడీ ఆసుపత్రి మలుపు దాదాపు రెండేళ్లుగా అధ్వానంగా మారింది. తాజాగా జాతీయ రహదారి ప్రవేశం మలుపులో వేసిన ప్యాచులూ సరిగా లేవు. ఎత్తుపల్లంగా మారడంతో వాహనదారులకు తిప్పలు తప్పడం లేదు.

ఇంకా ఎక్కడంటే..?

◆ ధనలక్ష్మి సెంటర్ నుంచి మూడో రోడ్డుకి వచ్చే మార్గంలో రహదారి ఎగుడు దిగుడుగానే ఉంది. ఎత్తు ప్రదేశం కావడంతో వాహనదారులకు ఇబ్బందిగా ఉంది. ◆ రెండో రోడ్డు వీరాంజనేయస్వామి ఆలయం మార్గంలో రహదారి గుంతలమయమైంది. రహదారి తవ్వి పునరుద్ధరించలేదు. ◆ టెంపుల్ బస్టాప్ నుంచి హౌసింగ్‌బోర్డు ఫంక్షన్ హాల్ మార్గం రహదారి వరద ప్రవాహానికి కోసుకుపోయింది. ◆ రమ్య మైదానం నుంచి కనకదుర్గ ఆలయం మార్గంలో దాదాపు సీసీతో అభివృద్ధి చేసిన రహదారిని ఆలయం పక్కన కొంత మేర అభివృద్ధి చేయాల్సి ఉంది. ◆ ఎమ్మార్వో కార్యాలయం మార్గంలో అపోలో ఫార్మసీ వద్ద గతంలో పునరుద్ధరించిన రహదారిలో గుంతలు పడి పెద్దవయ్యాయి. రద్దీ మార్గం కావడంతో వాహనాలు నెమ్మదిస్తున్నాయి.


టెంపుల్ బస్టాప్ మార్గంలో కనకదుర్గ ఆలయం ముందు ప్రమాదకరంగా..

బాగు చేయిస్తాం: శ్రీనివాస్, ఏఈ

ప్రధాన, అంతర్గత రహదారుల్లో వాహనదారులు సాఫీగా ప్రయాణం చేసేలా మరమ్మతులు చేపడుతాము. ప్యాచులు వేసిన చోట గుంతలను గుర్తించి వాటిని కూడా చదునుచేస్తాం.

ప్రాంగణ నియామకాల్లో ఎంపిక


ఎంపికైనవారితో ప్లేస్‌మెంట్ అధికారి విష్ణువర్ధన్

కూకట్‌పల్లి: ప్రాంగణ నియామకాల్లో జేఎన్‌టీయూహెచ్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారు. అశోక్ లైలాండ్ కంపెనీకి ఈఈఈ, మెకానికల్, ఈసీఈ గ్రూపుల నుంచి మొత్తం 167మంది దరఖాస్తు చేసుకోగా ఇందులో మెకానికల్ విద్యార్థులు నందిని, వర్షిత, అభినవ్, అనూష, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్(ఈఈఈ)కు చెందిన వెంకటసాయి ప్రదీప్‌ను రూ.7.50లక్షల ప్యాకేజీతో ఎంపిక చేశారు. డిష్ నెట్‌వర్క్స్ కంపెనీకి సీఎస్ఈ విద్యార్థులు 39మంది దరఖాస్తు చేసుకోగా శ్రీనిధి, అమితారెడ్డి, ప్రవీణ, మహతి.. రూ.8.60లక్షల ప్యాకేజీతో ఎంపికయ్యారు. వీరిని కళాశాల ప్లేస్‌మెంట్ అధికారి విష్ణువర్ధన్ అభినందించారు.

ప్రశాంతంగా గ్రూప్-I పరీక్షలు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: కూకట్‌పల్లిలో గ్రూప్-1 పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. ఐదోరోజు శుక్రవారం రెండు కేంద్రాల్లో మొత్తం 598 మంది పరీక్ష రాయాల్సి ఉండగా.. 360మంది హాజరయ్యారు. 238 మంది గైర్హాజరయ్యారు. కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దివ్యాంగుల కోసం ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రంలో 118మందిలో 92 మంది పరీక్ష రాయగా.. అవినాష్ కామర్స్ కళాశాలలోని కేంద్రంలో 480మందికిగాను 268మంది పరీక్ష రాశారు. జేఎన్‌టీయూహెచ్‌లో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్‌రూమ్ నుంచి పరీక్షకు ముందు ప్రశ్నాపత్రాలను పోలీసు బందోబస్తు మధ్య కేంద్రాలకు పంపారు.

మలేషియా యూనివర్సిటీతో గోకరాజు కళాశాల ఒప్పందం


ఒప్పంద పత్రాలను ప్రదర్శిస్తున్న కళాశాల, వర్సిటీ ప్రతినిధులు

నిజాంపేట, న్యూస్‌టుడే: మలేషియాలోని కర్టిన్ యూనివర్సిటీతో బాచుపల్లిలోని గోకరాజు రంగరాజు ఇంజినీరింగ్ కళాశాల అవగాహన ఒప్పందం చేసుకుంది. ఈ మేరకు జరిగిన కార్యక్రమంలో ఇరు సంస్థల ప్రతినిధులు పాల్గొన్ని ఆయా పత్రాలపై పరస్పరం సంతకాలు చేశారు. పరిశోధనా అంశాలతో పాటు గ్లోబల్ అకాడమీ సంబంధాలను మెరుగు పరుచుకోడానికి ఈ ఒప్పందం దోహదపడుతుందని ప్రతినిధులు పేర్కొన్నారు. తద్వారా విద్యార్థులకు ఉన్నతమైన విద్యాప్రమాణాలను అందించేందుకు వీలు కలుగుతుందని తెలిపారు. కళాశాల సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి కేవీఎస్ రాజు, ఆర్‌అండ్‌డీ డీన్ ప్రొ.స్వదేశ్‌కుమార్ సింగ్, కర్టిన్ వర్సిటీ ప్రతినిధి ప్రొ.లిమ్ చై ఇంగ్, మూల మోహన్‌రెడ్డి, సుజన్ దేబ్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

చాగంటి ప్రవచనం



శ్రీనగర్‌కాలనీలోని సత్యసాయి నిగమాగమంలో 'నాద రామాయణం' పేరిట ఆధ్యాత్మిక కార్యక్రమం శుక్రవారం ప్రారంభమైంది. ధర్మ వర్ధిని ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో తొలిరోజు డా.చాగంటి కోటేశ్వరరావు ప్రవచనం నిర్వహించారు.

–న్యూస్‌టుడే, యూసుఫ్‌గూడ

సర్వీసు రోడ్డులో చెట్ల నరికివేత

అల్లాపూర్: పర్యావరణ పరిరక్షణలో భాగంగా చెట్లను కాపాడేందుకు అటవీ శాఖ వాల్టా చట్టాన్ని కఠినతరం చేస్తున్న తరుణంలో.. అవి మాకేమీ వర్తించవు అన్న రీతిలో.. బ్యాంకుకాలనీ వంతెన కింద ఓ హోటల్ యజమాని సర్వీస్ రోడ్డులో చెట్లను శుక్రవారం నరికివేయించాడు. అల్లాపూర్ డివిజన్ పరిధి బ్యాంకుకాలనీ నుంచి ఖైతలాపూర్‌కు వెళ్లే వంతెన కింద ఓ హోటల్ నిర్వహిస్తున్నారు. చెట్టు కొమ్మలు అడ్డంగా ఉండటంతో తన హోటల్ బోర్డు వినియోగదారులకు కనిపించడం లేదని, రోడ్డుపక్కన ఉన్న సుమారు 15 చెట్లను ఇష్టారాజ్యంగా నరికివేయించాడు. ఈ విషయం యూబీడీ డైరెక్టర్ పద్మనాభం దృష్టికి తీసుకెళ్లగా.. అటవీశాఖ రేంజ్ అధికారికి తెలిపామని, బాధ్యులపై చర్యలు తీసుకొని కేసు నమోదుచేస్తామని తెలిపారు.

రోడ్డుపై నీరు తొలగించాలని డిమాండ్


నిరసన తెలుపుతున్న సీపీఎం నేతలు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: కూకట్‌పల్లి డివిజన్ బాలకృష్ణానగర్‌లో రోడ్డుపై నిలిచిన నీరు తొలగించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం నేతలు శుక్రవారం మడుగు వద్ద నిరసన తెలిపారు. నిత్యం రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఎం కూకట్‌పల్లి శాఖ కార్యదర్శి ధర్మారావు, సభ్యులు తిరుపతి, లక్ష్మీనారాయణ, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

ఠాణా ఎదుట విద్యార్థుల నిరసన


ఠాణా ఎదుట బైఠాయించిన విద్యార్థులు

మూసాపేట, న్యూస్‌టుడే: కళాశాల నుంచి తమకు రావాల్సిన విద్యా ధ్రువపత్రాలు ఇప్పించాలని డిమాండ్ చేస్తూ పారా మెడికల్ కళాశాలకు చెందిన విద్యార్థులు మరోమారు ఆందోళనకు దిగారు. కూకట్‌పల్లి భాగ్యనగర్‌కాలనీ సప్తగిరి కాంప్లెక్స్‌లోని అమ్రితా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ మెడికల్ సైన్సెస్(ఏఐఎంఎంఎస్)లో చదువు పూర్తి చేసిన విద్యార్థులు.. కళాశాల నిర్వాహకులపై ఈ నెల 21న ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. అదే రోజు పోలీస్ స్టేషన్ ఎదుట నిరసనకు దిగారు. కళాశాల నిర్వాహకులు ఇచ్చిన గడువు మేరకు.. శుక్రవారం వచ్చినా తమకు సర్టిఫికెట్లు ఇవ్వలేదని పలువురు విద్యార్థులు ఆరోపించారు. దీంతో వారంతా మూకుమ్మడిగా ఠాణా వద్దకు వచ్చి మరోమారు నిరసనకు దిగారు. న్యాయం చేయాలని పోలీసులను కోరారు. జరిగిన ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని వారు సమాధానమిచ్చారు. దీంతో విద్యార్థులు నిరసన విరమించి వెళ్లిపోయారు.

ఆటోల ఇష్టారాజ్యం.. పాదచారుల కష్టం




నిత్యం వేలాది మంది రాకపోకలు సాగించే ప్రాంతం బాలానగర్. ఎక్కువ మంది కార్మికులు, ఉద్యోగులు, ఇతరులు జీడిమెట్ల, కూకట్‌పల్లి, సికింద్రాబాద్ వైపు రాకపోకలు సాగిస్తుంటారు. రద్దీ మార్గం కావడంతో పాదచారులు రోడ్డు దాటేందుకు వీలుగా పెడెస్ట్రియన్ క్రాసింగ్ ఏర్పాటుచేశారు. ఈ గీతలున్న ప్రాంతంలో ఆటోలవారు ఇష్టారాజ్యంగా ఆగి ఉంటున్నారు. దీంతో పాదచారులు ప్రమాదకర పరిస్థితుల్లో వాహనాల మధ్య రోడ్డు దాటాల్సివస్తోంది. ట్రాఫిక్‌కు సైతం ఆటంకం తప్పడం లేదు. ఈ ప్రాంతంలో పాదచారులు వంతెన ఏర్పాటుచేయాలని వారు కోరుతున్నారు.

సప్దార్‌నగర్‌లో గ్యార్వీ షరీఫ్


కార్యక్రమంలో కాంగ్రెస్ నేత బండి రమేష్ తదితరులు

అల్లాపూర్, న్యూస్‌టుడే: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జమీర్ ఆధ్వర్యంలో అల్లాపూర్ డివిజన్ సప్దార్‌నగర్‌లో నిర్వహించిన గ్యార్వీ షరీఫ్ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జి బండి రమేష్ పాల్గొన్నారు. ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం ఏర్పాటుచేసిన అన్నదానంలో భోజనాలు వడ్డించారు. పార్టీ నాయకులు, ముస్లిం పెద్దలు తూము వేణు, మొయిజుద్దీన్, విఠల్‌రెడ్డి, మస్తాన్‌రెడ్డి, కనకయ్య, సయ్యద్ ఐజాజ్, నజీర్, ఇర్ఫాన్, శివ చౌదరి, సంతోష్ పాల్గొన్నారు.

PASSPORT LOST

I, Devi Reddy Sunanda Reddy W/o: D.Venkataramana Reddy R/o: H.No: MIG-576, Flat No: 301, Anand Nilayam, KPHB, Medchal Malkajgiri Dist, Hyd-72, TS, have lost my Passport No: L1267154, if we go to GHMC Park from our House, we can't see it, if any found pls.

Call: 9392795191

SAME NAME

I, Ramalaxmi Bulusu W/o. Bhanu Teja Bulusu. Flat No.2208, KPHB, Hyd. My Name is mentioned in my Aadhar & New Pan Card but my Name is mentioned as Laxmi Teja Bulusu in my old Pan Card. That Ramalaxmi Bulusu & Laxmi Teja Bulusu are one and the same names belonging to one person i.e. my self and my Father Name is D.Visweswara Rao as per records and it appeared in old Pan Card as D.Visweswara Seshagiri Rao.

(c) eenadu

నిథమ్‌లో ముగిసిన శిక్షణ శిబిరం

గచ్చిబౌలి: గచ్చిబౌలిలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం, హాస్పిటాలిటీ (నిథమ్)లో నిర్వహిస్తున్న ఇందిరామహిళా శక్తి క్యాంటీన్ మేనేజ్‌మెంట్ శిక్షణ శిబిరం శుక్రవారం ముగిసింది. గ్రామీణ ప్రాంత మహిళలు స్వయంగా అల్పాహార కేంద్రాలు నిర్వహించేలా వంటకాల తయారీ, పరిశుభ్రత చర్యలు, ఫుడ్ ప్రజెంటేషన్, బిల్లింగ్ వంటి అంశాల్లో శిక్షణ ఇచ్చారు. సెర్ప్ సౌజన్యంతో చేపట్టిన కార్యక్రమంలో శిక్షణ పూర్తిచేసిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు. సెర్ప్ డైరెక్టర్ నాగరాజారావు, నిథమ్ ఇంఛార్జి ప్రిన్సిపల్ ఎంకే గణేశ్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక

మియాపూర్: విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని శనివారం చందానగర్ సబ్ డివిజన్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు గచ్చిబౌలి విద్యుత్‌శాఖ డీఈ యాదగిరి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30-1:30 వరకు కార్యక్రమం కొనసాగుతుందని పేర్కొన్నారు. విద్యుత్ సమస్యలు, బిల్లులు హెచ్చు తగ్గులు తదితరాలపై ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.

శేరిలింగంపల్లి

•శేరిలింగంపల్లి • పటాన్‌చెరు

నయన మనోహరం.. కూచిపూడి నృత్యాభినయం



మాదాపూర్, న్యూస్‌టుడే: శిల్పారామంలో శుక్రవారం కళాకారుల కూచిపూడి నృత్యప్రదర్శన ఆకట్టుకుంది. వినసొంపైన కీర్తనలకు అనుగుణంగా చక్కటి నృత్యాభినయంతో ప్రదర్శించిన నృత్యాంశాలు నయనమనోహరంగా సాగాయి. నాట్యగురువు లక్ష్మిఅనంతకృష్ణ శిష్యబృందం లయాత్మకంగా ప్రదర్శించిన గణేశాస్తుతి, జతిస్వరం, తిల్లాన, శివస్తుతి తదితర అంశాలు కళాప్రియులను విశేషంగా అలరించాయి.

ప్రతిభ కలిగిన క్రీడాకారులకు అన్యాయం

పటాన్‌చెరు అర్బన్: ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికచేసే క్రికెట్ క్రీడాకారుల జట్టులో అక్రమాలు జరిగాయని, పారదర్శకతతో ఎంపిక జరిగేలా చూడాలని మైత్రీ క్రికెట్ క్లబ్ అధ్యక్షులు హనుమంతరెడ్డి, సభ్యులు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. క్రికెట్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి రాజేందర్‌రెడ్డి 25 ఏళ్లుగా ఏకఛత్రాధిపత్యం వహిస్తూ నిజమైన ప్రతిభ కలిగిన క్రీడాకారులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. నిజమైన క్రీడాకారులకు అన్యాయం చేస్తున్నారని తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జగన్‌మోహన్‌రావుతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరినట్లు చెప్పారు.

చౌరస్తా విస్తరణ లేక.. అవస్థ

గుల్‌మొహర్ పార్కు కాలనీ కూడలిలో తీవ్రంగా ట్రాఫిక్ సమస్య

శేరిలింగంపల్లి, న్యూస్‌టుడే: శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని గుల్ మొహర్ పార్క్ కాలనీ దగ్గర ఉన్న చౌరస్తా విస్తరణకు నోచుకోక రోజురోజుకు ట్రాఫిక్ కష్టాలు తీవ్రంగా మారుతున్నాయి. ఉదయం, సాయంత్రం రద్దీ సమయాల్లో పరిస్థితి దయనీయంగా మారుతుంది. వాహనాలు వేగంగా సాగే పరిస్థితి లేక లింగంపల్లి-గచ్చిబౌలి రహదారి, నల్లగండ్ల ఫ్లైఓవర్ వైపు, లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వరకు వాహనదారులు ట్రాఫిక్‌లో చిక్కుకోవాల్సి వస్తుంది.

● స్థానికంగా చందానగర్, హుడా కాలనీ, లింగంపల్లి, తారానగర్, నల్లగండ్ల తదితర ప్రాంతాలతోపాటు చుట్టుపక్కల అనేక ప్రాంతాలకు చెందిన ఐటీ నిపుణులు ఇటుగా ప్రయాణం సాగిస్తున్నారు.

● లింగంపల్లి రైల్వే స్టేషన్ ప్రయాణికుల ఒత్తిడి ఈ చౌరస్తాపై పడుతుంది. దీంతో ఇక్కడ రోజులో పలుమార్లు ట్రాఫిక్ చక్రబంధంగా తయారవుతుంది. లింగంపల్లి-గచ్చిబౌలి రహదారి రాత్రివేళ ఉద్యోగులు ఇంటికి చేరుకునే సమయంలో దాదాపు కిలోమీటర్ మేర ట్రాఫిక్ ఏర్పడుతుంది.

దృష్టి సారించిన అధికారులు..

లింగంపల్లి, నల్లగండ్ల ప్రాంతంలో బహుళ అంతస్తుల భవనాలు భారీగా మారడంతో కొద్దికాలంలోనే గుల్‌మొహర్ పార్కు కాలనీ చౌరస్తాపై తీవ్ర ఒత్తిడి పడుతుంది. ఈ క్రమంలో చౌరస్తా విస్తరణ అనివార్యంగా భావించిన అధికారులు అడుగులు ముందుకు వేశారు. విస్తరణకు తీసుకోవాల్సిన చర్యలు, తొలగించాల్సిన విద్యుత్ స్తంభాలు తదితరాలపై నివేదికలు తయారుచేశారు. ఈ ప్రక్రియలు ఎక్కడకక్కడ నిలిచిపోయాయి.

● శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి ఇక్కడ నెలకొన్న తీవ్ర ట్రాఫిక్ పరిస్థితిని గ్రహించి చౌరస్తా అభివృద్ధి చేసి తీరాలని నిర్ణయించారు.



గుల్ మొహర్ పార్క్ కాలనీ చౌరస్తా దగ్గర కిక్కిరిసిన వాహనాలు

ఈ మేరకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ క్రమంలో చౌరస్తా విస్తరణ జరుగుతుందన్న ఆశలు రేకెత్తాయి. త్వరలో విస్తరణకు సంబంధించి క్రియలు ఆరంభం అవుతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

వీలైనంత త్వరగా పనులు చేపడతాం:



– ఉపేందర్ రెడ్డి, జోనల్ కమిషనర్, శేరిలింగంపల్లి

లింకు రోడ్లు, విస్తరించాల్సిన రోడ్లు, చౌరస్తాల అభివృద్ధి ప్రక్రియలో ఈ చౌరస్తా ప్రధాన అంశంగా నిర్ణయించాం. ఇప్పటికే దీనిపై చర్చించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలిచ్చాం. వీలైనంత త్వరగా పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటాం.

విస్తరణతో లక్షలాది మందికి ప్రయోజనం

ఈ చౌరస్తా విస్తరణతో లక్షలాదిమంది ప్రజానీకానికి ప్రయోజనం కలగనుంది. ప్రధాన రహదారులపై నిలిచిపోతున్న వాహనాలతో బయటికి రాలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చౌరస్తా విస్తరించి వాహనాలు వేగంగా సాగిపోయేలా చేస్తే గుల్‌మొహర్ కాలనీ పార్క్, ఆదర్శనగర్, గోపీనగర్, నెహ్రూనగర్, బాపునగర్, డోయన్స్ కాలనీ, సుదర్శన్‌నగర్ తదితర ప్రాంతవాసులకు ఊరట లభించనుంది.

వ్యాపారాలకు ఇబ్బంది లేకుండా రోడ్డు నిర్మాణం



వ్యాపారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

పటాన్‌చెరు అర్బన్, పటాన్‌చెరు, న్యూస్‌టుడే: వ్యాపారులకు, వారి దుకాణ సముదాయాలకు ఇబ్బంది లేకుండా సీసీరహదారి నిర్మాణం చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు ఠాణా నుంచి శాంతినికేతన్ పాఠశాల వరకూ రూ.2 కోట్లతో నిర్మిస్తున్న సీసీ రహదారి పనులను పరిశీలించారు. నూతన రహదారి నిర్మాణంతో తమ దుకాణాల్లోకి వర్షపునీరు వచ్చే అవకాశం ఉందని వ్యాపారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం ఉన్న రహదారిని కొద్దిమేర తొలగించి నిర్మాణం చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ● కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు ప్రాధాన్యమిస్తున్నట్లు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి తెలిపారు. పటాన్‌చెరులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయంలో, తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధి ముత్తంగి గ్రామంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు.

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



గాంధీకి వినతిపత్రం ఇస్తున్న గోకుల్‌ప్లాట్స్ కాలనీవాసులు

వివేకానందనగర్‌కాలనీ, న్యూస్‌టుడే: మాదాపూర్ డివిజన్ గోకుల్ ప్లాట్స్‌లో సమస్యలను పరిష్కరించాలని కాలనీవాసులు ఎమ్మెల్యే గాంధీని కోరారు. శుక్రవారం వివేకానందనగర్‌కాలనీలోని కార్యాలయంలో ఆయన్ని కలిసి వినతిపత్రం సమర్పించారు. సీసీరోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాల సమస్యలు పరిష్కరించాలని కోరారు. శ్రీనివాస్‌యాదవ్, శ్రీనివాస్, సాంబయ్య, సంజీవరెడ్డి, ప్రకాష్‌రెడ్డి తదితరులు ఉన్నారు. ● వివేకానందనగర్‌కాలనీ ప్రధాన రహదారిలో కేంద్రీకృత డివైడర్, గ్రిల్స్ పనులను ఎమ్మెల్యే గాంధీ పర్యవేక్షించారు. మరో కార్యక్రమంలో కార్పొరేటర్ రోజాదేవి పనులు పరిశీలించారు.

షేర్‌మార్కెట్‌లో పెట్టుబడి పేరుతో వంచన

రాయదుర్గం, న్యూస్‌టుడే: షేర్ మార్కెట్‌లో పెట్టుబడి పేరుతో ఓ బాధితుడి నుంచి రూ.1.5 కోట్లు వసూలు చేసి వంచించిన ముగ్గురు నిందితులను సైబరాబాద్ సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. సైబర్ క్రైం ఇన్‌స్పెక్టర్ పి.శ్రీనివాసరావు కథనం ప్రకారం.. బెంగళూరుకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ రామేశ్వర బెహ్రా అలియాస్ ఆర్‌కే భట్, షేక్ జైనబ్ అలియాస్ నిహారిక, ఆమె భర్త అక్బర్‌ఖాన్ కలిసి ఒక ముఠాగా ఏర్పడ్డారు. రామేశ్వర బెహ్రా 2018లో ఎక్స్-టీ స్క్వేర్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సంస్థ స్థాపించాడు. ఆ సంస్థ ముసుగులో జైనబ్ అమాయకులకు ఫోన్లు చేసి తమ సంస్థ ద్వారా షేర్‌మార్కెట్‌లో పెట్టుబడి పెడితే అధిక లాభాలు ఆర్జించవచ్చని నమ్మించేది. నగరానికి చెందిన ఓ బాధితుడి నుంచి 2019 నుంచి 2021 వరకు రూ.1.5కోట్ల వరకు పెట్టుబడి పేరుతో సేకరించారు. అవి ఎంతకీ తిరిగి చెల్లించకపోవడంతో బాధితుడు సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేయగా ముగ్గురినీ అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వారి నుంచి 3 స్మార్ట్ ఫోన్లు, సిమ్ కార్డులు స్వాధీనం చేసుకున్నారు.

సైబర్ మోసగాళ్ల వద్ద శిక్షణ పొంది..

ఇదే తరహా కేసులో మరో నిందితుడిని సైబరాబాద్ సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. ఇన్‌స్పెక్టర్ కె.శంకర్‌రెడ్డి వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా మరిపెడకు చెందిన కారంపూడి రాజేశ్(35) వేవ్‌టెక్ ఇన్ఫో సొల్యూషన్ పేరుతో ఓ సంస్థ స్థాపించాడు. నగరానికి చెందిన ఓ బాధితుడికి ఫోన్ చేసి ఓ ప్రముఖ బ్యాంకు ప్రతినిధినంటూ పరిచయం చేసుకున్నాడు. తమ బ్యాంకు ట్రేడింగ్ యాప్ ద్వారా ఐపీఓ (ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్)లో పెట్టుబడి పెట్టి అధిక లాభాలు పొందవచ్చని చెప్పాడు. అది నమ్మి బాధితుడు నకిలీ యాప్ డౌన్‌లోడ్ చేసుకున్నాడు. రాజేశ్ సూచించిన ఖాతాల్లో బాధితుడు రూ.19.90లక్షలు ఆన్‌లైన్‌లో పంపాడు. తర్వాత నిందితుడు అందుబాటులోకి రాలేదు. మోసపోయినట్లు గ్రహించిన బాధితుడు ఫిర్యాదు చేశాడు. వేవ్ టెక్ ఇన్ఫో సొల్యూషన్స్ సంస్థ పేరిట ఉన్న అకౌంట్‌లోకి కొంత డబ్బు చేరినట్లు తెలుసుకున్న పోలీసులు దాని ఆధారంగా నిందితుడిని అరెస్టు చేశారు. అతడు సైబర్ నేరగాళ్ల వద్ద మోసాలపై శిక్షణ పొందినట్లు విచారణలో తేలింది.

ఒకే రాష్ట్రం ఒకే పోలీసు విధానాన్ని అమలుచేయాలి

గచ్చిబౌలి, న్యూస్‌టుడే: కొండాపూర్‌లోని టీజీఎస్‌పీ 8వ పటాలం పోలీసు కుటుంబసభ్యులు శుక్రవారం రాత్రి ఆందోళనకు దిగారు. కొండాపూర్ చౌరస్తాలో మహిళలు తమ పిల్లలతో కలిసి బైఠాయించి రాస్తారోకో చేశారు. మహిళలు మాట్లాడుతూ.. తమ భర్తలను తరచూ ఎక్కడో ఓ చోట డ్యూటీ వేసి కుటుంబంతో గడపకుండా చేస్తున్నారని వాపోయారు. నెలల తరబడి డ్యూటీ వేస్తుండటంతో వారానికి ఒకసారి కూడా ఇంటికి రాలేని పరిస్థితి ఉందన్నారు. కొత్తగా తీసుకొచ్చిన లీవ్ మాన్యువల్‌తో నెలకు ఒక్కసారే ఇంటికొచ్చే అవకాశం ఉంటుందని, దీన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కుటుంబానికి దూరమై పోలీసులు మానసికంగా ఇబ్బందిపడుతున్నారన్నారు. సెక్రటేరియట్ ముట్టడికి వెళ్లిన వారిని అరెస్ట్ చేయడం సరికాదని, వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పటాలం కమాండెంట్ సన్నీ కొండాపూర్ చౌరస్తాకు చేరుకొని మహిళలతో మాట్లాడారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడంతో చౌరస్తాలో ఆందోళన విరమించారు.



మహిళలతో మాట్లాడుతున్న పటాలం కమాండెంట్ సన్నీ

గచ్చిబౌలి డీఐని సస్పెండ్ చేయాలంటూ డిమాండ్

ఆందోళన చేస్తున్న తమపై గచ్చిబౌలి డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ రాజేష్ దురుసుగా వ్యవహరించారని పలువురు మహిళలు ఆరోపించారు. బెదిరించడంతోపాటు మహిళల ఫొటోలు తీసిన ఇన్‌స్పెక్టర్ క్షమాపణ చెప్పాలంటూ వారు నినాదాలు చేస్తూ మళ్లీ పటాలం గేటు వద్ద నిరసనకు దిగారు. దీంతో ఇన్‌స్పెక్టర్ అక్కడికి చేరుకొని క్షమాపణ చెప్పడంతో వారు శాంతించారు.

పేదల ఇళ్ల కూల్చివేతలు అడ్డుకుంటాం: భాజపా



ధర్నాకు తరలివెళ్తున్న రవికుమార్ యాదవ్, భాజపా నాయకులు

మాదాపూర్: మూసీ నది పరీవాహక ప్రాంతంలో పేదల ఇళ్లను కూల్చివేస్తే అడ్డుకుంటామని భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.రవికుమార్‌యాదవ్ అన్నారు. మూసీ బాధితులకు భాజపా అండగా ఉంటుందని చెప్పారు. శుక్రవారం మూసీ బాధితులకు అండగా ధర్నాచౌక్ వద్ద నిర్వహించిన భాజపా మహాధర్నాకు శేరిలింగంపల్లి నుంచి ఆ పార్టీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. రవికుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయలేని స్థితిలో ఉందని, హైడ్రా పేరుతో డ్రామాలు చేస్తోందన్నారు.

సైబర్ మోసాలపై విద్యార్థులకు అవగాహన

మియాపూర్: సైబర్ మోసాలపై కళాశాల విద్యార్థులకు మియాపూర్ పోలీసులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మదీనగూడలోని శ్రీ చైతన్య ఐఏఎస్ క్యాంపస్‌లో సీఐ క్రాంతికుమార్ ఆదేశాల మేరకు ఎస్సై మాణిక్యం ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. మోసపూరిత లింక్‌లపై, పోలీసుల వేషంలో వీడియో కాల్ చేసి బెదిరింపులకు పాల్పడుతున్న విషయాలపై జాగ్రత్తలు వివరించారు. ఏదైనా మోసం జరిగినట్లు గుర్తిస్తే 1930కు ఫిర్యాదు చేయాలని సూచించారు. మియాపూర్ పోలీస్ సిబ్బంది సూర్యతేజ, శ్రీనివాసరావు, గోపాల్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్‌యూబీ సమస్యకు పరిష్కారం చూపాలి

శేరిలింగంపల్లి, న్యూస్‌టుడే: లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి కింద వరద నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ అన్నారు. వరద మళ్లింపు పనులు ప్రణాళికతో చేపట్టాలని డిమాండ్ చేశారు. స్థానిక కాలనీవాసుల నిర్ణయాలను పరిగణనలోకి తీసుకొని పనులు చేపట్టాలన్నారు.

క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలకు ప్రాధాన్యం

శేరిలింగంపల్లి, న్యూస్‌టుడే: రొమ్ము క్యాన్సర్‌ను ముందుగా గుర్తించడానికి స్క్రీనింగ్ టెస్టులు చేయించుకోవాలని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. కేర్ ఆసుపత్రి, రోటరీ ఇంటర్నేషనల్, అశ్విన్స్ క్యాన్సర్ కేర్ ఫౌండేషన్స్ ఆధ్వర్యంలో శుక్రవారం గచ్చిబౌలిలోని శాంతి సరోవర్‌లో 'ఉమెన్స్, బీ విక్టోరియస్' పేరిట నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ప్రభుత్వం స్క్రీనింగ్ టెస్ట్‌లకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ముందు జాగ్రత్తలతోనే క్యాన్సర్‌ను జయించగలుగుతామని చెప్పారు. క్యాన్సర్‌పై ప్రజానీకంలో మరింత అవగాహన కోసం అందరూ బాధ్యత తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్ గ్రూప్ ఛైర్మన్ కే హరిప్రసాద్, శాంతి సరోవర్ డైరెక్టర్ బీకే కుల్దీప్, రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ గవర్నర్ ఎలెక్ట్ డాక్టర్ రాంప్రసాద్, యాక్టర్, యాంకర్ గాయత్రీ భార్గవి తదితరులు పాల్గొన్నారు.



మంత్రి శ్రీధర్‌బాబుకు మొక్క బహూకరిస్తున్న డాక్టర్ రాంప్రసాద్

రక్తదానం ప్రాణదానంతో సమానం

పటాన్‌చెరు: రక్తదానం ప్రాణదానంతో సమానమని రుద్రారం గ్రామం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం డీఎస్ రావు అన్నారు. శుక్రవారం జాతీయ సేవా కార్యక్రమాల కింద ఎన్టీఆర్ ట్రస్ట్ సౌజన్యంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. రక్తదానంలో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. రెసిడెన్షియల్ డైరెక్టర్ డీవీవీఎస్సార్ వర్మ పాల్గొన్నారు.



WANTED BUILDINGS

A reputed educational institution requires a building to establish a school with a minimum space of 15,000 SFT in and around RC Puram, Beeramguda, Ameenpur, Sanga Reddy District.

Contact: 81252 54666

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT: AT: KUKATPALLY
O.S. No. 412 OF 2024

Between:
1. PRATEEK CAPOOR S/o. Late Narendranath Capoor, Aged about: 46 years, Occ: Pvt Employee, R/o. H.No. 179, Ground Floor, Ushodaya Enclave, Road No.1, BHEL HIG, Phase-II, Madinaguda, Miyapur, Serilingampally Mandal, Rangareddy District, Telangana State-500049.
2. ANKIT CAPOOR, S/o. Late Narendranath Capoor, Aged about: 42 years, Occ: Pvt Employee, R/o. Plot No. 949-B, Sri Ram Nagar, Kondapur, Rangareddy District, Telangana State-500084. ...Plaintiffs

AND

1. The Tahasildar, Serilingampally Mandal, Ranga Reddy District.
2. All concerned ...Defendants

NOTICE

To,
All Concerned

Whereas you are hereby informed that the above-named Plaintiffs filed the above O.S. against you for SUIT FOR DECLARATION TO DECLARE THE PLAINTIFFS AS THE LEGAL HEIRS OF LATE NARENDRANATH CAPOOR & LATE ARCHANA CAPOOR In the above suit, the matter is coming for your appearance. The matter stands posted to 11-11-2024 for your appearance and if you have any objections. You have to appear in person or through an Advocate on that day in the above court at 10.30 A.M. otherwise the matter will be decided in your absence, as per law.

(By order of the court)
SHAIK ZAKIR HUSSAIN & B. RAMESH, Advocates
Moosapet, Hyderabad-18
Ph: 09246536715

అక్రమ పార్కింగ్ స్థలాలపై 'నిఘా'

● విస్తృతంగా డ్రంకెన్ డ్రైవ్‌లు
● ట్రాఫిక్‌పై సమీక్షలో సైబరాబాద్ జాయింట్ సీపీ జోయల్‌డేవిస్

రాయదుర్గం, న్యూస్‌టుడే: అక్రమ పార్కింగ్ స్థలాలపై సీసీటీవీ కెమెరాలతో నిఘా వేయనున్నట్లు సైబరాబాద్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ పేర్కొన్నారు. వచ్చే నెలలో కొత్త సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. సైబరాబాద్ కమిషనరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం అదనపు డీసీపీలు వీరన్న, శివకుమార్, ఏసీపీలు నాగభూషణం, సత్యనారాయణ, బాలాజీ, కె.వెంకటయ్య, కె.వెంకట్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్లలతో ట్రాఫిక్ నియంత్రణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. కమిషనరేట్ పరిధిలోని ఐటీ కారిడార్లు, ఇతర రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలు, వ్యూహాలపై చర్చించారు. సమావేశంలో జాయింట్ సీపీ పలు సూచనలు చేశారు. ట్రాఫిక్ నియంత్రణ చర్యలనూ వివరించారు..



సమావేశంలో జాయింట్ సీపీ జోయల్ డేవిస్, ఇతర అధికారులు

● అక్రమ పార్కింగ్ స్థలాలతోపాటు కీలక కూడళ్లు, ట్రాఫిక్ రద్దీ ప్రాంతాలు, సమస్యాత్మక, ట్రాఫిక్ అధికంగా ఉండే ఇరుకు రహదారుల్లో నిఘానేత్రాలు ఏర్పాటుచేస్తారు.

● విస్తృతంగా డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి మద్యం మత్తులో వాహనాలు నడిపేవారిని కట్టడి చేస్తారు.

● అక్రమ పార్కింగ్ స్థలాలను గుర్తించి నో పార్కింగ్ సూచికల ఏర్పాటు

● ట్రాఫిక్ నియంత్రణపై రోజువారీగా విశ్లేషించి నివారణ చర్యలు

● లైసెన్స్ లేకుండా డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్, నిషేధ సమయంలో డీసీఎంలు, ఇతర వాహనాల ప్రవేశం, సెల్‌ఫోన్ డ్రైవింగ్‌పై కట్టుదిట్టమైన పర్యవేక్షణ

● అతివేగం, హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపేవారిపై, మైనర్ల డ్రైవింగ్‌లపై చర్యలు

● ట్రాఫిక్ నియమాలను అతిక్రమిస్తూ పదే పదే పట్టుబడేవారిపై జరిమానాలతోపాటు, వాహన రిజిస్ట్రేషన్‌ల రద్దుకు సిఫార్సు.

వాహనం ఢీకొని వాచ్‌మెన్ మృతి

శేరిలింగంపల్లి: గుర్తుతెలియని వాహనం ఢీకొని వాచ్‌మెన్ మృతి చెందాడు. చందానగర్ ఎస్సై సంధ్య వివరాల ప్రకారం.. తూర్పు గోదావరి జిల్లా పెద్దాపురం మండలం చెదలాడకు చెందిన మోటుకూరి వీరబాబు(36) భార్య సుబ్బలక్ష్మి, ఇద్దరు పిల్లలతో పదేళ్లక్రితం నగరానికి వచ్చాడు. వాచ్‌మెన్‌గా పని చేస్తూ దీప్తిశ్రీనగర్‌లో ఉంటున్నాడు. గురువారం పనిపై బయటికి వచ్చిన అతను తిరిగి ఇంటికి వెళ్లలేదు. అర్ధరాత్రి చందానగర్ పోలీసులు సుబ్బలక్ష్మికి ఫోన్ చేసి చందానగర్ వైపు నుంచి మియాపూర్ వెళ్లే గుర్తు తెలియని వాహనం గంగారం దగ్గర ఉన్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి వద్ద ఢీకొనడంతో వీరబాబు గాయపడ్డాడని తెలిపారు. గాంధీ ఆసుపత్రికి తరలించగా శుక్రవారం వేకువజామున ప్రాణాలు కోల్పోయాడు. కేసు నమోదు చేసుకున్నారు.

బాణసంచా నిల్వల స్వాధీనం

రామచంద్రాపురం రూరల్, న్యూస్‌టుడే: నిబంధనలకు విరుద్ధంగా నిల్వచేసిన బాణసంచా సామగ్రిని రామచంద్రాపురం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ నారాయణగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. రామచంద్రాపురం అశోక్‌నగర్‌కు చెందిన ఆదినారాయణ పోలీసుల అనుమతులు తీసుకోకుండా బాణసంచాను ఇంట్లోనే నిల్వ చేశారు. పోలీసులు శుక్రవారం దాడి చేసి క్రాకర్స్ స్వాధీనం చేసుకున్నారు. ఆదినారాయణపై కేసు నమోదు చేశారు.

ప్రజారక్షణలో పోలీసు వ్యవస్థ కీలకం



ఆయుధాల గురించి వివరిస్తున్న పోలీసు అధికారులు

రాయదుర్గం: ప్రజల రక్షణలో కీలకంగా నిలిచే పోలీసు వ్యవస్థపై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలని సైబరాబాద్ డీసీపీ (బాలికలు, మహిళల భద్రత విభాగం) సృజన కరణం అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారాన్ని పురస్కరించుకుని శుక్రవారం కమిషనరేట్ పరేడ్ మైదానంలో ఓపెన్‌హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కమిషనరేట్ పరిధిలోని పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు, ఎన్‌సీసీ కేడెట్లు 1200 మంది వరకు హాజరయ్యారు. వారికి ఠాణాల పనితీరు గురించి పోలీస్ అధికారులు వివరించారు. పోలీసుల ఆయుధాలు, బాంబు నిర్వీర్య పరికరాలు పనితీరు, పోలీస్ జాగిలాల పనితీరును చూపించారు. పోలీస్ బ్యాండ్, అశ్విక దళం విన్యాసాలూ ఆకట్టుకున్నాయి. సీఏఆర్‌హెడ్ క్వార్టర్స్ అదనపు డీసీపీ షమీర్, ఏసీపీలు ప్రసన్న కుమార్, సాయి, అరుణ్ కుమార్, ఇంద్రవదన్, ఇన్‌స్పెక్టర్లు సునిత, జేమ్స్ బాబు, ప్రతాప్ లింగం, ఆర్ఐలు హన్మిరెడ్డి, గణేష్, కృష్ణ, వీరలింగం పాల్గొన్నారు.

వైభవంగా సామూహిక కుంకుమార్చన

చందానగర్: చందానగర్ వేంకటేశ్వర దేవాలయంలో సామూహిక కుంకుమార్చన వైభవంగా జరిగింది. దేవాలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆలయంలో స్వామివారికి అష్టోత్తర శతకలశాభిషేకం చేశారు. అర్చకులు స్వర్ణ తాపడ నగలతో స్వామిని తొలిసారి అలంకరించారు. అనంతరం జరిగి సామూహిక లక్ష కుంకుమార్చనలో మహిళలు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. సింహ వాహనంపై స్వామివారి ఊరేగింపు సాగింది.




విజేత
Fresh Healthy Living
CELEBRATING 25 YEARS OF VIJETHA
దీపావళి శుభాకాంక్షలు
DIWALI LIGHTS & DIYAS & T- CANDLES AVAILABLE
KHEERA ₹24 Vijetha Price PER KG
COCONUT ₹32 Vijetha Price PER PC
CABBAGE ₹32 Vijetha Price PER KG
KADDU (BOTTLE GOURD) / BEET ROOT ₹39 Vijetha Price PER KG
BANANA RAW ₹45 Vijetha Price PER KG
KARELA GREEN / POTATO ₹49 Vijetha Price PER KG
ONION RED / TOMATO LOCAL ₹59 Vijetha Price PER KG
LEMON ₹109 Vijetha Price PER KG
KIRAN MELON ₹29 Vijetha Price PER KG
KIWI FRUIT REGULAR ₹35 Vijetha Price PER PC
BANANA FRUIT ₹42 Vijetha Price PER KG
ORANGE NAGPUR ₹49 Vijetha Price PER KG
PEAR BEAUTY GREEN ₹49 Vijetha Price PER PC
PAPAYA ₹55 Vijetha Price PER KG
KHARBUJA (MUSK MELON) ₹59 Vijetha Price PER KG
JAMAKAYA (GUAVA) ₹69 Vijetha Price PER KG
CUSTARD APPLE GOLDEN ₹99 Vijetha Price PER KG
APPLE SHIMLA ₹159 Vijetha Price PER KG
POMEGRANATE ₹199 Vijetha Price PER KG
APPLE ROYAL GALA ₹259 Vijetha Price PER KG
LAL SWEETS (ENTIRE RANGE) BUY 1 GET 1 FREE Vijetha Offer MRP ₹ 150 - 750
KARACHI SWEETS 200G (ENTIRE RANGE) BUY 1 GET 1 FREE Vijetha Offer MRP ₹ 80 - 150
JERSEY GHEE MYSORE PAK 200G / JERSEY DOODH PEDA 190G BUY 1 GET 1 FREE Vijetha Offer MRP ₹ 199/180
UNIBIC SWAADESI SWEETS 180G (ENTIRE RANGE) BUY 1 GET 1 FREE Vijetha Offer MRP ₹ 149 - 320
FERRERO ROCHER MOMENTS T8 / T12 / T24 / COLLECTION-T15 / T24 10% OFF ON MRP Vijetha Offer MRP ₹ 125-1199
HERITAGE 1KG TIN (GULAB JAMUN / RASGULLA) BUY 1 GET 1 FREE Vijetha Offer MRP ₹ 349
HERITAGE GHEE COW 1000ML POUCH ₹599 ONLY Vijetha Price MRP ₹ 685
VIJETHA WHOLE WHEAT ATTA 5KG BUY 1 GET 1 FREE Vijetha Offer MRP ₹ 420
DAAWAT SUPER BASMATI RICE 1KG ₹179 ONLY Vijetha Price MRP ₹ 232
ORIGINAL KIMIA DATES / ELEPHANT DATES KIMJO / ASRA KIMIA DATES 400G BOX BUY 1 GET 1 FREE Vijetha Offer MRP ₹ 310/320
MTR CHILLI POWDER 250G BUY 1 GET 1 FREE Vijetha Offer MRP ₹ 125
RAAGA SUNFLOWER OIL 1LTR POUCH ₹129 ONLY Vijetha Price MRP ₹ 145
AASHIRVAAD GULAB JAMUN MIX 175G ₹56 ONLY Vijetha Price MRP ₹ 145
AASHIRVAAD VERMICELLI NON ROASTED 850G ₹49 ONLY Vijetha Price MRP ₹ 75
SUNFEAST DARK FANTASY CHOCO FILLS 600G BUY 1 GET 1 FREE Vijetha Offer MRP ₹ 350
SNICKERS CHOCOLATE VEG 25G BUY 2 GET 1 FREE Vijetha Offer MRP ₹ 20
BINGO NO RULZ MASALA CURLZ 80G BUY 1 GET 1 FREE Vijetha Offer MRP ₹ 50
HERSHEY'S MILKSHAKE CHOCOLATE 180ML BUY 1 GET 1 FREE Vijetha Offer MRP ₹ 40
JERSEY FLAVOURED BADAM MILK 185ML PET BOTTLE BUY 1 GET 1 FREE Vijetha Offer MRP ₹ 40
BRUT 200MLDEO (ENTIRE RANGE) BUY 1 GET 1 FREE Vijetha Offer MRP ₹ 399
NIVEA BODY LOTION COCOA NOURISH 400ML / SOFT CREME LIGHT MOISTURIZER 300ML NOURISHING BODY MILK 600ML / BUY 1 GET 1 FREE Vijetha Offer MRP ₹ 399-625
ODONIL ROOM SPRAY 240ML (ENTIRE RANGE) BUY 1 GET 1 FREE Vijetha Offer MRP ₹ 169
OFFERS VALID ON 26th & 27th OCTOBER 2024 ONLY. VISIT OUR STORE FOR MANY MORE OFFERS
Download the App & get groceries delivered in 60 mins
SINCE 1999 In Customer Service
Vijetha Supermarkets Pvt. Ltd.
Telangana & Andhra Pradesh
vijethasupermarkets VijethaSuperMarketsPvtLtd
Scan to download app
*T&C Apply.

కుత్బుల్లాపూర్


మంత్రిని శాలువాతో సత్కరిస్తున్న గోపాల్‌రెడ్డి, చిత్రంలో కూన శ్రీశైలంగౌడ్ తదితరులు

సమస్యల పరిష్కారానికి కృషి

నిజాంపేట, న్యూస్‌టుడే: ప్రగతినగర్‌లోని ఎలీప్‌లో జరిగిన కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర మంత్రి డి.శ్రీధర్‌బాబును మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ ఆధ్వర్యంలో పలువురు నేతలు శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని సమస్యల గురించి వివరించి వాటి పరిష్కారానికి కృషి చేయాల్సిందిగా కోరారు. అనంతరం ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించారు. నేతలు కొలను గోపాల్‌రెడ్డి, చల్లా సుధీర్‌రెడ్డి, ఆవుల జగన్‌యాదవ్, కార్పొరేటర్లు సురేష్‌రెడ్డి, ఇంద్రజిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల అందజేత

దుండిగల్, న్యూస్‌టుడే: శంభీపూర్‌లో శుక్రవారం 35 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి రూ.13.14 లక్షల చెక్కులను నియోజకవర్గ భారాస నాయకుడు, కౌన్సిలర్ కృష్ణ అందజేశాడు. ఆపదలో ఉన్న నిరుపేదలకు సీఎంఆర్‌ఎఫ్ అండగా నిలుస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్పొరేటర్లు జగన్, సత్యనారాయణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారుడికి ఎమ్మెల్యే అభినందన

పేట్‌బషీరాబాద్, న్యూస్‌టుడే: కుత్బుల్లాపూర్‌కు చెందిన అథ్లెటిక్ క్రీడాకారుడు క్రాంతికుమార్ ఇటీవల జరిగిన రంగారెడ్డి జిల్లా బాడీ బిల్డింగ్ పోటీలో విజేతగా నిలిచాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ శుక్రవారం దండమూడి ఎన్‌క్లేవ్‌లోని నివాసంలో క్రాంతికుమార్‌ను అభినందించారు.

దట్టమైన పొగ.. ఊపిరి ఉక్కిరి బిక్కిరి

జీడిమెట్ల, న్యూస్‌టుడే: ఒక్కసారిగా దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. కళ్లలో మంటలు.. ఊపిరి సలపనివ్వని ఘాటైన వాసనలతో స్థానికులు, వాహనదారులు ఉక్కిరిబిక్కిరయ్యారు. జీడిమెట్ల పారిశ్రామిక వాడ విద్యుత్తు ఉపకేంద్రం వద్ద ఉన్న ఓ పరిశ్రమ నుంచి శుక్రవారం సాయంత్రం వచ్చిన విషవాయువులతో ఈ పరిస్థితి నెలకొంది. స్థానికులు గమనించి పరిశ్రమ నిర్వాహకులకు సమస్యను వివరించినా ఎవరూ పట్టించుకోలేదు. సంస్థను గుర్తించేందుకు ఎలాంటి బోర్డులను కూడా ఏర్పాటు చేయకుండా రసాయనాల దందా చేస్తున్నట్లు స్థానికులు వాపోతున్నారు. వాహనదారులు డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం అందించారు. ఈ పరిశ్రమపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పచ్చదనానికి పాతర

- గ్రీన్ బెల్టు స్థలంలో ఇసుక, ఇటుక వ్యాపారం
- లక్షలు వెచ్చించి నిర్మించిన కాలిబాట కనుమరుగు

జీడిమెట్ల, న్యూస్‌టుడే: చుట్టూ పరిశ్రమలు.. మధ్యలో రాష్ట్ర రహదారి. నిత్యం వేలాది వాహనాల రాకపోకలు. వాటి నుంచి వెదజల్లే కాలుష్యం వెరసి స్థానికుల్ని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఆ మార్గంలో స్వచ్ఛమైన గాలి అందాలనే లక్ష్యంతో చెట్లను నాటి గ్రీన్‌బెల్టు(పచ్చదనం అభివృద్ధి) రోడ్డుకు ఇరువైపుల స్థలాన్ని వదిలేశారు. ఇటీవల లక్షల రూపాయలు వెచ్చించి పాదబాట కూడా నిర్మించారు. అయినా ఓ అధికారి, ప్రజా ప్రతినిధుల అండతో కొంత మంది పాగా వేశారు. సర్వీసు రోడ్లను అడ్డాగా మార్చుకొని అక్రమంగా దందా చేస్తున్నారు. షాపూర్‌నగర్- సూరారం ప్రధాన రహదారిలోని టీజీఐఐసీ పరిశ్రమల స్థలంలో గత కొన్నేళ్లుగా అక్రమ దందా సాగుతోందని స్థానికులు గగ్గోలు పెడుతున్నారు.


సూరారం ప్రధాన రహదారిలో...

రాకపోకలకు ఇబ్బందులు..

జీడిమెట్ల ఆర్టీసీ బస్సు డిపో పక్క నుంచి ట్రాఫిక్ ఠాణా ఎదురు రహదారి వరకు సర్వీసు రోడ్డు ఉంది. కానీ ఈ మార్గంలో ఇసుక, ఇటుక, కంకర, కట్టెలను ఏర్పాటు చేస్తున్నారు. వాటిని తరలించేందుకు ట్రాక్టర్, జేసీబీ లాంటి భారీ వాహనాలను నిలుపుతున్నారు. దీంతో ఈ మార్గంలో రాకపోకలు సాగించేందుకు వీలు లేకుండా మారుతోంది. ఇక్కడ సర్వీసు రోడ్డు ఉందనే విషయం కూడా చాలా మందికి తెలియకుండా పోతుంది.

చెట్లను తొలగించి..

పాదచారుల భద్రత కోసం ఇటీవల సమగ్ర రహదారుల నిర్వహణ కార్యక్రమం (సీఆర్ఎంపీ) నిధులు రూ.50 లక్షలతో బల్దియా కాలిబాట(ఫుట్‌పాత్)ను నిర్మించింది. షాపూర్‌నగర్-సూరారం ప్రధాన రహదారిలోని మూడు కిలోమీటర్ల మేరా నిర్మించారు. పాదబాటకు ఆనుకొని ఉన్న ఖాళీ స్థలంలో చెట్లను తొలగించి పూర్తిగా ఆక్రమిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన మార్గం కావడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతోంది. రహదారిని అభివృద్ధి చేయాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు.


సర్వీసు రోడ్డులో ఇసుక, ఇటుకలు

నోటీసులు జారీ చేశాం:

నజీర్ అహ్మద్, టీజీఐఐసీ మేనేజర్ జీడిమెట్ల

గ్రీన్ బెల్టు స్థలంలో అక్రమంగా దందా చేస్తున్న వారికి నోటీసులు జారీ చేశాం. అయినా వారు తీరు మార్చుకోవడం లేదు. ట్రాఫిక్ పోలీసులకు ఫిర్యాదు చేస్తాం. ఇక్కడ వారు ఏర్పాటు చేస్తున్న ఇసుక, ఇటుక, కట్టెలతో పారిశ్రామిక వాడకు వచ్చే వారు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. త్వరలోనే అక్కడి నుంచి పూర్తిగా తొలగించేలా చర్యలు తీసుకుంటాం.

మేమున్నాం.. మీకు తోడుగా..

కుత్బుల్లాపూర్ -80085 73403,	పేట్‌బషీరాబాద్: 8008573405
దుండిగల్ - 80085 73410	నిజాంపేట: 8008573423,
షాపూర్‌నగర్: 8008573404,	జీడిమెట్ల: 8008574405

షాపూర్‌నగర్, నిజాంపేట, దుండిగల్, న్యూస్‌టుడే:

?హెచ్ఎంటీ కాలనీలో చెత్త వేయడంతో దుర్వాసన వ్యాపిస్తోంది. – నర్సింహారెడ్డి, స్థానికుడు

✓ చెత్త వేయకుండా చర్యలు తీసుకుంటాం. – డా.మమత, వైద్యాధికారిని, జీహెచ్ఎంసీ

? నిజాంపేట నుంచి బాచుపల్లి రహదారికి వెళ్లే రోడ్డులో డంపింగ్ యార్డు ఉంది. ఆ మార్గంలో జేసీబీలు, చెత్త రవాణా వాహనాలు సంచరిస్తూ వచ్చిపోయే వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారు. – రవికాంత్, నిజాంపేట

✓ డంపింగ్ యార్డు బయట ఆయా వాహనాలు ఉండకుండా చర్యలు తీసుకుంటాం. – సుకృతారెడ్డి, పారిశుద్ధ్య విభాగం ఇన్‌ఛార్జి, నిజాంపేట

? మల్లంపేట బస్టాప్ వద్ద మ్యాన్‌హోల్ లీకై మురుగు ప్రధాన రహదారిపై పారుతోంది. - మల్లేశ్, స్థానికుడు

✓ పారిశుద్ధ్య సిబ్బందితో మరమ్మతులు చేయించి సమస్యను పరిష్కరిస్తాం. – సత్యనారాయణ, కమిషనర్, దుండిగల్ పురపాలిక.

సమస్యలపై వినతులు

షాపూర్‌నగర్, న్యూస్‌టుడే: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన సంక్షేమసంఘాల ప్రతినిధులు, బస్తీవాసులు శుక్రవారం గాజులరామారంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్‌ను కలిసి సమస్యలపై వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆయా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.


శ్రీశైలంగౌడ్‌కు సమస్యలు వివరిస్తున్న బస్తీవాసులు

పశు గణన పక్కాగా చేయాలి: గౌతమ్

మేడ్చల్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: నాలుగు నెలలపాటు నిర్వహించే 21వ అఖిల భారత పశుగణన కార్యక్రమాన్ని కలెక్టర్ గౌతమ్ తన ఛాంబర్‌లో శుక్రవారం ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వ పాడి, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశుగణనలో పాడి పశువులు, గొర్రెలు, మేకలు, పందులు, గుర్రాలు, కుక్కలు, కోళ్లు ఇలా 16 రకాల జంతువుల లెక్కను పక్కాగా సేకరించాలని సూచించారు. ప్రతి ఐదేళ్లకోసారి దేశవ్యాప్తంగా జరిగే ఈ కార్యక్రమంలో గోపాలమిత్రలు ఇంటింటికి వెళ్లి తాజా లెక్కలను నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి టి.సుధాకర్, సహాయ సంచాలకుడు జి.ప్రభురాజు పాల్గొన్నారు.


గోడ పత్రిక ఆవిష్కరిస్తున్న కలెక్టర్, అధికారులు

ఫంక్షన్‌హాలు ఏర్పాటు చేయాలని వినతి

షాపూర్‌నగర్, న్యూస్‌టుడే: కుత్బుల్లాపూర్‌లో ఫంక్షన్‌హాలు ఏర్పాటుచేయాలని కోరుతూ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కాంగ్రెస్ నేతలు కలిసి వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గంలో అందుకు అవసరమైన ప్రభుత్వ స్థలం అందుబాటులో ఉందని వెంటనే నిర్మించాలని కోరారు. సీనియర్ నాయకులు జేమ్స్, టీసీడీ ఉపాధ్యక్షుడు శ్రవణ్‌కుమార్, లింగయ్య, అనిల్‌రెడ్డి మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.


మంత్రి పొంగులేటికి వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు


రంజని 'దసరా - దీపావళి' సంచిక ఆవిష్కరణ

ఖైరతాబాద్, న్యూస్‌టుడే: చరిత్ర పునర్నిర్మాణంలో అధికారిక సమాచారం ఇచ్చే సంస్థ ఏజీ కార్యాలయం అని, ఆ సమాచారం తన పరిశోధనకు ఎంతో ఉపయుక్తమైందని కాకతీయ విశ్వవిద్యాలయ పూర్వ ఉపకులపతి ఆచార్య వెలుదండ నిత్యానందరావు అన్నారు. ఏజీ కార్యాలయం, రంజని తెలుగు సాహితీ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నం 'రంజని దసరా-దీపావళి' సంచిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏజీ కార్యాలయ పూర్వ ఉద్యోగులు, సాహితీవేత్తలు పాలకోడేటి సత్యనారాయణరావు, పీఎస్ఎం లక్ష్మీలను జీవన సాఫల్య పురస్కారాలతో సత్కరించారు. ముఖ్య అతిథి నిత్యానందరావు వారిని సత్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో అకౌంటెంట్ జనరల్ మాధవి, పూర్వ ప్రిన్సిపాల్ అకౌంటెంట్ జనరళ్లు ఎన్.సుధీర్ కుమార్, మల్లాది సుబ్రహ్మణ్యం, డిప్యూటీ అకౌంటెంట్ జనరళ్లు సంజయ్ కామినేని, నరేష్‌లతో పాటు రంజని అధ్యక్షురాలు నందిరాజు పద్మలత జయరాం, ఉపాధ్యక్షుడు అద్దేపల్లి రాధాకృష్ణ, పూర్వ కార్యదర్శి మట్టిగుంట వెంకటరమణ, ఇతర ఉద్యోగులు, మిత్రులు పాల్గొన్నారు.


లక్ష్మీని జీవన సాఫల్య పురస్కారంతో సత్కరిస్తున్న రంజని కార్యవర్గం

విజ్ఞానాన్ని మించిన ఆస్తి మరొకటి లేదు

షాపూర్‌నగర్, న్యూస్‌టుడే: విజ్ఞానాన్ని మించిన ఆస్తి మరొకటి లేదని చిన్మయ మిషన్ స్వామీజీ చిద్రూపానంద అన్నారు. శుక్రవారం సూరారంలోని ఐరిస్ ఫ్లోరెట్స్ వరల్డ్ పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఉపాధ్యాయులు విద్యాబోధనలో ఎదుర్కొనే సమస్యలను ఎలా అధిగమించాలి, తద్వారా పిల్లలకు ఉన్నతమైన విద్యను ఎలా అందించాలని వివరించారు. పాఠశాల డైరెక్టర్ శిరీష్, ప్రధానోపాధ్యాయిని తులసీకుమారి, పాఠశాల నిర్వాహకుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న స్వామీజీ

మలేషియా యూనివర్సిటీతో గోకరాజు కళాశాల ఒప్పందం

నిజాంపేట, న్యూస్‌టుడే: మలేషియాలోని కర్టిన్ యూనివర్సిటీతో బాచుపల్లిలోని గోకరాజు రంగరాజు ఇంజినీరింగ్ కళాశాల అవగాహన ఒప్పందం చేసుకుంది. ఈ మేరకు జరిగిన కార్యక్రమంలో ఇరు సంస్థల ప్రతినిధులు పాల్గొన్ని ఆయా పత్రాలపై పరస్పరం సంతకాలు చేశారు. పరిశోధనా అంశాలతో పాటు గ్లోబల్ అకాడమీ సంబంధాలను మెరుగు పరుచుకోడానికి ఈ ఒప్పందం దోహదపడుతుందని ప్రతినిధులు పేర్కొన్నారు. తద్వారా విద్యార్థులకు ఉన్నతమైన విద్యాప్రమాణాలను అందించేందుకు వీలు కలుగుతుందని తెలిపారు. కళాశాల సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి కేవీఎస్ రాజు, ఆర్‌అండ్‌డీ డీన్ ప్రొ.స్వదేశ్‌కుమార్ సింగ్, కర్టిన్ వర్సిటీ ప్రతినిధి ప్రొ.లిమ్ చై ఇంగ్, మూల మోహన్‌రెడ్డి, సుజన్ దేబ్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.


ఒప్పంద పత్రాలను ప్రదర్శిస్తున్న పీవీఎస్ రాజు, స్వదేశ్‌కుమార్, లిమ్ చై ఇంగ్ తదితరులు

భక్తిశ్రద్ధలతో బ్రహ్మోత్సవాలు

పేట్‌బషీరాబాద్: జీడిమెట్ల డివిజన్ పరిధి గోదావరి హోమ్స్ కాలనీలోని వేంకటేశ్వరాలయంలో పవిత్రోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. శుక్రవారం యాగశాల ప్రవేశం, శాంతిపాఠం, అగ్ని ప్రతిష్ఠ, విష్ణు సహస్రనామ పారాయణం, పవిత్ర ఆదివాసం, మూలమంత్రహోమం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొని శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీవారిని దర్శించుకున్నారు. దేవాలయ కమిటీ, సంక్షేమ సంఘం నేతలు మాధవరెడ్డి, వెంకటేశం, రామాచారీ, సాయిబాబా తదితరులు పాల్గొని స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.


శ్రీవారికి అభిషేకం నిర్వహిస్తున్న వేదపండితులు

కాలువ నిర్మించి.. పైపులు మరిచి



సూరారం ఎస్టీపీ(మురుగు నీటి శుద్ధి కేంద్రం)లో శుద్ధి చేసిన నీటిని పెద్ద చెరువులోకి పంపించడానికి రెండేళ్ల క్రితం భూగర్భంలోనుంచి పైపులైన్లు విస్తరించారు. ఇందుకు అవసరమైన సిమెంట్ పైపులు గుత్తేదారు సమకూర్చుకుని మిగిలిన వాటిని రహదారి పక్కన పెట్టారు. దీంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వాటిని తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కుత్బుల్లాపూర్

బీబీఎన్ ఆధ్వర్యంలో సాంస్కృతికోత్సవం

హిమాయత్‌నగర్, న్యూస్‌టుడే: హిమాయత్‌నగర్‌లోని ఓ హోటల్‌లో శుక్రవారం బ్రాహ్మిణ్ బిజినెస్ నెట్‌వర్క్ (బీబీఎన్) ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో రాణిస్తున్న బ్రాహ్మణ మహిళా ఎంటర్‌ప్రెన్యూనర్స్ కోసం 'బీబీఎన్ ఝాన్సీ నెట్‌వర్కింగ్ ఫియస్టా' పేరిట ప్రత్యేక సాంస్కృతికోత్సవాన్ని నిర్వహించారు. నగరంతో పాటు వివిధ జిల్లాల నుంచి కొందరు మహిళలు తమ వ్యాపారాలు, వివిధ రంగాల్లో సేవల గురించి వివరించారు. సంప్రదాయ కట్టుబొట్టులో ర్యాంప్‌పై అడుగులు వేసి ఆకట్టుకున్నారు. కార్యక్రమానికి ఉమెన్ ఎన్విజన్ కౌన్సిల్ ఫర్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, గోమయ పుష్పం వ్యవస్థాపక డైరెక్టర్ ప్రవీణ నాయుడు తోట ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కొటారు కామేశ్వరి, ప్రభ కస్తూరి, రుక్మిణి, సరోజ, బి.విజయలక్ష్మీ తదితరులు పర్యవేక్షించారు.


లక్ష్మీదేవి ప్రతిమలతో మహిళలు

ధర్నాకు తరలిన భాజపా శ్రేణులు

షాపూర్‌నగర్, న్యూస్‌టుడే: మూసి పరివాహక ప్రాంతంలోని ఇల్లు కూల్చివేతకు నిరసనగా బాధితులకు మద్దతుగా భాజపా ఆధ్వర్యంలో శుక్రవారం ఇందిరాపార్కు వద్ద నిర్వహించిన ధర్నాకు కుత్బుల్లాపూర్ నుంచి భారీగా భాజపా శ్రేణులు తరలివెళ్లాయి. జగద్గిరిగుట్ట గాజులరామారం, అన్నపూర్ణ దేవాలయం తదితర ప్రాంతాల నుంచి బస్సుల్లో కార్యకర్తలు వెళ్లారు. నియోజకవర్గ భాజపా ఇన్‌ఛార్జి శేఖర్‌యాదవ్ మాట్లాడుతూ.. . పేద ప్రజల పక్షాన భాజపా ఎప్పుడూ పోరాటం చేస్తుందని తెలిపారు. కార్పొరేటర్ రావుల శేషగిరి, డివిజన్ అధ్యక్షుడు సాయినాథ్, సునీల్ పాటిల్, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


భాజపా నేతలతో శేఖర్‌యాదవ్

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

దుండిగల్, న్యూస్‌టుడే: ఉదయం 10 నుంచి 11:30 గంటల వరకు కేవీఆర్ కాలనీ, ప్రణీత్ నేచర్ బౌంటి, స్ప్రింగ్ వుడ్స్, జేఎన్ఎస్ విల్లాస్, స్టెర్లింగ్ హోమ్స్, శంభీపూర్. ఉ.11:30 నుంచి ఒంటి గంట వరకు మల్లంపేట, డ్రీమ్ వ్యాలీ, ఆకాష్ లేఅవుట్, జీఎల్‌సీ విల్లాస్, ఏపీఆర్ విల్లాస్, హై రైజ్ విల్లాస్, గ్రీన్ పార్క్ కాలనీ. ఉ.11:30 నుంచి మ.12 గంటల వరకు లక్ష్మీ నగర్, సూరారం, విశ్వకర్మ, అయ్యప్ప కాలనీల్లో విద్యుత్తు సరఫరా ఉండదని అధికారులు చెప్పారు.

పేట్‌బషీరాబాద్, న్యూస్‌టుడే: ఉదయం 11 గంటల నుంచి 11.30 వరకు పేట్‌బషీరాబాద్, హైటెన్షన్ రోడ్డు, శ్రీని ఎవెన్యూ గేటు-1, 2, 3 కాంటన్ పార్కు కాలనీ తదితర ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా ఉండదని అధికారులు వెల్లడించారు.

రైల్వే ప్రైవేటీకరణకు కేంద్ర సర్కారు యత్నం: డీవైఎఫ్ఐ

చాంద్రాయణగుట్ట, న్యూస్‌టుడే: రైల్వే బోర్డులో ఖాళీలను విశ్రాంత ఉద్యోగులతో ఒప్పంద పద్ధతిన భర్తీ చేయడాన్ని వ్యతిరేకిస్తూ డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం ఫలక్‌నుమా రైల్వేస్టేషన్ ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్ మాట్లాడుతూ.. రైల్వే బోర్డులో 25 వేల ఖాళీలను విశ్రాంత ఉద్యోగులతో తాత్కాలిక పద్ధతిలో భర్తీ చేయడం సిగ్గు చేటన్నారు. రైల్వే ప్రైవేటీకరణకు కేంద్రంలోని భాజపా ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. శాశ్వత ఉద్యోగులను నియమించి రైల్వేను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ సౌత్ జిల్లా కార్యదర్శి ఎ.కృష్ణానాయక్, నాయకులు శ్రీను, మహేశ్, భరత్, గోపాల్, సురేష్, మురారి తదితరులు పాల్గొన్నారు.


ఫలక్‌నుమా రైల్వేస్టేషన్ ఎదుట డీవైఎఫ్ఐ కార్యకర్తల ప్రదర్శన

శిథిలావస్థలో మ్యాన్‌హోళ్లు

షాపూర్‌నగర్, న్యూస్‌టుడే: భూగర్భడ్రైనేజీ మ్యాన్‌హోళ్ల నిర్వహణ గాజులరామారం సర్కిల్‌లో అస్తవ్యస్తంగా తయారైంది. పూడిక సకాలంలో తీయకపోవడంతో ఆయా ప్రాంతాల్లో మురుగు నీరు మ్యాన్‌హోళ్ల నుంచి రోడ్డుపైకి చేరుతోంది. దీంతో వాహనదారులు గుంతల్లో పడి గాయాలపాలవుతున్నారు. సూరారంలో ఇటీవలే వేసిన రోడ్డులో మ్యాన్‌హోల్ కుంగిపోయి ప్రమాదకరంగా తయారైంది. షాపూర్‌నగర్ హెచ్ఎంటీ సొసైటీలోని చాలాచోట్ల ధ్వంసమయ్యాయి. అధికారులు వెంటనే వాటిని మార్చాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.


హెచ్ఎంటీ సొసైటీలో...

నామమాత్రపు ఫీజుతో వైద్యసేవలు అందించాలి

ఈనాడు, హైదరాబాద్: ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేదలకు మెరుగైన సేవలు ఉచితంగా అందిస్తున్నామని, సామాన్యులకు వైద్యం భారం కాకుండా ప్రైవేటు, చారిటీ ఆసుపత్రుల్లో నామమాత్రపు ఫీజులతో వైద్య సేవలు అందించేందుకు ముందుకు రావాలని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ పిలుపునిచ్చారు. మెడిస్టార్ ఆసుపత్రి మూడో వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని తెల్లకార్డుదారులకు ఓపీ ఫీజు రూ.10కే చికిత్స అందించే పోస్టర్‌ను మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రూ.10కే ఓపీ సేవలు అందించడానికి ముందుకు వచ్చిన మెడిస్టార్ ఆసుపత్రి యాజమాన్యాన్ని మంత్రి అభినందించారు. మెడిస్టార్ ఆసుపత్రి ఎండీ డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ కిరణ్, డాక్టర్ శివ మోహన్‌రెడ్డి, డాక్టర్ లత పాల్గొన్నారు.


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి దామోదర రాజనరసింహ

నీటిసరఫరా ప్రారంభం

షాపూర్‌నగర్, న్యూస్‌టుడే: గాజులరామారం డివిజన్ పరిధి కైసర్‌నగర్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన బోరుబావి నీటి సరఫరాను కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి కొలను హనుమంత్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. గత నెల స్థానికులు బస్తీలో నీటికోసం ఇబ్బందులు ఉన్నాయని బోరుబావి వేయించాలని ఆయన్ను కోరారు. వెంటనే స్పందించి మంత్రి శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకెళ్లగా ఆయన ప్రత్యేక నిధులు మంజూరు చేయించారు. నాయకులు సంజీవరెడ్డి, లాయక్, సమీర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటి ముందు గుర్తుతెలియని వాహనం

కుత్బుల్లాపూర్, న్యూస్‌టుడే: సూరారం శివాలయనగర్ సీఆర్ఎంపీ రోడ్డు పక్కన ఓ ఇంటి ముందు గుర్తుతెలియని వ్యక్తులు ఓ ద్విచక్రవాహనం నిలిపి ఉంచారు. రెండు రోజులవుతున్నా సంబంధీకులెవ్వరూ వాహనాన్ని తీసుకెళ్లడంలేదు. స్థానికుల సమాచారంతో బైక్‌ను సూరారం పోలీసులు ఠాణాకు తరలించారు. వాహనానికి సంబంధించిన వారు ఎవరైనా ఉంటే రిజిస్ట్రేషన్ పత్రాలు చూపించి తీసుకెళ్లవచ్చని పోలీసులు సూచించారు.

చిమ్మ చీకట్లు.. ప్రజలకు ఇక్కట్లు

దుండిగల్ పురపాలికలో వెలగని వీధి దీపాలు

దుండిగల్, న్యూస్‌టుడే: నగర శివారు ప్రాంతమైన దుండిగల్ పురపాలికలోని పలు ప్రాంతాల్లో అంధకారం నెలకొంటుంది. కొత్తగా ఏర్పడిన కాలనీలు, బస్తీలలో ఇప్పటికీ పూర్తిస్థాయిలో వీధి దీపాలను ఏర్పాటు చేయలేదు. మరి కొన్ని ప్రాంతాలలో వీధి దీపాలు ఉన్నా అవి పనిచేయకపోవడంతో చిమ్మ చీకట్లు అలుముకుంటున్నాయి. ఫలితంగా చీకటి పడితే చాలు బయటకు రావాలంటే మహిళలు, చిన్నారులు భయపడాల్సిన పరిస్థితులున్నాయి. అదేవిధంగా వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి అన్ని ప్రాంతాలలో వీధి దీపాలను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ఆ దారులు అంధకారమే..

వాహనాల రాకపోకలతో అత్యంత రద్దీగా ఉండే మార్గాల్లో గండిమైసమ్మ చౌరస్తా-మియాపూర్ రహదారి ఒకటి. బౌరంపేట అటవీ మార్గంలో రహదారి విస్తరణ జరగలేదు. దీంతో ఆ ప్రాంతంలో ఇప్పటికీ వీధి దీపాలను ఏర్పాటు చేయలేదు. మల్లంపేట నుంచి దుండిగల్ అవుటర్ సర్వీసు రోడ్డులో ఇదే పరిస్థితి. పురపాలిక కార్యాలయం రోడ్డు నుంచి రెండు పడకల గృహ సముదాయం వరకు వీధి దీపాలు గత కొంత కాలంగా వెలగడం లేదు. దీంతో స్థానికులు పలు సార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఈ సమస్య పరిష్కారానికి నోచుకోలేదు.

వివరాలు ఇలా..

- పురపాలిక విస్తీర్ణం- 65 చదరపు కిలోమీటర్లు
- మొత్తం కాలనీలు- 114
- వీధి దీపాల సంఖ్య- 9,977
- ఇందులో వెలగనివి- 1470
- ప్రస్తుతం పనిచేస్తున్నవి- 8,507
- అదనంగా ఏర్పాటు చేయాల్సిన వీధి దీపాలు- 1530

నోటీసులు ఇచ్చినా అంతే..

కేంద్ర ప్రభుత్వ పథకంలో భాగంగా దుండిగల్ పురపాలికలో వీధిదీపాల నిర్వహణ బాధ్యతను ఎనర్జీ ఎఫిషియన్సీ సర్వీసెస్ లిమిటెడ్ సంస్థకు పురపాలిక అధికారులు అప్పగించారు. వాటిని ఏర్పాటు చేయడం, నిర్వహణ బాధ్యతలు 8 సంవత్సరాల పాటు సదర సంస్థ నిర్వహించేలా పురపాలిక ఒప్పందం చేసుకుంది. ఈ క్రమంలోనే ఆ సంస్థ ఇప్పటి వరకు 9,977 వీధి దీపాలు ఏర్పాటు చేసింది. వెలగని దీపాలకు మరమ్మతులు చేయటంతో పాటు మరికొన్ని ప్రాంతాలలో అదనంగా ఏర్పాటు చేయాలని పురపాలిక అధికారులు సంస్థ ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లిన స్పందించలేదు. ఈ క్రమంలో ఇప్పటివరకు సంస్థకు అధికారులు నాలుగు నోటీసులు జారీ చేశారు. అయినప్పటికీ వారు స్పందించకపోవడం గమనార్హం.


దుండిగల్ పురపాలిక కార్యాలయానికి వెళ్లే మార్గంలో..

త్వరలో సమస్యను పరిష్కరిస్తాం:

సత్యనారాయణ, కమిషనర్, దుండిగల్ పురపాలిక.

వీధి దీపాల నిర్వహణ బాధ్యతను ఓ సంస్థకు అప్పగించాం. సంబంధిత ప్రతినిధులతో మాట్లాడి వాటికి మరమ్మతులు చేయించడంతోపాటు మరికొన్ని ప్రాంతాలలో ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరిస్తాం.

చాగంటి ప్రవచనం




శ్రీనగర్‌కాలనీలోని సత్యసాయి నిగమాగమంలో మూడు రోజులపాటు నిర్వహించే 'నాద రామాయణం' ఆధ్యాత్మిక కార్యక్రమం శుక్రవారం ప్రారంభమైంది. ధర్మ వర్ధిని ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో తొలిరోజు డా.చాగంటి కోటేశ్వరరావు ప్రవచనం నిర్వహించారు. – న్యూస్‌టుడే, యూసుఫ్‌గూడ



(c) eenadu

మాటలే పెట్టుబడి.. గుట్టు బయటపడి..



కొత్త ఎత్తులతో రూ.కోట్లు కొల్లగొడుతున్న ఆర్థిక నేరస్థులు

ఈనాడు, హైదరాబాద్

ఎదుటివారిని బురిడీ కొట్టించడంలో ఆరితేరిన నైపుణ్యం. నేరం బయటపడి పోలీసులు ప్రశ్నించినా తొణకని నైజం. ఇంత చాకచక్యంగా వ్యవహరించే వీరంతా దోపిడీ దొంగలు.. సుపారీ ముఠాల్లో ఉండే కరడుగట్టిన నేరస్థులు అనుకుంటే పొరపాటే. మాటలే పెట్టుబడిగా అందినంత కొట్టేస్తారు. ఉపాధి కల్పించిన సంస్థనే మోసం చేస్తారు. గుట్టు బయటపడితే జైలుకెళ్లేందుకు సిద్ధపడతారు. కాజేసిన సొత్తులో పైసా చెల్లించరు.

ఎన్ని ముచ్చట్లో..: బ్యాంకు ఉద్యోగుల్లో కొందరు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. బంధువులు, మిత్రుల ఖాతాల్లోకి సొత్తు మళ్లిస్తున్నారు. తమ వద్ద పైసా లేదని, తిరిగి చెల్లించలేమంటూ చేతులెత్తేస్తున్నారు. కొందరైతే తమ మానసిక స్థితి సరిగా లేదని.. ఆ డబ్బుంతా ఏమైందో గుర్తులేదంటూ మానసిక వైద్యుల నుంచి సర్టిఫికెట్ చూపిస్తున్నారు. సీసీఎస్‌లో ఈ ఏడాది 10-12 కేసులు నమోదయ్యాయి. రైల్వే ఉద్యోగాల పేరుతో ఓ వ్యక్తి రూ.20 లక్షలు వసూలు చేశాడు. డబ్బుంతా ఖర్చయిందని, కొంత సమయమిస్తే చెల్లిస్తానన్నాడు.

మచ్చుకు కొన్ని..

● ముషీరాబాద్ నియోజకవర్గంలో ఉంటున్న ఒంటరి వృద్ధుడి బాగోగులు చూసేందుకు ఒక వ్యక్తి పనిలో కుదిరాడు. అయిదారు నెలలు బుద్ధిగా ఉండి వృద్ధుని నమ్మకం పొందాడు. దీంతో అతను తన బ్యాంకు లావాదేవీల బాధ్యత తను ఆ వ్యక్తికి అప్పగించారు. దీంతో అతను ఏటీఎం కార్డుతో సుమారు రూ.25 లక్షలు కాజేశాడు. కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సొమ్మంతా ఆన్‌లైన్ గేమింగ్‌లో నష్టపోయానని నిందితుడు చెప్పినా ఆ సొమ్ముతో తల్లికి ఆభరణాలు చేయించాడు. ● నాంపల్లిలోని ఓ బ్యాంకులో క్యాషియర్ సహ ఉద్యోగితో కలిసి ఖాతాదారుల గృహ, విద్యా రుణాల సొమ్ము రూ.1.22 కోట్లు సొంత ఖాతాల్లో వేసుకున్నారు. బ్యాంకు మేనేజర్ సీసీఎస్‌లో ఫిర్యాదు చేశారు. నిందితుడు సొత్తును ఆన్‌లైన్ గేమింగ్‌లో ఖర్చు చేసినట్లు తేలింది.

లొకేషన్ పంపితే.. గమ్యానికి డ్రగ్స్

- డెడ్‌డ్రాప్ పద్ధతిలో మత్తు ముఠాల దందా
- సూడాన్ దేశస్థుడు సహా ముగ్గురి అరెస్ట్



సీపీ సీవీ ఆనంద్

ఈనాడు, హైదరాబాద్: పోలీసులకు చిక్కకుండా.. తమ ఆనవాళ్లు గుర్తించకుండా డెడ్‌డ్రాప్ పద్ధతిలో సింథటిక్ డ్రగ్స్ చేరవేస్తున్న అంతర్జాతీయ ముఠాలోని ఒక విదేశీయుడు సహా ముగ్గురిని రెండు వేర్వేరు కేసుల్లో హెచ్‌న్యూ, హుమాయున్‌నగర్ పోలీసులు అరెస్టుచేశారు. రూ.20.75 లక్షల మాదకద్రవ్యాలు స్వాధీనం చేసుకున్నారు. పోలీస్ కమాండ్ కంట్రోల్ కేంద్రంలో శుక్రవారం హెచ్‌న్యూ డీసీపీ సుధీంద్ర, ఇన్‌స్పెక్టర్లు డానియేల్, శ్రీనివాస్, శేఖర్‌రెడ్డి, ఎస్‌ఐ వెంకటరాములుతో కలసి సీపీ సీవీ ఆనంద్ వివరాలు వెల్లడించారు.

బీసీఏ పూర్తిచేసి అడ్డదారులు

సూడాన్‌కు చెందిన మహ్మద్ అబ్దుల్ రెహ్మాన్ ఉస్మాన్ అలియాస్ హనిన్(24) 2016లో విద్యార్థి వీసాపై భారత్‌కు వచ్చాడు. మెహిదీపట్నంలోని అప్టిక్ ఇన్‌స్టిట్యూట్‌లో ఏడాదిపాటు ఇంగ్లిషు కోర్సు నేర్చుకొని 2017లో స్వదేశానికి వెళ్లాడు. నాలుగేళ్ల విద్యార్థి వీసాపై మరోసారి వచ్చాడు. యూపీలోని ఓ యూనివర్సిటీలో మూడేళ్ల బీసీఏ కోర్సులో చేరాడు. 2020 కరోనా సమయంలో స్వదేశానికి వెళ్లాడు. రెండేళ్ల తరువాత మూడోసారి యూపీ చేరి బీసీఏ పూర్తిచేశాడు. ఈ ఏడాది జులైలో టోలిచౌకికి మకాం మార్చాడు. డ్రగ్స్ స్మగ్లింగ్ వృత్తిగా మలచుకున్నాడు. నైజీరియన్లు, టాంజానియన్లు, సూడాన్, పాలస్తీనియన్లతో పరిచయాలు పెంచుకున్నాడు. అంతర్జాతీయ డ్రగ్ రాకెట్‌తో సంబంధాలున్న రోమియో, గడాఫీ, జోపాల్, జాకబ్ నుంచి తక్కువ ధరకు సింథటిక్ డ్రగ్స్ కొని సరఫరా ప్రారంభించాడు. డార్క్‌వెబ్, సామాజిక మాధ్యమాలు, వాట్సాప్ గ్రూపుల ద్వారా లావాదేవీలు నిర్వహించేవాడు. కొనుగోలుదారుల నుంచి నగదు ఖాతాలో పడగానే వారికి డ్రగ్స్ ఉంచిన ప్రాంతం ఫొటో, లొకేషన్ పంపి డెడ్‌డ్రాప్ పద్ధతిలో సరకు చేరవేసేవాడు.

చదువు అబ్బక మత్తుకు బానిస

బంజారాహిల్స్ నివాసి ఇమ్రాన్ అలియాస్ షకూర్(29) ఇక్కడే పుట్టిపెరిగాడు. ఐదో తరగతిలోనే గంజాయికి అలవాటై చదువు మానేశాడు. పలుచోట్ల పనికి కుదిర్చినా మత్తుకు బానిసై ఉండలేకపోయాడు. తల్లిదండ్రులు ఇతడిని ఆర్‌కే పురంలోని పునరావాస కేంద్రంలో ఉంచి 3 నెలల చికిత్స అందించారు. లాక్‌డౌన్ వేళ కారు డ్రైవింగ్ నేర్పించి పంజాగుట్టలోని ప్రైవేటు కంపెనీలో డ్రైవర్‌గా పని కుదిర్చారు. బెంగళూర్‌లోని నైజీరియన్ చుక్వా ఒబెయ, కేరళకు చెందిన నందకుమార్(25) ద్వారా సింథటిక్ డ్రగ్స్ కొని నగరంలో విక్రయించసాగాడు. చందానగర్‌కు చెందిన కె.నవీన్(24)ను ఏజెంట్‌గా ఏర్పాటుచేసుకొని డెడ్‌డ్రాప్ పద్ధతిలో సరకు తరలిస్తున్నాడు. గత ఫిబ్రవరిలో ఇమ్రాన్‌ను నాంపల్లి పోలీసులు అరెస్ట్‌చేశారు. అతని ఫోన్‌లో 11 మంది కొనుగోలుదారులను గుర్తించారు. వీరిలో ఒకరు గుంటూరు వ్యక్తి ఉన్నట్టు నిర్ధారించారు.

నేడు, రేపు క్రైస్తవ వధూవరుల ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

ఖైరతాబాద్, న్యూస్‌టుడే: తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక 'ఈనాడు పెళ్లి పందిరి' క్రైస్తవ అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌కు అవకాశం కల్పిస్తోంది. ఈనెల 26, 27వ తేదీల్లో సోమాజిగూడలోని 'ఈనాడు కార్యాలయం'లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్నవారు, సంబంధిత కుటుంబీకులు ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 వరకు ప్రొఫైల్‌ను ఉచితంగా నమోదు చేసుకోవచ్చని నిర్వాహకులు సూచించారు. మరిన్ని వివరాలకు ఫోన్.. 9154992572, 8008001686. ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సాప్ ద్వారానూ చేసుకోవచ్చు. అందుకు వధూవరులు బయోడేటా, ఫొటోలుపైన తెలిపిన ఫోన్ నంబర్లకు పంపవచ్చని తెలిపారు.

చండీగఢ్ విమాన సర్వీస్‌కు బాంబు బెదిరింపు

శంషాబాద్: శంషాబాద్ నుంచి చండీగఢ్‌కు బయల్దేరుతున్న విమాన సర్వీస్‌లో బాంబు ఉందని గుర్తు తెలియని వ్యక్తులు సందేశం పంపించగా తనిఖీ చేసిన భద్రతాధికారులు ఉత్తిదే అని తేల్చారు. విమానాశ్రయ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఓ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం శుక్రవారం 130 మందితో చండీగఢ్‌కు వెళ్లడానికి సిద్ధమైంది. మధ్యాహ్నం 12.25కు అపరిచిత వ్యక్తి మెయిల్ నుంచి ఎయిర్ ఇండియా, ఇండిగో, స్పైస్‌జెట్, విస్తారా విమాన సర్వీసుల్లో బాంబులు పెట్టామని విమానాశ్రయానికి మెయిల్ ద్వారా సందేశం వచ్చింది. భద్రతాధికారులు ఆ సర్వీసుల్లో బాంబు డిటెక్టివ్ స్క్వాడ్, జాగిలాలతో తనిఖీలు చేపట్టగా పేలుడు పదార్థాలేవీ లభించకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

వేటకు వచ్చి.. మాటు వేసి..



ఉప్పల్ నల్లచెరువు, గుండ్లపోచంపల్లి సుమర్‌చెరువులు శుక్రవారం పక్షి జాతులతో కళకళలాడింది. నీటిలో మునిగి తేలుతూ.. ఒకదానితో ఒకటి పోటీ పడుతూ.. కిలకిలారావాలతో సందడి చేశాయి. వేర్వేరు ప్రాంతాల నుంచి వలస వచ్చిన కొంగలు, వివిధ రకాల పక్షులు చేపల వేట కోసం మాటు వేసి కనిపించాయి.

నరదిష్టి అంటారు.. నిలువునా దోచేస్తారు

నమ్మించి మోసం చేస్తున్న ఇద్దరు కి'లేడీ'లు అరెస్టు



నిందితురాళ్లు మాధవి, కవిత

జూబ్లీహిల్స్: నుదుట పెద్దబొట్టు పెట్టుకొని దైవత్వం అంతా ముఖంలో, వస్త్రాధరణలో కనిపించేలా నటిస్తూ ఇంటింటికి తిరిగి నరదిష్టి ఉంది.. తొలగిస్తామని.. నమ్మించి ఇంట్లో ఉండే సామగ్రి, నగదును తెప్పించి మూట కట్టిస్తారు. పూజ చేస్తున్నట్లు నటిస్తూనే సొమ్ము దోచేస్తున్న ఇద్దరు మహిళలను బంజారాహిల్స్ పోలీసులు అరెస్టు చేశారు. బంజారాహిల్స్ డీఐ బషీర్ అహ్మద్ కథనం ప్రకారం.. మాదాపూర్‌లో ప్రీస్కూల్ నిర్వహిస్తున్న చిట్టినేని కరుణ బంజారాహిల్స్ రోడ్ నం.7లో నివసిస్తుంది. ఈ ఏడాది ఫిబ్రవరి 9న ఇద్దరు మహిళలు ఆమె ఇంటికి వచ్చారు. నరదిష్టి ఉందని నమ్మించి పూజ చేయాలంటూ నిమ్మకాయ, మిర్చి, ఉప్పు, బియ్యం, చీరతోపాటు రూ.లక్ష తీసుకొని రమ్మన్నారు. ఉపాధ్యాయురాలు వారికి రూ.70 వేలు ఇవ్వగా వాటిని సంచిలో మూటగట్టినట్టు ఆమెకు చూపారు. పూజలు చేస్తున్నట్లు నటిస్తూ రూ.70వేలను కాజేశారు. అరగంట పూజ చేసి తాము వెళ్లిన తరువాత చీర ధరించాలని, డబ్బులు తీసుకోవాలని నమ్మించి అక్కడి నుంచి జారుకున్నారు. వారు వెళ్లిన తరువాత చూడగా డబ్బు కనిపించలేదు. శ్రీనగర్‌కాలనీలో నివసించే పద్మ కొండల వద్ద రూ.51వేలు, జూబ్లీహిల్స్ డాక్టర్ ఆర్.ఎన్.సుబ్బారెడ్డి నివాసంలో రూ.లక్ష, సుజీత్ నారాయణ్ ఇంట్లో రూ.లక్ష, పంజాగుట్టలో ఉపాధ్యాయురాలైన రమా గుప్తా వద్ద రూ.లక్ష కాజేశారు. నిజామాబాద్ జిల్లాలోని జక్రాన్‌పల్లిలో ఉన్నట్లు పోలీసులు గుర్తించి వారిని అరెస్ట్ చేశారు.

నిలిపి ఉంచిన విమాన ఇంజిన్ భాగాలు ధ్వంసం

పోలీసులకు అపోలో యాజమాన్యం ఫిర్యాదు

బేగంపేట, న్యూస్‌టుడే: అపోలో యాజమాన్యానికి చెందిన ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్ భాగాన్ని గుర్తుతెలియని వ్యక్తులు స్వల్పంగా ధ్వంసం చేశారు. అపోలో ఆసుపత్రుల ముఖ్య సెక్యూరిటీ అధికారి జగ్జీత్‌సింగ్ బేగంపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎయిర్‌క్రాఫ్ట్ వీటీ-పీసీఆర్‌ను బేగంపేట విమానాశ్రయంలో పార్క్ చేస్తుంటారు. ఈ సంవత్సరం ఏప్రిల్ 5 ముందు రెండు వారాల పాటు విమానాశ్రయంలోనే నిలిపి ఉంది. ఏప్రిల్ 5న బయల్దేరి చెన్నై వెళ్లి అక్కడ ల్యాండ్ అయ్యాక పరిశీలిస్తే ఇంజిన్ భాగంలో మరికొన్ని పరికరాలు ధ్వంసమై కనిపించాయి. ఎవరో కావాలనే నష్టం కలిగించారని తేలింది. నెలలు గడిచిపోతున్నా బాధ్యులు ఎవరో తేలలేదు. సీసీ ఫుటేజీ అందితే దీనిపై స్పష్టత వస్తుందని ఇన్‌స్పెక్టర్ రామయ్య తెలిపారు.

దుస్తులూడదీసి.. బాలురపై దాడి

బోడుప్పల్, న్యూస్‌టుడే: నగల దుకాణానికి కాపలాగా ఉన్న బాలురు డబ్బు అడగడంతో వారిపై దాడి జరిగింది. దాడి దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. బోడుప్పల్ హనుమాన్‌నగర్‌లో ముకేష్ సింగ్ చౌదరి నగల దుకాణం నిర్వహిస్తున్నారు. నేపాల్‌కు చెందిన బీస్తా పీరం(16), పారోజ్(14) నగల దుకాణం పైఅంతస్తులో అద్దెకు ఉంటూ రాత్రి కాపలాదారులుగా ఉంటున్నారు. ఇంటి యజమాని సూచనతో దుకాణ యజమాని ముకేష్‌సింగ్ చౌదరిని డబ్బులు అడగడంతో అతను వారిపై చేయి చేసుకున్నాడు. బాలురు ఎదురు తిరగడంతో అర్జున్, మనీష్, చెన్నారాం, గణేష్, రామేష్, రాకేష్.. బాలల దుస్తులు ఊడదీసి రబ్బర్ ట్యూబ్‌తో కొటారు. మేడిపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. బాలురను ఆసుపత్రికి తరలించారు.

నొప్పులకు ఆధునిక పద్ధతుల్లో చికిత్స



శిక్షణ ఇస్తున్న డాక్టర్ నాగలక్ష్మి

రెజిమెంటల్‌బజార్: కిమ్స్ ఆసుపత్రిలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ పెయిన్ మెడిసిన్ అండ్ ఎనస్థీషియాలజీ ఆధ్వర్యంలో 3 రోజుల వర్క్‌షాపును ఆసుపత్రి సీఎండీ డాక్టర్ భాస్కర్‌రావు ప్రారంభించారు. అనుభవజ్ఞులైన నిపుణులతో ఈ వర్క్‌షాప్‌ను ఎనస్థీషియాలజీ విభాగాధిపతి డాక్టర్ నరేష్‌కుమార్ రెడ్డి నేతృత్వంలో కన్సలెంట్ పెయిన్ ఫిజిషియన్ డాక్టర్ నాగలక్ష్మి పట్నాల, ఉస్మానియా మెడికల్ కాలేజ్ అనస్థీషియాలజీ విభాగం నుంచి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీదేవి నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. నొప్పి నివారణ క్లినిక్‌లలో నొప్పిని సమర్థంగా తొలగించడానికి అల్ట్రాసౌండ్, ఫ్లూరోస్కోపీల విస్తృత వాడకంపై ప్రధానంగా దృష్టిపెట్టామన్నారు. వెన్ను నొప్పి, కేన్సర్ నొప్పి లాంటి దీర్ఘకాల సమస్యలు సంప్రదాయ వైద్యంతో తగ్గవని, వాటిని పెర్క్యుటేనియస్ చికిత్సలతో నయం చేయవచ్చన్నారు.



డిజిడల్ సూచిక

ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కలిగించే డిజిటల్ సూచికలు ఇలా మూలన పడ్డాయి. దీంతో వీటి కొనుగోలుకు ఖర్చు చేసిన ప్రజాధనం వృథా అయింది. అల్కాపురి చౌరస్తాలో కనిపించింది

బల్దియాలో శ్రమదోపిడీ

రికార్డుల్లో ఉన్నది **210 మంది**

ప్రస్తుతం పనిచేస్తున్నది.. **202 మంది**


వారికిచ్చే జీతం.. **రూ.10 వేలు మాత్రమే**

అదనపు కార్మికులకు అన్యాయం

ఈనాడు, హైదరాబాద్, చందానగర్, న్యూస్‌టుడే: జీహెచ్‌ఎంసీలో పనిచేస్తున్న అదనపు కార్మికులు నాలుగేళ్లుగా శ్రమ దోపిడీకి గురవుతున్నారు. కోవిడ్ వ్యాప్తి తీవ్రంగా ఉన్న సమయంలో బల్దియా ఆరోగ్య విభాగం 200 మందికిపైగా కార్మికులను అత్యవసర సేవలకు తాత్కాలిక ప్రాతిపదికన నియమించుకుంది. వారంతా కరోనా వ్యాప్తి నివారణ చర్యల్లో ప్రాణాలకు తెగించి పనిచేశారు. సోడియం హైపో క్లోరైట్ ద్రావణాన్ని పిచికారీ చేయడం, ఇంటింటి సర్వే, బాధితుల తరలింపు వంటి చర్యల్లో కీలకంగా పనిచేశారు. కరోనా అనంతరం వారి సేవలను జీహెచ్‌ఎంసీ అలాగే కొనసాగిస్తోంది. ప్రైవేటు గుత్తేదారుకు కాంట్రాక్టు ఇచ్చి ఆయన ద్వారా వారికి వేతనాలు అందేట్లు అప్పటి అధికారులు ఏర్పాట్లు చేశారు. వారికి నెల జీతం రూ.10 వేలు మాత్రమే అందడం.. అదీ సమయానికి రాకపోవడంతో కుటుంబ పోషణ, ఇంటి అద్దె, పిల్లల చదువు, వైద్యం వంటి అవసరాలను తీర్చుకోలేక కార్మికులు తీవ్ర అవస్థ పడుతున్నారు. తమ ఇబ్బందులను మొరపెట్టుకోగా గత కమిషనర్ ఆమ్రపాలి వారి కష్టాన్ని గుర్తించారు. వెంటనే ఈఎస్‌ఐ, పీఎఫ్ సదుపాయాలను వర్తింపజేస్తూ కార్మికులుగా నియమించుకోవాలని ఎంటమాలజీ విభాగాన్ని ఆదేశించారు. తాజాగా ఆమె ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లడం, ఆ స్థానంలో కొత్త కమిషనర్ రావడంతో వారి పరిస్థితి ఏమిటన్నది ప్రశ్నార్థకంగా మారింది.

జోన్ల వారీగా సిబ్బంది

జోన్	సిబ్బంది
ఖైరతాబాద్	44
కూకట్‌పల్లి	30
శేరిలింగంపల్లి	30
చార్మినార్	34
సికింద్రాబాద్	34
ఎల్బీనగర్	30



'నిరుద్యోగులే కాంగ్రెస్‌ను గెలిపించారన్న విషయాన్ని సీఎం మర్చిపోతున్నారు'



సంజీవయ్య సంక్షేమ భవన్ ఎదుట ధర్నాలో ఆర్.కృష్ణయ్య

మెహిదీపట్నం: విద్యార్థులు, నిరుద్యోగులే కాంగ్రెస్‌ను గెలిపించారన్న సంగతి సీఎం రేవంత్‌రెడ్డి మర్చిపోతున్నారని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ఆరోపించారు. విద్యార్థుల డిమాండ్ల సాధనకు మాసబ్‌ట్యాంక్‌లోని దామోదరం సంజీవయ్య సంక్షేమ భవన్ ఎదుట శుక్రవారం ధర్నాలో ఆర్.కృష్ణయ్య పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న రూ.4వేల కోట్ల ఫీజు బకాయిలను విడుదల చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ 20 లక్షల పేద విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతోందన్నారు. ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, దీంతో విద్యార్థులు పై చదువులు, ఇంటర్వ్యూలకు వెళ్లడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారానికి విద్యార్థులు రోడ్డెక్కుతుంటే అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఫీజు బకాయిల విడుదల, ఉపకార వేతనాలు, మెస్ ఛార్జీలు పెంచకుంటే ఉద్యమాన్ని తీవ్రం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బీసీ సంక్షేమ సంఘం, విద్యార్థి సంఘాల నేతలు ధర్నాలో పాల్గొన్నారు.

చంచల్‌గూడ జైలు నుంచి జానీ మాస్టర్ విడుదల

చంచల్‌గూడ, న్యూస్‌టుడే: సహాయ నృత్య దర్శకురాలు ఇచ్చిన ఫిర్యాదుతో అరెస్టయి చంచల్‌గూడ జైల్లో విచారణ ఖైదీగా ఉన్న కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ శుక్రవారం సాయంత్రం బెయిల్‌పై విడుదలయ్యారు. లైంగిక వేధింపుల ఫిర్యాదుతో ఆయనపై కేసు నమోదైన సంగతి తెలిసిందే. గత నెల 19న జానీ మాస్టర్‌ను గోవాలో అరెస్టు చేసి చంచల్‌గూడ జైలుకు తరలించారు. మొదట రంగారెడ్డి పోక్సో న్యాయస్థానంలో బెయిల్ కోసం ఆయన ప్రయత్నించగా అనుమతి లభించలేదు. తాజాగా వేసిన పిటిషన్‌తో ఆయనకు గురువారం కోర్టు బెయిల్ మంజూరు చేసింది. శుక్రవారం జైలు అధికారులు జానీ మాస్టర్‌ను విడుదల చేశారు.

గ్రీజు వంటి నూనె.. కుళ్లిన ఆహార పదార్థాలు

- హోటళ్లు, మిఠాయి దుకాణాల్లో దారుణాలు
- టాస్క్‌ఫోర్స్ తనిఖీల్లో వెలుగులోకి



యూసుఫ్‌గూడలోని అల్ మతమ్ అల్ హింద్ అరేబియన్ మండీలో.


ఈనాడు, హైదరాబాద్: నగరంలోని పలు హోటళ్లు, మిఠాయి దుకాణాల్లో రాష్ట్ర టాస్క్‌ఫోర్స్ బృందం తనిఖీలను కొనసాగిస్తోంది. గడిచిన మూడ్రోజుల్లో గుర్తించిన లోపాలను అధికారులు శుక్రవారం 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. చైతన్యపురి, అమీర్‌పేట, యూసుఫ్‌గూడ ప్రాంతాల్లోని హోటళ్లు, బార్ అండ్ రెస్టారెంట్, బేకరీలు, మండీ హౌజ్‌లు, షవర్మ తయారీ కేంద్రాల్లో తనిఖీలు చేపట్టగా.. దారుణమైన పరిస్థితులు వెలుగులోకి వచ్చాయి. తినడానికి ఏమాత్రం పనికిరాని కూరగాయలు, మాంసం, క్యాన్సర్ కారక రంగులు, ఉపయోగిస్తుండటంతోపాటుగా గ్రీజులా మారిన వంట నూనె, ఇతరత్రా లోపాలు బయటపడ్డాయి.


యూసఫ్‌గూడలో.. ● ఏజీ కాలనీలోని మహమ్మదీయ షవర్మ కేంద్రంలో.. గ్రీజులా మారిన నూనె, షవర్మ తయారీలో తుప్పు పట్టిన పాత్రల వినియోగం, ఫ్రిడ్జిలో కుళ్లిన ఆహార పదార్థాలు, ఫుడ్ లైసెన్సు లేకపోవడం తదితర లోపాలు.

● రాజీవ్‌నగర్‌లోని అల్ ఖాసీం ది మండీ హౌజ్‌లో.. అపరిశుభ్రంగా ఉన్న వంట గదిలో నేలపైనే వంట సామగ్రిని ఉంచడం, ఫ్రిడ్జిలో మురుగువంటి నీరు, జిగటగా మారిన పైకప్పు, ఎగ్జాస్ట్ ఫ్యాన్, పొయ్యి తదితరాలు..● అల్ మతమ్ మదీనా మండీలో.. ఇరుకు గదిలో అపరిశుభ్రంగా ఉన్న వంటగది, సింథటిక్ రంగుల వినియోగం, నేలపై చెత్త, ఇతరత్రా..● అల్ మతమ్ అల్ హింద్ అరేబియన్ మండీలో..అపరిశుభ్ర వంట గది, చిమ్ని, వ్యర్థాలు, బొద్దింకలు..

అమీర్‌పేటలో.. ● వాసిరెడ్డి హోమ్ ఫుడ్స్‌లో.. (లైసెన్సు లేదు) వంట మనుషుల వస్త్రధారణ సరిగా లేకపోవడం, బొద్దింకలు, తయారీదారుల వివరాల్లేని 'రెడీ టూ ఈట్' తినుబండారాల విక్రయం.● వినూత్న ఫుడ్స్ .. (లైసెన్సు లేదు) లేబుల్స్ లేకుండా ఆహార పదార్థాల అమ్మకం, అపరిశుభ్రత ● ఆగ్రాస్వీట్స్‌లో.. (లైసెన్సు లేదు) గడువు ముగిసిన చుడవ, బేల్, ఇతర వస్తువుల అమ్మకం.● దిల్లీ మిఠాయివాలాలో.. ఎలుకలు, బొద్దింకలు, తెరచి ఉంచిన చెత్త డబ్బాలు, సవ్యంగా భద్రపరచని సరకులు.

చైతన్యపురిలో.. ● శిల్పి ఎలైట్ రెస్టారెంట్ అండ్ బార్‌లో.. వంట మనుషుల వైద్య పరీక్షల రికార్డులు లేకపోవడం, వంటగది ఫ్లోరు, పైకప్పు జిగటగా ఉండటం, మూతల్లేని చెత్త డబ్బాలు, మురుగు, ప్రమాణాల ప్రకారం లేని ఫ్రిడ్జిలు, కుళ్లిన కూరగాయలు, బొద్దింకలు, సింథటిక్ రంగుల లభ్యత..● బాహార్ బిర్యానీ కేఫ్‌లో.. వంట గది తలుపులు అపరిశుభ్రంగా ఉండటం, నిలిచిన మురుగు, తుప్పు పట్టిన వంట సామగ్రి, ఫ్రిడ్జిలో అపరిశుభ్రత, గడువు తీరిన హాట్ పెప్పర్ సాస్, చాక్‌లెట్ ఫ్లేవర్ సిరప్, కోడి మాంసాన్ని నేరుగా ఫ్రిడ్జిలో ఉంచడం వంటి లోపాలు.





ఎన్నేళ్లైనా బాగుచేసే మార్గం లేనట్లేనా?

నేరేడ్‌మెట్ ఆర్‌కె పురం పైవంతెన రహదారి ఇది. కంకర తేలి, గుంతలు, పడి వాహనదారులకు నరకప్రాయంగా మారింది. పాదబాట ధ్వంసమైంది. రాత్రుళ్లు ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి.



(c) eenadu

పురాతన బండరాళ్ల పరిరక్షణకు హైడ్రా కృషి


చిత్రాలను తిలకిస్తున్న రంగనాథ్

మాదాపూర్, న్యూస్‌టుడే: పర్యావరణంలో చెరువులు, కుంటలు, నాలాలు, పార్కులతో పాటు సహజసిద్ధమైన రాళ్లు, గుట్టలు అంతే కీలకమని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. నగరం చుట్టూ ఉన్న పురాతనమైన బండరాళ్లను పరిరక్షించుకునేందుకు హైడ్రా తరఫున కృషి చేస్తామన్నారు. శుక్రవారం మాదాపూర్‌లోని చిత్రమయి స్టేట్ ఆర్ట్‌గ్యాలరీలో ఏర్పాటు చేసిన చిత్రప్రదర్శన చూపరులను ఆలోచింపజేస్తోంది. సొసైటీ టూ సేవ్ రాక్స్ అనే స్వచ్ఛంద సంస్థ ఇంటర్నేషనల్ జియోడైవర్సిటీ వారోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనను హైడ్రా కమిషనర్ రంగనాథ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ నివేదిక ప్రకారం 45 ఏళ్లలో నగరంలోని 61శాతం చెరువులు ఆక్రమణకు గురయ్యాయన్నారు. జలవనరుల పరిరక్షణకు హైడ్రా చేపట్టిన కఠినమైన చర్యల కారణంగా ప్రజలకు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ల మీద అవగాహన వచ్చిందన్నారు. ఇప్పుడు చెరువుల వద్ద నిర్మాణాల్లో ఫ్లాట్లలను, స్థలాలను కొనుగోలుచేసేందుకు ప్రజలు ముందుకురావడం లేదన్నారు. హైడ్రా చర్యలు ఆగలేదు, మరింత యాక్టివ్‌గా పనిచేసేందుకు సిద్ధమవుతుందన్నారు. చట్టప్రకారం మరింత అధికారాన్ని బలాన్ని సమకూర్చుకొని బలమైన శక్తిగా అన్ని అధికారాలతో మళ్లీ రంగంలోకి దిగుతుందని చెప్పారు.

కృత్రిమ మేధతో భారత్ జెన్ పోర్టల్

'ఈ-విక్రయ్' రూపకల్పనలో ట్రిపుల్‌ఐటీ హైదరాబాద్ భాగస్వామ్యం



ఈనాడు, హైదరాబాద్: అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ఈ-కామర్స్ సంస్థల తరహాలో కేంద్ర ప్రభుత్వం తొలిసారిగా కృత్రిమ మేధతో కూడిన 'భారత్ జెన్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ పోర్టల్‌లో ఈ-విక్రయ్ ద్వారా దేశవ్యాప్తంగా ఎవరైనా సరే.. వస్తువులను కొనుగోలు చేయవచ్చు. కార్పొరేటు కంపెనీలు, వాణిజ్య సంస్థలు తమ ఉత్పత్తులను 'ఈ-విక్రయ్' ద్వారా విక్రయించవచ్చు. ఇప్పటివరకూ ఈ-కామర్స్ సంస్థల్లో ఆంగ్లంతోపాటు కొన్ని ప్రాంతీయ భాషలు మాత్రమే అందుబాటులో ఉండగా భారత్ జెన్ పోర్టల్‌లో ఇంగ్లిష్, హిందీ సహా అన్ని ప్రాంతీయ భాషలు అందుబాటులో ఉన్నాయి. భారత్ జెన్ పోర్టల్‌లోని అంశాలు, సైబర్ టెక్నాలజీ, కృత్రిమ మేధ వంటివాటి సమ్మిళితంగా ఈ పోర్టల్ ఉండాలన్న లక్ష్యంతో ఐఐటీ బాంబే అధికారులు.. ఐఐటీ మద్రాస్, ఐఐటీ కాన్పూర్, ఐఐటీ మండి, ఐఐటీ హైదరాబాద్‌తోపాటు ఐఐఎం ఇండోర్, ట్రిపుల్‌ఐటీ హైదరాబాద్‌ను భాగస్వాములను చేశారు. ప్రాంతీయ భాషల్లో పదాలను టైప్ చేసేందుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని ట్రిపుల్‌ఐటీ హైదరాబాద్ ప్రొఫెసర్ రవికిరణ్ సర్వదేవ భట్ల రూపొందించారు. ఒక వస్తువును వివిధ రాష్ట్రాల్లో ఎలా వ్యవహరిస్తారో అలాగే దాని పేరుంటుందని రవికిరణ్ శుక్రవారం తెలిపారు. ఉదాహరణకు రోకలి, రోలు వంటివాటిని ఆంగ్లంలో ఏమంటారో మనలో కొంతమందికి తెలీదు. మనం తెలుగులో చీర అంటే హిందీలో సాడీ, ఇంగ్లిష్‌లో శారీ అంటారు. ఈ పోర్టల్‌లో ఇలాంటివన్నీ వేర్వేరుగా అందుబాటులో ఉంటాయని వివరించారు.

30 సెకన్లలో వస్తువుల వివరాలు

భారత్‌జెన్ పోర్టల్‌లోని ఈ-విక్రయ్ ద్వారా వస్తువులను విక్రయించేవారికి చాలా సమయం ఆదా అవుతుందని రవికిరణ్ పేర్కొన్నారు. కార్పొరేట్ కంపెనీలు తమ ఉత్పత్తులను విక్రయించేందుకు ఆ వస్తువు ఫొటో, విశేషణాలు వివరంగా టైప్ చేయాలి. ఇందుకోసం వారికి కనీసం 6 నిమిషాలు పడుతోంది. ఇందుకు భిన్నంగా భారత్ జెన్ పోర్టల్‌తో 30 సెకన్లలో వారి వస్తువు వివరాలు అప్‌లోడ్ చేసేందుకు వీలుంది. వస్తువు ఫొటో, మోడల్‌ను నమోదు చేయగానే కృత్రిమమేధ ఆ వస్తువు వివరాలను సెకన్ల వ్యవధిలో చెప్పేస్తుందని రవికిరణ్ వివరించారు.

ధర్మరాజు విజ్ఞత నేటికీ అనుసరణీయం


గరికిపాటి దంపతులతో నాగ్యా దంపతులు, కుటుంబ సభ్యులు

సికింద్రాబాద్, న్యూస్‌టుడే: దక్షిణ మధ్య రైల్వేకు చెందిన ఆంధ్ర లలితకళాసమితి ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి సికింద్రాబాద్ రైల్‌నిలయం ఆడిటోరియంలో జరిగిన 'మహాభారతంతో ధర్మరాజు పాత్ర ఔచిత్యం' అనే అంశంపై ప్రముఖ విద్వాంసుడు, పద్మశ్రీ పురస్కార గ్రహీత గరికిపాటి నర్సింహారావు చేసిన ప్రసంగం ఆహూతులను ఆకట్టుకుంది. దక్షిణ మధ్య రైల్వే ఐఆర్‌టీఎస్ ప్రిన్సిపల్, ఆపరేటింగ్ మేనేజర్ బి.నాగ్యా పదవీ విరమణ సందర్భాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. మహాభారతంలో ధర్మరాజు జన్మించినప్పటి నుంచి స్వర్గానికి చేరుకునే వరకు ఆయన ప్రదర్శించిన ధర్మవిజ్ఞతను గరికిపాటి విపులంగా చెప్పారు. లలితకళా సమితి అధ్యక్షురాలు కె.పద్మజ, ఉపాధ్యక్షులు రవి పి.పాడి, సంయుక్త కార్యదర్శి ఎస్కే చాంద్‌పాషా, మంత్రి భుజంగరావు, రవూఫ్ పాల్గొన్నారు.

టీజీ జాక్‌లో 'ట్రెటా' భాగస్వామ్యం



జగదీశ్వర్‌ను సత్కరిస్తున్న వినోద్‌కుమార్, వెంకటయ్య తదితరులు

బషీర్‌బాగ్ న్యూస్‌టుడే: తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ ఐకాసలో భాగస్వామి అయినట్లు తెలంగాణ విశ్రాంత ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం(ట్రెటా) రాష్ట్ర అధ్యక్షుడు పీఎస్ వినోద్‌కుమార్, ప్రధాన కార్యదర్శి పూరి వెంకటయ్యలు తెలిపారు. ఈ మేరకు ఐకాస ఛైర్మన్ మారం జగదీశ్వర్, ఇతర నేతలను నాంపల్లిలోని టీఎన్‌జీవో భవన్‌లో కలిసి ఈ విషయం స్పష్టం చేసినట్లు వెల్లడించారు. సంఘం నేతలు ప్రభాకర్‌రావు, నర్సింగ్‌రావు, ఆనందమూర్తి పాల్గొన్నారు.

సాంస్కృతిక, నైపుణ్యాల వేడుక స్వదేశీ మేళా


మాట్లాడుతున్న ఇంద్రసేనారెడ్డి

ఖైరతాబాద్, న్యూస్‌టుడే: స్వదేశీ జాగరణ్ మంచ్ నిర్వహిస్తున్న స్వదేశీ మేళా మన సాంస్కృతిక వారసత్వం, నైపుణ్యాల వేడుక అని త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి అన్నారు. స్వదేశీ జాగరణ మంచ్, స్వావలంబి భారత్ అభియాన్ ఆధ్వర్యంలో పీపుల్స్ ప్లాజాలో కొనసాగుతున్న స్వదేశీ మేళాలో శుక్రవారం జరిగిన కార్యక్రమానికి ఆయన అతిథిగా హాజరై మాట్లాడారు. జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ ప్రొ.వెంకటేశ్వర్‌రావు, స్వదేశీ జాగరణ్ మంచ్ తెలంగాణ ప్రాంత కన్వీనర్ హరీశ్ బాబు, గంగోత్రి డెవలపర్స్ ఛైర్మన్ మధురాంరెడ్డి, స్వావలంబి భారత్ అభియాన్ ప్రాంత కన్వీనర్ జి.రమేష్‌గౌడ్, కన్వీనర్ ఇంద్రసేన్‌రెడ్డి, కో-కన్వీనర్లు సిద్దుల అశోక్, ఈశ్వర్ పాల్గొన్నారు.





చూసేందుకు చిన్నసైజు ఎలుగుబంటిలా, సింహం పిల్లలా కనిపిస్తున్నాయి కదూ.. చైనాకు చెందిన చౌచౌ బ్రీడ్ శునకాలను పెంచుకొనేందుకు నగరవాసులు ఇష్టపడుతున్నారు. అంబర్‌పేట డీడీ కాలనీ, దిల్‌సుఖ్‌నగర్‌లో వాటి యజమానులతో కలిసి కనిపించాయి.

పార్లమెంటులో గోసంరక్షణ బిల్లు ప్రవేశపెట్టాలి


కిషన్‌రెడ్డితో జస్మత్‌పటేల్, సౌరబ్ బోరా, గోసంరక్షణ సంస్థల ప్రతినిధులు

కాచిగూడ, న్యూస్‌టుడే: పార్లమెంటులో గోసంరక్షణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించాలని కేంద్ర ప్రభుత్వాన్ని తెలంగాణ గోసంరక్షణ సంస్థలు కోరాయి. శుక్రవారం యూపీలోని లఖ్‌నవూ ఎమ్మెల్యే డా.నీరజ్‌బోరా సహా తెలంగాణ లౌఫర్‌కా ఫౌండేషన్ ఛైర్మన్ జస్మత్‌పటేల్, ప్రతినిధులు రితీష్ జాగిర్దార్, సతీష్‌జాజు, విష్ణువర్ధన్‌రెడ్డి, సౌరబ్‌పాండే, పింటూ కచ్‌వా తదితరులు కిషన్‌రెడ్డిని కలిసి కోరారు.

ప్రశాంతంగా హెచ్‌సీయూ విద్యార్థి సంఘం ఎన్నికలు

గచ్చిబౌలి, న్యూస్‌టుడే: హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో స్టూడెంట్స్ యూనియన్ ఎన్నికల పోలింగ్ శుక్రవారం ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 28 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేయగా విద్యార్థులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మాదాపూర్ డీసీపీ వినీత్, ఏసీపీ శ్రీకాంత్‌లు బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు. శనివారం ఉదయం ఓట్ల లెక్కింపు జరగనుంది.

MARGADARSI CHIT FUND PVT. LTD. Chit Groups are available at our DILSUKHNAGAR BRANCH.			
CHIT GROUP	DURATION IN MONTHS	MONTHLY INSTALLMENT	CHIT VALUE
LT VV D	50	2,00,000	1,00,00,000
LT V D	50	1,00,000	50,00,000
LT D D	50	50,000	25,00,000
LT C D	50	30,000	15,00,000
LT X D	50	20,000	10,00,000
LT T D	50	10,000	5,00,000
LT S D	50	6,000	3,00,000
FT WA D	40	2,50,000	1,00,00,000
FT N D	40	12,500	5,00,000
TT B D	30	5,000	1,50,000
TT X D	30	20,000	6,00,000
TT T D	30	10,000	3,00,000
ST I D	25	40,000	10,00,000

Please contact Branch Manager **Mr.CVM SARMA** for further details.
Mobile Nos: 8106022777, 8008771496 Land Line No: 040-23449320/21

ఓయూ ఒప్పంద ఉద్యోగుల క్రమబద్ధీకరణకు వినతి


వీసీ కుమార్‌ను సత్కరిస్తున్న సుదర్శన్

అంబర్‌పేట, న్యూస్‌టుడే: ఉస్మానియా విశ్వవిద్యాలయం(ఓయూ)లో పనిచేస్తున్న సుమారు 2500 మంది ఒప్పంద ఉద్యోగుల సేవలను క్రమబద్ధీకరించాలని శివసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్ కోరారు. సంబంధిత ఉద్యోగుల సమస్యలను సైతం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సత్వరం పరిష్కరించాలని అభ్యర్థించారు. శుక్రవారం శివసేన రాష్ట్ర అధికార ప్రతినిధి గణేష్‌తో కలిసి ఓయూ ఉపకులపతి కుమార్ మొలుగరంను కలిసి విజ్ఞప్తి చేశారు. ఓయూలో ఒప్పంద ఉద్యోగులు ఏళ్ల తరబడి పని చేస్తున్నా.. వారి సేవలను క్రమబద్ధీకరించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలు జనవరిలో

రాయదుర్గం, న్యూస్‌టుడే: ప్రపంచ తెలుగు సమాఖ్య 12 ద్వివార్షిక అంతర్జాతీయ మహా సభలు జనవరి 3-5 వరకు మాదాపూర్ హెచ్ఐసీసీలో నిర్వహిస్తున్నట్లు సమాఖ్య ఛైర్‌పర్సన్ వీఎల్ ఇందిరాదత్ తెలిపారు. శుక్రవారం మాదాపూర్‌లోని ఓ హోటల్‌లో ఆమె మీడియాతో మాట్లాడుతూ 45 దేశాల్లోని 150 ప్రపంచ తెలుగు సమాఖ్య అనుబంధ సంఘాల ప్రతినిధులు హాజరుకానున్నారని వివరించారు. కార్యక్రమాల్లో భాగంగా సినీ, పారిశ్రామిక తదితర రంగాల తెలుగు ప్రముఖులను సత్కరించనున్నట్లు వెల్లడించారు. నిర్వహణ కమిటీ ప్రతినిధులు సాయి, విజయలక్ష్మి, హరీష్‌చంద్రప్రసాద్ మాట్లాడుతూ.. సమాఖ్య అనుబంధ సంఘాల ప్రతినిధులతోపాటు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 2వేల మంది వరకు హాజరుకానున్నట్లు తెలిపారు. అనుబంధ సంఘాల ప్రతినిధుల సమావేశాలు, వ్యాపార, పారిశ్రామికవేత్తల సదస్సులు ఉంటాయని, వారితో యువతకు ముఖాముఖి కార్యక్రమాలూ నిర్వహిస్తామని చెప్పారు. కార్యక్రమంలో నిర్వహణ కమిటీ వైస్ ఛైర్‌పర్సన్ కవిత దత్ పాల్గొన్నారు.


కార్యక్రమంలో ఇందిరాదత్ తదితరులు

EENADU eClassifieds

AUTO

VEHICLES FOR SALE

TS-07-UM-4402 Mahindra Supro Profit Model 2023 ★ TS-15-FA-6752 Maruti Alto 800 Model 2020 ★ TG-07-H-7580 Maruti Celerio Model 2022 ★ Are for Sale in As is Where is Condition. Sundaram Finance Ltd. ✆ 94409 09718, 94409 09706.

BUSINESS SERVICES

BUSINESS OFFER

Be An Entrepreneur, Build Your Part Time Business, Call for A Complete Financial Freedom: Call 10am to 5pm only. ✆ 98499 89951.

Good opportunity monthly income, invites good investors for group of educational institutions hyd. Ph: 8639364374

New Paper Plates company for Rent at Kowkur, Alwal circle, Secunderabad. Intrested Parties Pls. call ✆ 7799165555.

Invest Rs.10L to 30L in a Top Organic food Business for the Best Short- Term Returns. Guided by Business Mentor Srinivas Sarakadam. ✆ 99851 23485.

బార్ మరియు పబ్ నిజామాబాద్‌లో నడుపుటకు పెట్టుబడి పెట్టి నడిపే పార్టనర్ కావలెను. 9392386123.

BUILDING CONSTRUCTION

We do all Kinds of Building Structural Problems, Including, Waterproofing, Walls Repair and Roof Repairs are Analysed Thoroughly Using (Profometer, Rebar Scanner, Ultra Sounds, Rebound Hammer Corrosion Meter Moisture Meter) and Restore it with International Standards and Equipments. ✆ 93475 32044/ 77910 79999/ 99855 61924.

100% వాస్తు, క్వాలిటీ మెటీరియల్స్‌తో, తక్కువ Sft రేట్లలో, ఇంజనీర్ల పర్యవేక్షణలో, తక్కువ సమయంలో ఇల్లు కట్టి ఇవ్వబడును. ✆ 8333030667

HMDA అనుమతులతో అతి తక్కువ ధరలో అత్యుత్తమ నాణ్యతతో అనుకున్న సమయంలో హౌస్ కన్‌స్ట్రక్షన్ చేయబడును. భూషణ్ కన్‌స్ట్రక్షన్స్ & డెవలప్పర్స్ Call: 9063737628

నిజాయితీగా మీ ఇంటిని మీరే అత్యద్భుతంగా మా ద్వారా నిర్మించుకొనే అవకాశం అన్ని ఖర్చులు మీరే స్వయంగా చెల్లించే విధంగా. సంప్ర॥ అలేఖ్య బిల్డర్స్. ✆ 9908969609.

FINANCIAL SERVICES

స్కూల్స్/కాలేజెస్, హౌసింగ్ మరియు మార్టిగేజ్ 10 Lakhs ఆపైన బ్యాంకులు/pvt Finance. సలహా కొరకు సంప్ర॥ రెయిన్‌బో అసోసియేట్స్, Hyd. Ph:9642319696

CHITS

Reg. Chits: 5L, 10L, 15L, 25L, 50L, 1Cr and above Chits. For good service & Commitments. please contact: 9493266649

కపిల్ చిట్స్ & CVR చిట్స్‌లో లక్ష నుండి కోటి రూపాయల చిట్స్, న్యూ మరియు వేకెంట్ చిట్స్ కలవు. Ph: 9573130999.

FOOD

SWEETS

మావద్ద స్వీట్స్ కాజుబర్ఫి, సోన్‌పాపిడి & రోల్స్ మైసూర్‌పాక్, రసగుల్లా, గులాబ్ జామ్, చమ్-చమ్ మొ॥. శ్రీనివాస సత్యనారాయణ బాటీ, బేగంబజారు. 9515650304/ 9849641007.

INDUSTRY

MACHINERY FOR SALE

Welded Mesh Manufacturing Industry For Sale @ Guntur. Ph: 99000 93092

INDUSTRIAL SHED

25000 Sq.ft Industrial Shed for lease at Exit-4, Sultanpur suitable for Warehouse and Industry. Ph: 9849071722

PERSONAL CLASSIFIEDS

LOST

I Patelkhana Mohan Rao resident of 2-3-18/16 Tulsi nagar colony, Golnaka Amberpet Hyderabad 500013, lost my saledeed bearing no 2089/2013 in the travel. If found please return the same immediately. My contact number: 8106308773.

PEOPLE CARE

OLD AGE HOME

ఈశ్వర్ హోంకేర్ సర్వీస్ 24 గం॥ వృద్ధులకు, పేషెంట్ల సేవకు, బేబీకేర్, ఇంటిపని వంటపనికి, పనిమనుషులను మీ ఇంటికి పంపగలం. ✆ 8374551099/ 9704723300.

JOBS

Wanted Accountant KGR Convention Infra. Ph: 9000924111.

Wanted Female P.A good looking & Comm skills good salary+ incentives & Digital Mktg Male. Good salary. Ph: 9907623333

Aayush now hiring Digital Marketing Exe's, Nature Cure Doctors, Kerala Female & Male Therapists/ Manager. Cont: 6309668111.

Staff for leading Caterers (Tellapur) F&B Manager, Asst Manager, Incharge, Kitchen Manager & Incharge, Store Incharge, Marketing Manager & Executive, Kitchen Steward, Chinese Cheff, Continental Cheff, Sweet Stall Sales Person & Manager. ✆ 98494 98038.

MNC Bank's DSA Urgently Required Collection Executives, Telecallers Freshers can also apply Salary+ Inceitnves. Call: 7386909580, 9010011167

@ Gachibowli. Sales Manager, Sales Executives. Tele-Caller, House Keeping Interior & Real Estate. Fixed Salary + Incnt. Ph: 7993519257.

Sarathi School Habsiguda, Hyd. Invites Cashier (B.Com) Accountant (Exp in GST, PF & ESI) & Admin Incharge (MBA- HR/ MCA) Walk in: 26th & 27th Oct 24, with Resume & Photograph. Ph: 9908205566. Mail to opportunityopened@sarathischool.org

Required ARC/ TIG Welders for a Manufacturing Company at Autonagar, Guntur. Attractive Salary Package Available for Experienced Welders Contact: 90631 83834.

Hiring Business Development Executives with an Attractive Salary and Incentives. Contact us at: 9182541527.

Tfcc office urgent required female receptionist (inter) male accountant degree. Ph: 89780 11247

MNC Opportunity : We are Looking for Retired Officials, Bankers, Housewives to Partner with us. Salary + Inctv. Upto 50K. ✆ 91001 79949.

శ్రీశ్రీశ్రీ హోటల్, ఖమ్మం నందు పనిచేయుటకు చైనీస్ మాస్టర్స్ మరియు అసిస్టెంట్స్ కావలెను. సంప్ర: 9121620696.

రియల్ ఎస్టేట్ రంగంలో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న కంపెనీలో రిసెప్షనిస్ట్, టెలికాలర్స్ & సైట్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. మంచి జీతం + కమీషన్ @ సన్ సిటీ, బండ్లగూడ జాగీర్. ✆ 8374083306/ 9391659320.

ఎలక్ట్రికల్ హౌస్‌వైరింగ్‌లో అనుభవం ఉన్న ఎలక్ట్రీషియన్స్ కావలెను. అర్హత: ITI (Electrical) వర్క్ లొకేషన్ కొండాపూర్, హైదరాబాద్. సంప్రదించండి: 8978192187.

ప్రముఖ కార్పొరేట్ ఆఫీస్ Sec'bad - భువనగిరిలో ప్లాట్లు మార్కెటింగ్ కోసం (M/F), BDO, (LIC, VRS, ఫ్రెషర్స్/ Exp) P/F టైం కావాలి. నెలకు అధిక సంపాదన. 9866645031.

హాస్పిటల్‌లో పనిచేయుటకు GNM, B.Sc నర్సు అనుభవం గల స్టాఫ్, 20 వేలు జీతం & వార్డు బాయ్స్, ఆయాలు, హౌస్‌కీపింగ్ స్టాఫ్, కుక్‌లు జీతం: 15 వేలు. 12 గం. డ్యూటీ. ఫుడ్, అకామిడేషన్ ఫ్రీ. RK హాస్పిటల్, కార్ఖానా, సికింద్రాబాద్. ✆ 9676532323, 9959932323.

రుద్రశ్రీ హౌసింగ్ మీరు M/F, VRS/Rtd. గృహిణులు, 30 సం॥ పైబడినవారైతే మరలా మేనేజర్‌గా పనిచేస్తూ నెలకు 70,000/- ఆపైన సంపాదన కొరకు. 8121684286.

కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్లని చూసుకోవడానికి స్త్రీ/పు॥ ఆయా, నర్సులు, వంటవారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15-40 వేలు. ఫ్రీ రూమ్+ భో॥ Hyd. Ph: 9182260297.

Nagole లో పనిచేయుటకు గుడ్ లుకింగ్ కలిగిన లేడీ రిసెప్షనిస్టు మరియు కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్ కావలెను. Female only. 9490547740.

హైదరాబాద్ & తెలంగాణా జిల్లాల్లోని ప్రముఖ టెలికాం టవర్ కంపెనీలో పనిచేయడానికి డిప్లొమా / ITI చదివిన ఎలక్ట్రీషియన్లు కావలెను. ఫోన్: 9966406784 / 9000700459/ 9177333093

MARKETING/ SALES

Wanted Sales executives for reputed company with two wheeler Preferable. Good Salary, Walk-in on working days 11am-4pm. Uppal. Ph: 9177113306.

Unistab needs young sales executive. Fluent Telugu, English, Hindi, willing to travel. contactus@unistab.com Ph: 9394360040

Join our top marketing firm We're hiring MBA holders for marketing roles with training provided. Ph: 6309658630

WANTED MARKETING Executives for Hyderabad city Freshers and Experienced Persons Required. Contact Cell: 96760 99099, 96181 93799.

రియల్ ఎస్టేట్ రంగంలో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న ప్రముఖ కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు ఉత్సాహవంతులైన యువతి / యువకులు కావలెను. శాలరీ + కమీషన్, ఫ్రీ ట్రైనింగ్ (freshers only). ✆ 9000926888

ప్రముఖ రియల్‌ఎస్టేట్ కంపెనీలో శ్రీశైలం హైవే & నాగార్జున సాగర్ హైవే రోడ్డు సైడ్ నందు గల ఓపెన్ ప్లాట్లు మార్కెటింగ్‌కి ఛానెల్ పార్టనర్స్ కావలెను. ✆ 8885586677, 9182638347.

FACULTY/ TEACHERS

Wanted Primary EVS Teacher & P.E.T. Beside TKR College, LB Nagar, Ql: Any Degree, Sal: 12K-16K. Con: 9618253290, 7680803231

Sarathi School Habsiguda, Hyd. Invites NTT PrT, TGT & PGTs, H.O.Ds of all Depts. Walk in: 26th & 27th Oct 24, with Resume & Photograph. Ph: 9908205566. Mail to opportunityopened@sarathischool.org

Wanted Trained/ Experienced Social Teacher to Teach VI - X. Vijay Mary High School, Opp: Rly Station, Malkajgiri. ✆ 9440235899.

DRIVERS

Wanted Experienced Car Driver near Seethafal mandi, Secunderabad. Interested Call: 9704698482.

ఘట్‌కేసర్‌లో ఇంజినీరింగ్ కాలేజీ నందు బస్సులు నడుపుటకు 5 సం॥లు హెవీ లైసెన్స్ గల డ్రైవర్లు కావలెను. కొండాపూర్, అజీజ్‌నగర్, బోడుప్పల్ ప్రాంతాల వారికి ప్రాధాన్యత. ఫోన్: 9951530159

ACCOUNTING

Urgent Req. Cashiers & Jr. Accountants with Min. 1yr Exp. ✆ 8008104447, 9154292297, 8008104461, 9550002233 work at Uppal, Kukatpally.

Wanted Accountant- Tally, GST and Income Tax Compliance and Office Asst- Word and Excel for Reputed Builders Company at Habsiguda. Call on 9441459061.

BANKING/ INSURANCE

స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్‌లో ఏజెంట్స్ కావలెను. No exam for LIC ఏజెంట్స్, ఇన్సెంటివ్స్, విదేశీయానం, life long income. 9247799830 Sr. మేనేజర్

SECURITY GUARDS

Wanted Exp Security Guards M/F for Engineering College near Secunderabad. Resume Send to: principalvieb@gmail.com.

TOURS AND TRAVELS

కార్తీకమాసం జ్యోతిర్లింగాలు భీమశంకర్, త్రయంబకేశ్వర్, ఘృష్ణేశ్వర్, ఔండా నాగనాథ్, పరళీ వైద్యనాథ్, షిరిడి, కొల్హాపూర్, పండరీపూర్, తుల్జాపూర్ + 20 క్షేత్రములు 8 రోజులు మహారాష్ట్ర ఏసీ బస్సు Nov. 4 & 26. లక్ష్మి టూర్స్. ✆ 98662 46466.

గుజరాత్, నాగేశ్వరం, సోమనాథ్ ద్వారక, 8 రో॥ 11 వేలు 21-11 * కర్నాటక, 22/11 శృంగేరి, గోకర్ణం మైసూర్, 7 రో॥ 10,500/- * అన్ని టూర్స్ మా స్వంత వంట భోజనం & రూమ్స్ సత్యసాయి. 9618933189.

3/11, రామేశ్వరం, కన్యాకుమారి, అరుణాచలం, కంచి, శ్రీరంగం, 10 రో॥ 17/1 మధుర, సోమనాథ్, ద్వారక, ఉజ్జయిని, ఓంకారేశ్వర్ 11 రో॥ 13/2, కాశీ, అయోధ్య, త్రై॥ బ॥ వ॥ భో॥. ✆ 9849274315.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు. ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నీటి సరఫరాకు అంతరాయం లేకుండా మరమ్మతులు


ఆసిఫ్‌నగర్ ఫిల్టర్ బెడ్ వద్ద పనులు పరిశీలిస్తున్న అశోక్‌రెడ్డి

ఈనాడు, హైదరాబాద్: గండిపేట జలాశయం నుంచి నగరానికి నీటిని సరఫరా చేసే కాండూట్ (కాలువ)కు అంతరాయం లేకుండా జలమండలి మరమ్మతులను చేపట్టింది. గండిపేట నుంచి ఆసిఫ్‌నగర్ ఫిల్టర్‌బెడ్‌ల మధ్య కాండూట్‌కి 14.5 కిలోమీటర్లలో సుమారు 45 చోట్ల లీకేజీలు ఉన్నాయి. గండిపేట్ కాండూట్‌కి పదేళ్లుగా కోకాపేట్, మణికొండ, పుప్పాలగూడ, జానకీనగర్, కౌసర్‌కాలనీ, ఎంఈఎస్ క్యాంపస్ తదితర ప్రాంతాల్లో తీవ్ర లీకేజీలు ఏర్పడ్డాయి. వాటిని అరికట్టడానికి మరమ్మతులు చేయాలంటే నీటి సరఫరాను నెల రోజుల పాటు నిలిపివేయాలి. తాజాగా నీటి సరఫరాను నిలిపివేయకుండానే జర్మన్ టెక్నాలజీతో లీకేజీలను అరికట్టేందుకు చెన్నైకి చెందిన ఓ సంస్థ ముందుకురాగా ఆసిఫ్‌నగర్ ఫిల్టర్‌బెడ్ వద్ద కాండూట్‌కి 10 మీటర్ల మేరకు గ్రౌటింగ్ చేసి పనులు చేపట్టారు. ఈ ప్రక్రియ విజయవంతం కావడంతో ఇతర ప్రాంతాల్లోనూ ఈదే తరహా పనులు చేపట్టాలని జలమండలి ఎండీ కె.అశోక్‌రెడ్డి ఆదేశించారు. గండిపేట నుంచి 26 ఎంజీడీల నీటిని నగరానికి సరఫరా చేసే సామర్థ్యంతో కాండూట్ ఉండగా ప్రస్తుతం 20 ఎంజీడీల నీటిని మాత్రం సరఫరా చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎండీ శుక్రవారం పనులను పరిశీలించారు. సీజీఎం రవీందర్‌రెడ్డి, ట్రాన్స్‌మిషన్ అధికారులు పాల్గొన్నారు.

28న 'జన గణనలో బీసీ కుల గణన' సదస్సు


మాట్లాడుతున్న బాల మల్లేష్ చిత్రంలో సీపీఐ, బీసీ సంఘాల నాయకులు

హిమాయత్‌నగర్, న్యూస్‌టుడే: దామాషా ప్రకారం బీసీలకు విద్య, ఉద్యోగాల్లోనే కాకుండా చట్టసభల్లో రిజర్వేషన్లను కల్పించడం ద్వారా బీసీలకు కొంతైనా సామాజిక న్యాయం దక్కుతుందని తెలంగాణ బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర నాయకులు ఎన్.బాలమల్లేష్ అన్నారు. హక్కుల సాధనే లక్ష్యంగా సమితి ఆధ్వర్యంలో ఈనెల 28న బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో 'జన గణనలో బీసీ కుల గణన' రాష్ట్ర సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. శుక్రవారం సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో బీసీ హక్కుల సాధన కమిటీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు సీహెచ్ దశరథ అధ్యక్షతన బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర నాయకుల సమావేశం నిర్వహించారు. రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వరరావు, ఆర్.కృష్ణమూర్తి, కె.ప్రమీల, జిల్లా కాసోజు మహాలక్ష్మి, బొడ్డుపల్లి కృష్ణ పాల్గొన్నారు.

ఐఐటీహెచ్‌లో స్టార్టప్, ఇన్వెస్టర్ల సదస్సు

సంగారెడ్డి టౌన్, కంది, న్యూస్‌టుడే: ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల ఉత్పత్తిదారులకు చేయూతే లక్ష్యంగా సంగారెడ్డి జిల్లా కంది ఐఐటీహెచ్‌లో శుక్రవారం స్టార్టప్, ఇన్వెస్టర్ల సదస్సు నిర్వహించారు. వీసీ సర్కిల్-ప్యూర్ ఈవీ అంకుర సంస్థల ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. 60 అంకుర సంస్థలు, 130 మంది యువ పారిశ్రామికవేత్తలు, దేశ విదేశాలకు చెందిన 30 మంది పెట్టుబడిదారులు ఇందులో భాగస్వాములయ్యారు. ఆధునిక సాంకేతికత ఆలోచనతో రూపొందించిన ప్రాజెక్టులతో ముందుకు వచ్చే అంకుర సంస్థల్లో పెట్టుబడులకు పలువురు ఆసక్తి చూపారు. అంతకు ముందు 'భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహన విప్లవం-భవిష్యత్తు' అనే అంశంపై రూపొందించిన శ్వేతపత్రాన్ని ఐఐటీహెచ్ అసోసియేట్ ప్రొఫెసర్, ప్యూర్ ఈవీ(ఎలక్ట్రికల్ వెహికిల్) వ్యవస్థాపక ఛైర్మన్ డా.నిషాంత్ దొంగరి ఆవిష్కరించారు.

గీత కార్పొరేషన్‌కు రూ. వెయ్యి కోట్లు కేటాయించాలి


మాట్లాడుతున్న రాజేందర్‌పటేల్‌గౌడ్

గోల్నాక, న్యూస్‌టుడే: కల్లుగీత కార్మికులను ఆదుకోవడానికి వీలుగా గీత కార్పొరేషన్‌కు రూ. వెయ్యి కోట్లు కేటాయించాలని జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్‌పటేల్‌గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం నింబోలిఅడ్డాలో ఏర్పాటుచేసిన సమావేశంలో.. నేతలు ప్రదీప్‌గౌడ్, డా.ప్రశాంత్ నిమికర్, భూషణ్‌భాస్కర్, ధరణీధర్‌యాదవ్ తదితరులతో కలిసి ఆయన మాట్లాడారు. కల్లు గీత కార్మిక సొసైటీలకు తాటి, ఈత వనాల పెంపు కోసం ఐదెకరాల చొప్పున స్థలం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

నగరంలో ఈనాడు

● హైటెక్‌సిటీలోని హోటల్ ఆవాసలో ఉ. 8.30గంటలకు ఐసీపీఏ ఆధ్వర్యంలో సింపోజియం కార్యక్రమం ● హెచ్ఐసీసీ నోవాటెల్‌లో ఉ. 10.30గంటలకు ఐకేఎంసీ-2024 కార్యక్రమం.. ●హిమాయత్‌నగర్‌లోని వీజేఐటీ కళాశాలలో ఉ. 10.30గంటలకు టెడెక్స్ వీజేఐటీ కార్యక్రమం ● హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లోని హాల్ నంబరు 4లో నరెడ్కో ప్రాపర్టీ షో ● నానక్‌రామ్‌గూడలోని స్టార్ హాస్పిటల్ ఆడిటోరియంలో సాయంత్రం 4.30గంటలకు మెన్ ఫర్ ఉమెన్ కార్యక్రమం. హాజరవుతున్న సినీ నటుడు శ్రీకాంత్.

డీఆర్డీవో సెంట్రల్ జోన్ క్రికెట్ టోర్నీ విజేత ఏఎస్ఎల్ జట్టు


ఏఎస్ఎల్ జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న జేవీఆర్ సాగర్

కంచన్‌బాగ్, న్యూస్‌టుడే: డీఆర్డీవో సెంట్రల్ జోన్ క్రికెట్ టోర్నీ విజేతగా నగరంలోని అడ్వాన్స్డ్ సిస్టమ్స్ ల్యాబొరేటరీ(ఏఎస్ఎల్) జట్టు నిలిచింది. శుక్రవారం జరిగిన తుది పోరులో ఒడిశాకు చెందిన పీఎక్స్ఈ జట్టు 6 వికెట్ల తేడాతో ఓటమి పాలైంది. డీఆర్డీఎల్ ఆధ్వర్యంలో ఈ నెల 21 నుంచి కంచన్‌బాగ్‌లోని డీఆర్డీవో టౌన్‌షిప్ మైదానంలో పోటీలు జరుగుతున్నాయి. మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌గా కన్నన్(ఏఎస్ఎల్), బ్యాట్స్‌మెన్ ఆఫ్ ది సిరీస్‌గా భరత్(ఆర్సీఐ), బౌలర్ ఆఫ్ ది సిరీస్‌గా కమ్లేశ్‌కుమార్ సాహు(ఏఎస్ఎల్), మ్యాన్ ఆఫ్ ది ఫైనల్ మ్యాచ్‌గా ప్రణయ్ నరేందర్‌కుమార్ (ఏఎస్ఎల్)లు ఎంపికయ్యారు. డీఆర్డీఎల్ అఫిషియేటింగ్ డైరెక్టర్ జేవీఆర్ సాగర్, మేనేజ్‌మెంట్ సర్వీసెస్ డైరెక్టర్ ఎంఎన్ నారాయణ(కమోడోర్ రిటైర్డ్), ఏఎస్ఎల్ డీవోఎంఎస్ గౌరీశంకర్, డీఆర్డీఎల్ వర్క్స్ కమిటీ వైస్ ఛైర్మన్ బి.ప్రభాకర్, డీఆర్డీవో ఛైర్మన్ డాక్టర్ ఓం ప్రకాశ్ పరిదా, డీఆర్డీవో సెంట్రల్ జోన్ సెక్రెటరీ అండ్ వర్క్స్ కమిటీ సెక్రెటరీ నర్పాల్ సింగ్, డీఆర్డీవో కౌన్సిల్ జేసీఎం-3 మెంబర్ రాధే శ్యామ్, డీఆర్డీఎల్ స్పోర్ట్స్ సెక్రెటరీ, జేసీఎం-4 మెంబర్ ఆలం అన్సారీ పాల్గొన్నారు.

(c) eenadu

గ్రేటర్‌లోనే తిరుమలహిల్స్‌కు ప్రత్యేక గుర్తింపు



ఎమ్మెల్యే అహ్మద్ బలాలను సన్మానిస్తున్న తీగల కృష్ణారెడ్డి, కాలనీ ప్రతినిధులు

సైదాబాద్, న్యూస్‌టుడే: గ్రేటర్‌లోనే తిరుమలహిల్స్‌కు మంచి గుర్తింపు ఉందని, ఈ ప్రాంత అభివృద్ధికి సహకరిస్తామని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు. శుక్రవారం కాలనీ సంక్షేమ సంఘం ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే, మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే, తిరుమలహిల్స్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు తీగల కృష్ణారెడ్డి నివాసానికి వచ్చారు. ఈ బలాలను కృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా సన్మానించారు. అనంతరం కాలనీ సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. సమస్యలు పరిశీలించి పనులపై సమగ్ర నివేదిక రూపొందించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. కార్పొరేటర్ అరుణ, కాలనీ కార్యదర్శి నరసింహారెడ్డి, కోశాధికారి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి అర్జున్, కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎల్.బి.నగర్

• ఎల్.బి.నగర్ • మలక్‌పేట

పాత పోచంపల్లి రోడ్డులో గోడ తొలగించాలి



క్రీడా అధికారితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఎల్బీనగర్, న్యూస్‌టుడే: పాత పోచంపల్లి రోడ్డును పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి క్రీడా అధికారులను కోరారు. మన్సూరాబాద్ పరిధిలో డంపింగ్ యార్డు పక్క నుంచి పోచంపల్లికి వెళ్లే రహదారిపై గోడను తొలగించాలని కోరుతూ శుక్రవారం ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి క్రీడా డైరెక్టర్ వినోద్‌కుమార్ సింగ్‌ను ఆయన కార్యాలయంలో కలిసి సమస్యను వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అటవీశాఖ, క్రీడా స్థలంలో అడ్డుగా గోడను నిర్మించడం వల్ల రోడ్డు మూతపడిందన్నారు. గోడను తొలగిస్తే రాకపోకలకు వీలు కలుగుతుందన్నారు. ఇప్పటికే పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. చట్టబద్ధమైన ప్రాతిపదికన అడ్డంకిని తొలగించి మార్గాన్ని తెరిచే విధంగా చూడాలని ఎమ్మెల్యే కోరారు.

పాఠశాల స్థలం వివాదంపై కలెక్టర్‌కు ఫిర్యాదు

బండ్లగూడ: నాగోల్ డివిజన్ బండ్లగూడలో ప్రభుత్వ పాఠశాలకు కేటాయించిన భూమిని కాపాడాలని, అక్రమ సర్వే నివేదికలిచ్చిన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు మేడ్చల్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు వారు లిఖిత పూర్వకంగా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం అందజేశారు. 25 ఏళ్ల క్రితం పాఠశాలకు కేటాయించిన స్థల వివాదం పరిష్కరించలేకపోయారని, పేద విద్యార్థులకు పక్కా భవనం లేక అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. బండ్లగూడ సర్వే నంబర్-36/6లోని వివాదం లేని స్థలాన్ని తాత్కాలికంగానైనా అప్పగించాలని కోరారు. పాండుగౌడ్, రామారావుగౌడ్, సహదేవ్ గౌడ్, గౌతం, శ్రీనివాసాచారి ఉన్నారు.

డయల్ యువర్ డీఎం నేడు

బండ్లగూడ, న్యూస్‌టుడే: ప్రయాణికుల అవసరాలు, ఫిర్యాదులు తెలుసుకునేందుకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం తప్పకుండా నిర్వహిస్తున్నట్లు ఆర్టీసీ బండ్లగూడ డిపో మేనేజర్ టి.వెంకటేశం తెలిపారు. శనివారం మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4 గంటల వరకు 99592 24058 ఫోన్ నంబర్‌కు ప్రయాణికులు ఫోన్ చేసి సమస్యలు, సూచనలు తెలియజేయవచ్చని అన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

ఉచిత వైద్య శిబిరం..

బండ్లగూడ: బండ్లగూడ సమీపంలోని శ్రీఇంద్రప్రస్థకాలనీలో ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు హ్యూమానిటీ ఛారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షురాలు కాలంశెట్టి లయ తెలిపారు. శనివారం ఉదయం 10 గంటల నుంచి 1 గంట వరకు కాలనీలోని రోడ్డు నంబర్-6లోని ఆలయం సమీపంలో వైద్యశిబిరం నిర్వహిస్తామన్నారు. వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారని, పరిసర ప్రాంతాలు వారు వినియోగించుకోవాలని కోరారు.

విద్యుత్తు ఉండని ప్రాంతాలు

వనస్థలిపురం: విద్యుత్తు మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 10 నుంచి 11:30 గంటల వరకు వనస్థలిపురంలోని ఏ క్వార్టర్స్, హిల్‌కాలనీ, ఏ టైప్ క్వార్టర్స్, ఫేజ్-1, సీబీఐ కాలనీ, రెండు పడక గదుల ఇళ్ల సముదాయం, ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాలు, క్రాంతి హిల్స్ ,ఫేజ్-2, కాంప్లెక్స్ పరిసరాలు, వనస్థలి హిల్‌లో, ఉదయం 11:30 నుంచి 1 గంట వరకు అనుపమనగర్, అయోధ్యనగర్, ద్వారకతిరుమల కాలనీ, గోకుల్, గోల్డెన్ హోమ్స్, గ్రీన్ ల్యాండ్ కాలనీ, హనుమాన్ నగర్, హనుమాన్ నగర్ 2, హస్తినాపురం, హస్తినాపురం సెంట్రల్, లక్ష్మీ నరసింహపురం కాలనీ, పద్మావతి కాలనీ, పీఎన్‌ఆర్ సంతోషిమాత కాలనీ, షిర్డీసాయినగర్, శ్రీరమణ కాలనీ, శ్రీవెంకటరమణ కాలనీ, టీచర్స్ కాలనీ, టీఎన్‌ఆర్‌ఊర్మిళానగర్, వెంకటేశ్వరకాలనీ ఫేజ్-1, విజ్ఞానపురికాలనీలో అంతరాయం ఉంటుందని వనస్థలిపురం ఏడీఈ రామచంద్ర తెలిపారు.

సైదాబాద్: నిర్వహణ పనుల వల్ల శనివారం ఉదయం 10 గంటల నుంచి ఉదయం 11.30 గంటల వరకు దిల్‌సుఖ్‌నగర్ ఫీడర్‌లో ఎస్బీహెచ్ ఆఫీసర్స్ కాలనీ, ఇందిరానగర్, దిల్‌సుఖ్‌నగర్ డిపో, మారుతీ మందిర్, దిల్‌సుఖ్‌నగర్ ప్రధాన రహదారి పరిసర ప్రాంతాల్లో, మధ్యాహ్నం 1.30 నుంచి 3 గంటల వరకు శాలివాహననగర్ ఫీడర్‌లో ఎస్బీహెచ్ ఆఫీసర్స్ కాలనీ, న్యూ హనుమాన్ టెంపుల్, భవానీనగర్, ద్వారకాపురి, ప్రతాప్‌నగర్ పరిసర ప్రాంతాల్లో సరఫరా ఉండదని ఆస్మాన్‌గఢ్ (సిటీ-8) సీబీడీ/ఏడీఈ ఇమ్రాన్‌ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు.

భార్యతో గొడవపడి వ్యక్తి అదృశ్యం

హయత్‌నగర్: భార్యతో గొడవపడి ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన హయత్‌నగర్ ఠాణా పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు..సామనగర్‌లో ఉంటున్న ఓ వ్యక్తి(30) ఈ నెల 23న రాత్రి భార్యతో గొడవపడి ఇంట్లోంచి వెళ్లి తిరిగిరాలేదు. కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించగా.. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

వ్యభిచారం నిర్వహిస్తున్న మహిళకు జీవిత ఖైదు

రంగారెడ్డి జిల్లా కోర్టులు: పలువురు అమ్మాయిలను వ్యభిచార వృత్తిలోకి దింపిన మహిళకు న్యాయస్థానం జీవితఖైదుతో పాటు వివిధ నేరాల కింద కలిపి మొత్తం రూ.3,19,000 జరిమానా విధించింది. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. ఖమ్మం జిల్లా కేంద్రంలోని గుర్రాల పాడుకాలనీకి చెందిన కుక్కల ఆశ అలియాస్ సైదాజి(25) పేద కుటుంబాలను లక్ష్యంగా చేసుకొని డబ్బు వల వేసి అమ్మాయిలను కొనుగోలు చేసి వ్యభిచార కూపంలోకి దింపేది. ఈ తరహాలోనే ఖమ్మంకు చెందిన ఓ మహిళ (35)ను మభ్యపెట్టి ఆమె కుమార్తె (16)ను రూ.10,000కు కొని ఈ వృత్తిలోకి లాగింది. వేధింపులు భరించలేక వారి చెర నుంచి తప్పించుకొని బాలిక హయత్‌నగర్ పరిధిలో ఉండే అక్క ఇంటికి చేరుకుంది. బాలిక తల్లి, ఆశ, గోపి, విజయ్, మరో బాలుడు(15) కలిసి హయత్‌నగర్‌కు వచ్చి బాధితురాలిని ఎత్తుకెళ్లడానికి ప్రయత్నించగా పోలీసులు ఐదుగురిపై కేసు నమోదు చేశారు. నిందితులు గోపి, విజయ్ పోలీసులకు చిక్కలేదు. బాలుడి(సీసీఎల్)పై జువైనల్ జస్టిస్ బోర్డులో విడిగా విచారణ కొనసాగుతోంది. రంగారెడ్డిజిల్లా ప్రత్యేక పోక్సో కోర్టు జడ్జి హరీశ గురువారం బాలిక తల్లికి శిక్ష విధించగా మొదటి నిందితురాలు ఆశకు శుక్రవారం శిక్ష, జరిమానా విధిస్తూ తుది తీర్పునిచ్చారు.

గాడితప్పిన నిర్వహణ..
వీధుల్లో పరిశీలన



సైదాబాద్ కాలనీలో నిర్మాణ వ్యర్థాల మధ్య..

- చేతిపంపులు, పవరుబోర్లకు మరమ్మతులు శూన్యం
- పనితీరుపై క్షేత్రస్థాయిలో అధికారుల సర్వే

సైదాబాద్, న్యూస్‌టుడే: ఆపద సమయంలో ఆదుకునే చేతిపంపుల నిర్వహణను అధికారులు గాలికొదిలేశారు. చేతిపంపుల్లో నీళ్లున్నా తగిన మరమ్మతులకు నోచుకోక పోవడంతో అవి దిష్టిబొమ్మల్లా మారాయి. మలక్‌పేట పరిధిలో 119 చేతిపంపులు, 35 పవర్‌బోర్లు ఉండగా, యాకుత్‌పుర నియోజకవర్గంలో 276 చేతిపంపులు, 45 పవర్‌బోర్లు ఉన్నాయి. వేసవిలో అడపాదడపా ప్రజల అవసరాలకు అండగా నిలిచిన చేతిపంపులు, పవర్‌బోర్ల నిర్వహణ పట్టించుకోకపోవడంతో పలు ప్రాంతాల్లో నిరుపయోగంగా మిగిలాయి. తాజాగా వారం రోజులుగా వాటి పనితీరును ప్రత్యేక బృందాలు క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలిస్తున్నాయి.



దయానంద్‌నగర్ కాలనీలో చేతిపంపు దుస్థితి..

కొత్త ప్రయోగానికి శ్రీకారం..

వాస్తవానికి నిరుపయోగంగా ఉన్న చేతిపంపుల వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి ఇంజక్షన్ బోర్‌వెల్‌గా మార్చేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది. నిధుల కొరత కారణంగా అధికారులు అంతగా దృష్టిసారించలేదు. ప్రస్తుతం జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి చేతిపంపుల నిర్వహణ తీరును ఇటీవల సమీక్షించి భూగర్భ జలాలు వృద్ధి చేసేందుకు నిర్ణయించారు. అందులో భాగంగా 'ప్రతి ఇంటా ఇంకుడు గుంత' పేరుతో ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. దీంతో ప్రజలకు ముమ్మర అవగాహన కల్పిస్తూ వినియోగానికి నోచుకోని చేతిపంపులను ఇంకుడు గుంతలుగా మార్చేందుకు నిర్ణయించారు. వారం క్రితం అధికారులు సిబ్బందితో కలిసి చేతిపంపుల నిర్వహణ తీరుతెన్నులపై సర్వే కొనసాగిస్తున్నారు. ఈ నెలాఖరు వరకు ఉన్నతాధికారులకు నివేదిక ఇవ్వనున్నారు.

సిబ్బంది కొరతతో..

మలక్‌పేట నియోజకవర్గ పరిధిలో సైదాబాద్, ఆస్మాన్‌గఢ్, మూసారాంబాగ్, ఓల్డ్‌మలక్‌పేట, ఆజంపురా, చంచల్‌గూడ సెక్షన్లు, యాకుత్‌పుర నియోజకవర్గంలో వినయ్‌నగర్, సంతోశ్‌నగర్, మాదన్నపేట, యాకుత్‌పుర జలమండలి సెక్షన్లు ఉన్నాయి. చేతిపంపులు, పవర్‌బోర్ల నిర్వహణకు దాదాపు 20 మంది సిబ్బంది అవసరం. ప్రస్తుతం 10 మంది మాత్రమే ఉన్నారు. ఇందులో కొందరు త్వరలో పదవి విరమణ చేయనున్నారు. ఖాళీగా ఉన్న కొన్ని స్థానాల్లో పొరుగు సేవల సిబ్బందిని నియమించారు. శాశ్వత ప్రాతిపదికన సిబ్బందిని నియమిస్తే మరమ్మతు పనుల్లో జాప్యం తగ్గే అవకాశం ఉంది.

మేమున్నాం.. మీకు తోడుగా..

ఉ.10 నుంచి మ.1 గంట మధ్య

ఎల్బీనగర్: 76759 19030	మలక్‌పేట: 80085 73284
	హయత్‌నగర్: 98336 64897
	కర్మన్‌ఘాట్: 94400 32872
	బండ్లగూడ: 96034 78579
	మూసారాంబాగ్: 79933 00559

కర్మన్‌ఘాట్, సైదాబాద్, న్యూస్‌టుడే:

? సాగర్ రోడ్డులో రాకపోకలు సాగించే మెగా ఫంక్షన్‌హాల్ వద్ద కొన్ని చోట్ల రోడ్డు గుంతలమయంగా మారింది. మరమ్మతులు నిర్వహించి నివారణ చర్యలు చేపట్టాలి. – వెంకట్‌రెడ్డి, కర్మన్‌ఘాట్

✓ సమస్య మా దృష్టిలో ఉంది. ఆయా కాలనీలలో బాక్స్‌డ్రైన్ నిర్మాణం పనులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆ రోడ్డుపై అక్కడక్కడ రోడ్డు గుంతలమయంగా మారింది. మరమ్మతులు చేపడతాం. – సురేశ్, ఏఈ

? అక్బర్‌బాగ్‌లో మస్జిద్-ఏ-ఆలియా బేగం వద్ద డ్రైనేజీ మ్యాన్‌హోల్ కుంగింది. ఇటీవల వేసిన సీసీ రోడ్డులో నుంచి మురుగు ప్రవహిస్తోంది. పరిశీలించి చర్యలు తీసుకోవాలి. – తాహెర్ అలీ, అక్బర్‌బాగ్

✓ క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యను పరిష్కరిస్తాం. – ఫయాజ్ అల్తాఫ్, మేనేజర్, జలమండలి

లారీ యజమానులపై దాడులు, వేధింపులు అరికట్టాలి



మంత్రి పొన్నం ప్రభాకర్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

ఎల్బీనగర్, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా ఇసుకలారీలపై జరుగుతున్న దాడులను, అధికారుల వేధింపులను అరికట్టాలని తెలంగాణ మైన్స్ అండ్ ఇసుకలారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. శుక్రవారం నగరంలోని కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి సమస్యలు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం టీజీఎండీసీ నిర్వహిస్తున్న ఇసుక క్వారీల్లో లారీల్లో అధిక లోడు నింపుతున్నారని, ఓవర్ లోడ్ వల్ల ఆర్‌టీఏ మైనింగ్ విజిలెన్స్ అధికారులు దాడిచేసి చలానాలు విధిస్తున్నారన్నారు. ఇసుక క్వారీల్లో సరైన తూకం లేకపోవడం వల్ల దాదాపు 10కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తుందని, ఆ లోపు అధికారులు దాడి చేస్తున్నారన్నారు. మంత్రి సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. సుర్వి దామోదర్‌గౌడ్, పరశురాజ్, యాదగిరిగౌడ్, మల్లేష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

ఫుట్‌బాల్ క్రీడలో భారత్ రాణించే అవకాశం



విద్యార్థులతో ఫుట్‌బాల్ క్రీడాకారుడు జెమినైట్

హయత్‌నగర్, న్యూస్‌టుడే: ఫుట్‌బాల్ క్రీడలో భారత్ గ్లోబల్ ప్లేయర్‌గా మారడానికి అవకాశముందని యూకేకు చెందిన ఫుట్‌బాల్ ఆటగాడు జెమినైట్ అన్నారు. రానున్న రోజుల్లో ఫుట్‌బాల్ ప్రపంచ కప్‌లో భారత్ పోటీపడవచ్చనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. హయత్‌నగర్‌లోని పొద్దార్ ఇంటర్నేషనల్ స్కూల్‌ను శుక్రవారం ఆయన సందర్శించారు. ఫుట్‌బాల్ ఆటపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు క్రీడలపై ఉన్న ఆసక్తి, ఉత్సాహం చూస్తుంటే ఆనందంగా ఉందని అభినందించారు. అనంతరం పొద్దార్ ఎడ్యుకేషన్ నెట్‌వర్క్ డైరెక్టర్ హర్ష్‌పొద్దార్ మాట్లాడుతూ ప్రఖ్యాత క్రీడాకారుడు తమ స్కూల్‌కు రావడం సంతోషంగా ఉందన్నారు. జెమి ప్రపంచంలో టాప్‌టెన్ ఫుట్‌బాల్ ఫ్రిస్టైలర్‌లో ఒకరన్నారు. జెమినైట్ ఫుట్‌బాల్‌తో చేసిన బ్యాలెన్సింగ్ చతురత విద్యార్థులను ఆకట్టుకుంది.

'విద్యారంగంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు'



బాలాపూర్ చౌరస్తాలో ఏబీవీపీ ర్యాలీ

మీర్‌పేట: పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యసమితి సభ్యులు అంకం శ్యామ్‌కిరణ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏబీవీపీ దిల్‌సుఖ్‌నగర్ జోన్ శాఖ ఆధ్వర్యంలో మీర్‌పేట కార్పొరేషన్‌లోని బాలాపూర్ చౌరస్తాలో శుక్రవారం ర్యాలీ నిర్వహించి ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. రమావత్ సతీష్, నీరజ్, అంజి, అరవింద్, శ్రీను పాల్గొన్నారు.

సమాజసేవలో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలి



సురేష్‌కి నియామకపత్రం అందిస్తున్న లక్ష్మీనారాయణ, చింతల రవికుమార్

వనస్థలిపురం, న్యూస్‌టుడే: సమాజసేవలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం వనస్థలిపురంలోని వాసవికన్యకా పరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన గండె సురేష్‌కి నియామకపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. ఆర్యవైశ్య మహాసభ సభ్యులందరూ కలిసికట్టుగా ఉండాలని సూచించారు. సురేష్ మాట్లాడుతూ.. అందరి సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ ఛైర్మన్ చింతల రవికుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరి గణేష్‌గుప్తా, మాజీ అధ్యక్షుడు తాడేపల్లి వెంకటేశం, రాష్ట్ర కార్యదర్శి లక్ష్మయ్యగుప్తా, జయరాములు, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పీజీ ప్రవేశాల తేదీ పొడిగించాలని వినతి



ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డికి వినతిపత్రమిస్తున్న టీఎస్‌ఎస్‌ఏ సభ్యులు

మూసారాంబాగ్, న్యూస్‌టుడే: ఐసెట్‌లో అర్హత సాధించిన విద్యార్థుల అడ్మిషన్ల తేదీని మరో పదిహేను రోజులు పొడిగించాలని తెలంగాణ సోషలిస్టు స్టూడెంట్ అసోసియేషన్ కోరింది. ఈ మేరకు శుక్రవారం వ్యవస్థాపక అధ్యక్షుడు కూరేళ్ల మహేశ్‌కుమార్, పలువురు సభ్యులు ఉన్నత విద్యామండలి కార్యాలయానికి వెళ్లి ఛైర్మన్ వి.బాలకిష్టారెడ్డికి వినతిపత్రం అందించినట్లు వెల్లడించారు. మూడేళ్ల కాలంలో డిగ్రీ విద్యార్థులకు ఉపకార వేతనాలు లేకపోవడంతో ఆయా కళాశాలలు ధ్రువీకరణ పత్రాలను ఇచ్చేందుకు నిరాకరిస్తున్నాయని వివరించారు. దీంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. అసోసియేషన్ యాదాద్రి జిల్లా అధ్యక్షుడు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ షాపులో చోరీ

హయత్‌నగర్, న్యూస్‌టుడే: మొబైల్ షాపు షెటర్ తాళాలు పగులగొట్టి చోరీకి పాల్పడిన ఘటన హయత్‌నగర్ పోలీసు ఠాణా పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. యర్రోజు సత్యనారాయణ కుంట్లూర్ చౌరస్తాలో సత్య మొబైల్ అండ్ సర్వీస్ పేరుతో షాపు నడుపుతున్నాడు. రోజుమాదిరిగా గురువారం రాత్రి 8గంటలకు షాపు మూసేసి ఇంటికెళ్లిపోయాడు. తిరిగి శుక్రవారం ఉదయం 7గంటలకు వచ్చేసరికి తాళాలు పగులగొట్టి ఉండడంతో షాపులోకి వెళ్లి చూడగా రూ.45వేల విలువైన సెల్‌ఫోన్లు, సామగ్రి కనిపించలేదు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఆధారాలు సేకరించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

CHANGE OF NAME

I, Gaddam Venkata Kanaka Durga Jyothi Age 41 years D/o. Gaddam Subba Rao, residing at Flat No.201, 2nd Floor, Jubilee Temple Tree Apartments, Green Hills Colony, Saroornagar, KV Ranga Reddy Dist., Hyderabad, have changed my name from Gaddam Venkata Kanaka Durga Jyothi to Vanne Jyothi vide affidavit no.39AA 432550 dt: 21-10-2024 at Hyderabad sworn before notary MD. Samiuddin

WANTED TEACHERS
MATHS, SCIENCE ENGLISH & SOCIAL
Upto 8th Class Ladies only,
Salaries upto 30,000/-
REYAN SCHOOL, Nagole
Hyd. 9666566522

ప్రయాణం.. ప్రాణాలే పణం



ఫుట్‌బోర్డుపై వేలాడుతూ ప్రయాణం



బస్సు ఎక్కుతూ కింద పడిపోయిన ప్రయాణికురాలు

ఆర్టీసీ బస్సులో కాలుపెట్టే చోటు లేకున్నా సరే.. కొందరు ప్రయాణికులు ప్రమాదకరంగా ఫుట్‌బోర్డుపై వేలాడుతూ ప్రయాణిస్తున్నారు. శుక్రవారం సాయంత్రం హయత్‌నగర్ బస్టాండ్ వద్ద కదులుతున్న బస్సు ఎక్కబోయి ఓ ప్రయాణికురాలు కిందపడిపోయింది. హయత్‌నగర్ నుంచి పలు ప్రాంతాలకు వెళ్లే బస్సులు తక్కువగా ఉండడంతో ఈ పరిస్థితి తలెత్తుతోందని, బస్సుల సంఖ్య పెంచాలని పలువురు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, హయత్‌నగర్

మూసీ బాధితుల పక్షాన నిలబడతాం: ఆప్



కూల్చిన ఇళ్లను పరిశీలిస్తున్న సుధాకర్ తదితరులు

హిమాయత్‌నగర్: మూసీ ప్రక్షాళన, అభివృద్ధి పేరిట పేదల ఇళ్లు కూల్చొద్దని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) రాష్ట్ర కన్వీనర్ డా.దిడ్డి సుధాకర్ డిమాండ్ చేసారు. శుక్రవారం చాదర్‌ఘాట్ వద్ద మూసీ ఒడ్డున కూల్చివేసిన పేదల ఇళ్లను పరిశీలించి, బాధితులను పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ.. దశాబ్దాలుగా ఉంటున్న పేద ప్రజలు ఆక్రమణదారులు కాదని, మున్సిపల్ పన్నులు, విద్యుత్ బిల్లులు కడుతూ జీవిస్తున్నారని, ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఇళ్లు ఎలా కూల్చుతారని నిలదీశారు. పేద ప్రజలకు ప్రత్యామ్నాయం చూపకుండా రోడ్డున పడేయడం అన్యాయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అఖిల పక్షం సమావేశం ఏర్పాటు చేసి సూచనలు, సలహాలు తీసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ 28న హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో సమావేశం నిర్వహిస్తామన్నారు. ఆప్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్, మజీద్, సోలొమన్‌రాజ్, అధికార ప్రతినిధులు జావీద్ షరీఫ్, అఫ్సా సలాం పాల్గొన్నారు.

చాగంటి ప్రవచనం



శ్రీనగర్‌కాలనీలోని సత్య సాయి నిగమాగమంలో మూడు రోజులపాటు 'నాద రామాయణం' పేరిట ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ధర్మవర్ధిని ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో తొలిరోజు శుక్రవారం డా.చాగంటి కోటేశ్వరరావు ప్రవచనం నిర్వహించారు. – న్యూస్‌టుడే, యూసుఫ్‌గూడ

IN THE COURT OF HON'BLE III ADDL. SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT:: AT L.B. NAGAR
O.S.No. 2562 of 2018

Between:-
THUMMALA PRUDVI RAJ ...Plaintiff
AND
AKHILESH KUMAR SINGH & another ...Defendants

To
Akhilesh Kumar Singh, S/o Late Jagadish Singh, Aged 54 years, Occ: Business, R/o H. No. 2-1-210/24, Street No.3, Mamatha Nagar, Nagole, Hyderabad-68.
Defendant No.1

Please take Notice that the Plaintiff has filed the above suit for perpetual injunction against you in respect of the Agricultural land situated in Sy. No. 101, 102, 105 to 113 of Laxmiguda Village, Rajendernagar Mandal and registration office at Rangareddy District, admeasuring Ac. 13.87 gts. in Sy.No. 101, Acr. 1.04 guntas, in Sy.No. 102, Ac. 1.21 gts. in Sy.No. 105, Ac. 0.37 gts. in Sy.No. 106, Ac. 0.08 gts. in Sy.No. 107, Ac.1.24 gts. in Sy.No. 108, Ac. 2.03 gts. in Sy.No. 109, Ac. 1.34 gts. in Sy.No. 110, Ac. 1.31 gts. in Sy.No. 111, Ac. 2.07 gts. in Sy.No. 112, Ac. 1.00 gts. in Sy.No. 113, Ac. 2.13 and the same is posted to 11-11-2024. Several times summons were sent you but your have deliberately avoiding to receive the same. As such, the Hon'ble Court directed to publish the notice through paper notification and ordered for substitute service of notice against you.

Therefore you are hereby directed to appear before the Hon'ble III Addl. Senior Civil Judge, Ranga Reddy District at L.B. Nagar at **10.30 AM on 11-11- 2024** either in person or through an advocate, failing which the matter will be decided as per law in your absence.

(By the Order of the Court)
G.RAMA RAO, Advocate,
Off: 16-2-705/39/1, Professor's Colony, Malakpet, Hyderabad.

PUBLIC NOTICE

Please take notice that my client **VENKATAPURAM RAMA CHARY VINOD KUMAR S/o. LATE V. RAMA CHARY,** Aged about 41 years, Occ: Business, R/o. H.No. 2-1-49/2/E/1, Street No.12, Surya Nagar Colony, Uppal, Medchal Malkajgiri District, Telangana has entered into an **Agreement of sale dated 04-10-2024** with **SURESH SHINDE, S/o. KISHAN SHINDE,** Aged about: 47 years, Occ: Business, R/o. H.No. 15-3-399, Gowliguda Chaman, Hyderabad, Telangana State to purchase below Schedule Property. If any body has any claim with regard to below Schedule Property they may contact me with documentary proof within 15 days of this Notice. If no one contacts me it is presumed that there are no claims against the below schedule property and my client will proceed further and get registered the below schedule property.

SCHEDULE OF PROPERTY

All that the House bearing Municipal No. 13-10-48, (PTIN 1039903561) consisting of Still + First and Second Floors, Constructed on Plot No.2 Part, admeasuring 139 Sq. Yards or 116.21 Sq. Meters (Out of 278 Sq. Yards) in Survey No. 271/1, 271/Paiki and 272/(P), along with 2325 SFT, RCC Roof situated at New Gaddiannaram Village, Saroornagar Mandal, Ranga Reddy District, Telangana State, and bounded as follows: **North:** House No. 13-10-48/1 on Plot No.2 Part, **South:** Plot No.1, **East:** 20 Feet Wide Road, **West:** Neighbours Plot.

Sd/- **SHIVA KUMAR GOLLA,** Advocate
1-8-155/2, Chikkadpally, Hyderabad.
Contact No. 9848981221.

కట్టకు కష్టాలు..

- కోతకు గురై బలహీనంగా ఫతుల్లాగూడ చెరువు కట్ట
- పట్టించుకోని అధికారులు



చెరువు కట్టపై పిచ్చిమొక్కలు

బండ్లగూడ, న్యూస్‌టుడే: నాగోల్ డివిజన్ ఫతుల్లాగూడలోని చెరువు కట్ట రోజురోజుకు బలహీన పడుతోంది. భారీ వర్షాలకు అది కోతకు గురవుతున్నా.. ఇరిగేషన్ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. 2016లో చెరువు సుందరీకరణ పనులు, చుట్టూ కంచె నిర్మాణ పనులు పర్యవేక్షించేందుకు వచ్చిన అధికారులు.. నాడు కట్ట పటిష్ఠంపై ఎలాంటి చర్యలు చేపట్టలేదని స్థానికులు గుర్తు చేస్తున్నారు. అవసరం లేకున్నా తూము, అలుగును కూల్చి వేసి కొత్తగా నిర్మించారు. అతి ముఖ్యమైన కట్టను మాత్రం పట్టించుకోలేదు. కట్ట వద్ద తూము నిర్మాణం కోసం రెండు వైపుల ఏర్పాటుకు తవ్వకాలు జరిపి సక్రమంగా పూడ్చకపోవడంతో అక్కడే కోతకు గురవుతోంది. మరోవైపు అలుగు కూల్చి తిరిగి వెంటనే నిర్మించకపోవడం కూడా మరో కారణం. చెరువు కట్ట మీద ఉన్న భారీ వృక్షం ఇటీవల కూలిపోయింది. చెట్టు వేర్లు కట్ట కింద లోతులో ఉండడంతో భవిష్యత్తులో కట్ట తెగిపోయే ప్రమాదం పొంచి ఉంది.

కట్టను పటిష్ఠం చేస్తాం:

చెరువు కట్ట బలహీనంపై ఇప్పటికే స్థానికులు అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి కట్ట పటిష్ఠ పనులు చేయిస్తాను. సుందరీకరణలో చేసిన పనులు నిర్వహణ లేక చెట్లు పెరిగాయి. జీహెచ్ఎంసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటా.

\- అరుణా యాదవ్, కార్పొరేటర్, నాగోల్


ఆధునికీకరణ అంటే ఇదేనా..

2020 అక్టోబరులో కురిసిన భారీ వర్షాలతో నగరంలోని చెరువుల ఆధునికీకరణకు ఇరిగేషన్ అధికారులు అప్పట్లో హడావుడి చేశారు. ఫతుల్లాగూడ చెరువుకు సంబంధించి పటిష్ఠంగా ఉన్న అలుగును కూల్చివేయించారు. పాతకాలం నాటి తూము కూడా బాగానే ఉన్నా తిరిగి నిర్మించి గేట్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఇందులో కుట్ర ఉందని స్థానికులు అడ్డుకున్నారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో ఆక్రమణలకు మద్దతుగా చెరువులో నీరు ఉండకుండా చేసేందుకే తూము, అలుగు తిరిగి నిర్మిస్తున్నారని వారి ఆరోపణ. పైగా ఆక్రమణలకు ఇరిగేషన్ అధికారులు నిరంభ్యతర పత్రాలు అందజేశారు. ఇది హైడ్రా సర్వేలో బయటపడింది. కూల్చిన అలుగును మూడు నెలలు తరువాత నిర్మించినా నాణ్యత లేదు. అక్కడక్కడ చిన్నపాటి చిల్లులు బయటపడి అందులో నుంచి నీరు పారుతోంది. పాత అలుగు మెట్ల మాదిరిగా ఒక వరుసపై మరో వరుసగా బండరాళ్లు ఉండేవి. దీంతో చెరువు నిండి అలుగు పారితే జలపాతాన్ని తలపించేది. ఇప్పుడు గోడకు పునాదిలా కట్టి వదిలేశారు.



కొత్తగా కట్టిన అలుగు దుస్థితి..

హౌసింగ్ సొసైటీ సమస్య పరిష్కారానికి సీఎం హామీ



సమావేశంలో ఎం.సత్యనారాయణగౌడ్, మల్లారెడ్డి, నేతలు

కాచిగూడ, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉద్యోగులకు హౌసింగ్ సొసైటీ కోసం.. ఉమ్మడి రాష్ట్రంలో గచ్చిబౌలిలో కేటాయించిన ఇళ్ల స్థలాల సమస్యను మంత్రివర్గ ఉపసంఘంలో చర్చించి పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీనిచ్చారని భాగ్యనగర్ టీఎన్జీవోస్ గచ్చిబౌలి హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు ఎం.సత్యనారాయణగౌడ్ తెలిపారు. నవంబరు 6న బాగ్‌లింగంపల్లి ఆర్టీసీ కల్యాణ మండపంలో సొసైటీ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. శుక్రవారం కాచిగూడలో ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగ సంఘాల ఐకాస ఛైర్మన్ మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేన్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్‌రావులతో కూడిన ప్రతినిధి బృందం ఉద్యోగుల సమస్యలపై సీఎంతో చర్చించారని పేర్కొన్నారు. గత భారాస ప్రభుత్వం పదేళ్లు కాలయాపన చేసి మెమోతో.. ఉద్యోగులకు కేటాయించిన ఇళ్ల స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని చూసిందని ఆరోపించారు. సొసైటీ కార్యదర్శి మల్లారెడ్డి, నేతలు శ్రీనివాస్, రాజేశ్వర్‌రావు, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు, శ్రీధర్‌రెడ్డి, అమరజ్యోతి పాల్గొన్నారు.

(c) eenadu

రైల్వే ప్రైవేటీకరణకు కేంద్ర సర్కారు యత్నం: డీవైఎఫ్ఐ

చాంద్రాయణగుట్ట: రైల్వే బోర్డులో ఖాళీలను విశ్రాంత ఉద్యోగులతో ఒప్పంద పద్ధతిన భర్తీ చేయడాన్ని వ్యతిరేకిస్తూ డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం ఫలక్‌నుమా రైల్వేస్టేషన్ ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేశ్ మాట్లాడుతూ.. రైల్వే బోర్డులో ఖాళీలను విశ్రాంత ఉద్యోగులతో తాత్కాలిక పద్ధతిలో భర్తీ చేయడం సిగ్గు చేటన్నారు. రైల్వే ప్రైవేటీకరణకు కేంద్రంలోని భాజపా ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. శాశ్వత ఉద్యోగులను నియమించి రైల్వేను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ సౌత్ జిల్లా కార్యదర్శి ఎ.కృష్ణానాయక్, నాయకులు శ్రీను, మహేశ్, భరత్, గోపాల్, సురేశ్, మురారి పాల్గొన్నారు.


ఫలక్‌నుమా రైల్వేస్టేషన్ ఎదుట డీవైఎఫ్ఐ కార్యకర్తల ప్రదర్శన

చార్మినార్

• చార్మినార్ • కార్వాన్ • నాంపల్లి • గోషామహల్
• చాంద్రాయణగుట్ట • యాకుత్‌పుర • బహదూర్‌పుర

ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి పాటించండి

అబిడ్స్, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలని బేగంపేట టీటీఐ ఏసీపీ ఎస్.వెంకటేశ్వర్లు సూచించారు. శుక్రవారం అబిడ్స్‌లోని ఆల్‌ఫోర్ పీజీ కళాశాలలో విద్యార్థులకు 'రోడ్డు ప్రమాదాలు - నివారణ' అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. ఆయన మాట్లాడుతూ.. యువత బైక్‌పై విన్యాసాలతో ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శిరస్త్రాణం తప్పనిసరి ధరించాలన్నారు. ఇన్‌స్పెక్టర్ వి.రాంచందర్, ప్రిన్సిపల్ ప్రదోష చంద్ర పట్నాయక్, హెచ్‌వోడీలు జి.దీపిక, విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు.


అవగాహన కార్యక్రమంలో ఏసీపీ వెంకటేశ్వర్లు, సీఐ రాంచందర్, విద్యార్థులు

సంక్షిప్త సమాచారం

పచ్చిమిర్చి కిలో రూ.35

మెహిదీపట్నం: రైతు బజార్‌లో (గురువారం నాటి ధరలు, కిలో రూ.ల్లో) టమాటా 35, వంకాయ 40, బెండకాయ 65, పచ్చిమిర్చి 35, కాకరకాయ 38, బీరకాయ 55, క్యాబేజీ 23, బీన్స్ 105, క్యారెట్ 45, దొండ 35, చిక్కుడుకాయ 80, గోరుచిక్కుడు 50, బీట్‌రూట్ 31, క్యాప్సికం 70, ఆలుగడ్డ 37, కీర 24, దోసకాయ 35, సొరకాయ 17, పొట్లకాయ 13, ఉల్లిగడ్డ 45, చామగడ్డ 40.

తెలుగు వర్సిటీలో నృత్య పోటీలు నేడు

నారాయణగూడ: పద్మశ్రీ డా.నటరాజ రామకృష్ణ పునరుద్ధరించిన ఆంధ్రనాట్యం అభివృద్ధిలో భాగంగా స్వరసరగ అకాడమీ వ్యవస్థాపకురాలు డెందులూరి పద్మామోహన్, గురు శ్రీకళాకృష్ణ పర్యవేక్షణలో 70 మంది విద్యార్థులకు శనివారం తెలుగు వర్సిటీలో నృత్య పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శుక్రవారం తెలిపారు.

రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన నడక..

రెడ్‌హిల్స్: రొమ్ము క్యాన్సర్ అవగాహన నెల సందర్భంగా ఎమ్ఎన్‌జే ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ, రీజినల్ క్యాన్సర్ సెంటర్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 7 నుంచి 9 గంటల వరకు అవగాహన నడక నిర్వహించనున్నట్లు ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు తెలిపారు.

ప్రశాంతంగా గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష

సుల్తాన్‌బజార్: కోఠిలోని మహిళా వర్సిటీ, జాంబాగ్‌లోని వివేకవర్ధిని కళాశాల కేంద్రాల్లో శుక్రవారం గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. టీఎంవీ వింగ్-ఏలో 792 మందికి 724, వింగ్-బీలో 864కు 777, వీవీ కళాశాల కేంద్రంలో 528 మంది అభ్యర్థులకు 444 మంది పరీక్ష రాశారు.

'హాకా' టపాకాయల విక్రయాలు 28 నుంచి

బషీర్‌బాగ్: దీపావళిని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ హాకా (ది హైదరాబాద్ అగ్రికల్చరల్ కో-ఆపరేటివ్ అసోసియేషన్) ఆధ్వర్యంలో ఈ నెల 28 నుంచి 31 వరకు టపాసుల విక్రయాలు నిర్వహించనున్నట్లు ఎండీ కె.చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఇందిరాపార్కు ఎదురుగా గల ఎన్టీఆర్ స్టేడియంలో 10 స్టాళ్లు ఏర్పాటు చేసి, అనుభవజ్ఞులైన సిబ్బందితో విక్రయిస్తామన్నారు.

ఔరంగాబాద్ సెంట్రల్ మజ్లిస్ అభ్యర్థిగా నాసర్ సిద్ధిఖీ



అబిడ్స్: మహారాష్ట్ర ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో విజయం సాధించే దిశగా మజ్లిస్ పార్టీ అభ్యర్థులను ఎంపిక చేసి ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నట్లు పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ పేర్కొన్నారు. ఔరంగాబాద్ సెంట్రల్ అసెంబ్లీ నియోజకవర్గ పార్టీ అభ్యర్థిగా నాసర్ సిద్ధిఖీ పేరు ప్రకటిస్తూ శుక్రవారం ట్వీట్ చేశారు. ఎన్నికల్లో సత్తా చాటేందుకు తనతో పాటు పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు, సీనియర్ నేతలు ప్రచారంలో పాల్గొంటారన్నారు.

అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోవాలని వినతి

చాంద్రాయణగుట్ట: లలితాబాగ్ వినాయక్‌నగర్‌లో అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోవాలని కోరుతూ బస్తీ సంఘం నేత అడాల అశోక్‌కుమార్ జీహెచ్ఎంసీ కమిషనర్‌కు శుక్రవారం వినతి పత్రం సమర్పించారు.

ఒవైసీ పార్కులో పగలే వెన్నెల



ఆసిఫ్‌నగర్, న్యూస్‌టుడే: మెహిదీపట్నం (నాంపల్లి) సర్కిల్ పరిధిలో వీధి దీపాల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉంది. విజయనగర్‌కాలనీ (మల్లేపల్లి) ఒవైసీ పార్కులోని వీధి దీపాలు నిరంతరం వెలుగుతున్నాయి. ఉదయం, సాయంత్రం సమయాల్లో వాకర్లు, సందర్శకులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేసిన దీపాలు, టైమర్ పనిచేయకపోవడంతో 24 గంటలు విరామం లేకుండా పనిచేస్తున్నాయి.

విద్యుత్తు సరఫరా ఉండని ప్రాంతాలు

ఆసిఫ్‌నగర్, చార్మినార్: శనివారం ఉదయం 10గంటల నుంచి 11.30 వరకు సూర్యనగర్, బాల్‌రెడ్డినగర్, విరాసత్‌నగర్, ఒవైసీకాలనీ, అక్బర్‌పుర, ఎండీలైన్స్. 10.30 నుంచి 11.30 వరకు హుమాయున్‌నగర్, క్రిసెంట్ ఆసుపత్రి, మెడివిజన్ ఆసుపత్రి, ఎన్ఎండీసీ, ఎన్టీఆర్ ఎస్టేట్, మధుర్ స్వీట్స్, రసూల్‌ఖాన్ హౌస్, రత్నదీప్. 11 నుంచి 12 గంటల వరకు దిల్షాద్‌నగర్, అయోధ్యనగర్, మిలన్‌గార్డెన్, రూఫ్‌గార్డెన్, అంకుర ఆసుపత్రి, ప్యారడైజ్ హోటల్ 11.30 నుంచి ఒంటి గంట వరకు కాకతీయనగర్, సాలార్జంగ్‌కాలనీ, మిలటరీ ఏరియా 3గంటల నుంచి 4.30 వరకు హుమాయున్‌నగర్, విజయనగర్‌కాలనీ, క్యాజిల్ హిల్స్, ఐడీఆర్‌బీటీ, జహరా మసీదు, ఎస్బీకాలనీ, కైలాష్‌నగర్, దేవునికుంట, లేబర్ అడ్డా, కేజీఎన్‌హోటల్ ప్రాంతాలు.

● రూపులాల్‌బజార్, గాజీబండ, బహదూర్‌పుర, జనప్రియ, ఏజీ కాలనీ, పంజేషా, న్యూఫ్రెండ్స్ కాలనీ విద్యుత్ ఫీడర్ల మరమ్మతుల కారణంగా పరిధిల్లోని బస్తీల్లో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరాలో అంతరాయం కలగనుంది.

● సత్తార్‌బాగ్, జీఎం చావునీ, అలియాబాద్, సీ బ్లాక్, హసన్‌నగర్ ఫీడర్ల పరిధిలోని బస్తీల్లో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కరెంట్ ఉండదు.

అక్రమ అంతస్తులు


'ఈ చిత్రం పుత్లిబౌలిలోనిది. భవన యజమాని జీ ప్లస్ 2 నిర్మాణానికి అనుమతి తీసుకుని జీ ప్లస్ 6 అంతస్తులు నిర్మిస్తున్నారు.'

– ఇది ఒక ఉదాహరణ మాత్రమే. గోషామహల్ నియోజకవర్గాల్లో దాదాపు 400 నిర్మాణాలు కొనసాగుతున్నాయి. కొందరు పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు 'మాములు'గా తీసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

మాములుగా తీసుకుంటున్న అధికారులు

– న్యూస్‌టుడే, అబిడ్స్, గోషామహల్

గోషామహల్ సర్కిల్ పరిధిలో ప్రముఖ హోల్‌సేల్ వ్యాపార దుకాణాలు, మార్కెట్లు ఉండటంతో భూములకు విపరీతమైన డిమాండ్ ఉంది. గజం ధర రూ.లక్షల్లో పలుకుతుంది. ఇదే అదునుగా కొందరు భవన యజమానులు కట్టడాలకు జీ ప్లస్ 2 అనుమతి తీసుకొని జీ ప్లస్ 6 అంతస్తులు నిర్మిస్తున్నారు. గృహ నిర్మాణదారుల అవసరాలను సొమ్ము చేసుకుంటూ కొందరు అధికారులు, సిబ్బంది అక్రమంగా నిర్మించే ఒక్కో అంతస్తుకు ప్రాంతాన్ని బట్టి రేటు నిర్ణయించి వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

ఎక్కడెక్కడంటే..

గోషామహల్, జాంబాగ్, బేగంబజార్, గన్‌ఫౌండ్రి డివిజన్లలోని ఆగాపుర, గోదావరి కాలనీ, షాయినాయత్‌గంజ్, కొల్సావాడి, మాలకుంట, ఎంజే మార్కెట్, చిరాగ్‌అలీ లేన్, గౌలిగూడ, చాక్నావాడి, గన్‌ఫౌండ్రి, పుత్లిబౌలి, మంగళ్‌హాట్, దిలావర్‌గంజ్, ఆంధ్రకాలనీ తదితర ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి. 50 అయినా.. 500 గజాల స్థలమైనా అయిదు అంతస్తులపైనే నిర్మిస్తున్నారు. కొందరు నిర్మాణదారులు అధికారులకు లంచం ఇచ్చి పని కానిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

వేధిస్తున్న సిబ్బంది కొరత

సర్కిల్‌లోని టౌన్ ప్లానింగ్ ఏసీపీ, సెక్షన్ అధికారిని అవినీతి ఆరోపణలు రావడంతో నెల రోజుల క్రితం జీహెచ్ఎంసీ కమిషనర్ బదిలీ చేశారు. వారి స్థానంలో ఓ మహిళ అధికారిని ఏసీపీగా, శివారు ప్రాంతంలో పనిచేసిన అధికారిని సెక్షన్ అధికారిగా నియమించారు. దీనితోడు సిబ్బంది కొరతతో అక్రమ నిర్మాణాలపై చర్యలు కరవయ్యాయనే విమర్శలు ఉన్నాయి. నలుగురు సెక్షన్ అధికారులకు ఒక్కరు మాత్రమే ఉన్నారు.

నామమాత్ర చర్యలు

అక్రమ నిర్మాణాలపై ఎవరైనా ఫిర్యాదు చేస్తే వారికి నామమాత్రంగా నోటీసు జారీ చేసి కోర్టు నుంచి స్టే ఆర్డర్ తెచ్చుకోండి.. మీ జోలికి ఎవరూ రారంటూ ఉచిత సలహాలు ఇస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

అవినీతి నిరోధక శాఖ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న ఈ సర్కిల్ కార్యాలయంపై ఉన్నతాధికారులు దృష్టి కేంద్రీకరించటం లేదనే విమర్శలు ఉన్నాయి. అక్రమ నిర్మాణాలపై కొందరు నేతలు, సామాజిక కార్యకర్తలు పిటిషన్లు వేసి అక్రమంగా వసూలు చేస్తున్నట్లు సమాచారం.

మేమున్నాం.. మీకు తోడుగా..

చాంద్రాయణగుట్ట-8008573324, కార్వాన్-8008573341, నాంపల్లి-8008573338, గోషామహల్-8008573334, యాకుత్‌పుర-8008573307, చార్మినార్-9100581018

– న్యూస్‌టుడే, చార్మినార్, సుల్తాన్‌బజార్, కంచన్‌బాగ్

? శాలిబండ హిమ్మత్‌పుర నుంచి ఫతేదర్వాజా మార్గంలో కొందరు దారి ఆక్రమణకు యత్నిస్తున్నారు. చర్యలు తీసుకోవాలి.
– అయూబ్, వహీద్, శాలిబండ, హిమ్మత్‌పుర

✓ దారి కబ్జా కాకుండా చర్యలు తీసుకుంటాం.
– మాజిద్, సిటీ ప్లానర్, చార్మినార్

? గన్‌ఫౌండ్రి డివిజన్ ఇసామియాబజార్ కోమటిబస్తీ, టీవీ హోటల్ లేన్, ఆగ్రా హోటల్ లేన్, కటికబస్తీ ప్రాంతాల్లో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉంది.
– రమేష్ ముదిరాజ్, ఇసామియాబజార్

? బడీచౌడి, కుత్బిగూడ ప్రాంతాల్లో లోప్రెషర్ సరఫరాతో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నాం.
– వేణుగోపాల్, కుత్బిగూడ

✓ ఇసామియాబజార్‌లో కొత్త డ్రైనేజీ పైపులైన్ పనులు రెండు రోజుల్లో ప్రారంభిస్తాం. కుత్బిగూడ, బడీచౌడి ప్రాంతాల్లో తాగునీరు సక్రమంగా అందేలా చూస్తాం.
– కులశేఖర్, సెక్షన్ ఇన్‌ఛార్జి మేనేజర్, సుల్తాన్‌బజార్

? కంచన్‌బాగ్-చంపాపేట మార్గంలో అబ్దుల్ కలాం పైవంతనపై వాహనాలు వేగంగా వెళ్తున్నాయి. నియమిత వేగం పాటించేలా చర్యలు తీసుకోవాలి.
– నరహరి, చంపాపేట

✓ క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం.
– నరసింహ నాయక్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్, సంతోష్‌నగర్

చెట్ల కొమ్మల తొలగింపు

స్పందనకు వందనం



కార్వాన్: కార్వాన్‌లో వీధిదీపాల వెలుగు ప్రసరించకుండా చెట్ల కొమ్మలు అడ్డుగా ఉన్నాయని, కొన్ని చోట్ల వీధి దీపాలు వెలగటం లేదని పాఠకుడు 'ఈనాడు' 'మేమున్నాం మీకు తోడు'కు విన్నవించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి శుక్రవారం చెట్ల కొమ్మలు తొలగించారు. కార్పొరేటర్ స్వామియాదవ్, మజ్లిస్ నాయకులు ఉన్నారు.

ఈ దారి బాగుపడేదెన్నడో..



సింగరేణి ఆఫీసర్స్ కాలనీ మీటర్స్ కార్యాలయం వద్ద మురుగు పారి రోడ్డు దెబ్బతింటోంది. గుంతల మయంగా మారింది. వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

– న్యూస్‌టుడే, ఐఎస్ సదన్

చాగంటి ప్రవచనం



శ్రీనగర్‌కాలనీలోని సత్యసాయి నిగమాగమంలో 'నాద రామాయణం' పేరిట మూడు రోజులపాటు నిర్వహించే ఆధ్యాత్మిక కార్యక్రమం శుక్రవారం ప్రారంభమైంది. ధర్మవర్ధిని ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో తొలిరోజున డా. చాగంటి కోటేశ్వరరావు ప్రవచనం నిర్వహించారు.

– న్యూస్‌టుడే, యూసుఫ్‌గూడ

బీబీఎన్ ఆధ్వర్యంలో సాంస్కృతికోత్సవం

హిమాయత్‌నగర్: హిమాయత్‌నగర్‌లోని ఓ హోటల్‌లో శుక్రవారం బ్రాహ్మిణ్ బిజినెస్ నెట్‌వర్క్ (బీబీఎన్) ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో రాణిస్తున్న బ్రాహ్మణ మహిళా ఎంటర్‌ప్రెన్యూయర్స్ కోసం 'బీబీఎన్ రూస్సీ నెట్‌వర్కింగ్ ఫియస్టా' పేరిట ప్రత్యేక సాంస్కృతికోత్సవాన్ని నిర్వహించారు. నగరంతో పాటు వివిధ జిల్లాల నుంచి కొందరు మహిళలు తమ వ్యాపారాలు, వివిధ రంగాల్లో సేవల గురించి వివరించారు. సంప్రదాయ కట్టుబొట్టులో ర్యాంప్‌పై అడుగులు వేసి ఆకట్టుకున్నారు. గోమయ పుష్పం వ్యవస్థాపక డైరెక్టర్ ప్రవీణ నాయుడు తోట ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

పెండింగ్ పనులు పూర్తి చేస్తాం


అర్జున్‌దాస్‌నగర్‌లో పర్యటిస్తున్న జడ్సీ అనురాగ్ జయంతి

ధూల్‌పేట, న్యూస్‌టుడే: ధూల్‌పేటలో పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్ల నిర్మాణాలను పూర్తి చేస్తామని జోనల్ కమిషన్ అనురాగ్ జయంతి తెలిపారు. ఎమ్మెల్యే రాజాసింగ్‌లోథ్, మంగళ్‌హాట్ కార్పొరేటర్ శశికళ ప్రతిపాదించిన అభివృద్ధి పనులకు సంబంధించి అప్పర్ ధూల్‌పేటలోని గంగాబౌలీ, అర్జున్‌దాస్‌నగర్ ప్రాంతాల్లో శుక్రవారం అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. అర్జున్‌దాస్‌నగర్‌లో నాలా పైకప్పు నిర్మాణంతో పాటు సీసీ రోడ్ల పనులు వెంటనే చేపడుతామన్నారు. రహీంపుర ఆట స్థలంలో నెలకొన్న పరిస్థితులపై భాజపా నియోజకవర్గ కన్వీనర్ కృష్ణ జడ్సీ దృష్టికి తీసుకొచ్చారు. గుఫానగర్‌లోని రెండు వీధుల్లో సీసీ రోడ్లు, శివలాల్‌నగర్‌లో నిర్మిస్తున్న డబుల్ ఇళ్ల సముదాయంలో రెండు సీసీ రోడ్లు నిర్మించాలని కోరారు. ఈఈ రాధిక, డీఈ సుధాకర్, ఏఈ తిరుమల్‌రెడ్డి, నితీన్‌సింగ్ ఉన్నారు.

ట్రాఫిక్ చిక్కులు.. వాహనదారులపై ఆంక్షలు

రద్దీ దారులపై పోలీసుల ప్రత్యేక నజర్

– న్యూస్‌టుడే, కంచన్‌బాగ్(మిధాని)

సౌత్-ఈస్ట్ జోన్ పరిధిలో నిబంధనలు విస్మరించి వివిధ రకాల వాహనాలు రాకపోకలు కొనసాగిస్తున్న కారణంగా నిత్యం ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. అనుమతి లేకుండా తిరుగుతున్న వాహనాలపై నిఘా పెట్టి కేసులు నమోదు చేసేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. కొందరు వాహనదారులు పోలీసుల కళ్లు గప్పి నిబంధనలు బేఖాతర్ చేస్తూ రాకపోకలు కొనసాగిస్తున్నారు. తూర్పు, దక్షిణ మండలాలకు సంబంధించిన రోడ్డు రవాణా సంస్థ సహకారంతో నిబంధనలు పాటించని భారీ వాహనాలను జప్తు చేసేలా పోలీసులు నిర్ణయించారు.

రద్దీ దారుల్లో నిరంతరం నిఘా..

చాంద్రాయణగుట్ట, యాకుత్‌పుర, మలక్‌పేట, చార్మినార్, ఎల్బీనగర్ నియోజకవర్గాల పరిధుల్లో ఉన్న పలు ప్రాంతాలు చాంద్రాయణగుట్ట, సంతోశ్‌నగర్, మలక్‌పేట ట్రాఫిక్ ఠాణాల పరిధిలోకి వస్తాయి. వాహనదారులకు చుక్కలు చూపిస్తున్న పలు రహదారులపై భారీ వాహనాల రాకపోకలకు అనుమతి నిరాకరిస్తున్నారు. వాహనాల రద్దీ తగ్గించడంతో పాటు ప్రమాదాలను నివారించడానికి పోలీసు ఉన్నతాధికారులు తగిన సమాలోచనలు చేస్తున్నారు. ప్రజలకు తరచూ ట్రాఫిక్ వల్ల కలుగుతున్న అసౌకర్యాలను తగ్గించేందుకు అంతర్ జిల్లా, జాతీయ పర్మిట్లతో తిరిగే లారీలు, స్థానిక లారీలు, మీడియం గూడ్స్ వాహనాలు, ప్రైవేటు బస్సులు, సైకిల్ రిక్షాలు, పవర్ టిల్లర్లు, ట్రాక్టర్లు, ట్రైలర్లు, మానవ బండ్లు, జంతువులతో నడిచే వాహనాలు స్లో మూవింగ్ వాహనాలపై సహేతుకమైన పరిమితులు విధించారు.

పాతనగరంలోని మార్గాలివే..

డీఎంఆర్ఎల్ నుంచి నల్గొండ క్రాస్‌రోడ్ వరకు.. వయా సంతోష్‌నగర్, ఐఎస్ సదన్, సైదాబాద్, చంచల్‌గూడ మార్గాల్లో, ఐఎస్ సదన్ నుంచి బండ్లగూడ మొగల్ కళాశాల క్రాస్‌రోడ్ వరకు వయా సంతోష్‌నగర్, మిధాని క్రాస్‌రోడ్, డీఎంఆర్ఎల్, చాంద్రాయణగుట్ట వరకు, మిధాని క్రాస్‌రోడ్ నుంచి కర్మన్‌ఘాట్ వయా సాయిబాబా ఆలయం, చంపాపేట కనెక్టింగ్ దారులు కర్మన్‌ఘట్ వైపు మార్గంలో, అల్ అమూదీ ఫిల్లింగ్ స్టేషన్ నుంచి చాంద్రాయణగుట్ట క్రాస్‌రోడ్ వరకు వయా బార్కస్ రోడ్, పీలి దర్గా, కేశవగిరి, మహబూబ్‌నగర్ క్రాస్‌రోడ్లు, చాంద్రాయణగుట్ట క్రాస్‌రోడ్లపై, చంచల్‌గూడ చౌరస్తా నుంచి మహిళా కారాగారం, చంచల్‌గూడ జూనియర్ కళాశాల, డబీర్‌పుర వంతెన, ఒవైసీ చౌక్ పరిసర ప్రాంతాలు, ఐఎస్ సదన్ నుంచి లాడ్‌బజార్ రోడ్డు వయా క్రీడా సంతోష్‌నగర్ వాటర్ ట్యాంక్ మార్గాల్లో అదేవిధంగా పిసల్‌బండ కంచన్‌బాగ్ ఠాణా, ధాతునగర్ మార్గంలో ప్రత్యేక దృష్టి సారించేందుకు పోలీసులు నిర్ణయించారు.



బీడీఎల్ వద్ద వాహనాల రాకపోకలపై ఆంక్షల సూచిక

అంబులెన్సు ఢీ.. ద్విచక్రవాహనదారుడికి గాయాలు

చార్మినార్: అంబులెన్స్ ఢీకొని యువకుడికి గాయాలైన ఘటన చార్మినార్ ఠాణా పరిధిలో శుక్రవారం జరిగింది. తాడుబన్‌కు చెందిన ఖాలేద్(24) ద్విచక్ర వాహనంపై పేట్లబుర్జు సిటీ కళాశాల మార్గం నుంచి తాడ్‌బన్ వైపు వెళ్తున్నారు. అదే మార్గంలో వెళ్తున్న అబులెన్సు ఢీకొట్టింది. ప్రమాదంలో యువకుడి తలకు గాయాలయ్యాయి. పోలీసులు చికిత్స కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అంబులెన్సు డ్రైవర్ పరమేశ్వర్(35)ను అదుపులోకి తీసుకున్నారు.

ట్రేడింగ్‌లో లాభాలంటూ.. రూ.51.31 లక్షల మోసం

నారాయణగూడ, న్యూస్‌టుడే: ట్రేడింగ్‌లో లాభాలంటూ మోసం చేశారని బాధితుడు హైదరాబాద్ సైబర్‌క్రైమ్ ఠాణాలో శుక్రవారం ఫిర్యాదు చేశారు. నగరానికి చెందిన ప్రైవేటు ఉద్యోగికి వాట్సాప్ కాల్ వచ్చింది. అవతలి వ్యక్తి చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ అధికారినంటూ పరిచయం చేసుకున్నాడు. ప్రొఫెషనల్ మార్కెట్ అప్‌డేట్, స్టాక్ అనాలసిస్, ట్రేడింగ్ అడ్వాయిస్ అండ్ స్ట్రాటజీ వంటి అంశాలను ప్రస్తావించాడు. చివరకు బాధితుడికి ఫేక్ లింక్ పంపించాడు. అందులో సభ్యత్వం ఇప్పించి ట్రేడింగ్‌లో టిప్స్ ఇచ్చారు. అలాగే ఖాతా కూడా తెరిచారు. అందులో ట్రేడింగ్ ఇతర అంశాలపై ప్రాథమిక సమాచారాన్ని అందించాడు. వివిధ కంపెనీలకు సంబంధించిన షేర్లను బాధితుడికి కేటాయించాడు. మొదట లాభాలు ఇవ్వడంతో బాధితుడు రెట్టింపు ఉత్సాహంతో రూ.51.31 లక్షలు విడతల వారీగా పెట్టుబడి పెట్టేశారు. ఆ తర్వాత నేరస్థుడు అందుబాటులో లేకుండాపోయాడు. వెంటనే బాధితుడు ఆన్‌లైన్‌లో సైబర్ పోలీసులను ఆశ్రయించారు.

మద్యం తాగి హల్‌చల్.. రౌడీషీటర్‌కు జైలు


షేక్ షరీఫ్

చార్మినార్, న్యూస్‌టుడే: మద్యం తాగి హల్‌చల్ చేసిన రౌడీషీటర్‌కు కోర్టు శుక్రవారం నెల రోజుల జైలు శిక్ష విధించింది. భవానీనగర్ ఇన్‌స్పెక్టర్ బాలస్వామి తెలిపిన వివరాల ప్రకారం.. సంతోష్‌నగర్‌కు చెందిన రౌడీషీటర్ షేక్ షరీఫ్(30) గురువారం రాత్రి భవానీనగర్‌లోని కిరాణా దుకాణం ఎదుట మద్యం తాగుతూ.. స్థానికులను భయాందోళనకు గురిచేశాడు. అతనిపై వివిధ ఠాణాల పరిధుల్లో 10 కేసులు ఉన్నాయి. పెట్రోలింగ్ విధులు నిర్వర్తిస్తున్న ఇన్‌స్పెక్టర్‌తో పాటు ఎస్సై నరేందర్ గమనించి అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని నాంపల్లి నాలుగో స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్‌లో హాజరు పరచగా న్యాయమూర్తి డి.సి. ఉమామపతిరావు పైవిధంగా తీర్పు ఇచ్చారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌పై సమీక్ష


మాట్లాడుతున్న జడ్సీ వెంకన్న

చాంద్రాయణగుట్ట, న్యూస్‌టుడే: నగరాన్ని చెత్త రహితంగా మార్చేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమానికి ప్రజలంతా సహకరించాలని చార్మినార్ జోనల్ కమిషనర్ టి.వెంకన్న పేర్కొన్నారు. నర్కిపూల్‌బాగ్‌లోని కార్యాలయంలో శుక్రవారం స్వచ్ఛ సర్వేక్షణ్-2024పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్ని ప్రాంతాల్లో చెత్త ఎప్పటికప్పుడు తొలగించడం, ప్రధాన రోడ్లు, శౌచాలయాలు శుభ్రపరచడం, బహిరంగ మూత్ర విసర్జన చేయకుండా, నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. స్వచ్ఛ భారత్ కో ఆర్డినేటర్ యశస్విని స్వచ్ఛ సర్వేక్షణ్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. మలక్‌పేట, సంతోష్‌నగర్, చాంద్రాయణగుట్ట, చార్మినార్, ఫలక్‌నుమా, రాజేంద్రనగర్ డిప్యూటీ కమిషనర్లు జయంత్, శైలజ, సురేందర్, సరిత, అరుణకుమారి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

వాహనాలు అడ్డదిడ్డంగా పార్కింగ్ చేయొద్దు


కమీషన్ ఏజెంట్లతో మాట్లాడుతున్న ఏసీపీ ధనలక్ష్మి

ఆసిఫ్‌నగర్, న్యూస్‌టుడే: గుడిమల్కాపూర్ పూల మార్కెట్‌కు వచ్చే రైతులు, వినియోగదారులు ఎక్కడ పడితే అక్కడ వాహనాలు పార్కు చేస్తున్నారు. దీంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. పర్వదినాల్లో సమస్య మరింత తీవ్రమైతోంది. వాహనాలను సక్రమంగా పార్కుచేసి ట్రాఫిక్ సమస్య నివారణకు అందరూ సహకరించాలని సౌత్ వెస్ట్ ట్రాఫిక్ ఏసీపీ ధనలక్ష్మి సూచించారు. దీపావళి నేపథ్యంలో గుడిమల్కాపూర్ పూల మార్కెట్‌లో కమీషన్ ఏజెంట్లు, విక్రేతలు, మార్కెటింగ్ శాఖ అధికారులతో గుడిమల్కాపూర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అంజయ్యతో కలిసి ఏసీపీ శుక్రవారం సమావేశమయ్యారు.

చాక్నావాడీలో భారీ వాహనాల రాకపోకలు నిషేధించాలి

గోషామహల్: చాక్నావాడీలో భారీ వాహనాల రాకపోకలను నిషేధిస్తూ రెండు వైపులా గ్యాడర్లు ఏర్పాటు చేయాలని భారాస నేత ఆనంద్‌కుమార్ గౌడ్ ట్రాఫిక్ ఏసీపీ ధనలక్ష్మీకి గోషామహల్‌లో శుక్రవారం వినతిపత్రం అందజేశారు. రోడ్డుపై ప్లైవుడ్ లోడ్‌లతో కూడిన లారీల్లో పగలు, రాత్రి తిరుగుతుండటంతో నాలా కుప్పకూలుతోందన్నారు. ఆమె సానుకూలంగా స్పందించారు. ఉన్నతాధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామన్నారు. నేతలు ప్రియాగుప్తా, మనోహర్ గైక్వాడ్, అహ్మద్ ఉన్నారు.

తెరుచుకున్న ప్రమాదం



చార్మినార్ నుంచి అలీజా కోట్లకు వెళ్లే దారిలో ఫ్యూజ్ బాక్సు మూత లేకుండా ఉంది. చిన్నారులు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

మొదటి పటాలం వద్ద కుటుంబ సభ్యుల నిరసన

యూసుఫ్‌గూడ, న్యూస్‌టుడే: అన్ని విభాగాల పోలీసులకు కల్పించిన వసతులు తమ కుటుంబ సభ్యులకు కల్పించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పోలీసు మొదటి పటాలం కుటుంబ సభ్యులు శుక్రవారం రాత్రి యూసుఫ్‌గూడ చెక్‌పోస్ట్ రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు.

ఇది.. కోఠి 94 బస్టాప్ లేన్!



సుల్తాన్‌బజార్, న్యూస్‌టుడే: కోఠిలోని 94 బస్టాప్ లేన్ ప్రాంతం వాహనాల రాకపోకలు, పాదాచారుల సంచారంతో నిత్యం రద్దీగా ఉంటుంది. ఈ ప్రాంతంలో దారి పొడవునా చెత్తాచెదారం పేరుకుపోయింది. రోడ్డుపైకి చేరడంతో భరించరాని దుర్వాసన వస్తోంది. దీనికి తోడు పశువుల సంచారంతో తరచూ ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రముఖ వ్యాపార కేంద్రాలకు నిలయం కావడం, ఈఎన్‌టీ ఆసుపత్రి ఉండడంతో ప్రజల రాకపోకలు అధికంగా ఉంటాయి. పుత్లిబౌలి మీదుగా కోఠి బ్యాంకుస్ట్రీట్‌కు వెళ్లేందుకు ఇదే ప్రధాన మార్గం. నగరంలోని వేర్వేరు ప్రాంతాల్లో సేకరించిన వ్యర్థాలను జీహెచ్ఎంసీ సిబ్బంది ఆటోలో తీసుకొచ్చి ఇక్కడ డంప్ చేయడంతో టన్నుల కొద్దీ చెత్త పేరుకుపోతుంది. రాత్రిపూట దోమలతో కునుకు కరవవుతోందని స్థానికులు వాపోతున్నారు. పేరుకుపోయిన చెత్తను ఎప్పటికప్పుడు తరలించడంలో పారిశుద్ధ్య సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి.

ద్వాదశ దినకర్మ



కీ.శే. శ్రీమతి వర్ధూరి లలిత (సుగుణ)
మరణం : 15-10-2024
పెద్దకర్మ : తేది.26-10-2024 రోజున మా స్వగృహం 18-3-3/13, లలిత మహల్, మాణిక్యం నగర్, ఛత్రినాక నందు జరుగును
ఇట్లు : కుటుంబ సభ్యులు
9676850808

(c) eenadu

రాజేంద్రనగర్

● రాజేంద్రనగర్ ● షాద్‌నగర్ ● చేవెళ్ల

ఎమ్మెల్యే యాదయ్యకు కాంగ్రెస్ శ్రేణుల స్వాగతం


ఎమ్మెల్యేతో మధుసూదన్‌రెడ్డి, చంద్రశేఖర్

షాబాద్, న్యూస్‌టుడే: దక్షిణకొరియా పర్యటన నుంచి ముగించుకుని వచ్చిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యకు జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మధుసూదన్‌రెడ్డితో పాటు షాబాద్ మండల కాంగ్రెస్ నేతలు శంషాబాద్ విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికారు. శుక్రవారం విదేశీ పర్యటన నుంచి తిరిగి వచ్చిన ఆయనకు పూలమాలలు వేసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, వీరేందర్‌రెడ్డి, వసంతం, స్వామి, చెన్నయ్య, రవీందర్ నాయక్ పాల్గొన్నారు.

ఘనవ్యర్థాల నిర్వహణ ప్లాంట్ సందర్శన


ప్లాంట్‌లో పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్లు

మణికొండ, న్యూస్‌టుడే: మణికొండ మున్సిపల్ పరిధి వట్టినాగులపల్లి డంపింగ్ యార్డ్‌లోని 'ఘన వ్యర్థాల నిర్వహణ ప్లాంట్'ను పలువురు మున్సిపల్ కమిషనర్లు శుక్రవారం సందర్శించారు. వారికి మణికొండ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్ ప్లాంట్ ప్రాధాన్యత, ఇందుకు సంబంధించిన వివరాలను వివరించారు. ప్లాంట్ సందర్శించిన వారిలో షాద్‌నగర్, శంకర్‌పల్లి తదితర పది మంది మున్సిపల్ కమిషనర్లున్నారు.

పనుల్లో నాణ్యతపై రాజీ పడొద్దు


సీసీ రోడ్డు నిర్మాణాన్ని పరిశీలిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

కాటేదాన్, న్యూస్‌టుడే: డివిజన్‌లో కొనసాగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత విషయంలో రాజీ పడొద్దని మైలార్‌దేవుపల్లి కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. స్థానికంగా నిర్మిస్తున్న కమిటీ హాల్ నిర్మాణాలను, సీసీ రహదారి పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఆ పార్టీ ప్రజాప్రతినిధుల పెత్తనంతో అభివృద్ధి నాశనమైపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన వెంట జీహెచ్ఎంసీ ఏఈ నరసింహమూర్తి, రాహుల్, కిరణ్, శ్రీకాంత్, రమేశ్‌రెడ్డి, పాండు యాదవ్‌లున్నారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి: డీపీవో


హైతాబాద్‌లో మురుగు కాలువలను పరిశీలిస్తున్న డీపీవో సురేష్ మోహన్

షాబాద్, న్యూస్‌టుడే: గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని డీపీవో సురేష్ మోహన్ అన్నారు. ఆయన శుక్రవారం హైతాబాద్‌లో పర్యటించి పారిశుద్ధ్యం, రక్షిత మంచినీటి సరఫరాను పరిశీలించారు. పారిశుద్ధ్యం విషయంలో అలసత్వం వహిస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట ఎంపీవో శ్రీనివాస్ ఉన్నారు.

వరద కాలువల కబ్జా..
ఓఆర్ఆర్‌కు ముప్పు

నీటిలో నానుతున్న బాహ్యవలయ రహదారి పునాదులు

శంషాబాద్, న్యూస్‌టుడే: అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో రూపుదిద్దుకున్న బాహ్యవలయ రహదారి(ఓఆర్ఆర్)కి ముప్పు ఏర్పడింది. వరద సాఫీగా వెళ్లడానికి సర్వీసు రహదారుల పక్కన నిర్మించిన కాలువలను కబ్జాదారులు ఆక్రమించి పూడ్చివేయడంతో ఓఆర్ఆర్ పునాదులు నీటిలో నానుతున్నాయి. పట్టించుకోవాల్సిన గుత్తేదారు, హెచ్ఎండీఏ అధికారులు నిర్వహణను గాలికొదిలేశారు. మరమ్మతులు, నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో వరద, మురుగు ముందుకెళ్లడం లేదు.

ఏడాదంతా నీటిలోనే..

వర్షాకాలంలో వరద సాఫీగా లోతట్టు ప్రాంతాలకు ప్రవహించేలా హెచ్ఎండీఏ ఇంజినీరింగ్ విభాగం అధికారులు సర్వీసు రహదారుల వెంట కాంక్రీట్‌తో వరద కాలువలను పకడ్బందీగా నిర్మించారు. క్షేత్రస్థాయి అధికారుల ఉదాసీనత, గుత్తేదారు నిర్లక్ష్యం కారణంగా వాటిని అక్రమార్కులు కబ్జా చేసి పూడ్చివేస్తున్నారు. దీంతో వరద, మురుగు ఎక్కడికక్కడ నిలిచిపోతోంది. కొత్వాల్‌గూడ, హుడా కాలనీ, సిద్దేశ్వర కాలనీ, రాళ్లగూడ జోష్ కుంట ప్రాంతాల్లో ఔటర్ ప్రధానరహదారి పునాదులు ఏడాదంతా నీటిలోనే నానుతున్నాయి. ఫలితంగా ఓఆర్ఆర్ ఉనికికే ప్రమాదం ఏర్పడే అవకాశం ఉంది.

యథేచ్ఛగా ఆక్రమణలు

శంషాబాద్- గచ్చిబౌలి ఓఆర్ఆర్ మధ్య హైటెక్ సిటీ, అంతర్జాతీయ విమానాశ్రయం, ఐటీ కంపెనీలు, కార్పొరేట్ సంస్థలు, ఫైనాన్షియల్ జిల్లా, బహుళజాతి సంస్థలు ఉండడంతో ఈ ప్రాంతంలో వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఇక్కడి భూములకు డిమాండ్ పెరగడంతో స్థిరాస్తి వ్యాపారుల కన్ను పడింది. ఓఆర్ఆర్‌కు ఇరువైపులా లేఅవుట్లు, ఫామ్‌హౌజ్‌లు నిర్మిస్తున్నారు. వీటి లోపలికి వెళ్లడానికి ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్ల పక్కన వరద కాలువను పూడ్చి దారులు వేస్తున్నారు. గుత్తేదారు, అధికారులకు టోల్ వసూళ్లపై చూపిస్తున్న శ్రద్ధ రోడ్ల నిర్వహణపై లేదని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.


రాళ్లగూడ జోష్ కుంట వద్ద నానుతున్న ఓఆర్ఆర్ పునాదులు


మధురానగర్ సమీపంలో కాలువను పూడ్చివేయడంతో నిలిచిన నీరు

కాలువలను ధ్వంసం చేస్తే కఠిన చర్యలు: ఓఆర్ఆర్ నిర్వహణాధికారి

బాహ్యవలయ రహదారికి ఇరువైపులా వరద సాఫీగా వెళ్లే విధంగా నిర్మించిన కాలువలను ధ్వంసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆక్రమణలకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు ఎప్పటికప్పుడు కబ్జాలను తొలగిస్తున్నాం.

మేమున్నాం.. మీకు తోడుగా..

రాజేంద్రనగర్:	8008573330
శంకర్‌పల్లి :	8008573266
షాద్‌నగర్:	8008573907
శంషాబాద్:	9963096353

రాజేంద్రనగర్, కేశంపేట, న్యూస్‌టుడే:


? శివరాంపల్లి ప్రధాన రహదారిపై ఇటీవల భారీ పైపులైన్ నిర్మాణం చేపట్టారు. రహదారి అంతా గుంతలమయంగా మారింది. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. -ఆనంద్‌రెడ్డి, శివరాంపల్లి

✓ పైపులైన్ నిర్మాణం పూర్తయ్యాక గుంతలు పూడ్చాం. ఆ దారి మొత్తం ప్యాచ్‌వర్క్ చేయాల్సి ఉంది. కొత్తగా ప్రతిపాదనలు పంపి నూతన రోడ్డు నిర్మించడానికి చర్యలు తీసుకుంటాం. -నాగేందర్, ఈఈ, రాజేంద్రనగర్ సర్కిల్

? వానాకాలం వరి పంట కోత దశకు వచ్చింది. దిగుబడులు వారంలో చేతికందనున్నాయి. దళారుల బారిన పడకుండా మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి. - సాసు రైతులు, కేశంపేట

✓ కేశంపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నాం. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు త్వరలో ప్రారంభిస్తాం. - భవానీ, ఏపీఎం, డీఆర్‌డీఏ, కేశంపేట

విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి: ఎమ్మెల్సీ


విద్యార్థినికి చెక్కు అందజేస్తున్న మహేందర్‌రెడ్డి

చేవెళ్ల, న్యూస్‌టుడే: విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని మండలి చీఫ్ విప్ డా.పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. చేవెళ్లలోని పట్నం మహేందర్‌రెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం విద్యార్థులకు శుక్రవారం ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైద్య వృత్తి ఎంతో పవిత్రమైందని అన్నారు. వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకుని గొప్ప వైద్యులుగా ఎదిగి తల్లిదండ్రుల కల సాకారం చేయాలని విద్యార్థులకు సూచించారు. ర్యాగింగ్ విష సంస్కృతికి దూరంగా ఉండాలని తెలిపారు. ఎంబీబీఎస్ ఫలితాల్లో ప్రతిభ చాటిన పలువురు విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేశారు. రినిష్ విద్యాసంస్థల వైస్ ఛైర్మన్ వరదారెడ్డి, డీన్ సత్యనారాయణ, ప్రిన్సిపల్ జ్యోయారాణి, రామకృష్ణారెడ్డి, రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఫరూఖ్‌నగర్‌లో పోలీసుల ఆకస్మిక తనిఖీలు

షాద్‌నగర్, న్యూస్‌టుడే: శాంతి భద్రతల చర్యల్లో భాగంగా ఫరూఖ్‌నగర్ మండల కేంద్రంలో పోలీసులు శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పట్టణ ఏసీపీ రంగస్వామి ఆధ్వర్యంలో మండలకేంద్రంతో పాటు, షాద్‌నగర్ రైతుబజారులోనూ ఈ తనిఖీలు జరిగాయి. ప్రార్థనా మందిరాలతో పాటు దుకాణాల్లో గుట్కా, మద్యం అమ్మకాలను పరిశీలించారు. అనుమానాస్పద వ్యక్తుల ఆధార్ కార్డులు పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. తనిఖీల్లో సీఐలు విజయ్‌కుమార్, చంద్రశేఖర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ధర్మయుద్ధ మహాసభను విజయవంతం చేయండి

కొందుర్గు, న్యూస్‌టుడే: తుక్కుగూడలో 29న నిర్వహించే ధర్మయుద్ధ మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకుడు ఆనంద్ మాదిగ శుక్రవారం ప్రకటనలో కోరారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పాల్గొనే సభకు మాదిగ ఉపకులాల సోదరులు అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు.

షాద్‌నగర్ ప్రగతికి సహకరిస్తా: శ్రీధర్‌బాబు


కాంగ్రెస్ నేతలను మంత్రికి పరిచయం చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి

షాద్‌నగర్, న్యూస్‌టుడే: షాద్‌నగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా నడిపించేందుకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు పూర్తిస్థాయిలో సహకరిస్తానని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. శుక్రవారం మహబూబ్‌నగర్ పర్యటనకు వెళ్తున్న ఆయనకు షాద్‌నగర్ బైపాస్ రోడ్డు వద్ద ఎమ్మెల్యే, కాంగ్రెస్ కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి విలేకరులతో మాట్లాడుతూ.. ఈ ప్రాంతం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన వీర్లపల్లికి సీఎం ప్రభుత్వ రంగ సంస్థల వైస్‌ఛైర్మన్ అవకాశం కల్పించడం గొప్ప విషయమన్నారు. ఇక్కడి పారిశ్రామిక ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తామని వెల్లడించారు. ఎమ్మెల్యేతో పాటు నేతలు విశ్వం, తిరుపతిరెడ్డి, చెన్నయ్య, బస్వం, శ్రీనివాస్‌యాదవ్ తదితరులు మంత్రిని కలిసి సత్కరించారు.

● తిరుమలలో దైవదర్శనానికి సంబంధించి తెలంగాణ ఎమ్మెల్యేల సిఫార్సు లేఖలను అంగీకరించాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కోరారు. షాద్‌నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో భద్రాచలం, యాదగిరిగుట్ట ఆలయాల్లో ఆంధ్రా ప్రాంత ఎమ్మెల్యేల సిఫార్సులను అనుమతిస్తారని, అదే విధానాన్ని తిరుమలలో ప్రవేశపెట్టాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ విషయంలో జోక్యం చేసుకోవాలన్నారు.

సేవాగుణంతో జీవితంలో తృప్తి


విద్యార్థులకు దుస్తులు అందజేస్తున్న ఎంఈవో పురందాస్

చేవెళ్ల, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలని, తద్వారా జీవితంలో తృప్తి ఉంటుందని చేవెళ్ల మండల విద్యాధికారి పురందాస్ అన్నారు. మండల పరిధిలోని ఇబ్రహీంపల్లి పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఆ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయురాలు కమల, వారి కుటుంబ సభ్యులు సమకూర్చిన దుస్తులను ఎంఈవో చేతుల మీదుగా శుక్రవారం పంపిణీ చేశారు. రానున్న దీపావళి పండగను పురస్కరించుకుని దుస్తులు పంపిణీ చేసినట్లు వారు తెలిపారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం నేడు

నార్సింగి, న్యూస్‌టుడే: నిర్వహణకు సంబంధించిన పనుల కారణంగా శనివారం ఈ ఫీడర్ల పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏఈ వి.మణికంఠ తెలిపారు. నార్సింగి మార్కెట్‌యార్డు సబ్‌స్టేషన్ పరిధిలోని బాలాజీనగర్ 11కె.వి పరిధిలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు మంచిరేవుల, మంత్రి విల్లాస్, గ్రీన్‌లాండ్స్, జైహింద్ కాలనీలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు.

మెగా రక్తదాన శిబిరం నేడు

షాబాద్, న్యూస్‌టుడే: పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకుని షాబాద్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో శనివారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ కాంతారెడ్డి తెలిపారు. ఉదయం 9 గంటలకు స్థానిక ఎంఎస్ గార్డెన్ ఫంక్షన్ హాలులో కార్యక్రమం ప్రారంభం అవుతుందని, ఆసక్తిగల వారు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

బహిరంగ ప్రకటన

సంబంధితులందరికి, సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా నా క్లయింట్లు శ్రీ గంగుల జంగి రెడ్డి తండ్రి జి.మల్లారెడ్డి మరియు శ్రీమతి పిన్నపురెడ్డి రజనిరెడ్డి భర్త గంగుల జంగిరెడ్డి, రంగారెడ్డి జిల్లా, షాబాద్ రెవెన్యూ మండలం, షాబాద్ గ్రామంవద్ద సర్వే నెం.556/ఉ/3/1లో ఎక.0-33 గుంటలు, సర్వే నెం. 564/ఉ/1/1లో ఎక. 0-34 గుంటలు, సర్వే నెం. 556/ఉ/1/1/2లో ఎక. 0-17 గుంటలు, సర్వే నెం. 564/ఉ/3/1/2లో ఎక.0-16 గుంటలు, సర్వే నెం. 556/ఉ/1/1/1లో ఎక. 0-16 గుంటలు, సర్వే నెం. 556/ఉ/2/1లో ఎక. 0-34 గుంటలు, సర్వే నెం. 564/ఉ/3/1/1లో ఎక.0-17 గుంటలు, సర్వే నెం.564/ఉ/2/1లో ఎక. 0-33 గుంటలు, మొత్తం భూమి విస్తీర్ణం ఎక.5-00 గుంటలుగల వ్యవసాయ మెట్ట భూమిని కొనుగోలు చేయుటకు గణనీయమైన అమ్మకం ప్రతిఫలం చెల్లించడం ద్వారా శ్రీ కొడాలి ఈశ్వర రావు తండ్రి వెంకటేశ్వర రావు మరియు శ్రీమతి పంది సూర్యకుమారి భర్త పంది వీరాఘవులుతో ఒక విక్రయ ఒప్పందం కుదుర్చుకున్నారు.ఎవరికైనా సదరు భూమిపై ఏదేని హక్కు లేదా క్లెయిమ్ లేదా ప్రతిపాదిత అమ్మకం వ్యవహారం పట్ల ఆక్షేపణ లేదా ఈ ఆస్తిపై ఏవేని అన్యాక్రాంతాలు/ తనఖాలు ఉన్నట్లయితే, ఈ ప్రచురణ తేదీ నుండి పది (10) రోజుల్లోగా వారి క్లెయిములు/ ఆక్షేపణలకు మద్దతుగా మెటీరియల్ ఒరిజినల్ డాక్యుమెంట్లతో దిగువ సంతకందారును సంప్రదించవచ్చును. లేనియెడల నా క్లయింట్లు సదరు భూమిపై థర్డ్‌పార్టీ క్లెయిములు మరియు ఆక్షేపణలు ఏవీ లేవని భావిస్తూ పైనతెలిపిన పేర్లుగల వ్యక్తుల పేరిట రిజిస్టర్డు సేల్ డీడ్ నిర్వహించుటకు ముందుకు సాగుతారు మరియు ఆతర్వాత ఉత్పన్నమైన ఏదేని క్లెయిమ్ లేదా ఆక్షేపణ నా క్లయింట్లను బద్ధం చేయజాలదు.

సం/- డి.అభిలాష్, అడ్వొకేట్
11-12-10, జి2, మొదటి అంతస్తు, విజయాస్ ఎన్‌క్లేవ్, రోడ్ నెం.1, ఆర్‌కె పురం, కొత్తపేట్, హైదరాబాద్, తెలంగాణ-500035, ఫోన్: 9494447541, 9848154907.

అలరించిన కాలభైరవాష్టకం ప్రదర్శన



చేవెళ్ల, న్యూస్‌టుడే: మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల జిల్లా స్థాయి క్రీడా పోటీల సందర్భంగా శుక్రవారం ఇబ్రహీంపట్నంలో నిర్వహించిన సంబరాల్లో చేవెళ్ల గురుకుల విద్యార్థులు ప్రదర్శించిన కాలభైరవాష్టకం నృత్య ప్రదర్శన సభికులను ఆకట్టుకుందని ప్రిన్సిపల్ నర్సింహ తెలిపారు. నృత్య ప్రదర్శనకు మంత్రముగ్ధులైన అధికారులు కోరడంతో విద్యార్థినులు రెండోసారి ప్రదర్శన ఇచ్చారన్నారు.

సర్కారు బడుల అభివృద్ధికి కృషి


ఎంఈవో లక్ష్మణ్ సమక్షంలో బోధన సామగ్రిని అందిస్తున్న సందీప్

షాబాద్, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల విద్యాధికారి లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం ఆయన రెడ్డిగూడ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన సందీప్‌గౌడ్ నోట్‌పుస్తకాలు, పెన్నులు, పలకలు, గ్రీన్‌బోర్డ్ తదితర వస్తువులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాజునాయక్, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి అందించిన సేవలు మరువలేం

కొందుర్గు: విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు అందించిన సేవలు గ్రామస్థుల మదిలో పదిలంగా ఉంటాయని ఎంఈవో గాయత్రీదేవి అన్నారు. చెరుకుపల్లి ప్రాథమిక పాఠశాల నుంచి బదిలీ అయి వెళ్తున్న ఉపాధ్యాయుడికి హెచ్‌ఎం శివారెడ్డి అధ్యక్షతన వీడ్కోలు సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో గోపీనాథ్, ప్రేమ్‌సాగర్, సుష్మ, కృష్ణవేణి, యాదయ్య, లావణ్య, జనార్దన్, జీవన్‌కుమార్, శ్రీను, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఐటీఐలో చేరేందుకు దరఖాస్తుల ఆహ్వానం

షాద్‌నగర్ న్యూటౌన్, న్యూస్‌టుడే: ఐటీఐ షాద్‌నగర్ కళాశాలలో చేరడానికి ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ నెల 30లోగా దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ వి.లక్ష్మణ్ ఓ ప్రకటనలో తెలిపారు. మోటర్ మెకానిక్ వెహికల్‌లో మూడు, డీజిల్ మెకానిక్‌లో రెండు సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు.

ఆలయాల నిర్మాణానికి భూమి పూజ

నందిగామ, న్యూస్‌టుడే: నందిగామ మండలం మేకగూడ గ్రామ పంచాయతీ కోల్‌బాయి తండాలో దాతల సహకారంతో నిర్మించనున్న సేవాలాల్, హనుమాన్, దుర్గా మాత ఆలయాల నిర్మాణాలకు గిరిజనులు శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా తండావాసులు సుమారు రూ.20 లక్షల వరకు చందాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాజునాయక్, తండా వాసులు పాల్గొన్నారు.

భాజపా సభ్యత్వ నమోదుకు స్పందన: పీవీఆర్

షాద్‌నగర్ న్యూటౌన్, న్యూస్‌టుడే: భారతీయ జనతాపార్టీ సభ్యత్వ నమోదుకు ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. ఇస్నాతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఫరూఖ్‌నగర్ మండలంలోని పలు గ్రామాల్లో విస్తృతంగా సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా పీవీఆర్ మాట్లాడుతూ.. కేంద్రంలోని ప్రధాని మోదీ పాలనను చూసి ప్రజలు స్వచ్ఛందంగా భాజపాలో చేరడానికి ఆసక్తి చూపుతున్నారన్నారు. కార్యక్రమంలో సుధాకర్, నరేందర్‌రెడ్డి, సురేష్, రవి, భీమయ్య, చందర్, అజయ్, సుమన్‌గౌడ్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

నార్సింగి: భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గండిపేట మండలం వట్టినాగులపల్లిలో పార్టీ నేతలు పర్యటించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం సభ్యత్వ నమోదు బాధ్యుడు అందెల శ్రీరాములు యాదవ్, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, అంజన్‌కుమార్‌గౌడ్, బీమల్లేష్‌యాదవ్, డి.లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

చన్‌వెళ్లికి అదనంగా రెండు బస్సులు

చేవెళ్ల, న్యూస్‌టుడే: చన్‌వెళ్లి గ్రామానికి షాద్‌నగర్ డిపో నుంచి మరో రెండు బస్సు సర్వీసులు పెంచారు. కొన్ని నెలలుగా ఉదయం ఒక ట్రిప్పు, సాయంత్రం ఒక ట్రిప్పు మాత్రమే నడిపిస్తున్నారు. విద్యార్థుల అవసరాలకే ఈ బస్సు సరిపోతుండటంతో సాధారణ ప్రయాణికుల కోసం ఉదయం, సాయంత్రం అదనంగా బస్సు సర్వీసు కల్పించాలని కొన్ని రోజులుగా చన్‌వెళ్లితో పాటు ఇక్కారెడ్డిగూడ, పామెన గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం అదనపు బస్సు సర్వీసును ప్రారంభించగా ఆర్టీసీ అధికారులను గ్రామస్థులు సన్మానించారు.

PUBLIC NOTICE

My client Mr.B.Kiran Mai, W/o. B.V. Ramana, R/o. Plot No.23, Durga Nagar Colony, Ameerpet, Hyderabad-500016 is the absolute owner and peaceful possessor of all that the Plot Nos.214, 215, 216, 217, 218, 218A, 219A, 219B, 220A, 220B admeasuring 3000 sq. Yards and 212, 213, 221, 221B admeasuring 1200 sq. Yards in survey Nos.186,187 & 188 situated at Vattinagulapally Village, Gandipet Mandal, Rangareddy District, Telangana and Mr. Gouravelli Praveen Kumar S/o. G. Narayan Rao, R/o. H.No.45, Anthem Vistas, Kompally, Medchal-Malkajgiri District, T.S., has intended to purchase my client's plots and both are entered in to an agreement of sale on 16-01-2009 and Mr. Gouravelli Praveen Kumar was failed to comply with the terms of the agreement and also failed to pay the sale consideration to my client and as such agreement entered by my client and Mr.Gouravelli Praveen Kumar was lapsed and the said agreement of sale is deemed to be cancelled because of lapse of more than 3 years of contractual liability term and Mr.Gouravelli Praveen Kumar having no claim or right over my client's plots and if any documents claimed basing on the said agreement are not binding on my clients and if any third parties in intended to purchase the said plot can approach my client only who is the absolute owner and peaceful possessor.

If any Person or persons having any claim, right, title or interest on the above property may contact undersigned with relevant documents within 15 days, and thereafter shall not be entertained and deemed to have been waived.

Sd/- G.N. SATYANARAYANA
Reg. No. (680/1991)
B. Hari Babu, N. Sudha Rani
Padma Polirathi, K.Varun Yadav
Karthik Potnuru, K.Madhukar Yadav
Advocates
Flat No. 101, First Floor, A.S. Raju Nagar
Kaman, KPHB Main, Kukatpally
Hyderabad-500072
Cell # 9246100703/9618117703

పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వేపై ట్రాఫిక్ పోలీసుల గస్తీ

కాటేదాన్, న్యూస్‌టుడే: నిబంధనలకు విరుద్ధంగా పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వేపై ద్విచక్రవాహనాలు, బస్సులు ప్రయాణిస్తున్నాయని ఇటీవల 'ఈనాడు'లో కథనం ప్రచురితం కావడంతో ట్రాఫిక్ పోలీసులు ఎక్స్‌ప్రెస్‌వేపై గస్తీ పెంచారు. రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేందర్‌గౌడ్ ప్రత్యేకంగా ఆరుగురు సిబ్బందిని అక్కడ నియమించి నిబంధనలను అతిక్రమించి ప్రయాణిస్తున్న వాహనదారులను అడ్డుకున్నారు. మరోసారి వస్తే చలానాలు విధిస్తామని హెచ్చరించారు. మెహిదీపట్నం సరోజినీదేవి ఆసుపత్రి వద్ద ఎక్స్‌ప్రెస్‌వే ప్రారంభంలో నగర ట్రాఫిక్ పోలీసులు కూడా గస్తీ నిర్వహించి ద్విచక్ర, త్రిచక్ర, ఆరుచక్రాల వాహనాలను అడ్డుకోవాలని కోరుతున్నారు.

బస్సు నుంచి జారిపడ్డ విద్యార్థికి గాయాలు

రాజేంద్రనగర్, న్యూస్‌టుడే: కదులుతున్న ఆర్టీసీ బస్సు నుంచి ఓ విద్యార్థి జారిపడడంతో తీవ్రగాయాలయ్యాయి. ఈ సంఘటన శుక్రవారం రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం వద్ద చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. బద్వేల్‌కు చెందిన గురుమూర్తి అనే విద్యార్థి శివరాంపల్లి పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. రోజూ మాదిరిగా బాలుడు ఆర్టీసీ బస్సులో పాఠశాలకు బయల్దేరాడు. వ్యవసాయ వర్సిటీ ద్వారం ఎదుట ప్రధాన రహదారిపై ఇటీవల జలమండలి అధికారులు పైపులైన్‌కు మరమ్మతులు చేశారు. అక్కడ రోడ్డుపై ఉన్న మట్టికుప్పను తొలగించకపోవడంతో వేగంగా వచ్చిన ఆర్టీసీ బస్సు కుదుపునకు గురైంది. దీంతో బస్సు ద్వారం వద్ద నిలుచున్న గురుమూర్తి అదుపు తప్పి కిందపడ్డాడు. వర్సిటీ భద్రతా సిబ్బంది బాలుడికి సపర్యలు చేసి పోలీసులకు సమాచారం ఇచ్చారు.

మార్కెట్ కమిటీ డైరెక్టర్‌కు సన్మానం


యాదయ్యను సత్కరిస్తున్న కురుమ సంఘం ప్రతినిధులు

చేవెళ్ల, న్యూస్‌టుడే: చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టరుగా నియమితులైన ఘనపురానికి చెందిన కురువ యాదయ్యను కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సదానందం, మండలాధ్యక్షుడు కసిరె వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షుడు రాపోలు నర్సింహులు తదితరులు శుక్రవారం చేవెళ్లలో ఘనంగా సన్మానించి అభినందించారు.

పశుగణన పకడ్బందీగా నిర్వహించాలి


పరిశీలిస్తున్న జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి డా.శ్రీనివాస్

చేవెళ్ల, న్యూస్‌టుడే: పశుగణనను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా.శ్రీనివాస్ కుమార్ అన్నారు. 21వ పశుగణన కార్యక్రమాన్ని శుక్రవారం చేవెళ్లలో ఆయన ప్రారంభించారు. ఐదేళ్లకోసారి ప్రభుత్వం పశుగణన చేస్తుందని, నాలుగు నెలల్లో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించినట్లు తెలిపారు. చేవెళ్ల మండలంలో పశుగణన కోసం మూడు బృందాలు ఏర్పాటు చేసినట్లు సహాయ సంచాలకుడు తిరుపతి రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మోహన్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో నిబంధనలు పాటించండి

కేశంపేట, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకంలో చేపడుతున్న పనుల్లో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని డీఆర్డీవో పీడీ శ్రీలత స్పష్టం చేశారు. ఎక్కడా లోటుపాట్లు ఉండకూడదన్నారు. ఉపాధి పథకం సామాజిక తనిఖీపై శుక్రవారం కేశంపేటలో ప్రజావేదిక నిర్వహించారు. గ్రామాల వారీగా తనిఖీ వివరాలను వివరించారు. కూలీల చెల్లింపులు, మొక్కల్లో వ్యత్యాసాలు అధికారుల దృష్టికి వచ్చాయి. లోపాలపై పీడీ స్థానిక సిబ్బంది, క్షేత్ర సహాయకులను ప్రశ్నించారు. కార్యక్రమంలో అంబుడ్స్‌మెన్ సునీత, క్వాలిటీ కంట్రోల్, విజిలెన్స్ విభాగాలతో పాటు స్థానిక అధికారులు పాల్గొన్నారు.

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

గవర్నర్‌పేట బ్రాంచ్, 29-4-54కె, CSI TA B. A.S.S. కాంప్లెక్స్, రామచంద్రరావు రోడ్డు, విజయవాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్ - 520002. ఫోన్: 0866-2573730, E-Mail : iob0026@iob.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ - వేలం బహిరంగ ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్థుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, గవర్నర్‌పేట బ్రాంచ్ (సెక్యూర్డ్ క్రెడిటార్) వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/తనఖాదారులు వారు తేది:19-10-2024 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము రూ.4,31,25,530.31 పై (అక్షరాల నాలుగు కోట్ల ముప్పై ఒక్క లక్షల ఇరవై ఐదు వేల ఐదు వందల ముప్పై రూపాయల ముప్పై ఒక్క పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, కాస్ట్స్ వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, గవర్నర్‌పేట బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి వారిచే స్వాధీనత పరచుకోబడిన బ్యాంక్ తనఖా/అధీనంలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా వున్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" పద్దతి పై తేది.15-11-2024న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా సూచించటమైనది.

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (2002 యొక్క నెం.54) క్రింద బ్యాంకుకు తనఖా పెట్టిన స్థిరాస్తుల అమ్మకము. ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ అధీకృత అధికారి గారు దిగువ ఋణం సొమ్ము వసూలు కొరకు, బ్యాంకుకు రావలసిన బకాయిలు మరియు దిగువ తెలిపిన వడ్డీతో సహా రాబట్టుకొనుటకు దిగువ ఆస్తులను "ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే" & "ఏది ఉంటే అది" అను పద్ధతిలో అమ్మకం చేసే హక్కుతో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేసిన నోటీసును అనుసరించి స్వాధీనం చేసుకున్నారు. సదరు బకాయిలు మరియు రావలసిన సొమ్మును చెల్లించనందున, దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం సంక్రమించిన అధికారములతో బ్యాంకుకు రావలసిన బకాయి సొమ్ములు మొత్తం రాబట్టుకొనుటకు సదరు ఆస్తి అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. దిగువ సంతకందారు వెబ్‌పోర్టల్ https://ebkray.in/eauction-psb/bidder-registration నందు గల ఇ-వేలం ప్లాట్‌ఫారంపై సదరు అమ్మకంను నిర్వహించెదరు.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: శ్రీ మణికొండ కిశోర్ కుమార్ (ఋణగ్రహీత/తనఖాదారు), ఇ.నెం.9-478/11, ప్లాట్ నెం.401, అనంత లక్ష్మీ నిలయం, సి.ఆర్. కాలనీ, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 522616. హామీదారుల పేర్లు మరియు చిరునామా: శ్రీమతి సరిత రావిళ్ళ (హామీదారు), భర్త : ఎమ్. కిశోర్ కుమార్, ఇ.నెం.9-478/11, ప్లాట్ నెం.401, అనంత లక్ష్మీ నిలయం, సి.ఆర్. కాలనీ, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 522616. శ్రీమతి రావిళ్ళ నారాయణమ్మ (హామీదారు), భర్త : ఆర్. మాలకొండయ్య, ఇ.నెం.9-478/11, ప్లాట్ నెం.401, అనంత లక్ష్మీ నిలయం, సి.ఆర్. కాలనీ, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 522616.

NPA తేది. 28.09.2023 | డిమాండ్ నోటీసు తేది : 29.09.2023

డిమాండ్ నోటీసు నందు పేర్కొన్న బకాయి : రూ.3,78,94,413.23 పై + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు.

స్వాధీనత నోటీసు తేది: 05-12-2023

స్వాధీనత నోటీసు నందు పేర్కొన్న బకాయి: రూ.3,89,96,878.23 పై + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు.

స్థిరాస్తి వివరములు: తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా - 500075, మొయినాబాద్ మండలం, యెంకేపల్లి గ్రామం మరియు గ్రామ పంచాయితీ, ఇ.బి. ఫార్మ్స్ వద్ద సర్వే నెం.218 & 219, ప్లాట్ నెం. 9&30, ఇంటి నెం.5-46/ఎ లోని 1068 చ॥గ॥ల స్థలంలో నిర్మించిన క్రింది మరియు మొదటి అంతస్తులతో గల నివాస ఇల్లు యావత్తు ఆస్తి శ్రీ కిశోర్ కుమార్ మణికొండ (ఋణగ్రహీత), తండ్రి : వెంకటేశ్వర్లు గారి పేరున కలదు. హద్దులు : ఉత్తరం : 25 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం : లాన్ మరియు రెస్టారెంట్, తూర్పు : ప్లాట్ నెం.లు 10 & 31, పడమర : ప్లాట్ నెం.లు 8 & 29.

రిజర్వుధర: రూ.3,74,32,000/- | ధరావత్తు ధర : రూ.37,43,200/- | బిడ్ పెంపుదల మొత్తం: రూ.2,00,000/-

* రూ.50.00 లక్షలు మరియు అంతకంటే ఎక్కువ బిడ్‌తో విజయవంతమైనచో టిడిఎస్ @ 1% వసూలు చేయబడును.

వేలం తేది మరియు సమయం: తేది.15-11-2024, ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 01.00 గం॥ల వరకు మరియు https://ebkray.in/eauction-psb/bidder-registration ప్లాట్‌ఫాం నందు వేలం పూర్తి అయ్యే వరకు ప్రతి 5 ని॥లకు ఒక సారి ఆటోటైమ్ ఎక్స్‌టెన్షన్ ఉండును.

ధరావత్తు చెల్లింపువిధానం : ఆసక్తి గల బిడ్డర్లు / కొనుగోలుదారులు వారి మొబైల్ నెంబర్ మరియు ఇ-మెయిల్ ఐడి ఉపయోగించి https://ebkray.in/eauction-psb/bidder-registration పోర్టల్ నందు నమోదు చేసుకొనవలెను. తదుపరి అవసరమైన కెవైసి పత్రాలను అప్‌లోడ్ చేయవలసిందిగా కోరడమైనది. కెవైసి పత్రాలను ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ ధృవీకరించిన తర్వాత (2 పని రోజులు పట్టవచ్చు), ఆసక్తి గల బిడ్డర్లు/ కొనుగోలుదారులు సదరు గ్లోబల్ ధరావత్తు వాలెట్ ఖాతా నందు ఆన్‌లైన్ విధానం ద్వారా ధరావత్తు మొత్తాన్ని 14-11-2024, సాయంత్రం 4.00 గంటలలోపు బదిలీ చేయవలెను. ఆసక్తి గల బిడ్డర్లు చెల్లుబాటు అయ్యే ఇ-మెయిల్ చిరునామాను కలిగి ఉండవలెను మరియు పైన పేర్కొన్న సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ నందు లాగిన్ అవ్వడం ద్వారా వారి పేరు / ఖాతాను నమోదు చేసుకొనవలెను.

బ్యాంకుకు తెలిసిఉన్నంత వరకు ఎలాంటి ఋణభారములు (ఎన్‌కంబరెన్స్) : లేదు

ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం : ముందుగా బ్యాంకు వారి అనుమతి తీసుకొని బ్యాంకు పనివేళలలో తేది.26-10-2024 నుండి

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ సమర్పించుట: తేది:26-10-2024 నుండి

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ దాఖలు చేయు చివరి తేది.14-11-2024, సా॥ 4.00 గం॥ల వరకు

* ప్రభుత్వ స్థానిక పన్నులు (ఆస్తులకు సంబంధించిన స్థానిక పన్నులు, ప్రోపర్టీ టాక్స్, వాటర్, డ్రైనేజ్ నిర్వహణ ఛార్జీలు, ఎలక్ట్రికల్ బిల్స్ మొదలగునవి) పాల్గొనదలిచిన బిడ్డర్ల ద్వారా నిర్ధారించబడాలి. సఫలీకృతులైన బిడ్డరుదారులే భరించాలి.

* చట్టబద్ధ బకాయిలు కన్నా బ్యాంక్ బకాయిలకు ప్రాధాన్యత ఉంటుంది.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం, సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ : (1) https://ebkray.in/eauction-psb/bidder-registration, (2) www.psballiance.com లేదా బ్యాంక్ వెబ్‌సైట్ : www.iob.in మరిన్ని వివరముల కొరకు : బ్రాంచి మేనేజర్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, గవర్నర్‌పేట బ్రాంచ్, 29-4-54కె, CSI TA B. A.S.S. కాంప్లెక్స్, రామచంద్రరావు రోడ్డు, విజయవాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్ - 520002. ఫోన్: 0866-2573730, ఇ-మెయిల్ : iob0026@iob.in, మొబైల్ నెం. : 9871936999 లేదా సర్వీస్ ప్రొవైడర్ : M/s Ebkray (సంప్రదించవలసిన నెం.: 8291220220, హెల్ప్ డెస్క్ పనిచేయు సమయం : ఉ॥ 8.00 గం॥ల నుండి రా॥ 8.00 గం॥ల వరకు) వారిని సంప్రదించగలరు.

తేది : 25-10-2024, ప్రదేశం : విజయవాడ | సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

(c) eenadu

మహేశ్వరం

•మహేశ్వరం • ఇబ్రహీంపట్నం • కల్వకుర్తి


రోడ్డు పనులు ప్రారంభిస్తున్న మేయర్ పారిజాత

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి: మేయర్

పహాడీషరీఫ్, న్యూస్‌టుడే: కాంగ్రెస్ ప్రభుత్వమే ప్రజాసంక్షేమాన్ని కోరుతుందని బడంగ్‌పేట కార్పొరేషన్ మేయర్ పారిజాత అన్నారు. పరిధిలోని 12 వార్డు మామిడిపల్లి మాల్ మైసమ్మ కాలనీలో రూ.4లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను శుక్రవారం ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పవన్‌కుమార్, శివకుమార్, డీఈఈ జ్యోతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకు బీసీ కమిషన్ ప్రతినిధులు రాక 7న


శశాంక, కలెక్టర్

ఆదిభట్ల, న్యూస్‌టుడే: తెలంగాణ బీసీ కమిషన్ ప్రతినిధుల బృందం వచ్చేనెల 7న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు రంగారెడ్డి జిల్లాకు రానున్నారని కలెక్టర్ శశాంక తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ విషయమై పార్టీలు, ప్రజా సంఘాలు, ప్రజల అభిప్రాయాలు తెలుసుకుంటారన్నారు. సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి, బీసీ వెల్ఫేర్ కమిషనర్లతో కూడిన బృందం రానుందని శశాంక వెల్లడించారు.

విరబూసిన బంతి.. దీపావళిపైనే ఆశలు



మంచాల మండలంలోని వివిధ గ్రామాలలో రైతులు.. బంతిని ఎక్కువగా సాగు చేస్తున్నారు. ప్రస్తుతం బంతి పూల ధరలు తక్కువగా ఉండటంతో దీపావళిపై రైతులు గంపెడు ఆశతో ఉన్నారు. ఆరుట్ల, మంచాల, తిప్పాయిగూడ, చిత్తాపూర్, జాపాల, తాళ్లపల్లిగూడ, లింగంపల్లి తదితర గ్రామాలలో బంతి పంట వేశారు. ప్రస్తుతం బంతి పూలు విరబూసి ఆకట్టుకుంటున్నాయి. – న్యూస్‌టుడే, మంచాల

మురుగు.. పరుగు



ఆర్కేపురం డివిజన్ పరిధి ఎన్టీఆర్ నగర్ శివపురి కాలనీలోని రోడ్డు నం-1లో మ్యాన్‌హోల్ నుంచి మురుగు పొంగుతోంది. రహదారిపై పారుతోంది. స్థానికులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. – న్యూస్‌టుడే, ఆర్కేపురం

కంకర కుప్పలు.. రాకపోకలకు ఇక్కట్లు



మంచాల-జాపాల ప్రధాన రహదారిపై కంకర కుప్పలు వేశారు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీసం హెచ్చరిక బోర్డులు లేవని వారు వాపోతున్నారు. – న్యూస్‌టుడే, మంచాల

కంపు కొడుతున్నా పట్టదా?



అల్కాపురి కాలనీ రోడ్డు నం-14లో మ్యాన్‌హోళ్ల నుంచి మురుగు పొంగుతోంది. దుర్వాసనతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. – న్యూస్‌టుడే, ఆర్కేపురం

యువత క్రీడల్లో రాణించాలి


గుర్రంగూడలో టాస్ వేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

బాలాపూర్, న్యూస్‌టుడే: యువత క్రీడల్లో రాణించాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సూచించారు. జిల్లా భారాస యువజన విభాగం మాజీ అధ్యక్షుడు మాధవరం నర్సింహారావు ఆధ్వర్యంలో గుర్రంగూడలోని జీఎన్ఆర్ క్రికెట్ గ్రౌండ్‌లో పోటీలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. మొత్తం 32 టీమ్‌లు పోటీపడుతున్నాయని నిర్వాహకుడు నర్సింహారావు తెలిపారు. కార్యక్రమంలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎ.జగన్మోహన్‌రావు, రాష్ట్ర భారాస నాయకులు ఎన్.ధర్మేందర్‌రెడ్డి, పాశం శ్రీధర్, బి.నాగార్జునగౌడ్, జి.శ్రీకాంత్‌రెడ్డి, రమేష్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

బకాయిలు విడుదల చేయాలి


ఇబ్రహీంపట్నంలో ధర్నా చేస్తున్న విద్యార్థులు

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: పేద విద్యార్థులకు రావల్సిన ఉపకార వేతనాలు, ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు బోడ వంశీ, జిల్లా ఉపాధ్యక్షుడు మస్కు చరణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఇబ్రహీంపట్నం తహసీల్దార్ కార్యాలయం వద్ద విద్యార్థులు ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంఆర్వో సునీతకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు, శ్రీకాంత్, లక్ష్మణ్, రాకేష్, శివ, సందీప్ పాల్గొన్నారు.

పురస్కార గ్రహీతకు సత్కారం


ఇబ్రహీంపట్నంలో రాకేష్ దంపతులను సన్మానిస్తున్న అధ్యాపకులు

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చింతల రాకేష్ 2024 సంవత్సరానికి రాష్ట్రస్థాయి ఉత్తమ అధ్యాపకుడి పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఇబ్రహీంపట్నంలో డిగ్రీ కళాశాలలో రాకేష్ దంపతులను ప్రిన్సిపల్ రాధిక, అధ్యాపకులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు.

ఐఎన్‌టీయూసీ కమిటీ ఎన్నిక


ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో ఐఎన్‌టీయూసీ నూతన కమిటీ సభ్యులు

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్టీసీ డిపో వద్ద సమావేశం నిర్వహించి నూతన కమిటీ ఎన్నుకున్నారు. డిపో అధ్యక్షుడిగా ఎండీ సిరాజ్, కార్యదర్శి చెరుకూరి పరమేష్, కోశాధికారి బాలకిషన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జియావుద్దీన్, యాదగిరి, అశోక్, జంగయ్య, వెంకటేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చెకుముకి పోటీల గోడపత్రిక విడుదల

తలకొండపల్లి, న్యూస్‌టుడే: తలకొండపల్లిలోని ఎమ్మార్సీ భవన్‌లో వచ్చే నెల 8 నుంచి నిర్వహించే చెకుముకి సైన్స్ టాలెంట్ పరీక్షకు సంబంధించిన గోడపత్రికను శుక్రవారం ఎంఈవో చాంప్లా ఆవిష్కరించారు. సమావేశంలో నిర్వాహకులు బి.రాములయ్య, ఝాన్సీలక్ష్మి, అంజయ్య, విష్ణుమూర్తి, ఐలయ్య, రవి, జాంబుడు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ పరిసరాల్లో శ్రమదానం

తలకొండపల్లి, న్యూస్‌టుడే: తలకొండపల్లి మండలం గట్టుఇప్పలపల్లి గ్రామంలోని బండగల్ల ఆంజనేయస్వామి ఆలయంలో ఆరెస్సెస్ ఆధ్వర్యంలో శుక్రవారం స్వచ్ఛ భారత్ నిర్వహించారు. కార్యక్రమంలో జి.భాస్కర్, సాయిరాం, మహేశ్, శేఖర్, శరత్, జంగయ్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి ఆర్థికసాయం

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని ఎల్మినేడు గ్రామానికి చెందిన బెల్లి సత్తయ్య ఇటీవల మృతి చెందాడు. అతనికి భార్య, నలుగురు కుమార్తెలు ఉన్నారు. దీంతో కురుమ సంఘం సభ్యులంతా కలిసి సత్తయ్య కుటుంబానికి శుక్రవారం రూ.43వేలు అందజేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.


మ్యాన్‌హోళ్లు.. మృత్యుకూపాలు!

☛ నాణ్యతా ప్రమాణాలకు నీళ్లు ☛ నెలలు తిరక్కుండానే శిథిలం

బాలాపూర్, న్యూస్‌టుడే: మురుగునీటి వ్యవస్థ నిర్వహణలో మ్యాన్‌హోళ్లు ప్రధానమైనవి. ఇవి ఉంటేనే చెత్త చెదారం పేరుకుపోయినా, మురుగు వెళ్లకపోయినా వెంటనే పరిష్కారం చూపించొచ్చు. బడంగ్‌పేట కార్పొరేషన్ పరిధిలోని అనేక ప్రాంతాల్లో డ్రైనేజీ ఏర్పాటులో భాగంగా వీటి నిర్మాణం చేపడుతున్నా.. సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడంతో అవి మూన్నాళ్లకే శిథిలమవుతున్నాయి. ప్రధానంగా మ్యాన్‌హోళ్లను నిర్మించే సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడమే ప్రధాన కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు.

లోపిస్తున్న పర్యవేక్షణ..

బడంగ్‌పేట కార్పొరేషన్ పరిధిలోని 32 డివిజన్లు, సుమారు 150కి పైగా కాలనీలు 30 వేలకు పైగా ఇళ్లు ఉన్నాయి. ఇన్ని ఇళ్ల నుంచి వచ్చే మురుగును బయటకు పంపించే క్రమంలో కోట్లాది రూపాయలను వెచ్చించి డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తుంది పాలకవర్గం. పనులు జరిగేటప్పుడు అధికారులు, ప్రజాప్రతినిధుల పర్యవేక్షణ పూర్తిగా కొరవడింది. సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మించే సమయంలో కిందిస్థాయి సిబ్బంది అక్కడే ఉండాల్సి ఉన్నా.. ఏ ఒక్క పని దగ్గర వారు కన్పించట్లేదు. పర్యవేక్షణ కొరవడటంతో పనులు దక్కించుకున్న గుత్తేదార్లు.. దానికి ఉపయోగించే సామగ్రి విషయంలో తమకు నచ్చినట్లుగా వినియోగిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫలితంగా మూన్నాళ్లకే మ్యాన్‌హోళ్లు శిథిలమవుతున్నాయి. అల్మాస్‌గూడ బడంగ్‌పేట ప్రధాన రహదారి నుంచి కార్పొరేషన్ కార్యాలయానికి అనుసంధానంగా ఉన్న రహదారిపై ఇటీవల డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేశారు. దీనిచుట్టూ పగుళ్లు వచ్చేశాయి. నాణ్యతా లోపం కారణంగానే మ్యాన్‌హోళ్లు తొందరగా శిథిలమవుతున్నాయని కాలనీవాసులు చెబుతున్నారు. కార్పొరేషన్ పరిధిలో ప్రతి నెలా సుమారు 100 మ్యాన్‌హోళ్లను మరమ్మతులు చేయిస్తున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.


బడంగ్‌పేటలో శిథిలమైన కొత్త మ్యాన్‌హోల్
గుర్రంగూడ ప్రధాన రహదారిలో నోరు తెరుచుకొని..
అల్మాస్‌గూడ శ్రీహోమ్స్ సమీపంలో..

బడంగ్‌పేట కార్పొరేషన్

- ☛ మొత్తం రోడ్ల దూరం: 340 కి.మీ
- ☛ ఇప్పటివరకు వేసిన డ్రైనేజీ: 146 కి.మీ
- ☛ ప్రస్తుతం మ్యాన్‌హోళ్లు: 12 వేలు
- ☛ నెలకు పాడవుతున్నవి: సుమారు 100
- ☛ ఒక్కో మ్యాన్‌హోల్ ఖర్చు: రూ.4-6 వేలు
- ☛ సంవత్సరానికి మరమ్మతుల ఖర్చు: సుమారు రూ.66 లక్షలు

అవగాహన కల్పిస్తాం: యాదయ్య, డీఈ, బడంగ్‌పేట

ఇళ్ల నుంచి వచ్చే పైప్‌లైన్ మ్యాన్‌హోల్‌లో కలిపే సమయంలో ప్లంబర్లు సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడంతో భారీ వాహనాలు వెళ్లినప్పుడు అవి కుంగిపోతున్నాయి. జాగ్రత్తలపై వారికి అవగాహన కల్పిస్తాం. డ్రైనేజీ నిర్మాణ సమయంలో నాణ్యతా ప్రమాణాలు, సిబ్బంది పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకుంటాం.

'మాలల జనాభా నిష్పత్తి తేల్చి వర్గీకరణ చేయండి'


మీర్‌పేట గాయత్రీనగర్‌లో మాల సంఘం నాయకులు

మీర్‌పేట, న్యూస్‌టుడే: ఎస్సీ వర్గీకరణపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలు సరైనవికావని బాలాపూర్ మండల మాల సంఘం నాయకులు వ్యతిరేకించారు. గాయత్రీనగర్‌లోని సమతా భవనంలో మాల సంఘాల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాల సంఘం నాయకులు మాట్లాడుతూ.. మాలలు జనాభాలో చాలా తక్కువ శాతం ఉన్నట్లు తప్పుడు లెక్కలు చూపిస్తున్నారని ఆరోపించారు. మాలల జనాభా నిష్పత్తి తేల్చిన తర్వాతనే వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. మాలల శక్తి నిరూపించడానికి నవంబరు 10న మీర్‌పేటలో సభ నిర్వహించాలని తీర్మానించారు. సమావేశంలో మాల సంఘం నాయకులు రాజేశ్వరరావు, స్థానిక కార్పొరేటర్ జి.రాంచందర్, చవ్వ శ్రవణ్‌కుమార్, ఎంగల యాదగిరి, సత్యనారాయణ, కోటేశ్వరరావు, శ్రీనివాస్, ఎం.పాండు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలకు మోక్షం ఎప్పుడు?


ఇబ్రహీంపట్నంలో ఆసరా పింఛన్‌దారులు

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ.. వృద్ధులకు పింఛను మొత్తం రూ.4వేలకు పెంచుతామని ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కాళ్ళ జంగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఇబ్రహీంపట్నంలో పింఛనుదారుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే నవంబర్ 26న సీఎం ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. నాయకులు శ్రీనివాస్‌నాయక్, బాల్‌రాజ్, సంజీవ పాల్గొన్నారు.



కోతకు సిద్ధం.. కొనుగోళ్లే ఆలస్యం!

కోత దశకు చేరిన వరి పంట పసిడి రంగులోకి మారి కనువిందు చేస్తోంది. ఎలాంటి ఆటంకాలు లేకుండా ఈసారి పంట చేతికందాలని రైతులు ఆశిస్తున్నారు. ఇబ్రహీంపట్నం డివిజన్‌లో 24వేల ఎకరాలల్లో వరి సాగైందని ఏడీఏ సుజాత చెప్పారు. ఇప్పటికే పలుప్రాంతాల్లో కోతలు ప్రారంభమయ్యాయని తెలిపారు. వచ్చే నెల మొదటివారంలో యాచారం, నందివనపర్తి, చింతపట్ల, మంతన్‌గౌరెల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడానికి ఏర్పాట్లు చేసినట్లు యాచారం ఏవో రవినాథ్ చెప్పారు. – న్యూస్‌టుడే, యాచారం

పీఈటీ డిప్యుటేషన్ రద్దుచేయాలని వినతి


ఆమనగల్లు ఎంఈవో పాండుకు వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

కడ్తాల్ (ఆమనగల్లు), న్యూస్‌టుడే: ఆమనగల్లు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న పీఈటీ జ్యోతి.. డిప్యుటేషన్‌పై అబ్దుల్లాపూర్‌మెట్ మండలం తాటి అన్నారం పాఠశాలకు వెళ్లారు. ఆమెను ఆమనగల్లుకు రప్పించాలని కోరుతూ విద్యార్థి సంఘాల నాయకులు శుక్రవారం ఎంఈవో పాండుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు విజయ్‌రాథోడ్, శ్రీనునాయక్, రాజ్‌కుమార్, కిషన్, భద్రునాయక్ పాల్గొన్నారు.

అంకితభావంతో విధులు నిర్వర్తించాలి


ఠాణాను పరిశీలిస్తున్న షాద్‌నగర్ ఏసీపీ రంగస్వామి, చిత్రంలో సీఐ శివప్రసాద్

కడ్తాల్ (ఆమనగల్లు), న్యూస్‌టుడే: ప్రజాక్షేత్రంలో అంకితభావంతో పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని షాద్‌నగర్ ఏసీపీ రంగస్వామి పోలీస్ సిబ్బందికి సూచించారు. కడ్తాల్ పోలీస్ ఠాణాలో శుక్రవారం ఆయన తనిఖీలు చేశారు. కార్యక్రమంలో సీఐ శివప్రసాద్, ఎస్సై వరప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బాల్‌రెడ్డి జయంతి

మంచాల: దివంగత నల్ల నాగుల బాల్‌రెడ్డి జయంతిని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి చింతకింది చక్రపాణి ఆధ్వర్యంలో అభిమానులు ఘనంగా చేశారు. నోముల గ్రామ చౌరస్తాలోని బాల్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సహకార సంఘం ఛైర్మన్‌గా పనిచేసిన బాల్‌రెడ్డి రైతులకు చేసిన సేవలను పలువురు కొనియాడారు.

చౌదరిపల్లిలో డీఎల్పీవో విచారణ


మాట్లాడుతున్న డీఎల్పీవో సాధన

యాచారం, న్యూస్‌టుడే: చౌదరిపల్లి పంచాయతీ కార్యాలయంలో ధ్రువపత్రం ఇవ్వలేదని గురువారం మధుసూదన్ అనే వ్యక్తి పురుగుమందు తాగిన విషయం తెలిసిందే. ఈ సంఘటనపై ఇబ్రహీంపట్నం డీఎల్పీవో సాధన శుక్రవారం విచారణ జరిపారు. పలు పత్రాలను పరిశీలించారు. అనంతరం డీఎల్పీవో.. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద బహిరంగ విచారణ జరిపారు. గ్రామస్థుల వివరాలు నమోదు చేసుకున్నారు. గ్రామ కార్యదర్శి అడ్డగోలుగా వసూళ్లు చేస్తున్నారని పలువురు ఫిర్యాదు చేశారు. మధుసూదన్‌ను తీవ్ర ఇబ్బందులకు గురిచేయడంతోనే ఈ సంఘటన చోటుచేసుకుందని ఆరోపించారు. గ్రామ కార్యదర్శి జ్యోత్స్న వివరణ తీసుకున్నారు. తాను ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదన్నారు. కార్యదర్శిని వెంటనే సస్పెండ్ చేయాలని సమాజ్‌వాది పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీహరి డిమాండ్ చేశారు.

గున్‌గల్ కార్యదర్శికి బాధ్యతలు

యాచారం: చౌదరిపల్లి గ్రామ కార్యదర్శి జ్యోత్స్నపై విచారణ జరుగుతున్న నేపథ్యంలో ఆమెను తాత్కాలికంగా బాధ్యతల నుంచి తప్పించారు. గున్‌గల్ కార్యదర్శి శోభారాణికి పంచాయతీ బాధ్యతలు అప్పగించినట్లు ఎంపీడీవో నరేందర్‌రెడ్డి చెప్పారు.

చాగంటి ప్రవచనం



శ్రీనగర్‌కాలనీలోని సత్యసాయి నిగమాగమంలో మూడు రోజులపాటు నిర్వహించే 'నాద రామాయణం' ఆధ్యాత్మిక కార్యక్రమం శుక్రవారం ప్రారంభమైంది. ధర్మ వర్ధిని ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో తొలిరోజు డా.చాగంటి కోటేశ్వరరావు ప్రవచనం నిర్వహించారు. – న్యూస్‌టుడే, యూసుఫ్‌గూడ

శిథిలావస్థలో వంతెన.. పొంచివున్న ప్రమాదం



జల్‌పల్లి, న్యూస్‌టుడే: జల్‌పల్లి ప్రధాన మార్గంలో 1972లో నిర్మించిన వంతెన ప్రస్తుతం ప్రమాదకరంగా మారింది. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొత్త వంతెన నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు అప్పటి వరకు కనీసం మరమ్మతులైనా చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

రెండు ట్రాక్టర్లు సీజ్

తలకొండపల్లి, న్యూస్‌టుడే: చుక్కాపూర్ గ్రామంలో శుక్రవారం తహసీల్దార్ నాగార్జున పలుచోట్ల దాడులు చేశారు. ఇసుక తయారీకి ఉపయోగిస్తున్న రెండు ట్రాక్టర్లను సీజ్ చేసి తలకొండపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

మేడిపల్లిలో యువకుడి బలవన్మరణం

యాచారం: యాచారం మండలం మేడిపల్లిలో పోలే యాదయ్య(35) ఇంటిలో ఉరేసుకుని శుక్రవారం బలవన్మరణం పొందాడు. టైలరింగ్ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కుటుంబ సభ్యులతో కలిసి గురువారం రాత్రి భోజనం చేశాడు. అనంతరం పడుకునేందుకు గదిలోకి వెళ్లాడు. శుక్రవారం ఉదయం గదిలో చూడగా.. మృతిచెంది ఉన్నాడు. అనారోగ్య సమస్యలే ఆత్మహత్యకు కారణమని పోలీసులకు యాదయ్య కుటుంబీకులు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

మహేశ్వరం 80085 73290
ఇబ్రహీంపట్నం 80085 73295
ఆమన్‌గల్, కడ్తాల్ 98481 98888
ఉ.10 నుంచి మధ్యాహ్నం 1 గంట మధ్య మాత్రమే

న్యూస్‌టుడే, యాచారం, ఆదిభట్ల, బాలాపూర్

? యాచారం పాఠశాలకు వారం రోజులుగా నీటి సరఫరా సక్రమంగా జరగట్లేదు. – నవీన్, విద్యార్థి, యాచారం
✓ పరిశీలించి సమస్య పరిష్కరిస్తాం. – నరేందర్‌రెడ్డి, ఎంపీడీవో, యాచారం
? ఆదిభట్ల పటేల్‌గూడలో దోమల బెడద ఎక్కువగా ఉంది. సమస్య పరిష్కరించండి. – వెంకటేష్, పటేల్‌గూడ
✓ ఫాగింగ్ నిర్వహించి దోమల నివారణకు చర్యలు తీసుకుంటాం. – బాలకృష్ణ, కమిషన్, ఆదిభట్ల
? గుర్రంగూడ జక్కిడి ఎన్‌క్లేవ్ కాలనీలో కుక్కల బెడద అధికంగా ఉంది. చర్యలు తీసుకోవాలి. – శ్రీధర్, గుర్రంగూడ
✓ పరిశీలించి నివారణ చర్యలు చేపడతాం. – వి.యాదగిరి, శానిటరీ ఇన్‌స్పెక్టర్, బడంగ్‌పేట

'విద్యారంగంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు'


మీర్‌పేట బాలాపూర్ చౌరస్తాలో ఏబీవీపీ ర్యాలీ

మీర్‌పేట, న్యూస్‌టుడే: పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యసమితి సభ్యులు అంకం శ్యామ్‌కిరణ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏబీవీపీ దిల్‌సుఖ్‌నగర్ జోన్ శాఖ ఆధ్వర్యంలో మీర్‌పేట కార్పొరేషన్‌లోని బాలాపూర్ చౌరస్తాలో శుక్రవారం ర్యాలీ నిర్వహించి ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు రమావత్ సతీష్, నీరజ్, అంజి, అరవింద్, శ్రీను, శివమణి తదితరులు పాల్గొన్నారు.

మోదీ పాలనకు సర్వజన ఆమోదం: భాజపా


బలిజగూడలో పార్టీలో చేరిన వారితో భాజపా నేతలు

అబ్దుల్లాపూర్‌మెట్, న్యూస్‌టుడే: ప్రధాని మోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వ పాలనకు సర్వ జన ఆమోదం లభిస్తోందని భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొత్త అశోక్‌గౌడ్ పేర్కొన్నారు. బలిజగూడ గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో వివిధ పార్టీల వారు పార్టీలో చేరారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మధుగౌడ్, మండల అధ్యక్షుడు విష్ణుగౌడ్, మాజీ సర్పంచ్ వీరస్వామిగౌడ్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ షాపులో చోరీ

హయత్‌నగర్, న్యూస్‌టుడే: మొబైల్ షాపు షెటర్ తాళాలు పగులగొట్టి చోరీకి పాల్పడిన ఘటన హయత్‌నగర్ పోలీసు ఠాణా పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. యర్రోజు సత్యనారాయణ కుంట్లూర్ చౌరస్తాలో సత్య మొబైల్ అండ్ సర్వీస్ పేరుతో షాపు నడుపుతున్నాడు. రోజుమాదిరిగా గురువారం రాత్రి 8గంటలకు షాపు మూసేసి ఇంటికెళ్లిపోయాడు. తిరిగి శుక్రవారం ఉదయం 7గంటలకు వచ్చేసరికి తాళాలు పగులగొట్టి ఉండడంతో షాపులోకి వెళ్లి చూడగా రూ.45వేల విలువైన సెల్‌ఫోన్లు, సామగ్రి కనిపించలేదు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఆధారాలు సేకరించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

శుభకార్యానికి వెళ్లొచ్చేలోపు ఇంట్లో..


జిల్లెలగూడలోని చోరీ జరిగిన ఇంట్లో పరిశీలిస్తున్న సీఐ రాఘవేందర్‌రెడ్డి

ఆదిభట్ల, న్యూస్‌టుడే: శుభకార్యానికి వెళ్లి తిరిగి వచ్చేలోపు గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో 2 తులాల బంగారు నగలు, రూ.50 వేల నగదు చోరీ చేసిన సంఘటన ఆదిభట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ రాఘవేందర్‌రెడ్డి, ఎస్సై రాజు వివరాల ప్రకారం.. కుర్మల్‌గూడ తిరుమల నగర్ కాలనీకి చెందిన పోలె కృష్ణ కుటుంబ సభ్యులు ఈనెల 16న జిల్లెలగూడలోని బంధువుల ఇంటికి శుభకార్యానికి వెళ్లారు. శుక్రవారం మధ్యాహ్నం తిరిగి ఇంటికి వచ్చేసరికి ఇంటి తలుపులు ధ్వంసమై ఉన్నాయి. నగలు, నగదు చోరీకి గురైనట్లు గుర్తించి బాధితుడు కృష్ణ.. పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

WANTED TEACHERS
MATHS, SCIENCE
ENGLISH & SOCIAL
Upto 8th Class Ladies only,
Salaries upto 30,000/-
REYAN SCHOOL, Nagole
Hyd. 9666566522

(c) eenadu

బల్కంపేట ఎల్లమ్మకు వైకాపా ఎమ్మెల్యే, ఎంపీ పూజలు


ఎల్లమ్మ మూలవిరాట్ వద్ద వైకాపా ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పి.వి.మిథున్‌రెడ్డి

సంజీవరెడ్డినగర్, న్యూస్‌టుడే: ఏపీ మాజీ మంత్రి, వైకాపా ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దంపతులు, ఆయన తనయుడు ఎంపీ పి.వి.మిథున్‌రెడ్డి శుక్రవారం బల్కంపేట ఎల్లమ్మను దర్శించుకున్నారు. అమ్మవారి మూలవిరాట్ వద్ద వీరు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు, ఆశీర్వచనాలు అందజేశారు. పోచమ్మ అమ్మవారిని, ఎల్లమ్మ శయనమందిరమైన అద్దాల మండపాన్ని కూడా దర్శించుకున్నారు.

సికింద్రాబాద్

• సికింద్రాబాద్ • కంటోన్మెంట్ • సనత్‌నగర్

ఘనంగా కాళోజీ ప్రసాద్ జయంతి


నివాళి అర్పిస్తున్న అంస నాయకులు

లాలాపేట, న్యూస్‌టుడే: ప్రముఖ కవి, రచయిత, దళిత ఉద్యమకారుడు కాలేకూరి ప్రసాద్ 62వ జయంతిని ఓయూలో ఆల్ మాల స్టూడెంట్ అసోసియేషన్ (అంస) ఓయూ అధ్యక్షుడు నామ సైదులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలేకూరి చివరి శ్వాస వరకు సమాజ స్థాపన కోసం పోరాటం సాగించారని ప్రశంసించారు. అంబేడ్కరిజం, మార్క్సిజం తన నరనరాన జీర్ణించుకుని ముందుకు సాగారని గుర్తుచేశారు. ఓయూ విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మేమున్నాం..మీకు తోడుగా..

ఉ. 10 నుంచి మ. 1 గంట మధ్య

సికింద్రాబాద్	:	8008573368
కంటోన్మెంట్	:	8008573361
సనత్‌నగర్	:	8008573356

కంటోన్మెంట్, అడ్డగుట్ట, మారేడుపల్లి, రెజిమెంటల్‌బజార్ ,న్యూస్‌టుడే:

? నాలుగో వార్డు పికెట్‌లోని వివిధ ప్రాంతాల్లోని అంతర్గత రహదారుల పక్కన చెత్త పేరుకుపోతుండటంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. –నాగరాజు, పికెట్.

✓ పికెట్‌లోని అంతర్గత రహదారుల పక్కన పేరుకు పోతున్న చెత్తను ఎప్పటికప్పుడు తరలించేలా చర్యలు తీసుకుంటాం. – ఆకుల మహేందర్, పారిశుద్ధ్య విభాగాధిపతి

? అడ్డగుట్ట ఏబీసీడీ సెక్షన్లలోని పలు ప్రాంతాల్లో విద్యుత్తు తీగలు, హై టెన్షన్ తీగలు ఇళ్లకు దగ్గరగా ప్రమాదకరంగా ఉన్నాయి. తగు చర్యలు తీసుకోండి. – రామారావు, అడ్డగుట్ట

✓ సమస్య మా దృష్టికి వచ్చింది. తీగలకు రబ్బరు తొడుగులు వేయటంతో పాటు సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటాం. – శ్రీధర్, విద్యుత్తు శాఖ ఏఈ

? గుంపులుగా సంచరించే వీధి కుక్కలతో నరకయాతన పడుతున్నాం చిన్నపిల్లలతో పాటుగా రహదారుల వెంట రాకపోకలు సాగిస్తుంటే వెంటపడి గాయపరుస్తున్నాయి. – చంద్రకాంత్, వెస్ట్ మారేడుపల్లి కాలనీ అధ్యక్షుడు

✓ సమస్య మా దృష్టికి వచ్చింది. ఎప్పటికప్పుడు కుక్కలకు కుని శస్త్రచికిత్సలు చేసి అరికడుతున్నాం. – డాక్టర్ సద్గుణాదేవి, వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్, జీహెచ్‌ఎంసీ

శ్మశాన వాటిక శుభ్రత పనుల పరిశీలన

సికింద్రాబాద్: దీపావళి పండగ సందర్భంగా సమాధులకు పూజలు చేయనున్న నేపథ్యంలో అక్కడికి వచ్చేవారికి ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా సీతాఫల్‌మండి శ్మశానవాటికలో చేపట్టిన శుభ్రత పనులను కార్పొరేటర్ సామల హేమ శుక్రవారం పరిశీలించారు. ఈ పనులకు దాదాపు రూ. 3 లక్షలు వెచ్చిస్తున్నట్లు చెప్పారు. జీహెచ్‌ఎంసీ ఏఈ కౌశిక్, భారాస నాయకులు పాల్గొన్నారు.

ఎవరికీ పట్టని వరదనీటి ప్రాజెక్టు


వరదకు కారణమవుతున్న అమీర్‌పేట- గాయత్రినగర్ నాలా


వర్షం పడిన ప్రతీసారి బురదమయంగా మారుతున్న గాయత్రినగర్ ప్రాంతం

అమీర్‌పేట, న్యూస్‌టుడే: బస్తీలు, కాలనీలను వరద ముంపు నుంచి తప్పించే ప్రతిష్ఠాత్మక గాయత్రినగర్ వరద నీటి ప్రాజెక్టు అధికారుల నిర్లక్ష్యం కారణంగా ముందుకు సాగడం లేదు. అర్ధంతరంగా నిలిచిపోయిన ప్రాజెక్టు తిరిగి ఎప్పుడు మొదలవుతుందో తెలియటం లేదు. స్థానిక ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ చొరవతో స్ట్రాటజిక్ నాలా డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (ఎస్ఎన్‌డీపీ) కింద రూ.1.53 కోట్ల వ్యయంతో మైత్రీవనం వెనుక వైపు నుంచి వెళ్లే నాలాను అభివృద్ధి చేసే పనులు ఏడాదిన్నర కిందట మొదలయ్యాయి. పనుల కేటాయింపులో జరిగిన ఓ మార్పు మొత్తం ప్రాజెక్టు జరిగే అవకాశాలు ఉన్నాయని, ముందు ప్రకటించిన ఎస్ఎన్‌డీపీ కార్యక్రమం కిందనే నిధులు మంజూరు చేయాలంటూ పనులు నిలిపేశాడు. పనులు నిలిచిపోయి కూడా ఏడాది కావస్తున్నా.. అధికారులెవరూ పట్టించుకోవడం లేదు. గతంలో స్థానికంగా డీఈగా పనిచేసిన యతీంద్ర మోహన్ హయాంలో జీహెచ్‌ఎంసీ ఇంజినీరింగ్ విభాగం అధికారులు ప్రాజెక్టు నిధులను ఎస్ఎన్‌డీపీ ద్వారానే మంజూరు చేయించాలని ఉన్నతాధికారులకు లేఖ రాశారు. అంతకుమించి పనుల పునరుద్ధరణలో ఎటువంటి పురోగతి లేదు. గాయత్రినగర్ నాలా అభివృద్ధి పనులు నిలిచిపోయేందుకు కారణమైన నిధుల బదిలీ నిర్మాణాన్నే నిలిపివేసింది.

మరో విభాగానికి బదిలీతోనే..


ఎస్ఎన్‌డీపీ కార్యక్రమం కింద నాలా అభివృద్ధి ప్రాజెక్టు పనులు మంజూరైనప్పటికీ ఎస్ఎన్‌డీపీ అధికారులు పనులను చేపట్టకుండా జీహెచ్‌ఎంసీ ఇంజినీరింగ్ విభాగానికి బదిలీ చేశారు. పనులకు సంబంధించిన నిధులు ఎస్ఎన్‌డీపీ ద్వారా కాకుండా సాధారణ బడ్జెట్ నుంచే మంజూరు చేశారు. అప్పటికే తన పెట్టుబడితో 50 శాతం పనులు పూర్తి చేసిన గుత్తేదారు పనులను నిలిపివేశాడు. సాధారణ బడ్జెట్ నుంచి మంజూరైన నిధులు తనకు చేరాలంటే చాలా ఆలస్యం

అర్ధంతరంగా నిలిచిపోయిన నాలా అభివృద్ధి పనులు

వ్యవహారం గురించి స్థానిక అధికారుల వద్ద ఎటువంటి సమాచారం లేదు. ఇటీవల పడుతున్న వర్షాలకు మైత్రీవనం వెనుక నాలా పొంగి గాయత్రినగర్, ఈస్ట్ శ్రీనివాస్‌నగర్ ప్రాంతాలు నీట మునుగుతున్నాయి. ఇళ్లలోకి, సెల్లార్లలోకి భారీగా నీరు చేరింది. ఆలస్యం పేరిట ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని పెంచే ప్రయత్నం జరుగుతుందేమోనని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై జీహెచ్‌ఎంసీ ఏఈ జమీల్ మాట్లాడుతూ ఈ నెలాఖరు వరకు నాలా ప్రాజెక్టు పనులు తిరిగి ప్రారంభించే అవకాశం ఉందని చెప్పారు.

ప్రతీసారి వరదతో ఇబ్బందే..

– ఎన్.రామకోటేశ్వర్‌రావు, వీర్స్ టెక్నాలజీస్



వర్షం కురిసిన ప్రతీసారి నాలా ద్వారా వరద నీరు మైత్రీవనంలోకి వచ్చేది. ఈ సమస్యకు ప్రత్యామ్నాయంగా మైత్రీవనం చుట్టూ ప్రహరీ నిర్మించారు. ఇప్పుడేమో వరద నీరు గాయత్రినగర్, ఈస్ట్ శ్రీనివాస్‌నగర్‌లపై ప్రభావం చూపుతుంది. వర్షం పడినప్పుడల్లా స్థానికులు వణికిపోతుంటారు.

నామమాత్రపు ఫీజుతో వైద్యసేవలు అందించాలి


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి దామోదర్ రాజనరసింహ

ఈనాడు, హైదరాబాద్: ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేదలకు మెరుగైన సేవలు ఉచితంగా అందిస్తున్నామని, సామాన్యులకు వైద్యం భారం కాకుండా ప్రైవేటు, చారిటీ ఆసుపత్రుల్లో నామమాత్రపు ఫీజులతో వైద్య సేవలు అందించేందుకు ముందుకు రావాలని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ పిలుపునిచ్చారు. మెడిస్టార్ ఆసుపత్రి మూడో వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని తెల్ల కార్డుదారులకు ఓపీ ఫీజు రూ.10కే చికిత్స అందించే పోస్టర్‌ను మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. మెడిస్టార్ ఆసుపత్రి ఎండీ డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ కిరణ్, డాక్టర్ శివ మోహన్‌రెడ్డి, డాక్టర్ లత పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

అమీర్‌పేట, న్యూస్‌టుడే: వివిధ ఫీడర్ల నిర్వహణ పనుల కారణంగా ఈ దిగువ పేర్కొన్న ప్రాంతాల్లో శనివారం విద్యుత్తు సరఫరా ఉండదు. ● **ఉదయం 10–11.30 గంటల వరకు:** కుందన్‌బాగ్ సబ్‌స్టేషన్ పరిధిలోని అమృతా మాల్, జీవీకే మాల్, ఐసీఐసీఐ బ్యాంకు, జయ గార్డెన్స్ ● **ఉదయం 10–10.30 గంటల వరకు:** బల్కంపేట, లోధా సబ్‌స్టేషన్ల పరిధిలోని ఎల్లమ్మ టెంపుల్, బల్కంపేట, సాయిబాబా టెంపుల్, రేణుకనగర్, డీఎన్‌ఎం కాలనీ, అశోక్‌కాలనీ, సనత్‌నగర్ మెయిన్‌రోడ్, సుభాష్‌నగర్, ఎస్సార్టీ కాలనీలో కొంత భాగం, టీవీఎస్ షోరూం లేన్, మెథడిస్ట్ చర్చి లేన్, డీ మార్ట్ ఎదురు ప్రాంతం ● **ఉదయం 11.30–1 గంట వరకు:** లోధా, బల్కంపేట సబ్‌స్టేషన్ల పరిధిలోని సనత్‌నగర్ ఇండస్ట్రియల్ ఏరియా, అల్లావుద్దీన్ కోఠి, లిక్కర్ కంపెనీ, బీజీ పురం, బేగంపేట బస్తీ, కట్టమైసమ్మ టెంపుల్ లేన్, హెచ్‌పీఎస్ మెయిన్ రోడ్, శివం పెట్రోల్ పంపు, శ్యామ్‌లాల్ బిల్డింగ్ ఏరియా ● **మధ్యాహ్నం 1.30–3 గంటల వరకు:** జనప్రియ, ఈఎస్ఐ సబ్‌స్టేషన్ల పరిధిలోని బంజారానగర్, ఓల్డ్, న్యూ శాస్త్రినగర్, పీఆర్ నగర్, ఓల్డ్ సుల్తాన్‌నగర్, ఇండస్ట్రియల్ లేన్, ప్రశాంత్‌కాలనీ, బల్కంపేట, బీకేగూడ మజీద్, ఈఎస్ఐ స్టాఫ్ క్వార్టర్లు ● **మధ్యాహ్నం 3–4.30 గంటల వరకు:** మైత్రీవనం, ఆల్విన్ సబ్‌స్టేషన్ల పరిధిలోని గాయత్రినగర్, పీఆర్ నగర్, అవంతినగర్ ఈస్ట్, మోతీనగర్ ఎక్స్‌టెన్షన్ పరిసర ప్రాంతాలు.

సరికొత్త ఆవిష్కరణల దిశగా విద్యార్థులకు ప్రోత్సాహం


సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న వీసీ ప్రొ.కుమార్

లాలాపేట, న్యూస్‌టుడే: విద్యార్థులు నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలని ఉస్మానియా యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ కుమార్ పిలుపునిచ్చారు. ఓయూ బయోమెడికల్ ఇంజినీరింగ్ విభాగంలో 'రీసెంట్ ట్రెండ్స్ ఇన్ మెడికల్ ఎక్విప్‌మెంట్'పై రెండు రోజుల జాతీయ సదస్సును శుక్రవారం ఆయన ప్రారంభించారు. అందుబాటులో ఉన్న సాంకేతికతను వినియోగిస్తూ విద్యార్థులు ఆవిష్కరణలు చేసేలా అధ్యాపకులు తీర్చిదిద్దాలన్నారు. రోబోటిక్స్, ఏఐల్లో పురోగతి బయోమెడికల్ ఇంజినీరింగ్ వైద్యరంగ ముఖచిత్రాన్ని మార్చివేస్తోందన్నారు. రోగనిర్ధారణ, చికిత్స, రోగుల సంరక్షణలో సరికొత్త ఒరవడిని సృష్టిస్తోందన్నారు. గౌరవ అతిథి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ హెల్త్ కేర్ రంగంలో బయోమెడికల్ ఇంజినీరింగ్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. సదస్సు కోఆర్డినేటర్లు డాక్టర్ డి. సుమన్, డాక్టర్ కేఈసీ విద్యాసాగర్ మాట్లాడారు. అనంతరం సదస్సు సావనీరును ఆవిష్కరించారు. విభాగం హెడ్ ప్రొఫెసర్ ఎం.మాలిని, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగులతో రైల్వేలో ఖాళీల భర్తీ తగదు


ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న ప్రతినిధులు

సికింద్రాబాద్, న్యూస్‌టుడే: రైల్వేలో ఖాళీగా ఉన్న పోస్టులను కాంట్రాక్టు ప్రాతిపదికన రిటైర్డ్ ఉద్యోగులతో భర్తీ చేయాలనే రైల్వే బోర్డు నిర్ణయాన్ని ఉపసంహరించుకుని నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) ఆధ్వర్యంలో రైల్వే బోర్డు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సికింద్రాబాద్ రైల్ నిలయం వద్ద నిరసన చేపట్టింది. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ దేశంలో యువత నిరుద్యోగిత రేటు ప్రమాదకర స్థాయిలో ఉన్న తరుణంలో కేంద్ర ప్రభుత్వ చర్యలు యువతరం భవిష్యత్తు పట్ల తీవ్రమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నాయన్నారు. రైల్వేలో ప్రస్తుతం ఉన్న ఖాళీ పోస్టులను భర్తీలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, పదవీ విరమణ చేసిన సిబ్బందితో తాత్కాలిక నియామకాలు చేపట్టడం తగదన్నారు. రైల్వే బోర్డు నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకుని, ఖాళీగా ఉన్న లక్షలాది ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. డీవైఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దామెర్ల హష్మీ బాబు, ఎండీ జావేద్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

నాయకత్వ లక్షణాలు.. వ్యక్తిత్వ వికాసంపై శ్రద్ధ


సదరన్ కమాండ్ ప్రిన్సిపల్స్ మీట్‌లో పాల్గొన్న వివిధ పాఠశాలల ప్రిన్సిపల్స్

కంటోన్మెంట్, న్యూస్‌టుడే: ఆర్మీ పబ్లిక్ స్కూళ్లలో చదివే విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడమే కాకుండా వారిలో నాయకత్వ లక్షణాలు, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించడానికి ఆయా పాఠశాలల యాజమాన్యాలు, ప్రధానోపాధ్యాయులు కృషి చేస్తుండడం అభినందనీయమని సదరన్ కమాండ్ హెడ్‌క్వార్టర్స్ చీఫ్ ఆఫ్ స్టాఫ్, లెఫ్టినెంట్ జనరల్ ఎస్పీ సింగ్ అన్నారు. బొల్లారంలోని ఆర్మీ పబ్లిక్ స్కూల్‌లో ఈనెల 24న దక్షిణ (సదరన్) కమాండ్ పరిధిలోని 37 వివిధ ఆర్మీ పబ్లిక్ స్కూళ్ల ప్రిన్సిపల్స్‌తో సమావేశం నిర్వహించినట్లు రక్షణ పౌర సంబంధాల అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్పీ సింగ్, మేజర్ జనరల్ ఎస్ఎస్ విర్క్, మేజర్ జనరల్ రాకేశ్ మనోచా, మేజర్ జనరల్ పీఆర్ మురళీతో కలిసి సమావేశాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఆర్మీ పబ్లిక్ స్కూళ్లలో అత్యాధునిక పద్ధతుల్లో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడం, 2023-24 విద్యా సంవత్సరంలో సీబీఎస్ఈ పరీక్షల్లో అద్భుతమైన ఫలితాలను సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రిన్సిపల్స్ సుదీర్ఘంగా చర్చించినట్లు వివరించారు.

నిరాశ్రయుల వసతి కల్పనకు ప్రాధాన్యం


వివిధశాఖల అధికారులు, స్వచ్ఛందసంస్థల ప్రతినిధులతో సమావేశమైన డీసీపీ సాధన రష్మీ పెరుమాళ్

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: ఫుట్‌పాత్‌లపై ఉండే, వీధుల్లో తిరిగే నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించాలని, అనాథ శవాలకు సంప్రదాయబద్ధంగా అంత్యక్రియలు నిర్వహించేలా చూడాలని ఉత్తర మండలం డీసీపీ సాధన రష్మీ పెరుమాళ్ సూచించారు. శుక్రవారం డీసీపీ కార్యాలయంలో ఉత్తర మండలం పోలీసులు, జీహెచ్‌ఎంసీ, కంటోన్మెంట్ బోర్డు, వైద్య ఆరోగ్య, మహిళా శిశు సంక్షేమం, కార్మిక శాఖల అధికారులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. పలు అంశాలకు సంబంధించి ఆయా శాఖల అధికారుల నుంచి సలహాలు, సూచనలను స్వీకరించారు. వీధి బాలలు, యువతకు సంబంధించిన అంశాలపై చర్చించారు. వీధుల్లో తిరుగుతూ ఫుట్‌పాత్‌లపై ఉండే నిరాశ్రయులకు తాత్కాలిక లేదా శాశ్వతంగా ఆశ్రయం, వసతులను కల్పించేందుకు అవసరమైన ప్రదేశాలను గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు. వారికి మెరుగైన వైద్య సేవలను అందించి ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీయాలన్నారు. గుర్తుతెలియని మృతదేహాల విషయంలో దర్యాప్తు చేపట్టి వారి కుటుంబసభ్యులను గుర్తించే చర్యలు తీసుకోవాలన్నారు. అనాథ మృతదేహాలకు సంప్రదాయబద్ధంగా అంత్యక్రియలను నిర్వహించటానికి స్వచ్ఛంద సంస్థలు పూర్తి సహకారాన్ని అందించాలని కోరారు. ఆయా అంశాలపై అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ముందుకు వెళ్తామన్నారు.

అనుమానాస్పద స్థితిలో వైద్యురాలి మృతి

అమీర్‌పేట, న్యూస్‌టుడే: అనుమానాస్పద స్థితిలో వైద్యురాలు మృతి చెందిన సంఘటన ఎస్సార్‌నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. కర్ణాటక రాష్ట్రం హుబ్బళికి చెందిన సుబాస్ సోమాసింగ్ పవార్‌కు ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తె నేహా పవార్ (25) బంగ్లాదేశ్‌లోని జీఎంసీ వైద్య కళాశాలలో ఇటీవల ఎంబీబీఎస్ డిగ్రీ పూర్తి చేసింది. స్వదేశానికి తిరిగి వచ్చిన నేహా సింగ్ స్థానిక నిబంధనల మేరకు ఫారెన్ మెడికల్ గ్రాడ్యుయేట్ ఎగ్జామినేషన్‌కు హాజరయ్యేందుకు శిక్షణ కోసం అమీర్‌పేటలోని ఓ కోచింగ్ సెంటర్‌లో చేరింది. స్థానిక బీవీకే గర్ల్స్ హాస్టల్‌లో ఉంటున్న ఆమె బుధవారం రాత్రి 8 గంటలకు కడుపునొప్పిగా ఉందంటూ ఉన్నట్టుండి అపస్మారక స్థితిలోకి వెళ్లింది. హాస్టల్ కాపలాదారు విషయాన్ని ఆమె తండ్రికి సమాచారం అందించాడు. తిరిగి 9 గంటలకు మళ్లీ బాధితురాలి తల్లిదండ్రులకు ఫోన్ చేసి స్థానిక ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ నేహా పవార్ మృతి చెందినట్లు చెప్పాడు. మరుసటి రోజైన గురువారం ఇక్కడికి చేరుకున్న తల్లిదండ్రులు కుమార్తె మృతిపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

భార్యాభర్తల అదృశ్యంపై ఫిర్యాదు

బౌద్ధనగర్: ఫైనాన్స్ వ్యాపారంలో నష్టపోయిన ఓ వ్యక్తి తన భార్యతో సహా అదృశ్యమైన సంఘటన వారాసిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానిక బాపూజీనగర్‌లో నివాసం ఉంటున్న చిన్నాల అమరేందర్ (53) కాచిగూడలోని వైశ్యహాస్టల్‌లో హెడ్‌వార్డెన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. దానితో పాటు చిట్టీల వ్యాపారం చేస్తూ నష్టపోయాడు. ఈ నెల 14 నుంచి తన భార్య సబిత(49) సహా కనిపించడం లేదు. శుక్రవారం అతడి తమ్ముడు రఘుపతి ఫిర్యాదు మేరకు వారాసిగూడ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత


ఆర్టీసీ డ్రైవర్లకు ట్రాఫిక్‌పై అవగాహన కల్పిస్తున్న ఏసీపీ శంకర్‌రాజు

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలని నార్త్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ జి.శంకర్‌రాజు సూచించారు. నగర కమిషనర్ సీవీ ఆనంద్, ట్రాఫిక్ అదనపు కమిషనర్ విశ్వప్రసాద్‌ల ఆదేశాల మేరకు సికింద్రాబాద్‌లోని జూబ్లీ బస్‌స్టేషన్‌లో రోడ్డు భద్రతపై ఆర్టీసీ డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ఆర్టీసీ బస్సులోని ప్రయాణికుల ప్రాణాలు డ్రైవర్ చేతిలోనే ఉంటాయని గుర్తుంచుకోవాలన్నారు. ఎల్లప్పుడూ జాగ్రత్తగా బస్సును నడుపుతూ ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలన్నారు. నిర్లక్ష్యపు డ్రైవింగ్ ఎప్పుడూ ప్రమాదకరమన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యతని చెప్పారు. అందరు తప్పనిసరిగా జీవిత బీమా చేసుకోవాలని సూచించారు. విధుల్లో ఆందోళనకు గురికావద్దనీ.. ఆహారం, వ్యాయామంపై దృష్టి పెట్టాలని చెప్పారు. మద్యం తాగి ఎట్టి పరిస్థితుల్లో వాహనం నడపరాదని, సిగ్నల్‌జంప్, రాష్ డ్రైవింగ్ చేయరాదని సూచించారు. డిప్యూటీ ఆర్ఎంలు భీంరెడ్డి, భాస్కర్‌రెడ్డి, పీఓ శ్రీనివాస్, కుషాయిగూడ డీఎం మహేష్, ఆర్టీసీ డ్రైవర్లు పాల్గొన్నారు.

నౌకాదళ అధికారి, అగ్నివీర్‌లుగా ఎన్‌సీసీ క్యాడెట్ల ఎంపిక


సాగర్ మిశ్రా నిచిత ప్రవీణ్

కంటోన్మెంట్, న్యూస్‌టుడే: ఎన్‌సీసీ హైదరాబాద్ గ్రూప్ 1 తెలంగాణ ఎయిర్ స్క్వాడ్రన్‌కు చెందిన క్యాడెట్ సీనియర్ అండర్ ఆఫీసర్ సాగర్ మిశ్రా భారత నౌకాదళం అధికారిగా, 3 తెలంగాణ బెటాలియన్‌కు చెందిన అండర్ ఆఫీసర్ నిచిత, క్యాడెట్ ప్రవీణ్‌లు నౌకాదళం అగ్నివీర్లుగా ఎంపికైనట్లు రక్షణ శాఖ పౌర సంబంధాల అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు వచ్చే సంవత్సరం జనవరిలో సాగర్ మిశ్రా శిక్షణకోసం నౌకాదళ అకాడమీలో చేరుతారని తెలిపారు. ఎన్‌సీసీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ డైరెక్టరేట్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్, ఎయిర్ కమడోర్ వీఎం రెడ్డి, హైదరాబాద్ గ్రూప్ కమాండర్ కల్నల్ అనిల్‌కుమార్‌లు వీరిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారన్నారు.

యువకుడి బలవన్మరణం

కార్ఖానా, న్యూస్‌టుడే: కుటుంబ సమస్యలతో మనస్తాపానికి గురైన ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కార్ఖానా పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిందని ఎస్సై రెడ్డప్ప తెలిపారు. మడ్ ఫోర్ట్ గుడిసెల ప్రాంతానికి చెందిన పి. మోహన్ (24) తల్లి సంతోషమ్మతో కలిసి ఉంటున్నాడు. ఆమె కొన్ని రోజుల కిందట మహబూబ్‌నగర్‌లోని బంధువుల ఇంటికి వెళ్లింది. ఇంట్లో ఒంటరిగా ఉన్న మోహన్ శుక్రవారం ఉదయం చీరతో ఇనుప రాడ్డుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మోహన్ చిన్నమ్మ కుమారుడు శుక్రవారం ఉదయం 11 గంటల సమయంలో ఇంటికి వచ్చి తలుపు కొడితే తీయలేదు. చుట్టుపక్కల వారి సహకారంతో తలుపు పగులగొట్టి లోపలికి వెళ్లి చూడగా మోహన్ ఉరేసుకొని కనిపించాడు. వెంటనే అతడి తల్లికి సమాచారం అందించి, అనంతరం కార్ఖానా పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఇటీవల అతడి సోదరి ప్రేమ వివాహం చేసుకోవడం, కొన్ని రోజులుగా తల్లీ కుమారులకు గొడవలతో మనస్తాపానికి గురై ఈ ఘాతుకానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు.

ప్రియురాలు దూరం పెడుతోందని యువకుడి ఘాతుకం

బేగంపేట, న్యూస్‌టుడే: ప్రేమించిన యువతి దూరం పెడుతుందనే మనస్తాపంతో ఓ యువకుడు బ్లేడ్‌తో చేతులను కోసుకున్నాడు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన యువతి (22) అదే ప్రాంతంలోని లక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన బాల్‌రాజ్ (23) 2022లో కొత్తగూడెంలోని కళాశాలలో డిగ్రీ చదువుకుంటూ స్నేహితులయ్యారు. ఆ తరువాత ప్రేమలో పడ్డారు. ఉన్నట్టుండి బాల్‌రాజ్ ప్రవర్తనలో మార్పు వచ్చింది. ప్రతీ దానికీ యువతిని అనుమానిస్తూ వేధించేవాడు. కాళ్లూ, చేతులు కోసుకుంటానని బెదరిస్తుండేవాడు. దీంతో బాధితురాలు అతడిని దూరం పెడుతూ వచ్చింది. ఇటీవల ఓ సంస్థలో టెలీకాలర్‌గా పనిచేస్తూ అమీర్‌పేటలోని ఓ హాస్టల్‌లో ఉంటోంది. విషయం తెలుసుకున్న బాల్‌రాజ్ గురువారం రాత్రి యువతి ఉంటున్న హాస్టల్ వద్దకు వచ్చి గొడవ చేశాడు. అందరూ చూస్తుండగానే బ్లేడ్‌తో చేతులను కోసుకున్నాడు. దీంతో భయపడిపోయిన బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పశువులకు ప్లాస్టిక్ వ్యర్థాల ముప్పు



బన్సీలాల్‌పేట డివిజన్ పద్మారావునగర్ గాంధీఆసుపత్రి వెనక రోడ్డులో చెత్త, ప్లాస్టిక్ కవర్లను కుప్పలుగా పోస్తున్నారు. వాటిని జీహెచ్ ఎంసీ యంత్రాంగం తొలగించకపోవడంతో ఓ ఆవు పాలిథిన్ కవర్లలో ఇలా తింటూ కనిపించింది. ఇవి వాటి ప్రాణాలకు ముప్పుగా పరిణమిస్తున్నాయి.

– న్యూస్‌టుడే, పద్మారావునగర్

ఆఖరి మజిలీ దారి.. అధ్వానంగా మారి..

కుటుంబ సభ్యులు, ఆప్తులు చనిపోయినప్పుడు అంత్యక్రియలు చేపట్టాలంటే అడుగడుగునా అవస్థలు తప్పటం లేదు. న్యూబోయిన్‌పల్లి చిన్నతోకట్టలోని హిందూ శ్మశానవాటికలో ఒకటి, రెండు, మూడు, ఆరో వార్డుల పరిధిల్లోని వివిధ ప్రాంతాలకు చెందినవారి అంత్యక్రియలను నిర్వహిస్తుంటారు. కంటోన్మెంట్ బోర్డు పరిధిని ఎనిమిది వార్డులుగా విభజించగా, అందులోని నాలుగు వార్డుల్లో నివసించే హిందువులు తమ బంధువుల అంత్యక్రియలను ఇక్కడ నిర్వహిస్తుంటారు. ఈ శ్మశానవాటికకు వెళ్లే రహదారి పూర్తిగా గుంతలమయంగా మారి, కంకర తేలడంతో ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నాయి.

– న్యూస్‌టుడే, కంటోన్మెంట్


అధ్వానంగా ఎన్‌హెచ్7 నుంచి శ్మశానవాటికకు వెళ్లే దారి

ప్రతిపాదనలు దాటని సీసీ రోడ్డు పనులు

న్యూబోయిన్‌పల్లి చిన్నతోకట్ట ప్రాంతంలోని ఏడో నెంబరు జాతీయ రహదారినుంచి హిందూ శ్మశానవాటిక వరకున్న సుమారు 400 మీటర్ల మేర రహదారి అధ్వానంగా ఉంది. జాతీయ రహదారి పక్కనే ఉన్న కట్ట మైసమ్మ దేవాలయంలో భక్తులు నిత్యం పూజలు చేయడానికి వస్తుంటారు. ఈ ఆలయం వద్ద ప్రతి నెల అమావాస్య రోజున నిర్వహించే అన్నదానానికి భక్తులు వందలాదిగా తరలివస్తారు. ఈ నేపథ్యంలో ఈ రహదారి పూర్తిగా గుంతలమయంగా మారడంతో ఆలయానికి వచ్చే భక్తులతోపాటు ఇటుగా కాలినడకన వెళ్లేవారు, వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. స్థానికులు, వాహనదారుల సౌకర్యార్థం ఈ దారిలో సుమారు రూ.30 లక్షలతో సీసీ రోడ్డును నిర్మించాలని ప్రతిపాదించినా ఇవి కాగితాలకే పరిమితమయ్యాయి. ఇటు ఆలయానికి, అటు హిందూ శ్మశానవాటికకు వచ్చేవారితోపాటు ఇటుగా రాకపోకలు సాగించేవారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని త్వరితగతిన ఈ రహదారిని నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై 'ఈనాడు' కంటోన్మెంట్ బోర్డు ఇంజినీర్ జిష్ణును సంప్రదించగా.. హిందూ శ్మశానవాటికకు వెళ్లే రహదారిని పరిశీలించి, సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

బస్సులో జేబు దొంగ పట్టివేత

రెజిమెంటల్‌బజార్: ప్రయాణికుడి పర్సు చోరీ చేస్తున్న జేబుదొంగను గుర్తించిన ప్రయాణికులు పోలీసులకు పట్టిచ్చారు. హకీంపేట్‌కు చెందిన సురేష్ వికారాబాద్‌లో నివాసం ఉంటున్నాడు. ఇతడు సొంతూరుకు వెళ్లేందుకు శుక్రవారం సాయంత్రం 4.30 గంటలకు సికింద్రాబాద్‌లోని హకీంపేట్ బస్టాండుకు వచ్చాడు. అప్పుడే వచ్చిన బస్సులో ఎక్కుతుండగా రద్దీని ఆసరాగా చేసుకుని చోరుడు అతడి జేబులోని పర్సును బయటకు తీయగానే వెంటనే గుర్తించిన ప్రయాణికులు అతడిని పట్టుకున్నారు. మార్కెట్ పోలీసులకు ఫోన్ ద్వారా సమాచారం అందించడంతో పాటు నిందితుడిని అప్పగించారు.

వృద్ధురాలి మెడలో గొలుసు అపహరణ

అమీర్‌పేట, న్యూస్‌టుడే: సాయంత్రం నడకకు వచ్చిన వృద్ధురాలి మెడలో నుంచి అగంతకుడు బంగారు గొలుసును తెంచుకుపోయాడు. సనత్‌నగర్ జెక్ కాలనీలోని మూడో వీధిలోనిలక్ష్మీ అపార్ట్‌మెంట్స్‌లో నివసించే ఆలమూరి కృష్ణకుమారి(64) గురువారం సాయంత్రం కాలనీలో సాయంత్రపు నడకకు వెళ్లింది. నడుచుకుంటూ రెండో వీధిలోని రాగానే తలపై టోపీ పెట్టుకున్న ఓ ఆగంతకుడు కృష్ణకుమారి మెడలోని 3 తులాల బంగారు మంగళసూత్రం తెంచుకుని అక్కడే పార్కు చేసిన ద్విచక్ర వాహనంపై సనత్‌నగర్ వైపు పరారయ్యాడు. బాధితురాలు కేకలు వేసి చుట్టుపక్కల వారిని అప్రమత్తం చేసినా దొరకలేదు. బాధితురాలు ఎస్సార్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు దర్యాప్తు చేస్తున్నారు.

(c) eenadu

మల్కాజిగిరి

అల్వాల్ రైతుబజార్‌లో కూరగాయల ధరలు

అల్వాల్, న్యూస్‌టుడే: **(శుక్రవారం నాటివి..కిలో రూ.లో)** టమాటా 35, వంగ 35, బెండ 65, పచ్చిమిర్చి 28, కాలీఫ్లవర్ 23, క్యాబేజీ 19, క్యారెట్ 37, దొండ 35, ఆలు 37, ఉల్లి 34, సొర 17, పొట్ల 18, బీన్స్ 115, గోరు చిక్కుడు 55, చిక్కుడు 85, దోస 35, బీర 55, కాకర 38, చామగడ్డ 40, కీర 55, క్యాప్సికం 75, బీట్‌రూట్ 37, కందగడ్డ 60, చిలకడ దుంప 28, మామిడి 45, మునగ 55, ముల్లంగి 7(ఒకటి).

రామకృష్ణాపురంలో..

డిఫెన్స్‌కాలనీ: టమాటా కిలో రూ.39, వంగ 40, బెండ 65, పచ్చిమిర్చి 35, కాకర 38, బీర 55, క్యాబేజీ 23, బీన్స్ 105, క్యారెట్ 47, దొండ 40, చిక్కుడు 80, క్యాప్సికం 70, ఆలు 37, కీర 24, దోస 35, చామగడ్డ 40, అరటి 9, బీట్‌రూట్ 31, సొర 17, గోకర 50, చిలకడదుంప 30, మామిడి 46, మునగ 55.

డైట్ కళాశాలలో ప్రవేశానికి అవకాశం కల్పించాలని డిమాండ్

ఈనాడు డిజిటల్,హైదరాబాద్: డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ కోర్సులు అందించే సంస్థల్లో హైదరాబాద్ నేరేడ్‌మెట్‌కు చెందిన ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణా సంస్థ పేరు లేకపోవడం దారుణమని రాష్ట్ర అతిథి అధ్యాపకుల అసోసియేషన్ అధ్యక్షుడు రాంరెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 23 నుంచి వెబ్ కౌన్సెలింగ్‌కు కన్వీనర్ ప్రకటించిన అనుమతి పొందిన కళాశాలల పేర్లు మాత్రమే ఉన్నాయన్నారు. 60 సంవత్సరాలుగా విశిష్ట సేవలందిస్తున్న ఈ ఉపాధ్యాయ శిక్షణాసంస్థను ప్రభుత్వం తన రాజకీయ లబ్ధికోసం మూసివేసే కుట్ర చేస్తోందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం, జిల్లా ఇంఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, సంబంధిత పాఠశాల విద్యాధికారులు అభ్యర్థుల వెబ్ ఆప్షన్ ద్వారా ఈ కళాశాలను ఎంపిక చేసుకునే అవకాశం కల్పించాలన్నారు.

నేడు విద్యుత్తు సరఫరా ఉండని ప్రాంతాలు

మల్కాజిగిరి: ఆనంద్‌బాగ్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని కాలనీలలో శనివారం విద్యుత్ మరమ్మతు పనులు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో 11కేవీ ఆనంద్‌బాగ్ ఫీడర్ పరిధిలో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కల్యాణ్‌నగర్, ఎన్ఎండీసీ కాలనీ, తూర్పు ఆనంద్‌బాగ్, తాళ్లబస్తీ ప్రాంతాల్లో..

- 11కేవీ అనంతసరస్వతీనగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 వరకు అనంత సరస్వతీనగర్ వీధినంబర్లు 1, 2, 3 ప్రాంతాలు, ఆదర్శనగర్‌లో..

11కేవీ ఆర్కేనగర్ ఫీడర్ పరిధిలో ఆర్కేనగర్, చాణక్యపురి, వెస్టు ఆనంద్‌బాగ్‌లలో..

- 11 కేవీ బాలసరస్వతీనగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 1 వరకు రాజీవ్‌గాంధీనగర్, విష్ణుపురి ఎక్స్‌టెన్షన్ కాలనీ, విమలాదేవి నగర్, శివపురిలలో సరఫరా ఉండదు.

మల్కాజిగిరి: బీజేఆర్‌నగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సత్తిరెడ్డినగర్, పీవీఎన్ కాలనీ, పాత మల్కాజిగిరి, వెంకటేశ్వరనగర్‌లలో.. ● వసంతపురి గణేశ్ దేవాలయం ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 1.30నుంచి 3 గంటల వరకు వసంతపురి కాలనీ, వెంకటేశ్వరనగర్, ప్రశాంత్‌నగర్, చింతల్‌బస్తీ ప్రాంతాలలో సరఫరా ఉండదు.

సాహితీ జిగీష వార్షికోత్సవం

గాంధీనగర్: సాహితీ సాంస్కృతిక సంస్థ సాహితీ జిగీష ద్వితీయ వార్షికోత్సవాన్ని శుక్రవారం రాత్రి త్యాగరాయగానసభలో నిర్వహించారు. నిర్వహణ సంస్థ వ్యవస్థాపకురాలు పులిగడ్డ విజయలక్ష్మి సహస్రపూర్ణచంద్ర దర్శనోత్సవం సందర్భంగా ఆమెను విశ్రాంత ఐఏఎస్ అధికారి కేవీ రమణాచారి ముఖ్యఅతిథిగా సన్మానించారు.

దీపావళి సందడి షురూ

లైసెన్స్ ఉంటేనే బాణసంచా దుకాణాల ఏర్పాటుకు అనుమతి



మల్కాజిగిరి డివిజన్‌లో..



ఓల్డ్‌అల్వాల్‌లో ఏర్పాటు చేస్తున్న దుకాణాలు

అల్వాల్, గౌతంనగర్, న్యూస్‌టుడే: నగరంలో దీపావళి సందడి మొదలైంది. వ్యాపారులు బాణసంచా దుకాణాల ఏర్పాటుకు సిద్ధమవుతున్నారు. గతంలోలా కాకుండా ఈసారి జీహెచ్ఎంసీ అధికారులు ప్రతి దుకాణానికి తాత్కాలిక లైసెన్స్ తప్పనిసరి అని చెబుతున్నారు. లేకుంటే టపాసుల విక్రయాలకు అనుమతించమని స్పష్టం చేస్తున్నారు. నిబంధనలు పాటించాలని పోలీసులు సమావేశాలు నిర్వహిస్తున్నారు.

అల్వాల్ పరిధిలో దుకాణాలు..

టెంపుల్‌అల్వాల్ తులిసితోట, ఓల్డ్‌అల్వాల్‌లోని గ్రంథాలయ గ్రామదానం స్థలం, సెలెక్ట్‌టాకీస్ ఎదురుగా, లోతుకుంట విజయగణపతి ఆలయ మైదానం, భూదేవినగర్ పార్కు, సుభాష్‌నర్, ఇందిరానగర్‌లోని ఖాళీ మైదానాల్లో నెలకొల్పుతారు. వాటికి అధికారులు అనుమతులిస్తారు. మచ్చబొల్లారం, లోతుకుంట, ఓల్డ్‌అల్వాల్ కూడలి, హైటెన్షన్ మార్గంలో రహదారుల వెంట దుకాణాలు నెలకొల్పుతున్నారు. వీటికి అనుమతి విషయంలో ప్రస్తుతం అధికారులు తర్జనభర్జన పడుతున్నారు.

ఆన్‌లైన్‌లో దరఖాస్తు ..: దుకాణం ఏర్పాటుకు డివిజనల్ ఫైర్ ఆఫీసర్ నుంచి ఎన్‌ఓసీ(నిరభ్యంతర పత్రం), ప్రభుత్వ స్థలం అయితే జీహెచ్ఎంసీ సర్కిల్ కార్యాలయం నుంచి అనుమతి తీసుకోవాలి. ప్రైవేటు స్థలం అయితే స్థల యజమాని నుంచి ఎన్ఓసీ, దుకాణం ప్లాన్ బ్లూప్రింట్, గతంలో జారీ చేసిన లైసెన్స్, ఎస్‌బీఐ ట్రెజరీలో రూ.600 చెల్లించిన రసీదు జత చేసి ఆన్‌లైన్‌లో కలెక్టరేట్‌కు దరఖాస్తు చేసుకోవాలి. సదరు దరఖాస్తు స్థానిక జీహెచ్ఎంసీ అధికారులకు చేరుతుంది. నిర్వాహకులు రిటైల్ దుకాణం అయితే రూ.11వేలు, హోల్‌సేల్ దుకాణం అయితే రూ.66 వేలు డీడీ చెల్లించిన తర్వాత జీహెచ్ఎంసీ అధికారులు క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించి అనుమతులు జారీ చేస్తారని.. అనంతరం పోలీసు, అగ్నిమాపక విభాగాల నుంచి ఎన్‌వోసీ తీసుకోవాల్సి ఉంటుందని ఏఎంఓహెచ్ రజని స్పష్టం చేశారు. మల్కాజిగిరిలో గురువారం వరకు వచ్చిన 30 దరఖాస్తులు రిటైల్ దుకాణాలకు సంబంధించినవే ఉన్నాయి. లైసెన్స్ దరఖాస్తులు తీసుకునే సమయంలో విక్రయదారులకు నిబంధనలు వివరిస్తున్నాం. ఏ ఒక్క నిబంధన అతిక్రమించినా చర్యలు తప్పవని అల్వాల్ సీఐ రాహుల్‌దేవ్ పేర్కొన్నారు.

మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలో	
మున్సిపల్ డివిజన్లు	9
గత ఏడాది ఏర్పాటైన దుకాణాలు	280
అల్వాల్ పరిధిలో గతేడాది అనుమతిచ్చినవి	40
ఏర్పాటు చేసినవి	90

అనుమతులు తీసుకోవాలి

– రాజు, ఉపకమిషనర్, మల్కాజిగిరి

దీపావళి టపాసుల దుకాణాలు ఏర్పాటు చేసుకునే వ్యాపారులు అగ్నిమాపక, స్థానిక పోలీసుస్టేషన్ అనుమతులతో పాటు జీహెచ్ఎంసీ నుంచి లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలి. లేకుంటే సంబంధిత అధికార యంత్రాంగం మొత్తం టపాసులను సీజ్ చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

నిబంధనలివి

- ప్రతి దుకాణం దారుడు జీహెచ్ఎంసీ, పోలీసు, అగ్నిమాపక శాఖ అధికారుల అనుమతి తీసుకోవాలి. ● జనావాసాలు, రద్దీ ప్రాంతాల్లో దుకాణాల ఏర్పాటు నిషేధం.
- ప్రతి దుకాణాన్ని రేకులతో ఏర్పాటు చేసుకొని... ప్రమాదం జరిగితే మంటలు ఆర్పడానికి వీలుగా అగ్నిమాపక నిరోధక సామగ్రిని సిద్ధంగా ఉంచుకోవాలి.
- టపాసుల దుకాణాల్లో అలంకరణకు కాటన్ గుడ్డలు వినియోగించాలి. ● ఒక్కో దుకాణం మధ్య కనీసం ఆరు అడుగుల దూరం ఉండాలి.
- ఫైర్‌సేఫ్టీ సర్టిఫికేట్ కలిగిన విద్యుత్తు పరికరాలను వినియోగించాలి.
- 18 ఏళ్ల లోపువారిని పనిలో పెట్టుకోకూడదు.
- బయటకు వెళ్లేందుకు రెండు ద్వారాలు ఉండే విధంగా చూడాలి.

మేమున్నాం.. మీకు తోడుగా..

మల్కాజిగిరి:80085 73378, అల్వాల్: 93911 06395
వినాయక్‌నగర్: 98498 60095, మౌలాలి: 80089 02818
గౌతంనగర్: 93475 56399 డిఫెన్స్‌కాలనీ: 84990 06641

మల్కాజిగిరి, గౌతంనగర్, డిఫెన్స్‌కాలనీ, అల్వాల్, న్యూస్‌టుడే:

? తూర్పు ఆనంద్‌బాగ్ డివిజన్ పటేల్‌నగర్‌లో దోమల సమస్య ఎక్కువగా ఉంది. – వెంకటేశ్వరరావు, కాలనీవాసి

✓ సమస్యను పరిశీలించి మీ ప్రాంతంలో దోమల నివారణకు అవసరమైన చర్యలు తీసుకుంటాం. – నజీరుద్దీన్, పర్యవేక్షకుడు, సర్కిల్ మలేరియా విభాగం

? సంతోషిమానగర్ డీ-మార్టు వెనుక మార్గంలో నాలుగు రోజులుగా మ్యాన్‌హోల్ పొంగుతోంది. దుర్వాసనతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. – విజయ్, సంతోషిమానగర్



✓ మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు నిర్వహిస్తాం. – ఆశ్రిత, డీజీఎం, జలమండలి

? యాప్రాల్ సాయికృప కాలనీలో పలు వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రి సమయాల్లో బయటకు వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నాం. – లలిత, సాయి కృపాకాలనీ

✓ పరిశీలించి వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటా. – వెంకటేష్, వీధి దీపాల నిర్వహణ అధికారి

? కుళాయి ద్వారా సరఫరా చేసే మంచినీటిని కృష్ణానగర్, ఎంజీనగర్‌లో కొందరు వృథా చేస్తున్నారు. పైపులను వీధుల్లోకి వదలడంతో చిత్తడిగా మారి ఇతరులకు అసౌకర్యం కలుగుతోంది. – రఘురాజు, స్థానికుడు.

✓ నీటి వృథాను అరికట్టే విధంగా చర్యలు తీసుకుంటాం. అవసరమైతే జరిమానాలు వేస్తాం. – సుజయ్, మేనేజర్, జలమండలి

చెత్తాచెదారం తొలగింపు

స్పందనకు వందనం

డిఫెన్స్‌కాలనీ, న్యూస్‌టుడే: నేరేడ్‌మెట్ డివిజన్ పరిధి అమ్ముగూడ - యాప్రాల్ ప్రధాన మార్గం, కందిగూడా - ఎంప్లాయిస్ కాలనీ ప్రధానమార్గాలలో రోడ్డు పక్కన చెత్త చెదారం పేరుకుపోయింది. 'మేమున్నాము.. మీకు తోడుగా'కు స్థానికులు తెలియజేశారు. సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన అధికారులు చెత్తాచెదారాన్ని డంపింగ్‌యార్డ్‌కు తరలించారు.

రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న బాలమల్లేష్

నేరేడ్‌మెట్, న్యూస్‌టుడే: హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో 28న జరిగే బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సదస్సుకు అన్ని జిల్లాల నుండి ప్రతినిధులు పాల్గొని జయప్రదం చేయాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర నాయకులు ఎన్.బాలమల్లేష్ పిలుపునిచ్చారు. వినాయకనగర్‌లో శుక్రవారం దశరథ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడారు. బీసీలు కులవృత్తులు ధ్వంసమై నూతన ఆర్థిక వ్యవస్థలో అవకాశాలు అందుకోలేక దుర్భర జీవితాలు గడుపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సదస్సులో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, టీ.చిరంజీవులు, ఆర్.కృష్ణయ్య, తదితరులు పాల్గొంటారన్నారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు దశరథ్, కార్యదర్శి రొయ్యల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పశు గణన పక్కాగా చేయాలి: కలెక్టర్



గోడ పత్రిక ఆవిష్కరిస్తున్న గౌతమ్

మేడ్చల్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: నాలుగు నెలలపాటు నిర్వహించే 21వ అఖిల భారత పశు గణన కార్యక్రమాన్ని కలెక్టర్ గౌతమ్ తన ఛాంబర్‌లో శుక్రవారం ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ పాడి, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశుగణనలో పాడి పశువులు, గొర్రెలు, మేకలు, పందులు, గుర్రాలు, కుక్కలు, కోళ్లు ఇలా 16 రకాల జంతువుల లెక్కను పక్కాగా సేకరించాలని సూచించారు. ప్రతి ఐదేళ్లకోసారి దేశవ్యాప్తంగా జరిగే ఈ కార్యక్రమంలో గోపాలమిత్రలు ఇంటింటికి వెళ్లి తాజా లెక్కలను నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి టి.సుధాకర్, సహాయ సంచాలకుడు జి.ప్రభురాజు పాల్గొన్నారు.

పరాకుగా వెళ్లారా.. ప్రమాదం ఖాయం



మౌలాలి, న్యూస్‌టుడే: మౌలాలి డివిజన్‌లోని సాయినాథపురం నుంచి ఏఎస్‌రావునగర్ వెళ్లే ప్రధాన రహదారి మధ్యలో మ్యాన్‌హోల్ మూత పూర్తిగా ధ్వంసమై ప్రమాదకరంగా మారింది. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి మ్యాన్‌హోల్‌పై కొత్త మూత వేయాలని కోరుతున్నారు.

వల్లభ గణపతి ఆలయంలో 2 నుంచి కార్తిక పూజలు



శారదాంబ

మల్కాజిగిరి: తూర్పుఆనంద్‌బాగ్ డివిజన్ వసంతపురి కాలనీలోని వల్లభ గణపతి దేవాలయంలో కార్తిక మాసాన్ని పురస్కరించుకుని నవంబరు 2 నుంచి ప్రతిరోజూ ఉదయం 7.30 నుంచి 8.45 గంటల వరకు శివలింగానికి పంచామృతాలతో అభిషేకాలు చేస్తారు. సోమవారాలలో ఉదయం 10.30 నుంచి 11.30 వరకు రుద్రాభిషేకం నిర్వహిస్తారు. ప్రతిరోజు సాయంత్రం 7గంటలకు ఆకాశదీపం వెలిగిస్తారు. 15న సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం జరుగుతుంది. 19న ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని పరమేశ్వరుడికి అన్నపూజ నిర్వహిస్తారు. ఇతర వివరాలకు దేవాలయంలో సంప్రదించాలని కమిటీ ప్రతినిధులు పేర్కొన్నారు.

ఆధ్యాత్మికం

శారదాంబకు ఘనంగా..

డిఫెన్స్‌కాలనీ: సైనిక్‌పురి శృంగేరి శంకర మఠం విజయ గణపతి ఆలయంలో శారదాంబకు శుక్రవారం విశేష పూజలు జరిగాయి. మంత్ర పుష్పం, ప్రత్యేక అర్చనలు, శ్రీ చక్రానికి కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి పుష్పాలతో విశేషాలంకరణ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక అలంకరణ

మల్కాజిగిరి: మల్కాజిగిరి డివిజన్ ఆనంద్‌బాగ్ చౌరస్తాలోని లక్ష్మీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శుక్రవారం స్వామివారికి ప్రత్యేక అభిషేకం, అలంకరణ నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో దర్శించుకుని పూజలు చేశారని ఆలయ ప్రధాన అర్చకులు వేంకటరమణాచార్యులు తెలిపారు.

పూడిక తీసి.. రహదారిపై వదిలేసి



మహాత్మగాంధీనగర్‌లో అధ్వానంగా..

అల్వాల్, న్యూస్‌టుడే: అల్వాల్ సర్కిల్ పరిధిలో డ్రైనేజీ మ్యాన్‌హోల్స్ నుంచి పూడిక తీస్తున్నారు. ఆ తర్వాత పక్కనే కుప్పగా వదిలేయడంతో తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది. వాస్తవానికి పూడిక తీయగానే గంట వ్యవధిలో గుత్తేదారు తరలించాల్సి ఉంది. కానీ సిబ్బంది నిర్లక్ష్యం స్థానికులకు శాపంగా మారుతోంది. కొన్ని ప్రాంతాల్లో వారం రోజుల వరకు పూడికను తరలించడం లేదు. వర్షం వచ్చిన సందర్భంలో.. కుళాయి నీళ్లు బయటకు వదిలిన సమయంలో పూడిక ఆయా వీధుల్లో విస్తరిస్తోంది. ఎవరైనా ప్రశ్నిస్తే పూడికను తీయడం వరకే తమ బాధ్యత అంటూ కార్మికులు చెబుతున్నారు.

చాగంటి ప్రవచనం



శ్రీనగర్‌కాలనీలోని సత్యసాయి నిగమాగమంలో మూడు రోజులపాటు 'నాద రామాయణం' పేరిట ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ధర్మ వర్ధిని ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో తొలిరోజయిన శుక్రవారం డా.చాగంటి కోటేశ్వరరావు ప్రవచనం నిర్వహించారు. - న్యూస్‌టుడే, యూసుఫ్‌గూడ

మహాధర్నాకు తరలిన భాజపా శ్రేణులు



మాట్లాడుతున్న కార్పొరేటర్ గున్నాల సునీత

మౌలాలి, న్యూస్‌టుడే: మూసీ బాధితుల ఇళ్లను కూల్చడాన్ని నిరసిస్తూ ధర్నాచౌక్‌లో శుక్రవారం భాజపా నిర్వహించిన మహా ధర్నా కార్యక్రమానికి మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత యాదవ్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. కాయకష్టం చేసి ఇల్లు కట్టుకున్న పేదల పట్ల ప్రభుత్వ వైఖరి సరి కాదన్నారు. కార్యక్రమంలో చంద్రశేఖర్ యాదవ్, సాయిబాబు, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'తెదేపా పూర్వ వైభవానికి కృషి చేద్దాం'

నల్లకుంట: రాష్ట్రంలో తెదేపాకు పూర్వ వైభవం తీసుకురావడానికి నేతలు, కార్యకర్తలు, అభిమానులు కృషి చేయాలని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కిరణ్‌కుమార్ కోరారు. ఈ నెల 26 నుంచి ప్రారంభం కానున్న పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని దిగ్విజయంగా చేయాలని కోరారు. సభ్యత్వం తీసుకున్న ప్రతిఒక్కరికీ రూ.5 లక్షల బీమా సౌకర్యం ఉంటుందని తెలిపారు.

ప్రహరీ కూల్చిన వారిపై ఫిర్యాదు

మౌలాలి, న్యూస్‌టుడే: మాకు వారసత్వంగా వచ్చిన భూమిని పేదల ఇళ్ల కోసం ఉచితంగా అందించామని.. మాపై మల్కాజిగిరి మున్సిపల్ మాజీ ఛైర్మన్ సూర్యనారాయణరెడ్డి వారసులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అత్తాపూర్‌కు చెందిన హాజీబేగం వారసుడు మాజిద్ షరీఫ్ అన్నారు. మౌలాలి డివిజన్ ఆర్టీసీ కాలనీలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. తిరుమలనగర్‌లోని 398, 399, 409, 410 సర్వే నంబర్లలో వారసత్వంగా వచ్చిన ఆస్తిపై కన్నేసిన సూర్య నారాయణ రెడ్డి వారసులు రాకేష్‌రెడ్డి, జయశంకర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి తమ అనుచరులతో కలిసి గురువారం తమ ప్రహరీని కూల్చారన్నారు. దీనిపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

పోలీసునంటూ బెదిరించి రూ.22వేలు దోపిడీ

అల్వాల్, న్యూస్‌టుడే: పోలీసునంటూ బెదిరించి ఓ ఆటో డ్రైవర్ నుంచి మరో ఆటో డ్రైవర్ రూ.22వేలు దోచుకున్నాడు. అల్వాల్ సీఐ రాహుల్‌దేవ్, ఎస్సై అంబిక తెలిపిన వివరాల ప్రకారం.. వెంకటాపురంలో నివసించే నరేశ్(25) ఆటో డ్రైవర్. ఈ నెల 23న కానాజిగూడ వద్ద నవీన్‌నాయక్ ఆటోను ఆపాడు. తనను పోలీస్‌గా పరిచయం చేసుకున్నాడు. ఆటోకు సంబంధించిన పత్రాలు చూపించమని అడుగుతూ.. యూనిఫాం ఎందుకు వేసుకోలేదని ప్రశ్నించాడు. దీంతో నాయక్ భయపడి అయోమయానికి గురయ్యాడు. అతని వద్ద ఉన్న రూ.22వేలను దోచుకొని పరారయ్యాడు. ఈ మేరకు ఫిర్యాదు అందుకున్న పోలీసులు నిందితుడిని గుర్తించి శుక్రవారం అరెస్టు చేశారు. అతని వద్దనున్న రూ.2వేలు నగదు, మోటారు సైకిల్ స్వాధీనం చేసుకున్నారు.

మహాత్మాగాంధీ శాంతి పురస్కారం ప్రదానం

కాచిగూడ, న్యూస్‌టుడే: విద్యావేత్త, ఎన్ఎస్ఎస్ అధికారిణి, అసిస్టెంట్ ప్రొఫెసర్ విజయలక్ష్మికి మహాత్మాగాంధీ శాంతి పురస్కారం-2024ను ప్రదానం చేశారు. శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ బండ ప్రకాష్, హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్, బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, సుప్రీంకోర్టు న్యాయవాది డీఎల్ పాండు, విద్యావేత్త మధుసూదన్ తదితరుల చేతులమీదుగా ఆమెను సన్మానించి అవార్డు ప్రదానం చేసినట్లు డా.రాజ్‌నారాయణ ముదిరాజ్ తెలిపారు.

క్యారమ్స్ పోటీలు ప్రారంభం

అంబర్‌పేట, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్ర సీనియర్ ఓపెన్ ర్యాంకింగ్ క్యారమ్స్ పోటీలు ప్రారంభమయ్యాయి. తొలిరోజు వీఎస్‌కే నాయుడు ప్రవీణ్‌పై, జగన్ లలిత్‌స్వామిపై, నందకుమార్ శరత్‌పై, సాగర్ రవిపై, రవీందర్‌గౌడ్ హేమంత్‌కుమార్‌లపై గెలుపొందారని అసోసియేషన్ సలహాదారు సీబీఆర్ ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

సంక్షిప్త సమాచారం

మార్పులకు అనుగుణంగా వ్యూహాలు మార్చుకోవాలి

నాగారం, న్యూస్‌టుడే: ఆర్థిక పారిశ్రామిక మార్పులను జాగ్రత్తగా గమనిస్తూ వ్యూహాలతో తమ విజ్ఞానాన్ని మెరుగు పరుచుకుంటేనే పోటీలో తట్టుకొని నిలబడతారని ఓయూ విశ్వవిద్యాలయ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగాధిపతి ఆచార్య జహంగీర్ పేర్కొన్నారు. శుక్రవారం కేజీఆర్ కళాశాలలో ఎంబీఏ మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులకు పలు సూచనలు, సలహాలిచ్చారు.

నిరుపేద విద్యార్థులకు ఆర్థిక చేయూత

జవహర్‌నగర్: చదువులో రాణిస్తున్న నిరుపేద విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా తమవంతు చేయూతనందిస్తున్నారు మాజీ సైనికుల సంక్షేమ సంఘం (టీసేవా) ప్రతినిధులు. జవహర్‌నగర్ మార్వాడీ బస్తీకి చెందిన దయాకర్, బాలాజీనగర్ ఎక్స్ సర్వీస్‌మెన్‌కాలనీకి చెందిన విద్యార్థిని దీప్షితకు రూ.10వేల చొప్పున ఆర్థికసాయం చేశారు.

ఐడీఏ చర్లపల్లిలో మెగా ఉద్యోగ మేళా నేడు

కాప్రా: ఈ నెల 26న మెగా ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు చర్లపల్లి పారిశ్రామికవేత్తల సంఘం అధ్యక్షుడు కె.గోవిందరెడ్డి తెలిపారు. కాప్రాలోని చర్లపల్లి ఫేస్-2 పారిశ్రామికవాడ సీఐఏ భవన్‌లో శనివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 4వరకు మేళా నిర్వహిస్తున్నామని తెలిపారు.

తెలుగు వర్సిటీలో నృత్య పోటీలు..

నారాయణగూడ, న్యూస్‌టుడే: పద్మశ్రీ డా.నటరాజ రామకృష్ణ పునరుద్ధరించిన ఆంధ్రనాట్యం అభివృద్ధిలో భాగంగా స్వరనర్తన అకాడమీ వ్యవస్థాపకురాలు దెందులూరి పద్మామోహన్, గురు శ్రీకళాకృష్ణల పర్యవేక్షణలో 70 మంది విద్యార్థులకు శనివారం తెలుగు వర్సిటీలో నృత్య పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శుక్రవారం ప్రకటనలో తెలిపారు.

'హాకా' టపాకాయల విక్రయాలు 28 నుంచి

బషీర్‌బాగ్: దీపావళిని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ హాకా (ది హైదరాబాద్ అగ్రికల్చరల్ కో-ఆపరేటివ్ అసోసియేషన్) ఆధ్వర్యంలో ఈ నెల 28 నుంచి 31 వరకు టపాసుల విక్రయాలు నిర్వహించనున్నట్లు ఎండీ కె.చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఇందిరాపార్కు ఎదురుగా ఉన్న ఎన్టీఆర్ స్టేడియంలో 10 స్టాళ్లు ఏర్పాటు చేసి, అనుభవజ్ఞులైన సిబ్బందితో విక్రయిస్తామన్నారు.

క్షతగాత్రులకు వైద్య సేవలు

కీసర: రోడ్డు ప్రమాదాల్లో అత్యవసర పరిస్థితుల్లో ఉన్న క్షతగాత్రులకు సత్వరమే వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా 108 ప్రోగ్రాం మేనేజర్ షేక్ జాన్ షాహిద్ తెలిపారు. శుక్రవారం కీసరలోని 108 అంబులెన్స్ వాహనాన్ని పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు.

అలరించిన భక్తి గీతాలు

బాగ్‌లింగంపల్లి: విద్యార్థులు ఆలపించిన అన్నమయ్య, రామదాసు సంకీర్తనలతోపాటు త్యాగరాయ కృతులు సభికులను అలరించాయి. శుక్రవారం సుందరయ్య కళానిలయంలో.. శ్రీకీర్తన సంగీత అకాడమీ నాలుగో వార్షికోత్సవం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన విద్యావేత్త గిరిజ శివదాస్ మాట్లాడారు. అనంతరం ఉత్తమ గాయకులు, గురువులను నిర్వాహకులు జ్ఞాపికలతో సత్కరించారు.

పేదల ఇళ్ల కూల్చివేతలను అడ్డుకుంటాం: భాజపా

అల్వాల్, న్యూస్‌టుడే: పేదలు, మధ్యతరగతి ఇళ్ల కూల్చివేతలను అడ్డుకుంటామని భాజపా ప్రకటించింది. శుక్రవారం ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మాణిక్యరెడ్డి నాయకత్వంలో అల్వాల్‌లో ప్రదర్శన చేశారు. అల్వాల్‌లో అధిక శాతం ప్రాంతాల్లో పేదలు, సామాన్య మధ్యతరగతి ప్రజలు నివసిస్తున్నారన్నారు. వారి ఇళ్లను కూల్చివేస్తామని అధికారులు ప్రకటిస్తే ఊరుకోబోమన్నారు. కబ్జాలు, ఆక్రమణలను ప్రాథమిక దశలోనే అడ్డుకుంటే సమస్య ఉండదన్నారు. అన్ని అనుమతులు ఇచ్చి అక్రమం అంటే ఎలా అని ప్రశ్నించారు. అనంతరం నగరంలో నిర్వహించిన భాజపా మహాధర్నాకు తరలివెళ్లారు. సీనియర్ నేతలు గోపి, వినయ్‌కుమార్, డివిజన్ నేతలు అజయ్‌రెడ్డి, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

పాన్‌డబ్బా ముసుగులో మద్యం విక్రయాలు

అల్వాల్, న్యూస్‌టుడే: కానాజిగూడలోని ఇందిరానగర్‌లో అక్రమ మద్యం అమ్మకాలు వివాదాలకు కారణమవుతోంది. కొంతకాలం నుంచి పాన్‌డబ్బా ముసుగులో బెల్టు దుకాణం నడుపుతున్నారు. అర్ధరాత్రి నుంచి ఉదయం వరకు ఇక్కడ మద్యం విక్రయాలు చేస్తున్నారు. ఈ క్రమంలో స్థానికులకు బెల్టు దుకాణం నిర్వహిస్తున్న వారికి మధ్య గొడవలు జరుగుతున్నాయి. గురువారం అర్ధరాత్రి ఘర్షణ వాతావరణం నెలకొంది. అంతకుముందు కూడా పలుమార్లు మద్యం అమ్మకాలతో వివాదాలు తలెత్తాయి. అమ్మకాలపై ఎక్సైజ్, స్థానిక పోలీసులకు సమాచారం ఉన్నా స్పందించడం లేదని స్థానికులు వాపోతున్నారు. వెంటనే అక్రమ మద్యం అమ్మకాలను నిలిపివేయాలని కోరారు.

ఎగువ వరద..సాఫీగా సాగిపోయేలా..

ముంపు నుంచి త్వరలో విముక్తి

రూ.22 లక్షలతో పైపులైను పనులు



రామాంజనేయనగర్‌లో జరుగుతున్న పనులు

గౌతంనగర్, న్యూస్‌టుడే: ఎగువ ప్రాంతాలైన మహీంద్రా హిల్స్ నుంచి వచ్చే వరద, వ్యర్థ జలాల వల్ల దిగువనున్న రామాంజనేయ నగర్, అన్నపూర్ణ సొసైటీలు ముంపునకు గురవుతున్నాయి. స్థానిక నివాసితులు సమస్యను అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించగా వారు స్పందించారు. భవిష్యత్తులో సమస్య తలెత్తకుండా చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా రూ.22 లక్షల వ్యయంతో జీహెచ్ఎంసీ అధికారులు పైపులైన్ పనులు చేపట్టారు.

వానొస్తే..వరదే..: మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని గౌతంనగర్ డివిజన్ అన్నపూర్ణ సొసైటీ, రామాంజనేయనగర్‌లో సుమారు 500 కుటుంబాలు నివసిస్తున్నాయి. 40 ఏళ్లనాడు జనావాసాలకు అనుగుణంగా భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ ఏర్పాటు చేశారు. కానీ ప్రస్తుతం పూర్తి స్థాయిలో నిర్మాణాలు రూపుదిద్దుకోవడంతో వ్యర్థ జలాలు సాఫీగా వెళ్లడం లేదు. వర్షాకాలం వరద నీరు ఇళ్లల్లోకి చేరుతోంది. భారీ వర్షం వచ్చిందంటే ఆ ప్రాంతం చెరువును తలపిస్తుంది. దీనికి తోడు ఎగువ ప్రాంతమైన బుద్ధభవన్, మహీంద్రాహిల్స్ నుంచి నిత్యం ఊట నీరు కారుతుండటంతో వ్యర్థ జలాలు రోడ్డుపై పారుతుంటాయి. ఈ నేపథ్యంలో జీహెచ్ఎంసీ అధికారులు గతంలో ఏర్పాటు చేసిన ఒక అడుగు పైపులను తొలగించి కొత్తగా పైప్‌లైను నిర్మాణ పనులు చేపట్టారు.

త్వరలో పూర్తయ్యేలా చర్యలు



– లౌఖ్య, డీఈ, జీహెచ్ఎంసీ

రామాంజనేయనగర్, అన్నపూర్ణసొసైటీ సమీపంలో ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే నీరు సాఫీగా వెళ్లేలా రూ.22 లక్షల వ్యయంతో 200 మీటర్ల పొడవుతో 600 డయా పైపులైన్ నిర్మాణం చేపడుతున్నాం. పనులు పూర్తయితే వరద నీరు సాఫీగా వెళ్తుంది. త్వరలోనే పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

మహేష్ ఫైర్ వర్క్స్
పటాకుల దుకాణం
అన్ని రకాల బ్రాండెడ్ పటాకులు ఒకేచోట
ప్రతి రూ. 2,000/- కొనుగోలుపై పొందండి లక్ష్మీదేవి వెండి నాణెం ఉచితం
ప్రతి రూ. 5,000/- కొనుగోలుపై 6 పీసుల వాటర్ లైట్ బాక్స్ ఉచితం
BRANCHES
Mainroad Karimnagar Highway, Nr. Jotismati College, TURKAPALLI
Main Road Nizamabad Highway, Nr. SBI Bank, KALAKAL
Main Road Medak Highway, Nr. Tollgate, GUMMADIDALA

(c) eenadu

ముషీరాబాద్

• ముషీరాబాద్ • అంబర్‌పేట

పరిసరాల శుభ్రత అందరి బాధ్యత


చెత్తరిక్షాల పంపిణీలో అమృత, వనం రమేష్ తదితరులు

నల్లకుంట, న్యూస్‌టుడే: పరిసరాల శుభ్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని నల్లకుంట కార్పొరేటర్ అమృత కోరారు. నిత్యం పారిశుద్ధ్య సిబ్బంది రోడ్లు శుభ్రం చేస్తున్నారు కదా అని ప్రజలు ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారాన్ని పారేయవద్దని సూచించారు. శుక్రవారం నల్లకుంట డివిజన్‌లోని న్యూనల్లకుంట బ్రిడ్జి వద్ద జరిగిన కార్యక్రమంలో.. పది మంది మున్సిపల్ సిబ్బందికి మాజీ కార్పొరేటర్ వనం రమేష్‌తో కలిసి స్వచ్ఛరిక్షాలను అందజేసి మాట్లాడారు. రోడ్ల పక్కన వ్యర్థాలు పేరుకుపోకుండా సకాలంలో తొలగించాలని, ప్రజల నుంచి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. పారిశుద్ధ్య పర్యవేక్షకుడు తిరుపతి నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

'ఒకే రాష్ట్రం-ఒకే పోలీసు' విధానం అమలుకు డిమాండ్


మహిళలతో మాట్లాడుతున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

రాంనగర్: ఒకే రాష్ట్రం-ఒకే పోలీసు విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని భారాస సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ్, యువ నేత ముఠా జైసింహ డిమాండ్ చేశారు. తమకు న్యాయం చేయాలని కోరుతూ పోలీసు కుటుంబాలకు చెందిన మహిళలు శుక్రవారం తెలుగు తల్లి వంతెన వద్ద ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులు చెదరగొట్టడంతో.. వారిలో కొంతమంది సమీపంలోని ఎన్టీఆర్ స్టేడియానికి చేరుకున్నారు. సమాచారం అందుకున్న ఆర్ఎస్ ప్రవీణ్, ముఠా జైసింహలు అక్కడికి వెళ్లి వారికి సంఘీభావం తెలిపారు. నిత్యం 8 గంటలకు పైగా పోలీసులు పనిచేస్తున్నారని, నెలలపాటు కుటుంబాలకు దూరంగా ఉంటున్నారని సంబంధిత మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

బాగ్‌లింగంపల్లి, న్యూస్‌టుడే: విద్యుత్తు శాఖ సీబీడీ కార్యాలయం పరిధిలో మరమ్మతుల కారణంగా శనివారం పలు ప్రాంతాల్లో కరెంటు సరఫరాలో అంతరాయాలు ఉంటాయని ఆజామాబాద్ ఏడీఈ జి.నాగేశ్వర్‌రావు తెలిపారు. • ఉదయం 11 నుంచి 11.30 గంటల వరకు.. 11కేవీ ఫీవర్ ఆసుపత్రి ఫీడర్ పరిధిలో అంజయ్య క్వార్టర్స్, తెలంగాణ యువతి మండలి, బర్కత్‌పుర పెట్రోల్ బంక్ ప్రాంతాలు. • ఉ.11.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు... 11కేవీ లేపాక్షి ఫీడర్ పరిధిలో ఆర్టీసీ క్రాస్‌రోడ్ సమీపంలోని తపాడియా డయాగ్నొస్టిక్ సెంటర్, గోల్కొండ సిగరెట్ ఫ్యాక్టరీ, రాజా ఫర్నీచర్, లేపాక్షి, ఎన్‌బీకే ఎస్టేట్ ప్రాంతాలు. • ఉ. 11.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు.. 11కేవీ వైఎంసీఏ ఫీడర్ పరిధిలో రాజా బహదూర్ వెంకటరామ్‌రెడ్డి ఉమెన్స్ కాలేజ్, చిత్రపురి కాలనీ ప్రాంతాలు.

27న ఎన్టీఆర్ స్టేడియంలో సదర్ సమ్మేళనం

గాంధీనగర్: మాజీ ఎంపీ అంజన్‌కుమార్‌యాదవ్, రాజ్యసభ సభ్యుడు ఎం.అనిల్‌కుమార్‌యాదవ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించనున్న తెలంగాణ సదర్ సమ్మేళనంలో రాజకీయ, కులమతాలకు అతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు అభిషేక్‌కెనడీ, నేతలు గుర్రం శంకర్, సురేష్‌యాదవ్‌లు కోరారు. శుక్రవారం జవహర్‌నగర్ సామాజిక భవన ప్రాంగణంలో వారు మాట్లాడారు. ఈ నెల 27న ఎన్టీఆర్ స్టేడియంలో సమ్మేళనం జరుగుతుందని.. తొలుత వివేక్‌నగర్ ఆంజనేయస్వామి దేవాలయం నుంచి ర్యాలీ ప్రారంభమవుతుందని వివరించారు. నేతలు మారిశెట్టి నర్సింగరావు, నరేందర్, జగదీశ్‌బాబు, కృష్ణయాదవ్, వెంకటరమణ, గడ్డం రాజేష్, శంకర్‌గౌడ్ పాల్గొన్నారు.

నత్తనడకన పనులు.. తప్పని ఇబ్బందులు

మూసీ నదిపై అంబర్‌పేట పైవంతెన నిర్మాణం పనుల తీరిది..

అంబర్‌పేట, న్యూస్‌టుడే: మూసీ నదిపై అంబర్‌పేటలోని అలీకేఫ్ చౌరస్తా సమీపంలో నిర్మిస్తున్న మూసారాంబాగ్ వంతెన నిర్మాణం పనుల్లో జాప్యంతో వాహనదారులకు తోడు స్థానికులూ తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం అంబర్‌పేట నుంచి దిల్‌సుఖ్‌నగర్ వైపునకు వెళ్లేందుకు వీల్లేకపోవడంతో... వాహనదారులు గోల్నాక కొత్త బ్రిడ్జి మీది నుంచి చుట్టూ తిరిగి వెళ్లలేక అవస్థల పాలవుతున్నారు. ఏటా వానాకాలంలో భారీ వర్షాలు కురిసినప్పుడు మూసారాంబాగ్ వంతెన వరదనీటిలో మునిగిపోతుంది. ఈ క్రమంలో వారధికి ఇరువైపులా వాహనాలు, పాదచారుల రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయి. సంబంధిత సమస్యను నివారించేలా కొత్త వంతెన నిర్మాణానికి గత ప్రభుత్వం చర్యలు చేపట్టింది.


మూసీలో నిర్మించిన పిల్లర్

అంచనా వ్యయం: రూ. 54 కోట్లు
పొడవు: 220 మీటర్లు
వెడల్పు: 30 మీటర్లు
ఎత్తు(సముద్రమట్టానికి): 482 మీటర్లు
మొత్తం పిల్లర్లు: 12

ఏడాది లోపు పూర్తి లక్ష్యం

మూసీపై నిర్మించతలపెట్టిన వంతెన పనులను ఏడాది లోపు పూర్తి చేయాలని తొలుత నిర్ణయించారు. అనంతరం పనులను ప్రారంభించగా.. ఇప్పటికే కొన్ని నెలలు కూడా పూర్తయ్యాయి. మిగిలిన సమయంలోనే బ్రిడ్జి నిర్మాణ పనులను పూర్తి చేయాల్సి ఉంది.

కొనసాగుతున్న పిల్లర్ల పనులు

మూసీ నదిలో పిల్లర్లను వేసే పనులు నేటికీ జరుగుతున్నాయి. అంబర్‌పేట వైపునకు పిల్లర్(పీ1) సెంట్రింగ్ పనులు ప్రస్తుతం జరుగుతున్నాయి. మూసారాంబాగ్ దిశలో దోబీఘాట్ వద్ద పిల్లర్(పీ4) పనులు మాత్రం కొనసాగుతూనే ఉన్నాయి. ఒక్కో పిల్లర్ ఫైలింగ్ పనులకు నెల రోజుల సమయం పడుతుంది. సంబంధిత పనులు పూర్తికాగానే స్లాబ్ పనులు మొదలవుతాయి. వంతెన నిర్మాణ పనుల కారణంగా మూసారాంబాగ్ వైపు నుంచి వచ్చే వాహనదారులను పాత వంతెన మీదుగా అంబర్‌పేట వైపునకు అనుమతినిస్తున్నారు. అంబర్‌పేట నుంచి వెళ్లే వాహనదారులు మాత్రం గోల్నాక కొత్త బ్రిడ్జి మీదుగా చుట్టూ తిరిగి మూసారాంబాగ్ వైపునకు వెళ్లడానికి అనునిత్యం ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయి.


మూసారాంబాగ్ వైపు నుంచి వస్తున్న వాహనాలు

మేమున్నాం.. మీకు తోడుగా..

ముషీరాబాద్	8008573400
రాంనగర్	8008573395
అంబర్‌పేట	8008573390
నల్లకుంట	8008573389

ముషీరాబాద్, నల్లకుంట, న్యూస్‌టుడే:

? రాంనగర్ డివిజన్ జెమినీకాలనీలోని సాయిబాబా ఆలయం వెనుక వీధిలో చెట్లకొమ్మలు ఏపుగా పెరిగి విద్యుత్తు తీగలకు అడ్డుగా మారాయి. ఈదురుగాలుల వేళ కరెంటు సరఫరాకు అంతరాయం కలుగుతోంది. – శ్రీనివాస్, రాంనగర్

✓ పరిశీలించి తీగలకు అడ్డుగా మారిన చెట్లకొమ్మలను కొట్టేయిస్తాం. –శాంతారామ్, విద్యుత్తుశాఖ ఏఈ

? అడిక్‌మెట్ డివిజన్ పరిధి యూపీఎఫ్ చర్చి సమీపంలో విద్యుత్తు స్తంభంపై తీగల నుంచి చిన్నపాటి మిరుగులతోపాటు శబ్దాలు వస్తుండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. – సుధాకర్, స్థానికుడు

✓ క్షేత్రస్థాయిలో పరిశీలించాక సిబ్బందితో మరమ్మతులు చేయిస్తాం. –శాంతారామ్, విద్యుత్తుశాఖ ఏఈ

? గోల్నాక కల్లు కాంపౌండ్ పక్కన చెత్తాచెదారం పేరుకుపోయింది. దుర్వాసనతో అవస్థలు పడుతున్నాం. – గోపాల్, గోల్నాక మార్కెట్

✓ పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించే ఏర్పాటు చేయిస్తాను. –తిరుపతి నాయక్, పారిశుద్ధ్య శాఖ పర్యవేక్షకుడు

ప్రజల సహకారంతోనే శాంతిభద్రతల పరిరక్షణ


సీఐ రాజునాయక్‌కు మొక్క అందజేస్తున్న దోనేటి సత్యం

గాంధీనగర్, న్యూస్‌టుడే: చిక్కడపల్లి ఠాణా నూతన ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన రాజునాయక్‌కు శుక్రవారం భాజపా నేతలు మొక్క అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. అన్నివర్గాల ప్రజల సహకారంతో శాంతిభద్రతల పర్యవేక్షణ సాధ్యమవుతుందన్నారు. ఇందుకు ప్రతిఒక్కరూ తమవంతు బాధ్యతగా కృషిచేయాలని సూచించారు. నేతలు దోనేటి సత్యం, శివకుమార్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత


అన్నదానం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, జైసింహ

ముషీరాబాద్, న్యూస్‌టుడే: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు విజయవంతంగా ముగిసిన నేపథ్యంలో.. శుక్రవారం ముషీరాబాద్ డివిజన్ కమలానెహ్రూనగర్‌లో ప్రజావెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమ్మవారికి శాంతి పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా భక్తులు సమర్పించిన ఒడిబియ్యంతో అన్నదాన ప్రసాద వితరణ చేపట్టారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. దైవచింతన మహత్తరమైందని.. ప్రతీ ఒక్కరూ భక్తిభావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం స్థానిక బద్దిపోచమ్మ ఆలయంలో అమ్మవారికి అభిషేకం, పూజలు చేశారు. భారాస నేతలు ముఠా జైసింహ, శ్రీధర్‌రెడ్డి, శ్రీధర్‌చారి, శివముదిరాజ్, దీన్‌దయాళ్‌రెడ్డి, శ్రీనివాస్, భాస్కర్‌నేత, అశోక్ పాల్గొన్నారు.

ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యమివ్వాలి: ఎమ్మెల్యే


చెక్కును అందజేస్తున్న కాలేరు వెంకటేష్

అంబర్‌పేట, న్యూస్‌టుడే: పేదల వైద్యానికి ప్రభుత్వం ఆర్థిక సాయాన్ని అందజేస్తోందని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తెలిపారు. ప్రస్తుత ఉరుకులపరుగుల జీవితంలో ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రజలను కోరారు. శుక్రవారం హైదర్‌గూడ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లోని తన క్యాంపు కార్యాలయంలో.. నిమ్స్‌లో చికిత్స పొందుతున్న ఖాజా హమీదుద్దీన్ అహ్మద్‌కు ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు చేయించిన రూ. లక్ష చెక్కును అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పౌష్టికాహారం తీసుకుంటూ ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకుంటే.. అనారోగ్యానికి దూరంగా ఉండొచ్చని సూచించారు.

గోల్నాక, న్యూస్‌టుడే: నవీన్ అనే వ్యక్తి కిడ్నీ శస్త్ర చికిత్సకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరు చేయించిన రూ. 36 వేల చెక్కును శంకర్‌నగర్‌లోని కార్యాలయంలో భారాస గోల్నాక ఇన్‌ఛార్జి దూసరి శ్రీనివాస్‌గౌడ్ అందజేశారు.

ఆర్టీసీ ఆదర్శ ఉద్యోగులకు సన్మానం

కాచిగూడ, న్యూస్‌టుడే: ఆర్టీసీ కాచిగూడ డిపోనకు చెందిన ఆదర్శ ఉద్యోగులను సన్మానించారు. ప్రమాదరహితంగా బస్సులను నడిపి ఇంధనాన్ని పొదుపు చేసిన డ్రైవర్లు, అధిక ఆదాయాన్ని తెచ్చిన కండక్టర్లు, మెరుగైన సేవలందిస్తున్న మెకానిక్‌లకు శుక్రవారం డిపో మేనేజర్ రఘు నగదు బహుమతి, ప్రశంసాపత్రాలను అందజేసి అభినందించారు. అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాసులు, అసిస్టెంట్ మెకానికల్ ఇంజినీర్ వాసవి తదితరులు పాల్గొన్నారు.

హౌసింగ్ సొసైటీ సమస్య పరిష్కారానికి సీఎం హామీ


సమావేశంలో ఎం.సత్యనారాయణగౌడ్, మల్లారెడ్డి, నేతలు

కాచిగూడ, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉద్యోగులకు హౌసింగ్ సొసైటీ కోసం.. ఉమ్మడి రాష్ట్రంలో గచ్చిబౌలిలో కేటాయించిన ఇళ్ల స్థలాల సమస్యను మంత్రివర్గ ఉపసంఘంలో చర్చించి పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీనిచ్చారని భాగ్యనగర్ టీఎన్జీవోస్ గచ్చిబౌలి హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు ఎం.సత్యనారాయణగౌడ్ తెలిపారు. నవంబరు 6న బాగ్‌లింగంపల్లి ఆర్టీసీ కల్యాణ మండపంలో సొసైటీ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. శుక్రవారం కాచిగూడలో ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగ సంఘాల ఐకాస ఛైర్మన్ మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేన్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్‌రావులతో కూడిన ప్రతినిధి బృందం ఉద్యోగుల సమస్యలపై సీఎంతో చర్చించారని పేర్కొన్నారు. గత భారాస ప్రభుత్వం పదేళ్లు కాలయాపన చేసి మెమోతో.. ఉద్యోగులకు కేటాయించిన ఇళ్ల స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని చూసిందని ఆరోపించారు. సొసైటీ కార్యదర్శి మల్లారెడ్డి, నేతలు శ్రీనివాస్, రాజేశ్వర్‌రావు, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు, శ్రీధర్‌రెడ్డి, అమరజ్యోతి, కేసియానాయక్, సంధ్య, నర్సింహరాజు తదితరులు పాల్గొన్నారు.

శ్మశానవాటికలో నిఘా కెమెరాలు

గోల్నాక, న్యూస్‌టుడే: హర్రాస్‌పెంట హిందూ శ్మశానవాటికలో రూ. 5 లక్షలతో 20 నిఘా కెమెరాలను ఏర్పాటు చేసినట్లు శ్మశానవాటిక ప్రబంధక కమిటీ అధ్యక్షుడు ఎస్.గోపాల్‌రావు తెలిపారు. శుక్రవారం నింబోలిఅడ్డాలో ఆయన మాట్లాడుతూ... శ్మశానవాటికలో అసాంఘిక కార్యకలాపాలను అడ్డుకోవడానికి ఈ కెమెరాలు దోహదపడుతాయని పేర్కొన్నారు. పేదలకు ఛారిటబుల్ క్లినిక్ ద్వారా ఉచిత వైద్య సేవలూ అందిస్తున్నామని పేర్కొన్నారు. మహిళలకు ఉచిత టైలరింగ్, మెహిందీ శిక్షణను ఇస్తున్నామన్నారు. బ్రాహ్మణ అపరకర్మల భవనం, కార్యక్రమాల నిర్వహణకు 2 వేల చదరపు గజాలలో నూతనహాల్ నిర్మించామని వివరించారు. రాజ్‌కుమార్‌విగ్, రాజేందర్‌పటేల్‌గౌడ్, సాయిగిరిధర్, కృష్ణాగౌడ్, వీరాస్వామి, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తెదేపా సభ్యత్వ నమోదు ప్రారంభం నేడు


గోడపత్రిక విడుదల చేస్తున్న సాయిబాబా, కిషోర్ తదితరులు

రాంనగర్, న్యూస్‌టుడే: తెలంగాణలో తెదేపాకు పూర్వవైభవం తీసుకురావడమే లక్ష్యంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పెద్దఎత్తున చేపడుతామని సీనియర్ నేత పి.సాయిబాబా తెలిపారు. శుక్రవారం దోమలగూడలోని పార్టీ నగర కార్యాలయంలో.. గ్రేటర్ హైదరాబాద్ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శనివారం ఉదయం 9 గంటలకు తెదేపా జాతీయ అధ్యక్షుడు, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం పార్టీ రాష్ట్ర కార్యాలయమైన ఎన్టీఆర్ భవన్‌లో కూడా 2024-26 సంబంధిత ప్రక్రియ మొదలవుతుందన్నారు. సంబంధిత గోడపత్రికలనూ విడుదల చేశారు. నాయకులు నల్లెల కిషోర్, బాలరాజుగౌడ్, సతీష్, ఎంకే బోసు, రాజు, గౌరీశంకర్, శశిరేఖ తదితరులు పాల్గొన్నారు.

నల్లకుంట, న్యూస్‌టుడే: రాష్ట్రంలో తెదేపాకు పూర్వ వైభవం తీసుకురావడానికి నేతలు, కార్యకర్తలు, అభిమానులు కృషి చేయాలని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కిరణ్‌కుమార్ కోరారు. ఈ నెల 26 నుంచి ప్రారంభం కానున్న పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేయాలని కోరారు. శుక్రవారం నల్లకుంటలో ఆయన మాట్లాడుతూ... తెదేపాలో సభ్యత్వం తీసుకున్న ప్రతిఒక్కరికీ రూ.5 లక్షల బీమా సౌకర్యం ఉంటుందని తెలిపారు.

సాహితీ జిగీష వార్షికోత్సవం


విజయలక్ష్మిని సన్మానించిన రమణాచారి

గాంధీనగర్, న్యూస్‌టుడే: సాహితీ సాంస్కృతిక సంస్థ సాహితీ జిగీష ద్వితీయ వార్షికోత్సవాన్ని శుక్రవారం రాత్రి త్యాగరాయగానసభలో నిర్వహించారు. నిర్వహణ సంస్థ వ్యవస్థాపకురాలు పులిగడ్డ విజయలక్ష్మి సహస్రపూర్ణచంద్ర దర్శనోత్సవం సందర్భంగా ఆమెను విశ్రాంత ఐఏఎస్ అధికారి కేవీ రమణాచారి ముఖ్యఅతిథిగా సన్మానించారు. సాహితీవేత్త ఓలేటి పార్వతీశం అధ్యక్షత వహించిన కార్యక్రమంలో ప్రముఖులు దత్తాత్రేయశర్మ, పతంజలి, ఉమాశశి, లలితావాణి, రామచంద్రరావు, రఘుశ్రీ తదితరులు పాల్గొన్నారు.

గోల్నాక మార్కెట్‌లో కూరగాయల ధరలు

తిలక్‌నగర్, న్యూస్‌టుడే: (శుక్రవారం నాటివి... కిలోకు రూపాయల్లో) టమాట 30, ఆలుగడ్డ 40, వంకాయ 40, బెండ 50, దొండ 45, దోసకాయ 40, కాకర 70, బీర 60, సొర 25, క్యాబేజి 30, క్యాప్సికం 60, బీన్స్ 80, చిక్కుడు 80, క్యారెట్ 45, బీట్‌రూట్ 45, ఉల్లిగడ్డ 40, పచ్చిమిర్చి 50, వెల్లుల్లి 340, అల్లం 80.

అలరించిన భక్తి గీతాలు


జ్ఞాపిక ప్రదానం చేస్తున్న గిరిజ శివదాస్. చిత్రంలో సుష్మవేదగిరి

బాగ్‌లింగంపల్లి, న్యూస్‌టుడే: విద్యార్థులు ఆలపించిన అన్నమయ్య, రామదాసు సంకీర్తనలతోపాటు త్యాగరాయ కృతులు సభికులను అలరించాయి. శుక్రవారం సుందరయ్య కళానిలయంలో.. శ్రీకీర్తన సంగీత అకాడమీ నాలుగో వార్షికోత్సవం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన విద్యావేత్త గిరిజ శివదాస్ మాట్లాడుతూ.. చిరుప్రాయం నుంచే భక్తిగీతాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూనే సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణపైనా దృష్టిసారించాలని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. అనంతరం ఉత్తమ గాయకులు, గురువులను నిర్వాహకులు జ్ఞాపికలతో సత్కరించారు. కార్యక్రమంలో అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షురాలు సుష్మ వేదగిరి తదితరులు పాల్గొన్నారు.



అధ్వానం.. అసౌకర్యం

ముషీరాబాద్ డివిజన్‌లోని భరత్‌నగర్ నుంచి బాపూజీనగర్‌కు వెళ్లే దారిలో జలమండలి డ్రైనేజీ పైపులైన్ నిర్మాణాన్ని ఇటీవల చేపట్టింది. దీనికోసం రోడ్డును తవ్వి భూమిలోపలి నుంచి పైపులైన్ పనులు చేపట్టారు. అనంతరం గుత్తేదారులు ప్యాచ్‌వర్క్ పనులు నామమాత్రంగా చేపట్టడంతో ప్రస్తుతం రోడ్డు అధ్వానంగా దర్శనమిస్తోంది. సిమెంట్ గట్టిపడకముందే వాహనాలు రాకపోకలు సాగించడంతో టైర్ల అచ్చులు పడి అసౌకర్యంగా మారింది. ప్రయాణం సమయంలో అదుపుతప్పి గాయాలపాలవుతున్నామని, తక్షణం మరమ్మతులు చేపట్టాలని సంబంధిత అధికారులను వాహనదారులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, ముషీరాబాద్

సమగ్ర పంటల బీమా పథకాన్ని అమలు చేయాలి


మాట్లాడుతున్న శోభనాద్రీశ్వర్‌రావు

బాగ్‌లింగంపల్లి: తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర పంటల బీమా పథకం లేదని.. దాన్ని సత్వరమే అమలుచేసి పంటలు నష్టపోయిన రైతులకు సకాలంలో నష్టపరిహారం ఇప్పించాలని ప్రభుత్వాన్ని మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వర్‌రావు డిమాండ్ చేశారు. శుక్రవారం సుందరయ్య కళానిలయంలో.. తెలంగాణ రైతు సంఘం-అరిబండి ఫౌండేషన్ సంస్థల సంయుక్తాధ్వర్యంలో 'రాష్ట్రంలో ప్రతికూల వాతావరణ పరిస్థితులు-పంటలు, రైతు బీమా అవసరాలు' అంశంపై నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన పంటలకు పరిహారం అందక రైతులు అప్పులబారిన పడుతున్నారన్నారు. మరికొందరు బలవన్మరణాలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల కురిసిన భారీవర్షాలతో ఖమ్మం, విజయవాడ ప్రాంతాల్లోని కర్షకులకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. వడగండ్ల వానలు, తుపాన్‌లకు పంటలు దెబ్బతిన్నా ఇప్పటికీ పరిహారం అందలేదన్నారు. అఖిల భారత కిసాన్ సభ జాతీయ ఉపాధ్యక్షుడు సారంపల్లి మల్లారెడ్డి, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్‌లు మాట్లాడుతూ.. రైతు బీమాను పక్కాగా అమలు చేయాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నంద్యాల నర్సింహారెడ్డి, ప్రొఫెసర్ అరిబండి ప్రసాద్‌రావులు మాట్లాడుతూ.. గిట్టుబాటు ధరలు కల్పించడంతోపాటు రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

చాగంటి ప్రవచనం



శ్రీనగర్‌కాలనీలోని సత్యసాయి నిగమాగమంలో 'నాద రామాయణం' పేరిట మూడు రోజులపాటు నిర్వహించే ఆధ్యాత్మిక కార్యక్రమం శుక్రవారం ప్రారంభమైంది. ధర్మవర్ధిని ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో తొలిరోజున డా.చాగంటి కోటేశ్వరరావు ప్రవచనం నిర్వహించారు. – న్యూస్‌టుడే, యూసుఫ్‌గూడ


మహాధర్నా వేదికపై ప్లకార్డులు చూపుతున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్, కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్‌రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్


మహాధర్నాకు హాజరైన మూసీ పరీవాహక ప్రాంతాల ప్రజలు, నేతలు

ధర్నాచౌక్ కాషాయమయం

భారీగా తరలివచ్చిన భాజపా శ్రేణులు

కాచిగూడ, అంబర్‌పేట, గోల్నాక: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి నేతృత్వంలో మూసీ బాధితులకు అండగా భాజపా చేపట్టిన మహాధర్నాకు' పార్టీ అంబర్‌పేట అసెంబ్లీ నేతలు తరలివెళ్లారు. వారి రాకతో పరిసరాలన్నీ కాషాయమయంగా మారాయి. శుక్రవారం నింబోలిఅడ్డాలోని కార్యాలయం నుంచి కాచిగూడ కార్పొరేటర్ ఉమారాణి, భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్‌యాదవ్ తదితరులు, అంబర్‌పేట నుంచి భాజపా ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్, నాగభూషణంచారి, యశ్వంత్, మైలారం రాజు, దయాకర్‌యాదవ్, రాంచందర్‌గుప్త, పెంటంరాజు, తిరుపతి గుప్త, భాస్కర్‌గౌడ్‌లు, గోల్నాక నుంచి రవీందర్‌గౌడ్, కేసరి నర్సింగ్‌యాదవ్ ర్యాలీగా బయలుదేరి వెళ్లారు.

నల్లకుంట, విద్యానగర్: నల్లకుంట డివిజన్‌లోని ఫీవర్ ఆసుపత్రి నుంచి కూడా భాజపా ప్రజాప్రతినిధులు, నేతలు అక్కడికి వాహనాల్లో తరలివెళ్లారు. వారిలో కార్పొరేటర్ అమృత, మాజీ కార్పొరేటర్ వనం రమేష్, మధుసూదన్‌యాదవ్, శ్యామ్‌రాజ్, జ్యోతి, లక్ష్మణ్, వెంకటేశ్‌గౌడ్, మురళీయాదవ్, సంధ్య, హిమగిరి ఉన్నారు. బాగ్‌అంబర్‌పేట డివిజన్ రెడ్ బిల్డింగ్ చౌరస్తా నుంచి పి.గోవర్ధన్‌రెడ్డి, జి.హరిచరణ్, పాండురంగయ్య, జగన్, చంద్రమౌళి, అచ్చిని రమేశ్, ఆర్.రాంరెడ్డి. గోనే రమేశ్‌లు తరలివెళ్లారు.

రాంనగర్: మహాధర్నాకు ముషీరాబాద్ నియోజకవర్గం నుంచి భాజపా సీనియర్ నాయకులు మద్దూరి శివాజీ, సలేంద్ర శ్రీనివాస్ యాదవ్, రమేశ్ రాం, నందులు హాజరయ్యారు.


గోల్నాక: గోల్నాక నుంచి మూసీ బాధితులు కూడా బస్సుల్లో తరలివెళ్లారు. వారి వెంట భాజపా గోల్నాక అధ్యక్షుడు రవీందర్‌గౌడ్, నేతలు కేసరి నర్సింగ్‌యాదవ్, రాంచందర్, రవీందర్, రాజేష్, ఈశ్వర్‌రావు, బద్రి, మల్లేష్‌గౌడ్, రాజు ఉన్నారు.


కిషన్‌రెడ్డితో కాచిగూడ కార్పొరేటర్ ఉమారాణి, నేతలు


బాగ్‌అంబర్‌పేట నేతలు గోవర్ధన్‌రెడ్డి, పాండురంగయ్య, హరిచరణ్


మూసీ బాధితులతో భాజపా గోల్నాక నాయకులు

తుక్కు దుకాణాలకు జీహెచ్ఎంసీ నోటీసులు


అధికారులతో మాట్లాడుతున్న గౌసుద్దీన్


ముషీరాబాద్: భోలక్‌పూర్ డివిజన్‌లోని గుల్షన్‌నగర్, సాయిబాబా ఆలయం పరిసరాల్లో.. జనావాసాల మధ్య ప్రమాదకరంగా కొనసాగుతున్న తుకు(స్క్రాప్) దుకాణాలను తొలగించాలని జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు శుక్రవారం ముందస్తు హెచ్చరిక నోటీసులు జారీ చేశారు. అయితే, స్థానిక కార్పొరేటర్ మహ్మద్ గౌసుద్దీన్ అక్కడికి వెళ్లి తనకు సమాచారమివ్వకుండా దుకాణదారులకు నోటీసులు ఎలా ఇస్తారంటూ? ప్రశ్నించారు. స్క్రాప్ దుకాణాలతో జీవనోపాధిని పొందుతున్న పేదలను ఇబ్బందులకు గురిచేయవద్దని, వారికి కొంత సమయం ఇవ్వాలన్నారు. దీనిపై స్థానిక దుకాణదారులతో సమావేశం నిర్వహించి తమ నిర్ణయాన్ని వెల్లడిస్తామని, అప్పటివరకు నోటీసులివ్వొద్దని విజ్ఞప్తి చేశారు. దీంతో అధికారులు అక్కడి నుంచి వెనుదిరిగారు.

మహాత్మాగాంధీ శాంతి పురస్కారం ప్రదానం


విజయలక్ష్మిని సన్మానిస్తున్న దయానంద్, నిరంజన్

కాచిగూడ, న్యూస్‌టుడే: విద్యావేత్త, ఎన్ఎస్ఎస్ అధికారిణి, అసిస్టెంట్ ప్రొఫెసర్ విజయలక్ష్మికి మహాత్మాగాంధీ శాంతి పురస్కారం-2024ను ప్రదానం చేశారు. శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ బండ ప్రకాష్, హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్, బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, సుప్రీంకోర్టు న్యాయవాది డీఎల్ పాండు, విద్యావేత్త మధుసూదన్ తదితరుల చేతులమీదుగా ఆమెను సన్మానించి అవార్డు ప్రదానం చేసినట్లు శుక్రవారం తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు డా. రాజ్‌నారాయణ ముదిరాజ్ తెలిపారు. ప్రొ. సుదర్శన్‌రెడ్డి, డా.అచ్యుతాదేవి, ప్రొ.ముత్యంరెడ్డి, డా.జీవనజ్యోతి తదితరులు ఆమెకు అభినందనలు తెలియజేశారు.

అంత్యక్రియలు



మంచికి మారుపేరుగా నిలిచి, కుటుంబ ఉన్నతికై ఎంతగానో శ్రమించిన మీరు మా అందరి నుండి దూరమై దైవ సన్నిధికి చేరినారు. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ.. శోకతప్త హృదయాలతో..

కుమారుడు - కోడలు

K. బాలకృష్ణ - K. మానస

కుమార్తెలు - అల్లుళ్ళు, మనుమలు, మనుమరాళ్ళు, మునిమనుమలు, మునిమనుమరాళ్ళు, బంధుమిత్రులు

కీ॥శే॥ కోడారపు వరలక్ష్మి గారు
జననం: 15-12-1940 మరణం: 25-10-2024
W/o కీ॥శే॥ కోడారపు సిద్దయ్య గారు

అంతిమయాత్ర: తేది: 27-10-2024 ఆదివారం ఉదయం 9 గంటలకు మా స్వగృహం అలేఖ్య ఎస్టేట్స్, బిహైండ్ అన్‌లిమిటెడ్, RTC 'X' రోడ్, చిక్కడపల్లి, హైదరాబాద్ నుండి బయలుదేరును. 9030358032.

(c) eenadu

ఉప్పల్
• ఉప్పల్ • మేడ్చల్

శ్మశానవాటిక అభివృద్ధి పనులు ప్రారంభం

జవహర్‌నగర్, న్యూస్‌టుడే: జవహర్‌నగర్ 19వ డివిజన్ రాజీవ్‌గాంధీనగర్‌లోని శ్మశానవాటిక అభివృద్ధి పనులను మేయర్ దొంతగాని శాంతి ప్రారంభించారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 10 లక్షలతో ప్రహరీ నిర్మాణ పనులను చేపట్టారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, కార్పొరేటర్లు మేక లలితాయాదవ్, గొడుగు వేణు, కుతాడి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

చెరువులను అభివృద్ధి చేయడంలో కాంగ్రెస్ విఫలం: ఎమ్మెల్యే

నాచారం, న్యూస్‌టుడే: చెరువులను అభివృద్ధి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆరోపించారు. భారాస ప్రభుత్వంలో పూర్తిచేసిన సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లను కూడ వినియోగించుకోకపోవడం కాంగ్రెస్ అసమర్థ పాలనకు నిదర్శమన్నారు. శుక్రవారం హెచ్‌ఎంటీనగర్‌లోని పెద్దచెరువు వద్ద గత ప్రభుత్వంలో నిర్మించిన ట్రీట్‌మెంట్ ప్లాంటును స్థానిక నేతలతో కలిసి ఆయన సందర్శించారు.

అధ్వానంగా... ఉద్యానాలు

అధికారుల ఉదాసీనం
అక్కరకు రాకుండా
మారుతున్న వైనం

పలు చోట్ల కబ్జాలు
మందుబాబులకు
అడ్డాలుగా మారి..


పరికరాలు లేక పార్కు గోడలపైనే చిన్నారుల ఆటవిడుపు


మాయమైన క్రీడా పరికరాలు


జమ్మిగడ్డ పార్కులో..


బీజేఆర్ కాలనీ పార్కు ఇలా..


చెత్త కుప్పగా మారిన జైకిసాన్‌కాలనీ పార్కు

రక్షణ.. అభివృద్ధికి చర్యలు
డి.జగన్, డీసీ, కాప్రా సర్కిల్



సర్కిల్ పరిధిలోని పార్కు స్థలాలపై సర్వే జరుపుతాం. వాటిని పరిశీలించి ఖాళీగా ఉండి, నిరాదరణకు గురైన వాటికి రక్షణ, అభివృద్ధికి చర్యలు తీసుకుంటాం.

నగరజీవికి కాసింత ఆహ్లాదం అందించే పార్కులు నిర్లక్ష్యం బాట పట్టాయి. కళావిహీనంగా తయారవుతున్నాయి. కాప్రా, ఏఎస్‌రావునగర్, చర్లపల్లి, హెచ్‌బీకాలనీ డివిజన్ల పరిధిలో 80 పార్కులు ఉన్నా.. ఇందులో రెండు, మూడు పార్కులు మినహా మిగతా పార్కులు దారుణంగా ఉన్నాయి. చెత్తతో కొన్ని.. మరికొన్నింటిలో ఆట పరికరాలు లేకపోవడంతో చిన్నారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు. కొన్ని మందుబాబులు, పోకిరీలకు అడ్డాగా మారాయి. కొన్ని చోట్ల ఉద్యానాలు ఆక్రమణల కోరల్లో చిక్కుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. న్యూస్‌టుడే, కాప్రా

పశు గణన పక్కాగా చేయాలి: గౌతమ్

మేడ్చల్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: నాలుగు నెలలపాటు నిర్వహించే 21వ అఖిల భారత పశుగణన కార్యక్రమాన్ని కలెక్టర్ గౌతమ్ తన ఛాంబర్‌లో శుక్రవారం ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వ పాడి, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశుగణనలో పాడి పశువులు, గొర్రెలు, మేకలు, పందులు, గుర్రాలు, కుక్కలు, కోళ్లు ఇలా 16 రకాల జంతువుల లెక్కను పక్కాగా సేకరించాలని సూచించారు. ప్రతి ఐదేళ్లకోసారి దేశవ్యాప్తంగా జరిగే ఈ కార్యక్రమంలో గోపాలమిత్రలు ఇంటింటికి వెళ్లి తాజా లెక్కలను నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి టి.సుధాకర్, సహాయ సంచాలకుడు జి.ప్రభురాజు పాల్గొన్నారు.


గోడ పత్రిక ఆవిష్కరిస్తున్న కలెక్టర్, అధికారులు

దారులు దారుణం.. సాగని ప్రయాణం


దమ్మాయిగూడ ప్రగతీనగర్ కమాన్ వద్ద


పడమర గాంధీనగర్‌లో

నాగారం,న్యూస్‌టేడే: పట్టణ కాలనీల్లోని అంతర్గత దారులు దారుణంగా దెబ్బతిన్నాయి. వాహనదారులు వెళ్లలేకపోతున్నారు. నాగారం పడమర గాంధీనగర్‌లో మురుగు కాలువలో చెత్త పేరుకు పోవడంతో మ్యాన్ హోల్‌ను నుంచి చెత్తను తొలగించారు. అయినా ఆ దారి గుండా వెళ్లడం కష్టంగా ఉంటోంది. దమ్మాయిగూడ ప్రగతీనగర్ కమాన్ వద్ద రోడ్డుపైన ఏర్పడిన గుంతలో చెత్తతో నింపి వదిలేశారు. అక్కడ తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి.

గుంతలు పూడ్చుతాం: పుర డీఈ రఘు

సీసీ రోడ్డును తవ్వి చెత్తను తొలగించాం. తిరిగి రోడ్డు కుంగిన తర్వాత అందులో సీసీ వేసి పూడ్చి సమస్య లేకుండా చేస్తాం.

ఉపకార వేతనాలు విడుదల చేయాలి

మేడ్చల్: రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్‌మెంట్స్, స్కాలర్‌షిప్స్ వెంటనే విడుదల చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ అన్నారు. ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో మేడ్చల్ తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా, ర్యాలీ నిర్వహించారు.

దోమలపై యుద్ధం.. ఇలాగైతే ఎలా గెలుస్తాం..?

ఒక్కో కుటుంబానికి నెలకు రూ.300 ఖర్చు

ఘట్‌కేసర్,న్యూస్‌టుడే గ్యాస్..పాలు..నిత్యావసర సరకులు.. ఇవన్నీ ప్రతీ కుటుంబానికీ రోజువారి తప్పనిసరి జాబితాలోని అంశాలు... ఇప్పుడు వీటిలోకి దోమల నివారణ సాధనాలు (మస్కిటో కాయిల్స్ వంటివి) కూడా చేరిపోయాయి. మేడ్చల్ నియోజకవర్గం వాసుల బడ్జెట్‌లో ఇదో ప్రధాన, తప్పనిసరి ఖర్చుగా మారిపోయింది. అసలే నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో బెంబేలెత్తిపోతున్న పౌరులకు ఇదో తప్పనిసరిగా అయింది. మస్కిటో కాయిల్స్... పేరిట నెలకు రూ.250 నుంచి రూ.300 వరకు కేటాయించాల్సిందే! లేదంటారా. ..దోమ కాటు పడిందంటే ఆస్పత్రికి వెళ్లాల్సిందే.

ఇక్కడే అధికం: జవహర్‌నగర్, ఘట్‌కేసర్, బోడుప్పల్, పీర్జాదిగూడ, పోచారం, దమ్మాయిగూడ, నాగారం, మేడ్చల్, గుండ్లపోచంపల్లి, తుంకుంట మున్సిపాలిటీలలో చినుకు పడితే.. చిత్తడవుతుంది. చెత్త నిర్వహణ సరిగా లేకపోవడంతో దోమలు తొందరగా పెరిగిపోతున్నాయి.

ఈ పనులు సరిగా చేయక: నీరు నిలిచే చోట.. మురుగు కాల్వల్లో, వీధుల్లో దోమల మందు చల్లాలి. తీవ్రత పెరిగితే ఫాగింగ్ చేయించాలి. ఘట్‌కేసర్ మండలం పోచారం, వెంకటాపూర్, కొర్రెముల, చౌదరిగూడ, ఘనాపూర్, ఇస్మాయిఖాన్‌గూడ, యంనంపేట, కొండాపూర్, అవుషాపూర్, అంకుషాపూర్, ఎన్‌ఎఫ్‌సీనగర్, ఎదులాబాద్, ప్రతాప్‌సింగారం, కాంచివానిసింగారం, నారపల్లి, తదితర ప్రాంతాల్లో భూగర్భ డ్రైనేజీ అభివృద్ధి కాకపోవడంతో దోమకాటులో డెంగీ, చికున్‌గన్యా, మలేరియా వ్యాధులు ఎక్కువగా ఉన్నాయి.

మూసీ పరివాహక ప్రాంతాల్లో..: నగరం నుంచి వస్తున్న మూసీ ప్రరిహావాక ప్రాంతాల్లో ఉన్న గ్రామాలకు నిద్ర లేని రోజులు గడుపుతున్నారు. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో దోమలు సమస్య తీవ్ర ఇబ్బందికరంగా మారుతోంది. ఇక్కడి ప్రాంతా ప్రజలు వందలాదిగా అనారోగ్యానికి గురయ్యారు. అయినా దోమల నివారణకు తీసుకునే చర్యలు నామ మాత్రంగా ఉంటున్నాయి.


ఎర్రమల్లే వాగు వద్ద చెత్తచెదారం

క్షతగాత్రులకు సత్వరం వైద్య సేవలు



కీసర, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదాల్లో అత్యవసర పరిస్థితుల్లో ఉన్న క్షతగాత్రులకు సత్వరమే వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా 108 ప్రోగ్రాం మేనేజర్ షేక్ జాన్ షాహిద్ తెలిపారు. శుక్రవారం కీసరలోని 108 అంబులెన్స్ వాహనాన్ని పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు.

వ్యూహంతో చదివితే.. భవిష్యత్తు మీదే

నాగారం, న్యూస్‌టుడే: ఆర్థిక పారిశ్రామిక మార్పులను జాగ్రత్తగా గమనిస్తూ వ్యూహాలతో తమ విజ్ఞానాన్ని మెరుగు పరుచుకుంటేనే పోటీలో తట్టుకొని నిలబడుతారని ఓయూ విశ్వవిద్యాలయ బిజినెస్ మేనేజిమెంట్ విభాగాధిపతి ఆచార్య జహంగీర్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణ పరిధి కేజీఆర్ కళాశాలలో ఎంబీఏ మొదటి సంవత్సంలో చేరిన విద్యార్థులకు పలు సూచనలు సలహాలిచ్చారు. ముఖ్యంగా కృత్రిమ మేధ వినియోగం రానున్న రోజుల్లో అమితంగా ఉద్యోగావకాశాలను ప్రభావితం చేస్తుందన్నారు. ఇందులో కళాశాల ఛైర్మన్ డాక్టర్ గోవిందరెడ్డి, కళాశాల డైరెక్టర్ రమణారావు, కళాశాల కార్యదర్శి కె. నితిన్‌రెడ్డి, ఎస్ .విజయలక్ష్మి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆచార్య జహంగీర్

అశ్వవాహనంపై ఊరేగుతున్న వేంకటేశుడు

నాచారం, న్యూస్‌టుడే: హెచ్‌ఎంటీనగర్ శ్రీవేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో శుక్రవారం శ్రీవారి అశ్వవాహనోత్సవం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. బాలాజీ ఉత్సవ ఊరేగింపులో వేంకటేశ్వరస్వామి భజన మండలి ప్రతినిధులు, భక్తులు స్వామివారి పాటలు పాడుతూ...భజనలు చేయడంతో పుర వీధులన్నీ జనంతో నిండిపోయాయి. శనివారం ఉదయం 10గంటలకు శ్రీపుష్పయాగోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మాధికారి డా. తుమ్మల దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షుడు బుచ్చయ్యచౌదరి, అధ్యక్షుడు రాంచందర్‌రావు, ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి కె.వి.శేషారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



రోడ్లు, డ్రైనేజీ పనులు షురూ

బోడుప్పల్,న్యూస్‌టుడే: బోడుప్పల్ నగర పాలక సంస్థ 5, 17వ డివిజన్లలో శుక్రవారం పలు అభివృద్ధి పనులను మేయర్ తోటకూర అజయ్‌యాదవ్ ప్రారంభించారు. రూ.66.50 లక్షలతో మురుగునీటి పారుదల, సీసీ రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారు. ఇందులో డిప్యూటీ మేయర్ స్రవంతి, కార్పొరేటర్లు అధికారులు పాల్గొన్నారు.

నేరుగా రైతు ఖాతాలో డబ్బు జమ



ఘట్‌కేసర్,న్యూస్‌టుడే: ధాన్యం అమ్మిన 48గంటల్లో నేరుగా రైతు బ్యాంక్ ఖాతాలో డబ్బులు జమ అవుతాయని అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ప్రతాప్‌సింగారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

ఉ. 10 నుంచి మ. 1 గంట మధ్య

(8008573370 ఉప్పల్) (80085 73372 కాప్రా), (80085 73288 బోడుప్పల్), (98485 99881 ఘట్‌కేసర్), (80960 04937 నాగారం),

న్యూస్‌టుడ: నాగారం, కీసర,మేడ్చల్

? నాగారం నుంచి ఘట్‌కేసర్ వెళ్లే ప్రధాన రహదారి ఆర్ఎల్‌నగర్ వద్ద రోడ్డు గుంతలు పడి ప్రయాణం ప్రమాదంగా మారింది
– శ్రీశైలం ,ఆర్ఎల్‌నగర్, నాగారం
✓ గుత్తేదారుకు చెప్పి త్వరలో గుంతలను పూడ్చి వేయిస్తాం
–సత్యనారాయణ, డీఈ, హెచ్ఆర్‌డీసీఎల్

?నాగారం బీఎంఆర్ కాలనీ వద్ద ప్రధాన రహదారిపై మట్టి పేరుకు పోయి వాహనాల చక్రాలు జారీ అదుపుతప్పి ప్రమాదాలు జరుగుతున్నాయి.
– నరేష్,బీఎంఆర్ కాలనీ, నాగారం
✓ ప్రధాన రహదారిపై మట్టి తొలగించేలా చర్యలు తీసుకుంటాం.
– రామిరెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్, నాగారం

? కీసర పోలీస్ స్టేషన్ సమీపంలో ఆర్‌సీఎం వాటర్ ప్లాంట్ ఎదురుగా రోడ్డుపై ఏర్పడిన గుంత ప్రమాదకరంగా ఉంది. కుషాయిగూడ నుంచి వచ్చే ద్విచక్ర వాహనదారులు ఎక్కువగా ప్రమాదాలకు గురవుతున్నారు.
– యాదగిరి, కీసర
✓ గుంతను బీటీతో పూడ్చి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటాం.
– ధన్‌రాజు, ఆర్అండ్‌బి ఏఈ కీసర

? మేడ్చల్ పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాల గేటు ఎదురుగా గుర్తుతెలియని వ్యక్తులు చెత్తను పారబోస్తున్నారు.
– నవీన్‌కుమార్, మేడ్చల్.
✓ సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం.
–నాగిరెడ్డి, కమిషనర్, మేడ్చల్

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

కాప్రా: **సమయం:** ఉదయం 11 నుంచి 12 గంటల వరకు: **ప్రాంతాలు:** కాప్రాలోని శ్రీనివాసనగర్, అరుల్‌కాలనీ, నయాక్రాంతి నగర్, బృందావన్ కాలనీ, లక్ష్మీపురం, త్యాగరాయనగర్, ప్రథమపురి, కాప్రా చెరువు, నేతాజీనగర్, చంద్రపురి, శివపురి, అశోక్ ఎన్‌క్లేవ్, అశోక్‌మణిపురి.

హబ్సిగూడ: రామంతాపూర్‌లోని గుప్తాగార్డెన్స్, శ్రీనివాసపురం, పీఎస్ కాలనీలు

సమయం: ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ● మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు.. **ప్రాంతాలు** విశాల్ బిల్డింగ్ ఏరియా, సాయిగార్డెన్స్, గణేష్‌నగర్, దూరదర్శన్ క్వార్టర్స్ 25

బస్సును దాటేందుకు వెళ్లి..

శామీర్‌పేట: రాజీవ్ రహదారిపై ఆర్టీసీ బస్సు దాటేందుకు వెళ్లి..దాని కిందే పడి షేక్ సక్లిన్(22) చనిపోయాడు. అతని మిత్రుడు మహమ్మద్ ఫర్హాన్ గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడని పోలీసులు తెలిపారు. ఈ సంఘటన గురువారం రాత్రి జరిగింది.

ఇందిరమ్మ కమిటీ సమావేశం

కాప్రా: చక్రీపురంలో శుక్రవారం డివిజన్ ఇందిరమ్మ కమిటీ సభ్యుల సమావేశాన్ని నిర్వహించారు. కార్పొరేటర్ బొంతు శ్రీదేవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే అంశాలపై చర్చించారు.

ఓయూ వీసీని కలిసిన ఎమ్మెల్యే

కాప్రా: ఉస్మానియా యూనివర్సిటీ కొత్త ఉపకులపతిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఆచార్య ఎం.

అ వీ ఇ వీ

కుమార్‌ను శుక్రవారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డిలు కలిసి అభినందనలు తెలిపారు.

ఐడీఏ చర్లపల్లిలో మెగా ఉద్యోగ మేళా నేడు

కాప్రా: ఈ నెల 26న మెగా ఉద్యోగ మేళాను నిర్వహిస్తున్నట్లు చర్లపల్లి పారిశ్రామికవేత్తల సంఘం అధ్యక్షుడు కె.గోవిందరెడ్డి తెలిపారు. కాప్రాలోని చర్లపల్లి ఫేస్-2 పారిశ్రామికవాడ సీఐఏ భవన్‌లో శనివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 4గంటల వరకు మేళా నిర్వహిస్తున్నామని తెలిపారు.

వెలిగిన దీపాలు.. కాప్రా, న్యూస్‌టుడే: కాప్రా డివిజన్ సాకేత్ టౌన్‌షిప్‌లో ఎట్టకేలకు అధికారులు వీధి దీపాలు వెలిగించారు. టౌన్‌షిప్‌లో పలు వీధుల్లో దీపాలు వెలగడం లేదు. ఈ నేపథ్యంపై **'ఈనాడు' మేమున్నాం మీకుతోడు**'గా ద్వారా జీహెచ్‌ఎంసీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లింది. స్పందించిన డీఈ రవీంద్ర శుక్రవారం సాకేత్ టౌన్‌షిప్‌లోని వీధుల్లో దీపాలకు మరమ్మతులు చేయించారు.

నిరుపేద విద్యార్థులకు ఆర్థిక చేయూత

స్పందనకు వందనం

జవహర్‌నగర్: చదువులో రాణిస్తున్న నిరుపేద విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా తమవంతు చేయూతనందిస్తున్నారు మాజీ సైనికుల సంక్షేమ సంఘం (టీసేవా) ప్రతినిధులు. జవహర్‌నగర్ మార్వాడీ బస్తీకి చెందిన దయాకర్, బాలాజీనగర్ ఎక్స్ సర్వీస్‌మెన్‌కాలనీకి చెందిన విద్యార్థిని దీప్షితకు రూ.10వేల చొప్పున ఆర్థికసాయం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికాధికారులు కెప్టెన్ ఎన్‌బీ.నోరి, బ్రిగేడియర్ డీఎస్ వర్మ, కల్నల్ పార్వతీశం, కెప్టెన్ జోసేఫ్‌లు పాల్గొన్నారు.

WANTED TEACHERS
MATHS, SCIENCE
ENGLISH & SOCIAL
Upto 8th Class Ladies only,
Salaries upto 30,000/-
REYAN SCHOOL, Nagole
Hyd. 9666566522

పురలో ఇష్టారాజ్యం..!

• ప్రతి పనికీ డబ్బు వసూలు
• అనిశాకు దొరికిన ఘట్‌కేసర్ ఏఈ

న్యూస్‌టుడే, ఘట్‌కేసర్

ప్రభుత్వాధికారులు లంచం అడిగితే 1064 నంబరు కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని ఏసీబీ అధికారులు సూచిస్తున్నారు.

మేడ్చల్ నియోజకవర్గంలోని పురపాలికల్లో అవినీతి వేళ్లూనుకొని పోయింది. ఏ మున్సిపాలిటీలో చూసినా ప్రతి పనికీ అధికారులు, సిబ్బందికి చేయి తడపనిదే పని కాని పరిస్థితి నెలకొందన్న ఆరోపణలున్నాయి. గుత్తేదారు ఘట్‌కేసర్ పట్టణంలో చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు చేసేందుకు పుర ఏఈ రాజశేఖర్ రూ.50వేలు, వర్క్‌ఇన్‌స్పెక్టర్ షమీ రూ.30 వేలు లంచం తీసుకుంటూ అనిశాకు పట్టుబడడమే తాజా నిదర్శనం.

ఇలా జరుగుతోంది..!

● పుర కార్యాలయాల్లో జనన, మరణ ధ్రువీకరణ పత్రాల నుంచి మొదలుకొని ప్రతి ప్రతి పనికీ ఓ లెక్క ప్రకారం లంచం డిమాండ్ చేస్తున్నట్లు బాధితులు వాపోతున్నారు.

● ఇంటి నిర్మాణం మంజూరుకు.. నిర్మించిన ఇంటికి నంబర్ రావడానికి కొందరు భారీగా లంచం తీసుకుంటున్నారు.

● వెంచర్లలో 10శాతం భూమిని ఆక్రమించుకున్న వారి నుంచి సొంత స్థలాలను క్రమబద్ధీకరణకు, గుత్తేదారులు చేపట్టిన పనులకు బిల్లులు మంజూరుకు లంచం ఇవ్వనిదే దస్త్రం కదిలే పరిస్థితి లేకుండా పోతోంది.

● బిల్లు మంజూరు కోసం దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ రాజామల్లయ్య రూ.50 వేలు లంచం అడిగారు. ఇవ్వడం ఇష్టంలేని గుత్తేదారు అనిశాకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు అయింది.

● జవహర్‌నగర్ నగర పాలక సంస్థలో డీఈఈగా పని చేసే కృష్ణ గుత్తేదారుకు రూ.30లక్షల బిల్లు మంజూరుకు రూ.1.20 లక్షలు డిమాండ్ చేశారు. అతని అసిస్టెంట్ ద్వారా రూ.20వేలు లంచం తీసుకుంటున్న సమయంలో అనిశాకు చిక్కారు. ఇలా వరుస సంఘటనలు జరుగుతున్నా అవినీతి మాత్రం తగ్గడం లేదు.



ఘట్‌కేసర్ పురపాలక కార్యాలయం

10 మంది జూదరుల అరెస్టు

పోచారం(ఘట్‌కేసర్): ఓ ఫామ్‌హౌస్‌లో గుట్టుగా జూదం ఆడుతుండగా సమాచారం అందుకున్న పోలీసులు దాడి చేశారు. పోచారం ఐటీకారిడార్ సీఐ బి.రాజువర్మ తెలిపిన వివరాల ప్రకారం.. కొర్రెములలోని ప్రతాప్‌సింగారం రోడ్డులో ఉన్న పిల్లి నాగరాజుకు చెందిన ఫామ్ హౌస్‌లో శుక్రవారం మధ్యాహ్నం జూదరులపై దాడి చేశారు. బోడుప్పల్, మేడిపల్లి, ఉప్పల్,చెంగిచర్ల ప్రాంతాలకు చెందిన పది మందిని అరెస్టు చేసి రూ.67,630, ఐదు చరవాణిలను స్వాధీనం చేసుకున్నామని సీఐ చెప్పారు.

కోళ్ల వ్యర్థాలు.. రైతులకు ఇబ్బందులు

కీసర, న్యూస్‌టుడే: పంట పొలాల మధ్య నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న కోడి మాంసం ప్రాసెసింగ్ యూనిట్‌తో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కీసర సమీపంలోని రెడ్డిగూడెం రైతులు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. మాజీ వైస్ ఎంపీపీ జె.సత్తిరెడ్డి వెంటనే మున్సిపల్ కమిషనర్ నాగమణికి ఫోన్ చేసి సమస్యను వివరించారు. అనంతరం కమిషనర్‌కు రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. పరిసరాలు కలుషితమవుతున్నాయని పేర్కొన్నారు.

మహిళపై పిచ్చికుక్క దాడి

కాప్రా, న్యూస్‌టుడే: చర్లపల్లి డివిజన్‌లోని ఈసీనగర్‌లో రోజాపై పిచ్చికుక్క దాడి చేసి విచక్షణా రహితంగా కరిచింది. శుక్రవారం ఇంటి కాంపౌండ్‌లో పనిలో ఉన్నప్పుడు ఆమెపై దాడి చేసింది. చేతులు, కాళ్లపై 17 చోట్ల కరిచింది. ఆమెను స్థానికులు రక్షించి వెంటనే ఆస్పత్రికి తరలించారు.


బాధితురాలు రోజా, చేతికి గాయాలు



(c) eenadu